4-4Pg1exHMNWJQE.qxd:4-4Pg1exHMNWJQE.qxd 1/1/02 7:08 AM Page 1



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

4-4-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 63 పేజీలు: 16 వెల: 6.50

ఫార్మా ఉత్పత్తులపై 100% ట్రంప్ టారిఫ్ 2లో

విధ్వంసం వదిలి చర్చల వైపు రావాలి: యుఎన్ 5లో

## శ్రీరాముని ఆశీర్వాదంతో అమరావతి వెలుగులు

### ఒంటిమిట్ట సీతారాముల కల్యాణంలో ఉండగా బిల్లుకు లోక్‌సభలో ఆమోదం

### ఓర్వలేకనే మావిగన్ ప్రచారం చేశారు..

### విషం కక్కేవారిని చరిత్ర క్షమించదు

### ఆటోపైలట్‌గా ఇక రాజధాని అభివృద్ధి

### అమరావతిని కొందరు నాశనం చేయాలని చూస్తే మేం శాసనం చేశాం: సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఏప్రిల్ 3,ప్రభాతవార్తప్రతినిధి:** విద్య, ఉద్యోగం, విజ్ఞానం లాంటి అంశాలకు నెర్వ్ సెంటర్ గా అమరావతి మారుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు.దేవతల రాజధాని పేరైన అమరావతిని పలకడం ఇష్టం లేకే మావిగన్ అనే పేరు జగన్ తెరపైకి తెచ్చారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసారు. హిందూమతంపై ద్వేషంతో తిరుమల శ్రీవారికి అపచారం తలపెట్టిన వారు అమరావతి పేరు పలకటానికి ఇష్టపడతారా అని ప్రశ్నించారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడుతూ ఒంటిమిట్టలో శ్రీరామకల్యాణంలో పాల్గొన్న సమయంలో లోక్ సభలో అమరావతికి చట్టబద్దత కల్పించే బిల్లు ఆమోదం పొందిందని గుర్తుచేశారు. రాజ్యసభలో బిల్లు పాస్ అయిన వేళ పోలవరం డయాఫ్రామ్ వాల్ కూడా పూర్తి అయ్యిందని తెలిపారు.ఇంత జరుగుతున్నా వైఎస్సార్సీపీ నేతలు అహంకారం ప్రదర్శిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉభయ సభల్లో అమరావతికి చట్టబద్దత కల్పించే బిల్లు ఆమోదం పొందితే ఓర్వలేక పోతున్నారన్నారు. ఎక్కడ కూర్చుంటే అదే రాజధాని ఏమిటని చంద్రబాబు ప్రశ్నించారు. పార్లమెంటు ఓచట్టం చేస్తే దానిని అమలు చేయాల్సిన రాజకీయ పార్టీలు నా ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తామంటే ఎలా అని నిలదీశారు. దేశమంతా ఆంధ్రప్రదేశ్ కు మద్దతు పలికి అమరావతి నిర్మాణం కావాలని, దేశాభివృద్ధికి దోహదం చేయాలని సంఘీభావం తెలియచేశారన్న సీఎం వారందరినీ తప్పు పట్టేలా వైఎస్సార్సీపీ వింత ప్రవర్తన ఉందని విమర్శించారు. రాజధానిపై కుట్రలు చేసిన వ్యక్తిని, ప్రజాభిప్రా యానికి వ్యతిరేకంగా వ్యవహరించిన వ్యక్తిని నియంత అనాలా లేక ఏమనాలో తెలియడం లేదని విమర్శించారు. వైఎస్సార్సీపీ తిక్కకు పరిష్కారం ఏమిటో తనకు అర్ధం కావట్లేదని ఎద్దేవా చేశారు. ప్లాన్ ఏ మూడు ముక్కలాటైతే, ప్లాన్ బీ మావిగన్ అనే మనస్తత్వం ఎవరికీ అంతు బట్టట్లేదని మండిపడ్డారు. కొందరు సైకో అంటుంటే ఇంకొందరు ఇంకేదో అంటున్నారని దుయ్యబట్టారు. తెలుగుజాతి ఉనికి లేకుండా చేయాలని విషం కక్కటం నీచమని ధ్వజమెత్తారు. చరిత్ర ఎప్పటికీ వారిని క్షమించదన్నారు. 9నగరాలుగా అమరా వతిని నిర్మించాలని ప్రణాళికలు చేశామన్న చంద్రబాబు 4 ఆఫీసు భవనాలు నిర్మించేస్తే రాజధాని అయిపోదని స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాల నిర్మాణం పూర్తి అయితే అభివృద్ధి ఆటో పైలట్‌గా జరిగిపోతుందని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచంలోని వేర్వే రు ప్రాజెక్టులు ఈ మోడల్‌లోనే అభివృద్ధి అయ్యాయని చంద్రబాబు అన్నారు.ప్రస్తుతం పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతోంది. గ్యాస్ లాంటి సమస్యలు వచ్చాయి అని చంద్రబాబు అన్నారు సప్లై చైన్ దెబ్బతింది. ధరలు పెరుగుతాయి అన్నారు.అలాంటి సంక్షోభాలను ఎంత సమర్ధంగా ఎదుర్కొగలం అన్నదే కీలకమని చంద్రబాబు అన్నారు.2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం. దానికి చోదకశక్తిగా అమరావతి నిలుస్తుంది అన్నారు.అమరావతి సెల్ఫ్ సస్టెయినబుల్, మోనిటైజేషన్ ప్రాజెక్టు అని పదేపదే చెబుతున్నాం అన్నారు.భివృద్ధి జరుగుతుంటే భూమి విలువలు పెరుగుతాయి. దీనిపై ఇష్టానుసారంగా మాట్లాడటం సరికాదు. 2029లో మళ్లీ ప్రధాని మోదీతో ఈ ప్రాజెక్టులన్నీ ప్రారంభిం పచేస్తాం. అమరావతి అజేయం, శాశ్వతం, అన్‌స్టాపబుల్. దీనికి అడ్డంకి కలిగించాలని చూస్తే వారివి పగటి కలలుగానే >>2



## అమరావతికి త్వరలో కొత్త పిన్‌కోడ్

### రెండు, మూడు రోజుల్లో గెజిట్ విడుదల

**విజయవాడ,ఏప్రిల్ 3,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతికి త్వరలోనే సరికొత్త పిన్ కోడ్‌ను తపాలా శాఖ విడుదల చేయనున్నది, అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బిల్లు ఆమోదం పొందిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకంతో ఈ బిల్లు ఒకటి రెండు రోజుల్లో గెజిట్‌గా మారనుంది. ఈ క్రమంలో అమరావతి నూతన రాజధానికి త్వరలోనే సరికొత్త పిన్ కోడ్‌ను తపాలా శాఖ విడుదల చేయనుంది. దీంతో ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధాని అమరావతిగా భారత తపాలాశాఖ ద్వారా అధికారి >>2

## సూక్ష్మసేద్యంలో ఎపి టాప్

**విజయవాడ ఏప్రిల్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** సూక్ష్మసేద్య విధానం అమల్లో ఏపీ దేశంలోనే మొదటి స్థానంలోకి చేరింది. రాష్ట్రవ్యాప్తంగా 2025-26 సంవత్సరంలో 3.15 లక్షల ఎకరాల్లో సూక్ష్మసేద్యం అమలు చేశారు.మొత్తం 1,08,143 మంది రైతులకు లబ్ధి కలిగింది. గుజరాత్, తమిళనాడు, రాజస్థాన్ రాష్ట్రాలు తర్వాత స్థానాల్లో నిలిచాయి. సాగు చేసిన ప్రధాన పంటలు: టమాటా, ఆయిల్‌పామ్, మిరప, మామిడి, బత్తాయి, అరటి, కొబ్బరి, దానిమ్మ, ఉల్లి, వేరుశనగ, మొక్కజొన్న, పత్తి, పప్పుధాన్యల పంటలు. ఎస్సీ ఎస్టీ రైతులకు కేంద్రం 55% రాయితీ ఇవ్వగా రాష్ట్ర ప్రభుత్వం 100% చొప్పున అమలు చేసింది. చిన్న చిన్న రైతులకు కేంద్రం 55% రాయితీ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం 90% రాయితీ వర్తింపజేసింది. ఇతర రైతులకు కేంద్రం 45% చొప్పున రాయితీ అమలు చేయగా రాష్ట్రంలో మాత్రం రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లోని మధ్య తరగతి రైతులకు 90% రాయితీ , ఇతర జిల్లాల్లోని వారికి 70% చొప్పున రాయితీ ఇచ్చారు. బిందు సేద్యం కింద 92,505 మంది రైతులకు 2.68 లక్షల ఎకరాల్లో పరికరాలు అందించారు. 15,638 మంది రైతులకు 18,585 ఎకరాల్లో తుంపర సేద్య పరికరాలు అమర్చామని ఉద్యానశాఖ డైరెక్టర్ >>2



## విజయ పాలు రూ.2 పెంపు

### పెరుగు బకెట్లపై రూ.30 హెచ్చింపు

**విజయవాడ,ఏప్రిల్ 3,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా మిల్క్ యూనియన్ (విజయా డెయిరీ)పాల ధరలు పెంచుతూ నిర్ణయంతీసుకుంది. ఏడు రకాల పాలపై లీటరుకు రూ.2 ఎంచారు. పెరుగు బకెట్లపై రూ.10నుంచి రూ.30 వరకు పెంచారు. ఒకస్టాండర్డ్ మిల్క్ పెరుగు బకెట్ 10కేజీలపై రూ.40పెంచారు. పెంచిన ధరలు ఈనెల 4వతేదీ నుంచి అమల్లోకి వస్తా యని, నెలవారీ కార్డులు కొన్న వారికి ఏప్రిల్ 9వ తేదీ వరకు పాత ధరలు వర్తిస్తాయని యూనియన్ చైర్మన్ >>2



## ఘోర ప్రమాదం

### ప్రైవేటు బస్సు, బైక్ ఢీ

## ముగ్గురు మృతి

**ఎలమంచిలి ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** మండలంలోని గురువారం అర్ధరాత్రి చోటు చేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం మూడు కుటుంబాలలో తీరని విషాదం నింపింది. రూరల్ ఎస్సై ఉపేంద్ర స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గురువారం రాత్రి సుమారు 11:45 నిమిషాలకు పోతిరెడ్డి పాలెం కోడలి వద్ద జాతీయ రహదారిపై యూటర్న్ తీసుకుంటున్న పల్సర్ మోటార్ సైకిల్‌ను >>2

## 73 మండలాల్లో నేడు తీవ్ర వడగాడ్పులు

**సచివాలయం,ఏప్రిల్ 3,ప్రభాతవార్త :** శనివారం 73మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 17 మండలాల్లో వడగాల్పులు, ఆదివారం 32మండలాల్లో తీవ్ర వడగాలులు,21మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఎండ తీవ్రత పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శనివారం శ్రీకాకుళం జిల్లాలో 16, విజయనగరం 24,పార్వతీపురం మన్యం 15, అల్లూరి 3, పోలవరం 9, అనకాపల్లి 2, కాకినాడ 3, తూర్పు గోదావరి 1 తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వెల్లడించారు.అలాగే శ్రీకాకుళం 2, పోలవరం 2,అనకాపల్లి 1, కాకినాడ2, తూర్పు గోదావరి 3, ఏలూరు 4, ఎన్టీఆర్ 1, >>2

## విశాఖజోన్ లోకి మరో 7 స్టేషన్లు

### రైల్వే బోర్డు కీలక నిర్ణయం




**విజయవాడ,ఏప్రిల్ 3,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ జోన్‌లోకి కొత్తగా ఏడు రైల్వే స్టేషన్లు రానున్నాయి. రాష్ట్రంలోని పలాసఇచ్ఛాపురం సెక్షన్ ఇప్పటి వరకు ఒడిశాలోని ఖుర్దా డివిజన్‌లో కొనసాగింది. అయితే తాజాగా ఈ రెండు ప్రాంతాలను విశాఖ డివిజన్ పరిధిలోకి మారు స్తూ రైల్వే బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో విశాఖ జోన్‌కు ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ 'ఖుర్దా' డివిజన్ పరిధిలోని 7 స్టేషన్లు బదిలీ చేస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. విశాఖ కేంద్రంగా ఉన్న సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌కు మారుస్తూ రైల్వేశాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ మేరకు సౌత్ కోస్ట్, ఈస్ట్ కోస్ట్ జనరల్ మేనేజర్లకు రైల్వే బోర్డు నుంచి ఇప్పటికే ఉత్తర్వులు అందాయి. ఈ నిర్ణయంపై ఉత్తరాంధ్ర వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి 'ఖుర్దా' డివిజన్‌లో కొనసాగితే ఆసెక్షన్ ఒడిశాలోని భువనేశ్వర్ కేంద్రంగా ఉన్న "ఈస్ట్ కోస్ట్ జోన్" పరిధిలోకి వెళ్లిపోయేది.విశాఖ కేంద్రంగా ప్రక టించిన దక్షి ణ కోస్తా రైల్వేజోన్ పై ఏ క్షణమైనా పూర్తిస్థాయి ప్రకటన వచ్చే అవకాశం ఉందని దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. దక్షిణ కోస్తా రైల్వేజోన్ కు సంబంధించిన భవనం సిద్ధం అవుతుందని, అధికారుల బదిలీల ప్రక్రియ కొన సాగుతుందన్నారు. జోన్ పరిధి, ఎన్ని కిలోమీ టర్లు ఉంటుంది, ఏయే డివిజన్లు ఉంటాయి, వాటి పరిధి, స్టేషన్లు, ఇతరత్రా వివరాలన్నీ ఏ క్షణంలో అయినా వెలువడచ్చన్నారు. కాజీపేట డివిజన్ పై సౌత్ కోస్ట్ మధ్య రైల్వే ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, అసలు డివిజన్ ఏర్పాటు ఆలోచనే లేదని స్పష్టం చేశారు. రైల్ నిలయంలో జరిగిన మీడియా సమావేశంలో జోన్ ఏర్పాటుకు సంబం ధించిన అంశాలను ఆయన ప్రస్తావిం చారు. 2025 -26సంవత్సరంలో జోన్ నమోదు చేసిన అత్యుత్తమపనితీరు వివరాలను వెల్లడించారు.

పేర్ని నానిపై కేసు నమోదు 3లో

## రాజధాని చట్టభద్రత ఇక చిరస్థాయి

### ప్రధాని మోడీ, కేంద్రహోంమంత్రి అమిత్‌షా ప్రత్యేక శ్రద్ధవల్లే అమరావతి పాస్

### విపక్షం దుష్ప్రచారం కొట్టుకుపోయింది

### అభివృద్ధి పనులు వేగంగా పూర్తి: మంత్రి లోకేష్



**విజయవాడ,ఏప్రిల్3,ప్రభాతవార్తప్రతినిధి:**అమరావతికి చట్టభద్రత లభించిన రోజు చరిత్రలో చిరస్థాయిగా నిలబడుతుందని రాష్ట మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. 5 కోట్ల ఆంధ్రులు గెలిచిన రోజు. అమరావతి రైతులు గెలిచిన రోజు. అమరావతి మహిళలు గెలిచిన రోజు అని స్పష్టం చేసారు.మంత్రి లోకేష్ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో, ఆంధ్రులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తొలుత మనందరం మద్రాసు రాజధానిగా మద్రాసు స్టేట్ లో ఉన్నామని, దాని తర్వాత పొట్టి శ్రీరాములు చేసిన 58 రోజుల దీక్ష, ప్రాణత్యాగం వల్ల భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. అందులో భాగంగా కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. మూడేళ్ల తర్వాత ఒక ఒప్పందం వల్ల మళ్లీ తెలంగాణ,ఆంధ్ర కలిపి హైదరాబాద్ రాజధానిగా రాష్ట్రంఏర్పాటైందని అన్నారు. 58 సంవత్సరాలు కష్టపడి, చెమటోడ్చి అటు తెలంగాణా, ఇటు ఆంధ్రప్రజలు కలసికట్టుగా హైదరాబాద్ ను అభివృద్ధి చేసుకున్నామని, ఒక చీకటిరోజు పార్లమెంటులో ఎలాంటి చర్చ జరగకుండా టీవీలు కట్టేసి, తలుపులు మూసేసి ఆంధ్రరాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించారని విమర్శించారు.

**ప్రధాని ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు :** ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత టీమ్ 11 అనేక దుష్ప్రచారాలు చేసిందని, ఇప్పుడు కూడా చేస్తున్నారని లోకేశ్ వాపోయారు. మళ్లీ పొరపాటున అధికారంలోకి వస్తే 3 రాజధానులు చేస్తామని ఇప్పుడు కూడా చెబుతున్నారని ధ్వజమెత్తారు. వారి తప్పుడు ప్రచారం ఆంధ్రరాష్ట్రానికి, అమరావతికి రావాల్సిన పెట్టుబడులు నెమ్మదించాయని అన్నారు. ఇప్పటికే చాలా నష్టపోయాం, మా భవిష్యత్తు ఏమిటని రైతుల్లో కూడా ఆందోళన వచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి ఏకైక శాశ్వత రాజధానిగా చట్టబద్ధత ఉండాలని రైతులంతా కోరారని, అందులో భాగంగా సభలో రోజంతా దీనిపై చర్చించినట్లు తెలిపారు. అమరావతే శాశ్వత రాజధానిగా ఉండాలని ఏక్రగీవంగా శాసనసభలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించారుని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్‌షా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పార్లమెంటులో బిల్లుపాస్ చేయించేందుకు >>2



శుక్రవారం విశాఖలో మాట్లాడుతున్న రాజ్‌నాథ్ సింగ్

## ఐఎన్ఎస్ తారాగిరి జలప్రవేశం

### నేవీ అమ్ముల పొదిలోకి అత్యాధునిక అస్త్రం

**విశాఖపట్నం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** ఆత్మనిర్భర్ భారత్‌తో దేశం శరవేగంగా దూసుకెళ్తోంది. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించడంలో కీలక ముందడుగు పడింది. నౌకాదళ అమ్ముల పొదిలో మరో అత్యాధునిక అస్త్రం చేరింది. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన స్టెల్త్ ఫ్రిగేట్ యుద్ధనౌక ఐఎన్ఎస్ తారాగిరి జలప్రవేశం చేసింది. విశాఖ నేవల్‌డాక్‌యార్డులో శుక్రవారం ఈనౌకను కేంద్రరక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ జాతికి అంకితంచేశారు. ఈ కార్యక్రమంలో సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్,నేవీ చీఫ్ దినేశ్ కె.త్రిపాఠి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ముంబయిలోని మజగావ్ డాక్స్ లిమిటెడ్ నిర్మించిన ఈ యుద్ధ నౌక సముద్ర రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. నీలగిరి శ్రేణి17 ఏలో ఇది నాలుగోది. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా 75 శాతానికిపైగా స్వదేశీ సాంకేతిక పారిశ్రామిక రక్షణ ఉత్ప త్తుల తయారీ సంస్థలు ఇందులో భాగస్వామ్యమైనట్టు నేవీ వర్గాలు పేర్కొన్నాయి. శత్రువుల రాడార్ >>2



తారాగిరి జలనప్రవేశ దృశ్యం

## వడివడిగా ఎన్‌హెచ్ ప్రాజెక్టులు

### కేంద్రరోడ్లు, హైవేశాఖ సెక్రటరీతో మంత్రి జనార్దన్ రెడ్డి భేటీ

### జాతీయ రహదారుల విస్తరణకు సహకరించాలని కోరిన మంత్రి



శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర రోడ్లు, రవాణా హైవేశాఖ సెక్రటరీని సత్కరిస్తున్న మంత్రి జనార్దనరెడ్డి

**విజయవాడ, ఏప్రిల్ 3,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోని మోడీ ఆధ్వర్యంలో ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలోని చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సమన్వయంతో ఏపీలో ఎన్‌హెచ్ ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగుతున్నాయని ఆర్‌అండ్‌బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. ఏపీలో ప్రస్తుతం జరుగుతున్న జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టుల మంజూరు, విస్తరణ పనుల అమలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కేంద్ర రోడ్లు, రవాణా హైవే శాఖ సెక్రెటరీ ఉమాశంకర్ ను కలిసి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కోరడం జరిగింది. నేడు ఢిల్లీలో కేంద్రరోడ్లు, రవాణా మరియు హైవే శాఖ కార్యాలయంలో ఆశాఖ సెక్రటరీ ఉమా శంకర్ టీ ఆర్ బిశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి. కృష్ణబాబుతో కలిసి సమావేశం కావడం జరిగింది. అనంతరం ఆయనకు తిరుమల వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందజేసి రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణకు సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సమా వేశంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం జరుగుతున్న జాతీయ రహదారుల అభివృద్ధి, విస్తరణ పనులు, పెండింగ్ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై మోర్త సెక్రటరీతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీలో జాతీయ రహదారుల అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేయాలని మంత్రి కోరారు. >>2



శుక్రవారం కువైట్‌లో చమురు శుద్ధి కర్మాగారంపై ఇరాన్ క్షిపణి దాడి జరిపిన దృశ్యం

## అమెరికా ఫైటర్ జెట్ల కూల్చివేత

### గల్ఫ్‌దేశాల్లోని 8 వంతెనలు కూల్చివేయాలని ఇరాన్ టార్గెట్

### హార్ముజ్ జలసంధిని తెరిపించి తీరుతాం: ట్రంప్

### ట్రంప్‌కు ఆయన స్టైల్‌లోనే జవాబిస్తాం: ఇరాన్ 2లో

4-4pg2exHMNWJQE.qxd:4-4pg2exHMNWJQE.qxd 1/1/02 7:05 AM Page 1



# 'అరిదమన్' పదం కాదు.. ఒక శక్తి

## యుద్ధనౌక 'తారాగిరి'ని లాంఛనంగా జలప్రవేశం చేసిన రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**విజయవాడ,ఏప్రిల్ 3,ప్రభాతవార్తప్రతినిధి:** అరిదమన్ అనేది ఒక పదం కాదని.. ఒక శక్తి అని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభివర్ణించారు.భారత నౌకాదళంలో మరో శక్తివంతమైన అస్త్రం చేరింది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అణుశక్తితో రూపొందించిన జలాంతర్గామి ఐఎన్ ఎస్ అరిదమాన్ రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్.ను లాంఛనంగా ప్రవేశపెట్టారు ఫలితంగా అణు నావికాదళ విభాగం మరింత బలోపేతం అయింది. అంతకుముందు అత్యాధునిక యుద్ధ నౌక ఐఎన్ఎస్ తారాగిరి శుక్రవారం జలప్రవేశం చేసింది. విశాఖ నేవల్ డాక్ యార్డులో జరిగిన కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా దీన్ని కమిషన్ చేశారు. ఈ కార్యక్రమానికి సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్, నౌకాదళ అధిపతి దినేశ్ కె.త్రిపాఠి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. భారత్ అత్యంత గోప్యంగా షిప్ సబ్‌మెర్సిబుల్ బాలిస్టిక్ న్యూక్లియర్ ప్రాజెక్ట్ ను తీసుకువచ్చింది. ఈ ప్రాజెక్ట్ కింద ఐఎన్ఎస్ అరిహంత్ మొదటి నౌక కాగా, దాని తర్వాత ఐఎన్ఎస్ అరిఘాట్ అనే మరో నౌక వచ్చింది. తాజాగా మూడో నౌక ఐఎన్ ఎస్ అరిదమాన్‌ను కమిషన్ చేశారు.



శుక్రవారం విశాఖలో నావికా దళం గౌరవ వందనం స్వీకరిస్తున్న రాజ్‌నాథ్ సింగ్

విశాఖపట్నంలో నిర్మించిన ఐఎన్ఎస్ అరిదమాన్‌ను ఈ నౌకను అనేక నెలల పాటు సముద్ర పరీక్షలు చేసిన తర్వాత నౌక దళంలోకి ప్రవేశపెట్టారు. ఐఎన్ఎస్ అరిహంత్ భారత్ మొట్టమొదటి స్వదేశీ అణు జలాంతర్గామి. దీనిని జూలై 2009లో ప్రారంభించి 2016లో నౌకాదళంలోకి ప్రవేశపెట్టారు. రెండో నౌక ఐఎన్ ఎస్ అరిఘాట్‌ను ఆగస్టు 2024లో ప్రవేశపెట్టింది. అణుశక్తితో నడిచే జలాంతర్గాములను కలిగి ఉన్న కొన్ని దేశాల జాబితాలో భారత్ కూడా చేరింది. ప్రస్తుతం అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా వద్ద ఈ జలాంతర్గాములు ఉన్నాయి. 49 మీటర్ల పొడవు, 17.8 మీటర్ల వెడల్పుతో 6,670 టన్నుల బరువు ఉండే ఐఎన్ఎస్ తారాగిరి కంబైన్డ్ డీజిల్/గ్యాస్ ఆధారిత ప్లాంటుతో సముద్ర జలాల్లో గంటకు 28 నాట్స్ వేగంతో ప్రయాణించగలదు.

## ఐఎన్ఎస్ తారాగిరి జలప్రవేశం

>> లకు చిక్కుకుండా అత్యంత రహస్యంగా పనిచేయడం దీని ప్రత్యేకత. గాలిలోని లక్ష్యాలు, ఉపరితలంతో పాటు సముద్రగర్భంలోని జలాంతర్గాములను ఏకకాలంలోనే ఇది ఎదుర్కోగలదు. గతేడాది నవంబరు 28న ఐఎన్ఎస్ తారాగిరిని నేవీకి అప్పగించారు.మొత్తం 149 మీటర్ల పొడవు, 17.8 మీటర్ల వెడల్పు ఉండే ఈ యుద్ధ నౌక బరువు 6,670 టన్నులు. కంబైన్డ్ డీజిల్ లేదా గ్యాస్‌తో సముద్ర జలాల్లో గంటకు 28 నాట్స్ వేగంతో ఐఎన్ఎస్ తారాగిరి ప్రయాణించగలదు. దీనిలో స్టెల్త్ ఫ్రిగేట్‌తో కూడిన ఆధునిక సాంకేతికత ఉంది. బరాక్8 వంటి విమాన విధ్వంసక, బ్రహ్మోస్ నౌకా విధ్వంసక క్షి పణులు ఇందులో ఉన్నాయి. యాంటీసబ్‌మెరైన్ వార్ఫేర్ వ్యవస్థ, శత్రువుల జాడ, ప్రమాదాన్ని ముందే గుర్తించే రాడార్ వ్యవస్థ ఇందులో ఉంది.ఇక, 1980 నుంచి 2013 వరకు నౌకదళానికి సేవలందించిన పాతతరం ఐఎస్ఎస్ తారాగిరి వారసత్వాన్ని ఇది కొనసాగించనుంది. స్టెల్త్, ఆటోమేషన్, అద్భుతమైన పోరాట శక్తి కలయికతో రూపుదిద్దుకున్న కొత్త తారాగిరి భారత రక్షణ ఉత్పాదక వ్యవస్థ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెబుతుందని షిప్ కమాండింగ్ ఆఫీసర్ హేమంత్ గోపాల్ తెలిపారు. హిందూ మహాసముద్రంలో చోటుచేసుకుంటోన్న భౌగోళిక పరిణామాల దృష్ట్యా ఐఎన్ఎస్ తారాగిరి నౌకాదళానికి కీలకంగా మారనుంది.

## ఇక చిరస్థాయి

>> చొరవచూపారని వెల్లడించారు.

యావత్ భారతదేశం అండగా నిలబడింది: ఒకే ఒక్క పార్టీ తప్ప మొత్తం భారతదేశం ఆంధ్ర రాష్ట్రానికి అండగా నిలబడిందని అన్నారు. చాలామంది ఈరోజు రాజ్యసభలో మాట్లాడారని తెలిపారు. 'అమరావతికి మద్దతివ్వడం ప్రారంభం మాత్రమే, అంతా ఆంధ్రప్రదేశ్ కు అండగా నిలబడాలని, ఇప్పటికే అనేక ఇబ్బందులు ఎదుర్కొంది. అయిదేళ్లు చాలా నష్టపోయింది. టీమ్11 పార్టీ మినహా మేమంతా అండగా ఉంటామని అన్నిపార్టీలు కలసికట్టుగా మద్దతునిచ్చాయి. బీజేపీ, జనసేన, జేడీయు, అటుపక్కన కాంగ్రెస్, టీఎంసీ, ఆమ్ ఆద్మీ పార్టీ, సమాజ్‌వాది పార్టీ ఇలా అందరూ ముక్తకంఠంతో ఏపీ శాశ్వత రాజధాని అమరావతి అని మాట్లాడారు. ఈరోజు కూడా రాజ్యసభలో కరెక్టుగా 11పార్టీలు మాట్లాడాయి. గత పాలకులు చేసిన పొరపాట్లకుగాను 11 నెంబర్ వారిని వెంటాడుతోంది. ఒకపార్టీ మాత్రం వాకౌట్ చేసింది. అది ప్యాషనో, మరేమిటో సీసీడీ (క్రెడిట్ చోరీ డిజార్డర్) ఉన్న వ్యక్తిని మీరంతా అడగాలి. మొత్తం భారతదేశం ఈరోజు ఆంధ్రులకు అండగా నిలబడింది. ఇందుకు రాష్ట్రప్రజలంతా గర్వపడాలి. మాపై ఉంచి నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం. తప్పనిసరిగా అమరావతి పనులు పూర్తిచేస్తాం. ప్రధానిమంత్రి మోడీజీని తీసుకెళ్లి నూతన రాజధానికి రిబ్బన్ కటింగ్ చేయించే బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుంది. 5 కోట్ల ఆంధ్రులు గర్వపడేవిధంగా అమరావతిని అభివృద్ధి చేస్తాం. రాజధానితోపాటు అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటాం" అని లోకేశ్ వివరించారు

అశాస్త్రీయ రాష్ట్ర విభజన దారుణం

విభజన ఎంత దారుణంగా జరిగిందంటే షెడ్యూల్ 9, 10 సంస్థలు ఇప్పటికీ అటు తెలంగాణ, ఇటు ఆంధ్ర రాష్ట్రానివో తేలని దుస్థితి నెలకొందని అన్నారు. అశాస్త్రీయంగా జరిగిన విభజన వల్ల ఇప్పుడు కూడా తెలుగు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆనాడు హైదరాబాద్ లో గల శాసనసభలో ఏపీ అసెంబ్లీ సమావేశం జరిగిందని, ఆ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చాలా స్పష్టంగా అటు ఉత్తరాంధ్రకు, ఇటు రాయలసీమకు సమ దూరంలో రాజధాని ఉండాలని చెప్పారని గుర్తు చేశారు. ఆ రాజధాని అమరావతి అని ఆనాడు ప్రకటించారని అన్నారు. ఆ సమయంలో అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపిస్తామని చెప్పారని, అందులో భాగంగా రైతులు ముందుకొచ్చి భూములు ఇచ్చారని అన్నారు. ప్రధానమంత్రి స్వయంగా వచ్చి అమరావతి పనులకు శంకుస్థాపన చేశారని అన్నారు.

# రబీ ధాన్యం సేకరణకు సర్వం సిద్ధం

## 23 లక్షల మెట్రిక్ టన్నులు ప్రభుత్వ లక్ష్యం

### రేపటి నుండే రబీ సీజన్ ధాన్యం సేకరణ.. మంత్రులు నాదెండ్ల మనోహార్, కందుల దుర్గేష్.



**రాజమహేంద్రవరం, ఏప్రిల్3,ప్రభాతవార్త ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి.** రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం రబీ ధాన్యం సేకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సంయుక్తంగా ప్రకటించారు.శుక్రవారం నిడదవోలులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఖరీఫ్ సీజన్‌ను కూటమి ప్రభుత్వం అత్యంత విజయవంతంగా ముగించిందని మంత్రులు తెలిపారు.శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వంటి ప్రాంతాల్లో సాగు ఆలస్యమైనప్పటికీ, అక్కడ రికార్డు స్థాయిలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించబోతున్నామని వెల్లడించారు. రేపటి నుండే ధాన్యం సేకరణ ప్రారంభించ బోతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం గత రబీలో 22 లక్షల లక్ష్యానికి గానూ 19.84 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి రికార్డు సృష్టించిందని గుర్తు చేశారు. 2.01 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 4,575 కోట్లు కేవలం 48 గంటల్లోనే జమ చేసి రైతులకు అండగా నిలిచామన్నారు. ఈ రబీలో 23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణే లక్ష్యంగా పెట్టుకున్నా మన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,917 సేకరణ కేంద్రాలు ఈ వారంలోనే అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. రైతుల కోసం 5.40 కోట్ల గన్ని బ్యాగులు, రవాణాకు 17,262 వాహనాలను సిద్ధం చేశామని ప్రకటించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా కల్లాల వద్దే, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గోదాలు అందిస్తామన్నారు.24 గంటల్లోనే డబ్బులు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే 2,411 రైస్ మిల్లులు బ్యాంకు గ్యారంటీలు సమర్పించాయని వివరించారు. మిల్లుల వద్ద రైతులు వేచి ఉండే అవసరం లేకుండా పర్యవేక్షణ ఉంటుందన్నారు. "రైతు తెచ్చిన పెట్టుబడికి వడ్డీ భారం పడకుండా ఉండాలనే ఉద్దేశంతోనే 48 గంటల్లో నగదు జమ చేస్తున్నాం. 98 శాతం మంది రైతులు ఈ విషయంలో సంతోషంగా ఉన్నారు" అని వారు తెలిపారు. ధాన్యం తేమ శాతం విషయంలో రైతులను ఇబ్బంది పెట్టే మిల్లర్లను ఉపేక్షి ంచేది లేదని మంత్రులు హెచ్చరించారు. రాష్ట్రంలో గ్యాస్ కొరత క్రమంగా తొలుగుతోందని మంత్రి నాదెండ్ల మనోహార్ తెలిపారు. మార్చి రెండో వారంలో రోజుకు 5 లక్షల వరకు పెరిగిన బుకింగ్స్, ఏప్రిల్ 2 నాటికి 2.97 లక్షలకు తగ్గాయని వివరించారు. ఇప్పటికే 2,52,520 డెలివరీలు పూర్తి చేశామని, అంతర్జాతీయ పరిస్థితులు చక్కబడుతున్న నేపథ్యంలో ఈ వారంలో బ్యాక్‌లాగ్ మొత్తం క్లియర్ అవుతుందని స్పష్టం చేశారు.

# అమెరికా ఫైటర్ జెట్ల కూల్చివేత

**టెహ్రాన్, జెరూసలెం,వాషింగ్టన్, ఏప్రిల్ 3:** రోజురోజుకూ ఉధృతం అవుతున్న ఇరాన్ యుద్ధం వ్యూహాలు మారుతున్నాయి. ముందురోజు ఇరాన్‌లోని బీవన్ వంతెనను ఇజ్రాయెల్, అమెరికా సేనలు కూల్చివేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. గల్ఫ్ మండలిలోని దేశాల్లో కీలకంగా ఉన్న ఎనిమిది వంతెనలనున పేల్చివేస్తామని ఇరాన్ అల్టిమేటమ్ జారీచేయడంతో గల్ఫ్‌దేశాల్లో ఆందోళన మొదలయింది. అలాగే యుద్ధంలో ఇరాన్ తన ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించి ఎఫ్-35 యుద్ధవిమానాన్ని సైతం కూల్చివేసినట్లుప్రకటించింది. అంతేకాకుండా పారాచ్యూట్‌ల సాయంతో కిందకు వచ్చిన పైలట్‌ను కూడా తమ అదుపులోనే ఉంచినట్లు ఇరాన్‌ప్రకటించడంతో అమెరికా ఇపుడు మరింత గందరగోళపరిస్థితిని ఎదుర్కొంటున్నది. వరుసగా అమెరికా రెండో యుద్ధవిమానం కూల్చివేసామని ప్రకటించింది. ఇదిలా ఉంటే నెలరోజులకుపైగా ఇజ్రాయెల్; అమెరికాలు దాడులుచేస్తున్నా ఇరాన్ సైనికసామర్థ్యం ఇప్పటికీ పటిష్టంగానే ఉందని అమెరికానిఘా వేగులు శ్వేతసౌధానికి నివేదిక ఇచ్చారు. దీనితోఅమెరికా మరింతగా ఒత్తిడికి లోనయింది. పెద్దసంఖ్యలో కక్షిపణులున్నాయని, తీరప్రాంత రక్షణ క్రూయిజ్ క్షిపణులు ఇరాన్‌వద్ద లెక్కకుమించి ఉన్నట్లు యుఎస్ నిఘా సంస్థలు నివేదిక అందించాయి. యుద్ధం కొనసాగింపులో సరైన రక్షణ వ్యూహం అనుసరించలేదన్న భావనతో అమెరికా ఆర్మీచీఫ్ ఆఫ్ స్టాఫ్ జనరల్ రాండీ జార్జిని తక్షణమే పదవినుంచి దిగిపోవాలని రక్షణమంత్రి పీటర్ హెగ్సెత్ ఆదేశించడం పెంటగాన్‌లో కలవరం కలిగించింది. వచ్చే మూడువారాల్లో మరింత తీవ్రస్థాయిలో మా దాడులుంటాయని ప్రకటించిన ట్రంప్‌నకు ఆయన స్టైల్‌లోనే జవాబిస్తామని ఇరాన్‌ప్రకటించింది. అలాగే అమెరికా మిత్రదేశాలపైనా దాడులు ముమ్మరంచేసింది. సౌదీలో అత్యంత ఖరీదైన రాడార్‌ను ధ్వంసంచేయగా దుబాయ్‌లోని ఒరాకిల్ డేటాసెంటర్‌పైనా దాడిచేసినట్లు ఇరాన్ ప్రకటించుకుంది. అమెరికా విధించే ఆంక్షలకు ఇరాన్ ఎప్పటికీ లొంగదని అవమానకరరీతిలో ట్రంప్ దిగిపోవడమే తమ లక్ష్యమని ప్రకటించారు. యుద్ధంపై చర్చలకు రావాలంటే తమ షరతులు అంగీకరించాల్సిందేనని విదేశాంగమంత్రి అబ్బాస్ ఆరాగ్చి ప్రకటించారు. కువైట్‌లోని ప్రధాన చమురుశుద్ధికర్మాగారంపైనా ఇరాన్ క్షిపణులు దాడులుచేసాయి. ఇదిలా ఉంటే దాడులు ముమ్మరంచేసేందుకుగాను అమెరికా తన వ్యూహాలను మరింతపటిష్టంచేస్తోంది. పదాతి దళం కదలికలకోసం ప్రత్యేక రహదారులనే నిర్మించుకుంటోంది. ఈ దాడులతోనే యుద్ధం ముగిస్తామని ట్రంప్‌ప్రకటించిన సంగతి తెలిసిందే. కాగాయుద్ధంకోసం అమెరికాలో అత్యంత ప్రసిద్ధమైన యుఎస్ జెరాల్డ్‌ఫోర్డ్ మళ్లీ పశ్చిమాసియా జలాల్లోకి తరలివచ్చింది. సైనిక దళాలతోపాటు విమానాలు, ఇతర క్షిపణులుసైతం ఈ నౌకనుంచేప్రయోగించే వెసులుబాటు ఉంది. హార్ముజ్ జలసంధిని తెరిపించి తీరుతామని ప్రకటించినట్రంప్ ఆదిశగానే తన ప్రయత్నాలను ముమ్మరంచేస్తున్నారు.

## సూక్ష్మసేద్యంలో ఎపి టాప్

>> శ్రీనివాసులు తెలిపారు. వ్యయం ఎంత అనే అంశాన్ని గమనిస్తే మొత్తం ఖర్చు రూ.1232.86 కోట్లు, కేంద్ర రాష్ట్రాల రాయితీ రూ.1,030.42 కోట్లు, రైతుల వాటా రూ.202.44 కోట్లుగా ఉంటుంది.

## అమెరికా ఫైటర్‌జెట్‌నుంచి దూకేసిన పైలట్లు

### తమ అదుపులోనే ఉన్నట్లు ఇరాన్ ప్రకటన,ధృవీకరించని అమెరికా

**టెహ్రాన్, ఏప్రిల్ 3:** వరల్డ్ మిలిటరీ పవర్ అని అనుకున్న అమెరికాకు ఇరాన్ షాక్ ఇస్తోంది. ప్రపంచంలో అత్యాధునిక స్టెల్త్ జెట్ ఫైటర్ సీ35ను కూల్చేసినట్లు ఇరాన్ సైన్యం పేర్కొంది. ఐఆర్‌జిసి ఏరోస్పేస్ ఫోర్స్ దాడిలో దెబ్బతిన్న ఒక ఎఫ్35 ఫైటర్ జెట్ కుప్పకూలినట్లు వెల్లడించింది. ఈ యుద్ధ విమానం కూలిపోతున్న సమయంలో అందులోంచి పారాచ్యూట్ సాయంతో ఎజెక్ట్ అయిన అమెరికన్ పైలట్‌ను ఇరాన్ పట్టుకున్నట్లు తెలుస్తోంది. ఫైటర్ జెట్ నుంచి బయటకు దూకిన పైలట్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఐఆర్‌జీసీ అదుపులో ఉండవచ్చని ఇరాన్ మీడియా ఏజెన్సీ తస్నీమ్ శుక్రవారం నాడు పేర్కొంది. మిస్సింగ్ పైలట్ కోసం అమెరికా హెలికాప్టర్లు గాలిస్తున్నట్లు చెప్పింది.

## వడివడిగా ఎన్‌హెచ్ ప్రాజెక్టులు

>> దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో ఒక టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసి జాతీయ రహదారుల పనుల పెండింగ్ సమస్యలైన భూసేకరణ, అటవీ క్లియరెన్స్, రెవెన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తూ జాతీయ ప్రాజెక్టుల పనులు వేగంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహకరిస్తున్నామని తెలిపారు. నం ద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలో 2 లేన్ల రహదారిని రూ. 60 కోట్లతో 4 లేన్లగా మార్చే ప్రతిపాదనకు ఆమోదం తెలపాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. నూతన ప్రతిపాదనలకు అనుమతులు, పెండింగ్ సమస్యల పరిష్కారంపై మోర్త్ సెక్రటరీ సానుకూలంగా స్పందించడం జరిగింది. అదే సమయంలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన పలు ముఖ్యమైన జాతీ య రహదారి ప్రాజెక్టుల మంజూరు, అమలును వేగవంతం చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారుఎన్ హెచ్ 165 లో ఆకివీడు నుండి దిగమర్రు వరకు ఫోర్‌లేనింగ్ పనులు. ఎన్ హెచ్ 216 లో కిమీ 32 నుండి అమలాపురం - రావులపాలెం వరకు ఫోర్‌లేనింగ్ పనులు,ఎన్ హెచ్ 216 హెచ్ లో పెదన నుండి లక్ష్మీ పురం వరకు అభివృద్ధి పను లు. ఎన్ హెచ్ 365 బీబీ లో కిమీ 26 నుండి 45 వరకు పేవ్డ్ షోల్డర్లతో టూలేన్‌గా అభి వృద్ధి,ఎన్ హెచ్ 42 లో ముదిగుబ్బ నుండి కదిరి వరకు ఫోర్‌లేనింగ్ పనులు.ఎన్.హెచ్ 716 లో ముద్దనూరు నుండి కడప వరకు ఫోర్‌లేనింగ్ పనులు. ఎన్‌హెచ్ కడప-రాయచోటి విభాగంలో ఫోర్‌లేన్ టన్నెల్ నిర్మాణం ఎన్ హెచ్ 40లో చిత్తూరు పట్టణ పరిధిలో బైపాస్ రహదారి అభివృద్ధి,ఎన్ హెచ్ 544బ లో బుగ్గ నుండి కైప వరకు రహదారి అభివృద్ధి / అప్‌గ్రేడేషన్ పనులు. ఎన్ హెచ్ 167కె లో నల్లకాలువ నుండి వెలుగోడు వరకు అప్‌గ్రేడేషన్ పనులు మరియు మొదలైన పనులు గురించి.మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, మోర్త్ సెక్రటరీ దృష్టికి తీసుకొచ్చారు.ఈ ప్రాజెక్టులు అమలులోకి వస్తే రాష్ట్రంలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో పాటు, ట్రాఫిక్ సమస్యలు తగ్గి, ప్రాంతీయ అభివృద్ధి దోహదపడుతుందని మంత్రి తెలిపారు. అదే విధంగా, ఈ ప్రాజెక్టులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుండి అవసరమైన అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, మోర్త్ ప్రాంతీయ అధికారి హరికృష్ణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అమరావతికి త్వరలో కొత్త పిన్‌కోడ్

>> కంగా గుర్తింపు లభించనుంది. అడ్వకేట్, సామాజిక కార్యకర్త వి. రమేశ్ చంద్ర వర్మ దాఖలు చేసిన ఫిర్యాదుపై తపాలా శాఖ శుక్రవారం స్పందించింది. అలాగే రాజధాని ప్రాంతంలో జనరల్ పోస్ట్ ఆఫీస్ నిర్మాణానికి ఇప్పటికే భూమిని సేకరించినట్లు వెల్లడించింది. ఈ జీపీఓ నిర్మాణం పూర్తయిన వెంటనే సర్కిల్ కార్యాలయ అనుమతితో కొత్త పిన్ కోడ్‌ను కేటాయించనున్నట్లు తెలిపింది. ఆధార్, పాస్‌పోర్ట్ సేవలతో పాటూ ప్రత్యేక పిన్ కోడ్ కోసం అడ్వకేట్ రమేష్ చంద్ర వర్మ ఇచ్చిన సూచనలను తాము పరిగణనలోకి తీసుకుంటామని పోస్టల్ శాఖ స్పష్టం చేసింది. అంతవరకు ప్రస్తుతం ఉన్న సబ్‌ఆఫీసుల ద్వారా ఈ సేవలు కొనసాగుతాయని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన (సవరణ) బిల్లు 2026 నేపథ్యంలో రైతుల సంక్షేమం, పాలనా సౌలభ్యం కోసం సాగించిన ఈ పోరాటంలో ఇది కీలక అడుగు అని అడ్వకేట్ రమేశ్ చంద్ర వర్మ వెల్లడించారు.

## ఫార్మాఉత్పత్తులపై 100 శాతం ట్రంప్ టారిఫ్

### మళ్లీ సుంకాల బాంబు పేల్చిన అమెరికా అధ్యక్షుడు

**వాషింగ్టన్, ఏప్రిల్ 3:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈసారి ఫార్మా ఉత్పత్తులపై సుంకాల పిడుగు వేశారు. దేశీయ భద్రత, సరఫరా వ్యవస్థలో ఎదురవుతున్న సమస్యలను కారణంగా చూపుతూ.. విదేశాల నుంచి దిగుమయ్యే కొన్ని పేటెంట్ ఔషధాలపై 100శాతం సుంకాలు విధించారు. అమెరికాలోనే ఎక్కువ ఉత్పత్తి చేసేలా ఔషధ తయారీదారులపై ఒత్తిడి తెచ్చేందుకు ట్రంప్ ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తోంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదించిన ఈ కొత్త సుంకం, అమెరికాతో సుంకాల ఒప్పందాలు లేని దేశాలలో, ప్రభుత్వంతో అత్యంత ప్రాధాన్య దేశ ధరల ఒప్పందాలు లేని కంపెనీలు తయారు చేసిన పేటెంట్ పొందిన ఔషధాలకు వర్తిస్తుంది. వైట్ హౌస్ ప్రకటన ప్రకారం, కొన్ని పెద్ద కంపెనీలు తయారు చేసిన ఉత్పత్తులపై సుంకాలు 120 రోజుల్లో అమల్లోకి వస్తాయి, అయితే చిన్న తయారీదారుల వస్తువులపై మరో 180 రోజుల వరకు ప్రభావం ఉండదు. వైట్ హౌస్‌తో ఒప్పందాలు కుదుర్చుకునే ప్రధాన ఆర్థిక వ్యవస్థల నుండి దిగుమతులపై సుంకాలు 15శాతం వద్ద పరిమితం చేయబడతాయి. ఇందులో యూరోపియన్ యూనియన్, దక్షి ణ కొరియా, జపాన్, స్విట్జర్లాండ్, లీచ్‌టెన్‌స్టెయిన్ ఉన్నాయని ఆ ప్రకటన తెలిపింది. అయితే, అమెరికా ప్రభుత్వంతో "మోస్ట్ ఫేవర్డ్ నేషన్"(ఎంఎఫ్ఎన్) ధరల ఒప్పందం కుదుర్చుకుని, అమెరికాలో తయారీ యూనిట్లను నిర్మిస్తున్న కంపెనీలకు సుంకాల నుంచి పూర్తి మినహాయింపు లభిస్తుంది.



వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత వైవి.సుబ్బారెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఉపరాష్ట్రపతి సిపి.రాధాకృష్ణన్‌ను కలిసిన దృశ్యం. ప్రతినిధి బృందంలో మిధున్‌రెడ్డి, అయోధ్యరెడ్డి, డాక్టర్ గురుమూర్తి, గొల్లబాబురావు ఉన్నారు.

# శ్రీరాముని ఆశీర్వాదంతో అమరావతి వెలుగులు

>> మిగిలిపోతాయి. అమరావతి ప్రజా రాజధాని. రాష్ట్రంలోనూ, రాజధానిలోనూ ప్రజలు నిత్యం ఆనం దంగా ఉండేలా చూడాలని నేను నిత్యం భగవంతుడ్ని వేడుకుం టూనే ఉంటాను. తుగ్లక్‌లు కొత్తగా పాలనలోకి వచ్చి రాజధానిని ప్రతీ సారీ మారుస్తామంటే ఎలా.? దీనికి ఓ అర్థం ఉంటుందా. పార్లమెంటు శాశ్వత రాజధాని అని చట్టం చేస్తే దానిని కూడా మార్చేస్తామని మాట్లాడతారా. ఇదేం రాజకీయం మని చంద్రబాబు వ్యాఖ్యానించారు తుగ్లక్ లు కొత్తగా పాలనలోకి వచ్చి రాజధానిని ప్రతీ సారీ మారుస్తామంటే ఎలా.? అన్నారు.దీనికి ఓ అర్థం ఉంటుందా.ఇలాంటి నాయకులు ఉండటం రాష్ట్ర దౌర్భాగ్యం, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కూడా అవహేళన చేసి మాట్లాడతారా? ప్రజలకు, ప్రజాధనానికి నష్టం జరిగేలా వ్యవహరిస్తారా మాట్లాడతారా. ఇదొక విచిత్రమైన పరిస్థితి ప్రజలకు సంక్షేమం, జీవన ప్రమాణాలను కల్పించటంపైనే ఎవరైనా మాట్లాడుకోవాలి. కానీ ఇలాంటి వారిపట్ల మాట్లడటం కూడా అనవసరమన్నారు. సీఆర్డీఏ నోటిఫై చేసిన ప్రాంతం అంతా రాజధాని అవుతుంది. ఈ ప్రాంతానికి అంతా చట్టబద్దత వస్తుంది. ప్రపంచం అంతా ఒకవైపు మాట్లాడితే, ఒక పార్టీ, వ్యక్తి మాత్రం వేరే విధంగా మాట్లాడుతున్నారు. అమరావతి అని పలకటం కూడా వారికి ఇష్టం లేదు. అందుకే ఈ తరహాగా వ్యవహరిస్తున్నారు.శ్రీ వేంకటేశ్వర స్వామికి ఘోర అపచారం చేసి సమర్ధించుకున్న వాళ్ల ప్రవర్తనను ఇంకేం ఊహిస్తాం? అమరావతికి చట్టబద్దత కల్పించాలని అంతా కలిసి నిర్ణయిస్తే.. మళ్లీ ఆ చట్టాన్ని మార్చే ప్రయత్నం చేస్తారా.? అలాంటి అవకాశమే లేదని ముఖ్యమంత్రి అన్నారు.

**తెలంగాణకు మేం వ్యతిరేకం కాదు**

రాష్ట్ర విభజన నాటి కష్టాలను చంద్రబాబు గుర్తుచేశారు. తెలంగాణకు తాము వ్యతిరేకం కాదని మొదటి నుంచీ చెప్తున్నానని ఆ రాష్ట్రానికి నష్టం కలగాలని ఎప్పుడూ కోరుకోనని తేల్చిచెప్పారు. తెలంగాణకు హైదరాబాద్ ఉందన్న సీఎం మనకి అలాంటి నగరం కావాలని ఒక సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. అన్ని ప్రాంతాలకు మధ్యలో అమరావతి ఉందని తెలిపారు. అమరావతి కి అటు 12, ఇటు 12 పార్లమెంట్ స్థానాల మధ్యలో ఉందన్నారు. అమరావతి పేరుకి ప్రదేశానికి ఒక చరిత్ర ఉందని గుర్తుచేశారు. అమరావతిని వ్యతిరేకించినా గత పాలకులు గతిలేని పరిస్థితిలో ఇక్కడి నుంచే పాలన సాగించారని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. భూములు ఇచ్చిన వారంతా సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతోనే అమరావతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. శంషాబాద్‌లో భూములు ఇచ్చిన వారంతా కోటీశ్వరులు అయ్యారని గుర్తుచేశారు. నాలెడ్జి ఎకానమీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు వేసిన పునాదుల వల్ల మోస్ట్ లివబుల్ సిటీగా అది మారిందన్నారు. వైఎస్సార్సీపీ వాళ్లు కుట్రలు, కుతంత్రాలు చేస్తూనే ఉన్నారని మండిపడ్డారు.

**స్వీట్లు పంచిన సీఎం చంద్రబాబు**

అమరావతిని వైఎస్సార్సీపీ నాశనం చేస్తే తాము శాసనం చేశామని సీఎం తెలిపారు. ఉభయసభల్లో అమరావతికి చట్టబద్దత లభించటం ప్రజా విజయమన్నారు. అమరావతికి చట్టబద్దత లభించినందుకు మీడియా ప్రతినిధులందరికీ స్వయంగా స్వీట్లు పంచారు. ఆనందంలో ఇవాళ తాను కూడా స్వీట్ తింటానంటూ చంద్రబాబు రుచి చూశారు. రాష్ట్రం, దేశం నాశనమైనా పర్లేదు తమకు స్వార్ధ రాజకీయమే ముఖ్యం అన్నట్లు వైఎస్సార్సీపీ వ్యవహరించిందని ధ్వజమెత్తారు.అమరావతి అడుగు పడిన సమయంలోనే రెచ్చగొట్టే ప్రయత్నాలు చేశారని దుయ్యబట్టారు. అమరావతిపై వ్యతిరేకతతో ప్రపంచబ్యాంకుకు కూడా లేఖలు రాయడం సహా అరాచకం సృష్టించే ప్రయత్నించారని విమర్శించారు.

# 73మండలాల్లో నేడు తీవ్ర వడగాడ్పులు

>> పల్నాడు 2 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపనున్నట్లు తెలిపారు. శుక్రవారం మన్యం భామినిలో 41.8డిగ్రీలు,చిత్తూరు రాయలపేటలో 41.4, అనకాపల్లి నాతవరంలో 40.9, శ్రీకాకుళం జి.సిగడాంలో 40.5, నంద్యాల ఆలమూరు, కడప బద్వేల్‌లో 40.4, ఏలూరు ధర్మాజీగూడెం, తిరుపతి రేణిగుంట,విజయనగరం రాజాంలో 40.3, కృష్ణ కంకిపాడులో 40.1, కర్నూలు తోవి 40 డిగ్రీల చొప్పున గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు.వడగాలులు వీస్తున్నందున మహిళలు, పిల్లలు,వృద్ధులు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ప్రజలు డిహైడ్రేట్ కాకుండా ఉండడానికి ఓఆర్ఎస్,ఇంట్లో తయారుచేసిన పానీయాలైన లస్సీ,నిమ్మకాయ ఎక్కువగా తీసుకోవాలన్నారు.

# ముగ్గురు మృతి



మృతి చెందిన యువకులు(ఫైల్)

>> అనకాపల్లి నుండి తుని వైపు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్ బస్సు వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే నేషనల్ హైవే కి చెందిన అంబులెన్స్ లో బాధితులను అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే పురుషోత్తపురం గ్రామానికి చెందిన బంగారు నాని (24) ఇలప గోవింద్ (25) ప్రాణాలు కోల్పోయారు. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పదహారేళ్ల మైనర్ బాలుడు బంగారు దుర్గాప్రసాద్ కూడా చికిత్స విఫలమై మరణించాడు. మృతులలో నాని మృతదేహాన్ని ఎలమంచిలి శివ గారానికి తరలించగా అనకాపల్లి ఆసుపత్రి వద్ద గోవిందు , దుర్గాప్రసాద్ లను మార్చురీలో భద్రపరిచారు. అల్లరి ముద్దుగా పెరిగిన యువకులు కళ్ళముందే మిగతాజీవులుగా పడి ఉండడంతో వారి స్వగ్రామాలలో విషాదఛాయలు అలుముకు న్నాయి. బంగారు నాని, ఎల్లపు గోవింద్ , బంగారు దుర్గాప్రసాద్ ముగ్గురు ఒకే సామాజిక వర్గం ఎస్సీ రెల్లి సామాజిక వర్గం చెందినవారు. ముగ్గురూ కలిసి పెయింటింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. బంగారు నాని కి నాలుగు సంవత్సరాలు బాబు రెండు సంవత్సరాలు పాప ఉన్నారు. ఎల్లపు గోవిందు ఈటీవీలో పెళ్లయింది. బంగారు దుర్గాప్రసాద్ కి తమ్ముడు ఉన్నాడు కుటుంబానికి ఆర్థిక చేయి అందించే ముగ్గలు చనిపోవడంతో మూడు కుటుంబా. పురుషోత్తపురం, ఏటికొప్పాక, పోతిరెడ్డి పాలెం గ్రామాలలో విషాదఛాయలు అలుముకున్నాయి.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విజయ పాలు రూ.2 పెంపు

>> చలసాని ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు.నిర్వహణా వ్యయం, బటర్, పౌండర్ ధరలు పెరగటంతో పాటు రైతులకు ఇచ్చే ధరలు పెంచడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఈ ధరలు పెంచాల్సి వచ్చిందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## వారం - వర్జ్యం

04-04-2026, శనివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, కృష్ణపక్షం, రేవతి కార్తె
విదియ ఉ.10.10
స్వాతి రా.9.37
వర్జ్యం : రా.3.49-తె.5.35
దు.ఉ.6.00-ఉ.7.37
శుభసమయం: ఉ.7.45-8.30
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** నిర్మోహమాటంగా మాట్లాడి కొందరు వ్యక్తులను దూరంచేసుకుంటారు. స్థలాలు కొనుగోలులో తొందర వద్దు.

**వృషభం :** ధర్మం న్యాయం మొదలయిన ధార్మిక విషయాలకు ఇచ్చిన ప్రాధాన్యత వ్యక్తిగత విషయాలకు ఇవ్వరు.

**మిథునం:** దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. వస్త్రలాభం.

**కర్కాటకం:** సన్నిహితులను కలుసుకొని సంతోషంగా గడుపుతారు. కొత్త కార్య క్రమాలలో పాల్గొంటారు. ధనలాభం.

**సింహం:** విద్యార్థులు తమ ప్రతిభతో పేరు ప్రఖ్యాతులు పొందుతారు. కోర్టు వ్యవహారాలు వాయిదాలలో ఉంటాయి.

**కన్య :** కీలక విషయాలలో తుదినిర్ణయాలు తీసుకుంటారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తాయి.

**తుల :** కుటుంబ సభ్యులను మంచి మాటలతో మరింత సన్నిహితం చేసు కుంటారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**వృశ్చికం:** ఎదుటివారికి సైతం సహాయ పడతారు.కనుమరుగైన వస్తువులు కనిపించ వచ్చు.వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**ధనుస్సు:** ఆత్మస్థైర్యంతో, ఆశావహ దృక్పథంతో ముందుకు సాగుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.వస్త్రలాభం.

**మకరం:** ముఖ్యులతో కలిసి వ్యూహాత్మక నిర్ణయాలు చేస్తారు. దీర్ఘకాలిక ఋణాలు తీరి ఊరట చెందుతారు.

**కుంభం:** ఆస్తి వివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి. ముఖ్యవ్యవహారాలలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**మీనం :** పెండింగ్‌లో వున్న కేసులలో విజయం సాధిస్తారు. పట్టుదల పెరుగు తోంది. గృహ నిర్మాణ యత్నాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## తిరుమల సమాచారం



### వెంకన్న దర్శనంతో ఆనందం: జడ్జిలు

తిరుమల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని న్యాయమూర్తులు ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం అభిషేక సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్ మెహతా, రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ముఖేశ్ రాజ్ పురోహిత్ కుటుంబంతో కలసి వేర్వేరుగా ఆలయానికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### నవీముంబైలో శ్రీవారి ఆలయం నిర్మాణం

#### - మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఏకనాథ్ షిండే



తిరుమల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని వేడు కున్నట్లు మహారాష్ట్ర ఉపముఖ్య మంత్రి ఏకనాథ్ షిండే తెలిపారు. మహారాష్ట్ర నవీముంబైలో శ్రీవారి ఆలయం నిర్మాణం జరుగుతోంద న్నారు. ఈ దేశంలో అన్ని విధాలా మంచి జరగాలని శ్రీవారిని వేడుకున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారి అభిషేకసేవలో షిండే కుటుంబం పాల్గొన్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.



### తెలుగు ప్రజలకు శుభాలు కలగాలి

తిరుమల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త ప్రతినిధి: తెలుగుప్రజలకు శుభాలు కలగాలని, అందరూ ఆనందంగా ఉండాలని శ్రీవారిని ప్రార్థించినట్లు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమల శ్రీవారిని తెలంగాణ డిజిపి శివధర్‌రెడ్డి కుటుంబం, సినీనటులు ఆనంద్‌సాయి, వాసుకి, నటి శ్రియ, బెంగాలీ నటుడు జితేంత్ర మందాని వేర్వేరుగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



### టిటిడికి మినీ ట్రక్ విరాళం

తిరుమల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త ప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వరస్వామి భక్తులకు ఇతోధికంగా సేవలందించేందుకు అవసరమైన రీతిలో దాతలు తమవంతు విరాళాలందిస్తున్నారు. శుక్రవారం అశోక్ లేల్యాండ్ సంస్థ టిటిడికి రూ.8.75 లక్షలు విలువైన దోస్త్ ప్లస్ ఎక్సెల్ మినీ ట్రక్‌ను విరాళంగా అందించింది. ఆ సంస్థ ఏరియా మేనేజర్ మహ్మద్ నజీరుద్దిన్ తిరుమలలో శ్రీవారి ఆలయం ముందు వాహానానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాహనం రికార్డులను, తాళాలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి అందజేశారు.

### తిరుచానూరు పద్మావతీ అమ్మవారి ఆలయంలో విశేష ఉత్సవాలు



తిరుమల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల ఆలయం తరహాలో టిటిడి ఆధ్వర్యంలోని తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయంలో ఈనెలలో విశేషపర్వదినాలు జరగ నున్నాయి. ఈనెల10, 17, 24 తేదీలలో శుక్రవారం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు తిరుచ్చి ఉత్సవం జరుగు తుంది. ఏప్రిల్ 11న ఉత్తరాషాడ నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6.45 గంటలకు ఆలయ మాడ వీధులలో గజ వాహనంపై అమ్మవారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. ఏప్రిల్ 30 నుండి మే 02వ తేదీ వరకు వార్షిక వసంతోత్సవాలు, వసంతోత్సవం సందర్భంగా ఏప్రిల్ 28న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, ఏప్రిల్ 29న అంకురార్పణ కార్యక్రమాలు ఉంటాయి. అనుబంధంగా ఉన్న సుందర రాజస్వామి ఆలయంలో ఏప్రిల్ 16న ఉత్తరాభద్ర నక్షత్రం సందర్భంగా తిరుచ్చిపై సాయంత్రం 7 గం.లకు స్వామి వారు విహరిస్తారు. బలరామకృష్ణ స్వామి ఆలయంలో ఏప్రిల్ 21న రోహిణి నక్షత్రం సందర్భంగా శ్రీ కృష్ణ స్వామివారికి సాయంత్రం 7 గంటలకు తిరుచ్చి ఉత్సవం జరుగనుంది. అలాగే శ్రీసూర్యనారాయణ స్వామి ఆలయంల ఏప్రిల్ 29 తేదీన హస్త నక్షత్రం సందర్భంగా శ్రీ సూర్యనారాయణ స్వామివారికి సాయంత్రం 5 గంటలకు తిరుచ్చి ఉత్సవం నిర్వహించనున్నారు. శ్రీ శ్రీనివాస స్వామి ఆలయంలో ఏప్రిల్ 04, 11, 18, 25 తేదీలలో శనివారం ఉదయం 8 గం.లకు స్వామివారికి అభిషేకం జరిపిస్తారు.

## ఇరిగేషన్ పనుల అంచనాల తయారీలో అలసత్వమా?

# అధికారులు తీరు మార్చుకోవాలి

- ఆదివారంలోగా అంచనాలు సమర్పించాలి
- సిఇలతో వీడియో కాన్ఫరెన్స్‌లో

### జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులకు ఆదేశం



విజయవాడ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త ప్రతినిధి: గతంలో ప్రభుత్వంలో వ్యవహరించినట్లుగా కాకుండా, ఇరిగేషన్ అధికారులు తీరు మార్చు కోవాలని జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు హెచ్చరించారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సిఈలతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడిన మంత్రి నిమ్మల నియోజకవర్గాల వారీగా కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికతీత, వంటి పనులకు సంబందించిన అంచనాల తయారీపై సమీక్ష నిర్వహించారు. ఆయా పనులకు సంబందించి మార్చి 25వ తేదీలోపు నియోజకవర్గాల వారీగా అంచనాలు రూపొందించి పంపించాలని ఆదేశించినా, ఇప్పటి వరకు కొంత మంది చీఫ్ ఇంజనీర్లు సరిగా అంచనాలు సమర్పించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, మట్టి పూడిక తీత వంటి పనులు చేయడానికి ఏప్రియల్, మే, నెలలో మాత్రమే అవకాశం ఉంటుంది. ఆతరువాత ఖరీఫ్ సీజన్ మొదలైతే పనులు చేయడానికి అవకాశం ఉండదని, గతంలో ఏప్రియల్, మే నెలలో చేయాల్సిన పనులకు జూన్ లో అనుమతులు ఇచ్చేవారని, పనులు మొదలుపెట్టిన వెంటనే కాలువలకు నీళ్ళు వదిలేవారని, దీంతో పనులు సగంలోనే వదిలేయాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ఇలా చేయడం వల్ల ఆయకట్టు చివరన ఉన్న పొలాలకు సాగు నీరందక రైతులు ఇబ్బందిపడాల్సి వస్తుందని, ఇలా గతంలో వ్యవహరించిన తీరులో కాకుండా ముందుగానే అంచనాలు రూపొందించి, ఆర్థిక శాఖ అనుమతులు పొందితే సీజన్ మొదలయ్యేలోగా పనులు కూడా పూర్తి చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. కావున నియోజకవర్గాల వారీగా పనులకు సంబందించిన అంచనాలను ఆదివారం సాయంత్రం లోగా పంపాలని సిఈలను ఆదేశించారు. గడువులోగా అంచనాలను పంపని అధికారులు సోమవారం అమరావతి సచివాలయంకు వచ్చి అంచనాలు ఎందుకు పంపలేకపోయారో సంజాయిషీ ఇచ్చుకోవలసి ఉంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రంగా హెచ్చరించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అత్యవసర పనుల కింద నిధులు విడుదల చేసి, కాలవల్లో పూడిక తీత, తూడు, గుర్రపుడెక్క తొలగింపు వంటి పనులను చేయడం ద్వారా ఆయకట్టు రైతులకు సాగునీరందించగలిగామని తెలిపారు.

గత 5ఏళ్ళ వైసిపి ప్రభుత్వ పాలనలో కనీస నిర్వహణ పనులు సైతం పట్టించుకోకపోవడంతో ఆయకట్టు చివరి ఎకరం వరకు నీరందక రైతులు ఇబ్బంది పడ్డారని, నేడు కూటమి ప్రభుత్వం ప్రతి ఎకరాకు సాగు నీరందించడమే లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నామని స్పష్టం చేశారు. కావున అధికారులు నిరక్ష్యం వదిలి గడువులోగా ఇరిగేషన్ పనులకు సంబందించిన అంచనాలు సమర్పించి, సీజన్ మొదలయ్యేలోగా, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు.




### విజయవంతంగా కొనసాగుతున్న స్వచ్ఛ రథాలు కార్యక్రమం

#### - ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

విజయవాడ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త ప్రతినిధి: స్వచ్ఛ రథాలు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని ఉపముఖ్యమంత్రి పవన్ అన్నారు. ఈ మేరకు ఆయన కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. వ్యర్థాలను క్రమం తప్పకుండా సేకరించి, రీసైకిల్ చేస్తున్నారన్నారు. కాలుష్యాన్ని నియంత్రిస్తూ పర్యావరణ పరిరక్షణ సాధించడమే స్వచ్ఛ రథాల లక్ష్యమని పవన్‌కల్యాణ్ అన్నారు. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా స్వచ్ఛ రథాలు విజయవంతంగా కొనసాగుతోందని అన్నారు. 537 పాఠశాలల పరిధిలో విద్యార్థుల నుంచి పాత పుస్తకాలను సేకరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 576 స్వచ్ఛ రథాలు పాల్గొన్నాయని అన్నారు. ఒక్క రోజులోనే లక్ష కేజీల చెత్తను స్వచ్ఛ సారథులు సేకరించారని, సేకరించిన వ్యర్థాల ద్వారా సుమారు రూ.11.96 లక్షల ఆదాయం వస్తుందని పవన్ అన్నారు. చెత్త అందించిన విద్యార్థులకు పంచాయతీరాజ్ అధికారులు సామగ్రి అందజేశారని, విద్యార్థులకు కొత్త పుస్తకాలు, సామగ్రిని స్వచ్ఛ సారథులు అందజేశారని పవన్‌కల్యాణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతిఒక్కరినీ పవన్‌కల్యాణ్ అభినందనలు తెలిపారు.

## కేరళలో డబుల్ ఇంజిన్ సర్కార్ రాబోతోంది

### ఎన్‌డియే విజయం ఖాయం: కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ



విజయవాడ ఏప్రిల్ 3 ప్రభాతవార్త ప్రతినిధి: కేరళంలో ఎన్డీఏ విజయం ఖాయమని డబుల్ ఇంజన్ సర్కార్ రాబోతోందని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. కేరళం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అలువా నియోజకవర్గంలో శుక్రవా రం పర్యటించి ఎన్డీఏ అభ్యర్థి బ్రహ్మారాజ్ విజయం కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహిం చారు. నెడుంబాశ్శేరిలోని ఆయుర్వేద ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మేధావులు, వైద్య నిపుణుల సమావేశంలో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలువా నియెజకవర్గ అభివృద్ధి, కేరళం భవిష్యత్తుపై నిపుణులతో లోతుగా చర్చించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అందుతున్న సంక్షేమ పథకాలు కేరళం ప్రజల చెంతకు పూర్తి స్థాయిలో చేరాలంటే, ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడటం అనివార్యమని శ్రీనివాస వర్మ స్పష్టం చేశారు.

#### ఎపిఐఐసి భూ కేటాయింపు

### నిబంధనలకు సవరణ

విజయవాడ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపిఐఐసి నుంచి భూములు పొందిన పారిశ్రామికవేత్తలు నిర్దేశిత గడువు కంటే ముందే మిగిలిన భూమి ధరను ముందస్తుగా చెల్లించేందుకు అనుమతించేలా భూముల కేటాయిం పు రెగ్యులేషన్స్ 2023 ను సవరిం చేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ముందస్తు చెల్లింపు ఐచ్ఛికాన్ని ఎంచుకున్న పారి శ్రామిక వేత్తలు, మిగిలిన భూమి ధరను చెల్లించే ప్రక్రియను సులభ తరం చేసేలా కొత్త నిబంధనలు చేర్చేం దుకు అనుమతించింది. ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ఎపిఐఐసి ఎండిని ప్రభుత్వం ఆదేశించింది.



## గోవిందుని నీడన గగనమవుతున్న 'వసతి'

- పెద్దోళ్ల సిఫార్సుల సేవలకే సరి!
- సామాన్యుడి గోడు వినేదెవరు!?

తిరుమల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగ వైకుంఠం తిరుమలకొండపై కొందరు అధికారుల తీరుతో సామాన్యభక్తులు రోజురోజుకూ వసతి సదుపాయం పొందడం గగనంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఆపద మొక్కులవాడి దర్శనానికి ఎంతో దూరం నుండి ఎన్నో వ్యయప్రయా సలకోర్చి వస్తున్న సామాన్య, మధ్య తరగతి వర్గాల భక్తులు దేవుని చెంత ఒకరాత్రి నిద్రిస్తే తమ మొర ఏడుకొండలస్వామి వింటాడనే ప్రగాఢ విశ్వాసం ఇప్పటికీ అధికశాతం మంది భక్తులు వ్యక్తం చేస్తున్నారు. అయితే తిరుమలలో కొందరు అధికారుల తీరుతో భక్తులకు వసతి దొరకడం కష్టంగా మారింది. ప్రజాప్రతినిధుల నుండి, బోర్డు సభ్యుల నుండి వస్తున్న సిఫార్సు లేఖలకు గదులు కేటాయించడమే ప్రధానమని ఓ అధికారి వ్యాఖ్యానించడం గమనిస్తే పరిస్థితి ఏంటనే అర్థమవుతుంది. తిరుమలలో సుమారు 7,900వరకు గదులు ఉన్నాయి. వీటిల్లో మూడువేల వరకు గదులు పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలో అతిథి గృహాలు, విశ్రాంతి గృహాలు కేటాయింపులు జరుగుతుంది. మిగిలినవి ఎంబిసి విచారణ కార్యాలయం, సిఆర్ఒ, టిబి కౌంటర్ వద్ద భక్తులకుగదుల కేటాయింపు ఉంటుంది. ఇప్పటికే పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలో గదులు దాదాపు పెద్దోళ్ళ సిఫార్సు లేఖలపైనే కేటాయించేందుకు వసతి కల్పన విభాగం అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఓ అధికారి ఆదేశాలతో గదులు కేటాయించలేకపోతే పరిస్థితి ఏంటనే అంతర్మథనం చెందుతున్నారు. రోజువారీగా 2వేల వరకు గదులు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. మిగిలిన సిఆర్ఒ పరిధిలో సామాన్య భక్తులు గదుల కోసం తంటాలు పడాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. ఆన్‌లైన్‌లో గదులు బుక్ చేసుకున్న భక్తులు సకాలంలో చేరుకోలేక పోతే ఆ గదులు కేటాయింపు రద్దవుతుంది.

**దర్శనం టిక్కెట్ ఉంటేనే గదులు:** ఇప్పటికే రూపాయలు ఆన్‌లైన్‌లో ఎస్ఇడి టిక్కెట్లు పొందిన భక్తులు, 10,500 రూపాయలు చెల్లించే శ్రీవాణి భక్తులు, తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో జారీచేసే టైమ్‌స్లాట్ ఎస్ఎస్‌డి టోకెన్లు భక్తులకు గదులు కేటాయించడం నిలుపుదల చేశారు. శ్రీవాణి దర్శనాలకు సిఫార్సు ఉంటే 100 రూపాయలు, వెయ్యి రూపాయల గదులు కేటాయింపులు జరుగుతుంటాయి. తిరుమలలో పూర్తిగా ముగ్గురు అధికారులు పెత్తనం చలాయి స్తుండటంతోనే మిగిలిన విభాగాల అధికారులు



తిరుమలలో వసతి కల్పన విభాగంపై ఒత్తిడిని తగ్గించేందుకు టిటిడి అధికారులు వినూత్న దోరణి అవలంభిస్తున్నారు. ప్రతిరోజూ సాధారణ రోజుల్లోనే 90వేల మంది నుండి లక్షమంది వరకు భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. వారాంతం, ప్రత్యేక పర్వదినాల్లో ఈ రద్దీ మరింతగా 1.30లక్షల మంది వరకు వస్తున్నారు. సాధారణ రోజుల్లో రోజుకు సరాసరి 80వేల మంది భక్తులకు ఏడుకొండలస్వామి దర్శనం చేయిస్తున్నారు. వీరిలో ఎస్ఇడి టిక్కెట్లు కలిగిన భక్తులే అధికం. వసతి కల్పన విషయంలో కొండనాలుకకు మందేస్తే ఉన్ననాలుక ఊడిందనే చందంగా భక్తులకు దర్శనం టిక్కెట్ ఉంటేనే గదులు కేటాయించేలా సాంకేతికతను మార్పుచేశారు.

కంప్యూటర్లలో సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ రూపొందించి అమలు చేస్తున్నారు. దీనివల్ల 300 నోరుమెదపలేని దౌర్భాగ్యం నెలకొందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇప్పటికే పరిస్థితి ఇలా ఉంటే రానున్న వేసవి సెలవుల్లో భక్తుల తాకిడి విపరీతంగా ఉంటుంది. దీన్ని కట్టడిచేసి సామాన్యభక్తులకు వసతి కల్పించడం మాత్రం వీలుకాదనేది టిటిడి వర్గాల వాదన. మరీ ఇప్పటికే తిరుమలలో గదులు కోసం భక్తులు తంటాలు తప్పడంలేదు. తిరుమలలో సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామని చెబుతున్న అధికారులు ఎంతవరకు అమలవుతోందనేది మాత్రం పర్యవేక్షణ లేకపోతోంది.

భక్తులు పెరిగితే గదులు మాత్రం దొరకడం లేదనేది దేవుడెరుగు. విఐపిల పేరుతో సేవల్లో తరిస్తున్న తిరుమల అధికారులు సామాన్యభక్తుల గోడు ఎప్పుడు వింటారనేది మాత్రం ఆ గోవిందునికే ఎరుక.

## లైసెన్స్ లేకుండా పాల విక్రయాలు చేస్తే రూ.5 లక్షలు జరిమానా



రాజమహేంద్రవరం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి: జిల్లాలో అనధికారికంగా పాల విక్రయాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. కల్తీ పాలు ఘటనల నేపథ్యంలో జిల్లాలోని అన్ని స్థాయిల పాల ఉత్పత్తి దారులు, విక్రేతలు తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వద్ద నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు జిల్లా పశు సంవర్ధక అధికారి డా. టి. శ్రీనివాసరావు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి డా. కె.సుప్రియలకు తగిన చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఆదేశించారు. జిల్లాలో పాలు, పాల ఉత్పత్తులు, మాంసాహార పదార్థాల నాణ్యతపై పర్యవేక్షణను కట్టుదిట్టం చేయడానికి పశు సంవర్ధక శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులతో సంయుక్త బృందాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 651 మంది పాల విక్రేతలు లైసెన్స్ లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించామని అధికారులు తెలిపారు. అదే విధంగా సుమారు 650 మంది ఇంటింటికి పాలు సరఫరా చేసే వ్యక్తులు, మరో 725 మంది అనధికారిక పాల విక్రేతలు, షాపు యజమానులు, పాల సహకార సంఘాలు లైసెన్స్ లేకుండా పాల సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో పాల నాణ్యతను కాపాడడం కోసం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాల సరఫరా కోసం లైసెన్స్ పొందాలని సూచించారు. లైసెన్స్ లేకుండా పాల విక్రయాలు నిర్వహిస్తున్న వారిపై రూ.5 లక్షల వరకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. చట్ట విరుద్ధంగా కార్యకలాపాలు కొనసాగిస్తే మరింత కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

పాల విక్రయాలు చేసే వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి వివరాలు వెబ్ సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని అధికారులు కోరారు. క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే పశుసంవర్ధక సహాయకులు తమ పరిధిలో ఉన్న పాల విక్రేతలను గుర్తించి, వారికి అవగాహన కల్పిస్తూ తప్పనిసరిగా పేర్లు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పశు సంవర్ధక అధికారి టి శ్రీనివాస రావు తెలియ చేశారు.

## మాజీ మంత్రి పేర్ని నానిపై కేసు నమోదు

విజయవాడ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త ప్రతినిధి: మచిలీపట్నం వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై కేసు నమోదైంది. గురువారం మచిలీపట్నం, కొబ్బరితోట ప్రాంతంలో శ్రీపతి వెంకటాచలం అనే వ్యక్తి అనుమతి లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టారు. అక్రమ ఇంటి నిర్మాణాన్ని అధికారు లు కూలి ్చవేశారు. దీంతో తన అనుచరులతో కలిసి అక్కడికి చేరుకున్న పేర్ని నాని అధికారులపై చిందులు తొక్కారు. అధికారులను, పోలీసులను తీవ్రంగా బెదిరించారు. దీంతో పోలీసు అధికారుల సంఘం చిలకలపూడి పీఎస్‌లో పేర్ని నానిపై ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

**అవినీతి పోలీసులను ప్రశ్నిస్తూనే ఉంటాం:** అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా మారి ప్రజలను ఇబ్బంది పెడుతున్న పోలీసులను నిలదీస్తూనే ఉంటామని, అక్రమ కేసులతో మా పోరాటాన్ని ఆపలేరని వైయస్సార్సీపీ నాయకులు స్పష్టం చేశారు. మచిలీపట్నం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇన్‌చార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) పట్ల అనుచితంగా వ్యవహరించిన సీఐ తక్షణం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మచిలీపట్నంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు కైలే అనిల్ కుమార్, సింహాద్రి రమేష్, పెనమలూరు, పెడన, మచిలీపట్నం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్తలు చక్రవర్తి, ఉప్పాల రమేష్ (రాము), పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) పాల్గొన్నారు.

**IN THE HON'BLE COMMERCIAL APPELLATE COURT, CHIRANG AT KAJALGAON**

**DATE FIXED: 06-04-2026**

**NOTICE TO SHOW CAUSE**

**Misc.(J) Case No. 06/2026**

[Arising out of Misc. Appeal No .........../2026]
[In connection with Misc. Arbitration No. 02/2020]

**Petitioner-Appellant:-** Indian Oil Corporation Limited, [Bongaigaon Refinery]

-Vs-

**Opp. Party-Respondent:-** M/S ECI Engineering & Construction Co. Ltd.

To,

1. M/S ECI Engineering & Construction Company Limited, Having its Registered Office at Plot No. A-12 & 13, Panchavati Township, Manikonda, Rajendranagar, Mandal (R.R. Dist.), Hyderabad, Telangana, PIN-500089.
2. M/S ECI Engineering & Construction Company Limited, Having its Registered Office at Plot No. 70, 3rd Floor, Anshu Colors, Road No. 1, Jubilee Hills, Hyderabad, Telangana, PIN-500033.

**Whereas,** the Petitioner-Appellant has filed an Appeal against the Judgment and Order dtd. 04.06.2025 passed by Ms. Syeda Sabina Afzal Zinnat, Ld. Judge, Commercial Court-cum-Civil Judge (Sr. Divn.), Chirang at Kajalgaon in Misc. Arbitration No. 02/2020 along with a Petition under Order 41 Rule 3-A read with Sec. 5 of the Limitation Act and also read with Sec. 151 of CPC for condonation of delay in filing the appeal.

You, the Opp. Party-Respondent, are hereby directed to appear before this Court either in person and/or through your appointed Advocate/Pleader on **06th day of April, 2026 at 10 O'clock in the forenoon** and to submit your written objection, if any, showing cause as to why the Petition for condonation of delay in filing the appeal shall not be allowed.

Take notice that if no appearance is made on your behalf by yourself/Your Pleader/Advocate and submit your written objection, if any, on the day and time before mentioned, the matter shall be heard ex-parte and be decided in your absence.

**Given under my HAND & the SEAL of the Court, this 17th day of March, 2026.**

Judge, Commercial Appellate
Court-cum-District Judge, Chirang

*By Order*
**Chief Administrative Officer**
District & Sessions Judge's Office
Chirang, Kajalgaon

**IN THE HON'BLE COMMERCIAL APPELLATE COURT, CHIRANG AT KAJALGAON**

**DATE FIXED: 06-04-2026**

**NOTICE TO SHOW CAUSE**

**Misc.(J) Case No. 05/2026**

[Arising out of Misc. Appeal No .........../2026]
[In connection with Misc. Arbitration No. 01/2020]

**Petitioner-Appellant:-** Indian Oil Corporation Limited, [Bongaigaon Refinery]

-Vs-

**Opp. Party-Respondent:-** M/S ECI Engineering & Construction Co. Ltd.

To,

1. M/S ECI Engineering & Construction Company Limited, Having its Registered Office at Plot No. A-12 & 13, Panchavati Township, Manikonda, Rajendranagar, Mandal (R.R. Dist.), Hyderabad, Telangana, PIN-500089.
2. M/S ECI Engineering & Construction Company Limited, Having its Registered Office at Plot No. 70, 3rd Floor, Anshu Colors, Road No. 1, Jubilee Hills, Hyderabad, Telangana, PIN-500033.

**Whereas,** the Petitioner-Appellant has filed an Appeal against the Judgment and Order dtd. 04.06.2025 (finally pronounced on 02.07.2025 on being rectified and corrected) passed by Ms. Syeda Sabina Afzal Zinnat, Ld. Judge, Commercial Court-cum-Civil Judge (Sr. Divn.), Chirang at Kajalgaon in Misc. Arbitration No. 01/2020 along with a Petition under Order 41 Rule 3-A read with Sec. 5 of the Limitation Act and also read with Sec. 151 of CPC for condonation of delay in filing the appeal.

You, the Opp. Party-Respondent, are hereby directed to appear before this Court either in person and/or through your appointed Advocate/Pleader on **06th day of April, 2026 at 10 O'clock in the forenoon** and to submit your written objection, if any, showing cause as to why the Petition for condonation of delay in filing the appeal shall not be allowed.

Take notice that if no appearance is made on your behalf by yourself/Your Pleader/Advocate and submit your written objection, if any, on the day and time before mentioned, the matter shall be heard ex-parte and be decided in your absence.

**Given under my HAND & the SEAL of the Court, this 17th day of March, 2026.**

Judge, Commercial Appellate
Court-cum-District Judge, Chirang

*By Order*
**Chief Administrative Officer**
District & Sessions Judge's Office
Chirang, Kajalgaon

4-4pg4.qxd:4-4pg4.qxd 1/1/02 6:35 AM Page 1



వార్త

ఆత్మశుద్ధి లేనిదే ప్రతి జీవితోనూ సమైక్యత అన్నది ఏర్పడదు. ఆత్మశుద్ధి లేనిదే అహింస, ధర్మపాలన సాధ్యపడదు.

న- మహాత్మా గాంధీ

# 'మమతా'వేశం!

ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించే హక్కు అందరికీ ఉంటుంది. సమస్యపై పోరాడేందుకూ ఓ పద్ధతి ఉంటుంది. అదీ ప్రజాస్వామ్య పద్ధతిలోనే ప్రశ్నించడం మర్యాద, సంస్కారవంతం. కానీ కండబలంతో ఎవరినోరైనా నొక్కగలమనుకుంటే అది అరాచకానికి దారి తీస్తుంది. ప్రజల కోసం ప్రజల చేత ఎన్నుకునే ఏ ప్రభుత్వమైనా నియమబద్ధంగానే పాటించాలి. తప్ప అరాచకంతో అయోమయం సృష్టించాలంటే అది సాధ్యంకాదు. ఎలాగైనా బయటకొచ్చేస్తుంది. గత కొన్నాళ్లుగా పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్న 'ప్రశ్నించడాలూ, నిరసనవ్యక్తం చేయడాలూ' అనే సందర్భంలో అరాచకం రాజ్యమేలుతోందన్న అభిప్రాయం న్యాయపాలికలో వ్యక్తమైంది. పశ్చిమ బెంగాల్ మమతాబెనర్జీ ఐదేళ్ల పరిపాలనత్వరలో పూర్తవుతుంది. ఇప్పటికే మూడుసార్లుగా బెంగాల్ రాజ్యమేలిన మమతా బెనర్జీ మరోసారి ముఖ్యమంత్రి కావాలనుకుంటున్నారు. ఇంతవరకు అభ్యంతరమేమీ లేదు. కానీ ఏకంగా న్యాయవ్యవస్థ కనుసన్నల్లో సుప్రీం ధర్మాసనం పర్యవేక్షణలో జరుగుతున్న ఓటరు జాబితాల సవరణ కార్యక్రమాన్ని నవ్వులపాలు చేయాలని కంకణం కట్టుకున్నా పశ్చిమ బెంగాల్ రాజకీయ పార్టీ కార్యకర్తలు వ్యవహారం బాగా దూకుడుగా తయారైంది. ఆ రాష్ట్రంలో 'సర్' ప్రక్రియం ముమ్మరంగా సాగుతోంది. కాగా ఈ ప్రక్రియలో దాదాపు 80వేల మంది ఓటర్లను అన్యాయంగా తొలగించారంటూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చాలా కాలంగా ఎన్నికల కమిషన్‌పై విరుచుకపడుతున్నారు. పరోక్షంగా ఎన్నికల కమిషన్ ప్రతి కార్యక్రమాన్ని ఆమె తప్పుపడుతున్నారు. వారు తలపెట్టిన ఏ కార్యక్రమమైనా ప్రజాయోగ్యంకాదని వాదిస్తున్నారు. దాంతో సుప్రీంకోర్టు ధర్మాసనం జోక్యం చేసుకుని ఎన్నికల కమిషన్‌కు కొన్ని మార్గదర్శక సూత్రాలను అందించింది. 'సర్' కార్యక్రమాన్ని సజావుగా నడిపించేందుకు జ్యుడీషియల్ అధికార్లను పర్యవేక్షకులుగా నియమించి ఓటర్ల అభ్యంతరాలను సరి చేయించే ప్రయత్నంలో ఉన్నారు. తాజాగా పశ్చిమ బెంగాల్ 'మాల్దా' కాలియ చౌక్ జిల్లాలోకొందరు కార్యకర్తలు 'సర్' విధుల్లో ఉన్న ముగ్గురు మహిళలతో సహా ఏడుగురు అధికారుల్ని నిర్బంధించారు. ఆపై వారి వాహనాల మీద రాళ్లు కర్రలతో దాడిచేశారు. ఈ విషయం తెలిసి అధికారులపై దాడిని సుప్రీం ధర్మాసనం ఖండించింది. పశ్చిమ బెంగాల్ పాలనా యంత్రాంగం నిష్క్రియాపరత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అదొక నేరపూరిత వైఫల్యంగా పేర్కొని మమత ప్రభుత్వాన్ని తీవ్రంగా మందలించింది. 'సర్' ప్రక్రియకు అడ్డంకులు కలుగ కుండా ఉండేందుకు కేంద్ర బలగాలను మోహరించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. జరిగిన ఉదంతంపై సిబిఐ లేదా ఎన్ఐఎతో దర్యాప్తు జరిపించాలంటూ ఇసికి సూచించింది. కేవలం కొందరు ఓటర్లను లక్ష్యంగా చేసుకుని వారి ఓట్లను తొలగించడమే 'సర్' కార్యక్రమంగా ఉంటోందని మమతా బెనర్జీ ఆది నుంచి ఇసిపై ఆరోపణలు చేస్తోంది. ఇలాంటి సందర్భంలో ఇసికి, మమతా బెనర్జీకి మధ్య పొత్తు పొసగడం లేదు. సాయంత్రం 3.30కి మొదలైన దుస్సంఘటన అర్ధరాత్రి వరకు కొనసాగుతూనే ఉంది. నిర్బంధంలో ఉన్న జుడీషియల్ అధికారుల్ని రక్షించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అలసత్వం వహిస్తోందని ధర్మాసనం బెంగాల్‌ప్రభుత్వాన్ని నిందించింది. ఈఅంశంపై బెంగాల్ ప్రజల్లో వ్యతిరేకతలు చోటు చేసుకున్నాయి. అధికారుల్లో మనోధైర్యం దెబ్బ తీసేందుకు ముందస్తు ఆలోచనతోనే కుట్ర జరిగిందని ధర్మాసనం వ్యాఖ్యలుచేసింది. సంఘటన ఉదంతం తెలియగానే సుప్రీంధర్మాసనం ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఈ ఘటనను సుమోటోగా స్వీకరించారు. చట్టాలను చేతుల్లోకి తీసుకోవాలనుకోవడాన్ని కోర్టు క్షమించదని హెచ్చరించారు. బెంగాల్‌లో ప్రతి ఒక్కరూ రాజకీయ భాష మాట్లాడుతున్నారని ఆవేశకావేశాలకు లోనుకావడం సరికాదని కోర్టు మందలించింది. రాజకీయ ప్రేరేపిత చర్య కాదని అనుకునేందుకు వీలుగా లేదని అన్నారు. కోల్‌కత్తా ప్రధాన న్యాయమూర్తి రంగంలోకి దిగి డిజిపి, హోంశాఖ కార్యదర్శితో మాట్లాడితే తప్ప ప్రభుత్వపరమైన సహాయం లభించలేదని జస్టిస్ సూర్యకాంత్ వివరిస్తున్నారు. దాదాపు 9 గంటల పాటు న్యాయాధికారుల నిర్బంధం జరిగిందంటే మనం ఎక్కడ ఉన్నామని ప్రశ్నించారు. న్యాయవ్యవస్థను భయభ్రాంతుల్ని చేయాలనుకునే ఆలోచన మంచిదికాదన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాలున్న చోట అధికారులకు రక్షణ కల్పించకపోవడం అసలలాంటి విషయమే జరిగినట్లు గుర్తించకపోవడం లేదా అలాంటి నిరసన, లేక నిర్బంధం 'సర్' పర్యవేక్షకుల విధి నిర్వహణను ఆటంకపరచడం ప్రభుత్వ వైఫల్యమే అవుతుంది. 'సర్' ప్రక్రియకు అడుగడుగునా ఆటంకపరిచే ధోరణిలో వ్యవహరిస్తున్న ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీదే బాధ్యత అనిఅనుకోవాల్సి వస్తోంది. కాగా పశ్చిమబెంగాల్‌లో శాంతిభద్రతల సమస్య ఉన్నట్లు సృష్టించి రాష్ట్రపతి పాలనలోకి మళ్లించాలనే ఆలోచనతో కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా కుట్ర చేస్తున్నట్లు బెంగాల్ ముఖ్యమంత్రి ఆరోపణ హాస్యాస్పదంగా ఉంది. అదేదో రాజకీయ నిరసనఅంటూ ప్రభుత్వం ఇచ్చిన వివరణను ధర్మాసనం తోసి పుచ్చింది. మొదట్లో మమతా బెనర్జీ ఓటర్ల జాబితా సవరణ ఓ ఫార్స్‌లా జరుగుతోందని ఆరోపించగానే ధర్మాసనం 700 మంది జ్యుడీషియల్ అధికారులను ఎస్ఐఆర్‌పై అభ్యంతరాలను పరిష్కరించే పనిలో పెట్టింది. ఎవరి నుండి ప్రేరణపొందినా అధికారుల్ని బంధించే ప్రక్రియచట్టబద్ధం కాదు. ఆహ్వానించదగినది కాదు. ఇంతకుముందు ఐపాక్ కార్యాలయాలపై ఇడిదాడి సందర్భంలోనూ మమత దూకుడు చూశాం.



శత్రువుని గెలవటం కన్నా శత్రుత్వాన్ని నిర్మూలించడం క్షేమ దాయకం.

స్వామి వివేకానంద



వివేకవంతులతో గడిపిన సమయం మెరుగైనదైనట్లే, మంచి పుస్తకాలతో గడిపిన వయసు మెరుగైనదవుతుంది.

జాకబ్ బ్రౌడీ

## ప్రజావాక్కు

### కాలుష్య నియంత్రణ చేపట్టాలి

దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉంది. ప్రభుత్వం ఎన్నివాయు కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టినా తగ్గినట్టు తగ్గిమళ్లీ పెరుగుతుంది. ఢిల్లీలోమాత్రమే కాకుండా ఇప్పుడు ముంబయిలో కూడా వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతుంది. దీనిని నియంత్రించేందుకు ప్రభుత్వంచర్యలు చేపట్టాలి. కట్టెలు, వ్యవసాయ వ్యర్థాలు వల్ల ఏహానీ లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో గాలిలోకి ప్రవేశించి వాతావరణాన్ని కలుషితం చేసే పొగలుచాలా ప్రమాదం. కొన్ని ఆప్రాంతంలో ఉన్న వారికి తక్షణమే శ్వాసకోశ ఇబ్బందితో ప్రమాదం వస్తుంది.

- బి.రాజేశ్వర్, హైదరాబాద్

### జనరల్ బోగీలు పెంచాలి

వేసవి సెలవుల్లో ప్రయాణికుల రద్దీదృష్ట్యా అదనపు జనరల్ బోగీలుచేరాలి. అలాగే కొనసాగిస్తూ, ప్రత్యేక రైలును వివిధ ప్రాంతాల డిమాండ్‌కు అనుగుణంగా నడిపి పారదర్శకతకు ప్రాధాన్యత ఇవాలి. బాల్యంలో రైలు ప్రయాణమంటే ఏనుగునెక్కినంత సంబరం ఉండేది. కోవిడ్ కష్టకాలంలో సీనియర్ సిటిజన్ టికెట్‌పై రాయితీలు రద్దు చేశారు. ఇప్పటివరకూ పట్టించుకోలేదు. ప్రభుత్వాలు అన్నివిధాలా వయోధికులకు దన్నుగాఉండాలి. కావున కేంద్రం పునరుద్ధరించి వృద్ధుల జర్నిలో ఆనందం పంచాలి.

- ఆర్. వెంకటేష్ చరన్, బెంగళూరు

### మంచి నీటి సౌకర్యం కల్పించాలి

ఉత్తరాంధ్రలో జిల్లాలో అతిసారంతో మూడు దినాల్లో 76 కేసులు నమోదై ఒకరి మరణం కూడా జరిగింది. ముఖ్యమంత్రి సత్వర ఆదేశాలతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. వెంటనే పది లక్షలు పరిహారం చెల్లించారు. ఈ చర్యఎంతో విలువైనది. పట్టణంలోని కొన్ని వీధులలో పైపుల ద్వారా నీరు వస్తుంది. కానీ ఆ పైపుల బిగింపు వేరుగా ఊడిపోవడం, లేక పైప్ లైన్ పగలడం వల్ల మురికి నీరు మంచి నీటి పైపుల్లోకి వెళుతుంది. దీంతో త్రాగే నీరు పరిశుభ్రత ఉండదు. వీటిని మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగాలు వెంటనే రిపేర్లు చేయించాలి. గమనించిన ప్రజలు కూడా స్థానిక కార్యాలయానికి తెలియజేయాలి. అందరూ సహకరిస్తే సమస్య ఇంత మందికి ఒకేసారి రాదు. సమస్యను దృష్టిలో ఉంచుకొని పరిష్కారం వైపు అడుగులు వేయాలి.

- బి. మేఘానాదం, విశాఖపట్నం

### రైలు మార్గాలను అభివృద్ధి చేయాలి

సంస్కరణల తరువాత కేంద్రప్రభుత్వం పెద్దఎత్తున హైవేలు, రోడ్ల విస్తరణల కోసం లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా కూడా, రోడ్డు ప్రమాదాలు మాత్రం ప్రమాదకర స్థాయికి చేరి ఏటా లక్షలమంది చనిపోతూ రెట్టింపు మంది గాయాల పాలవుతూ, మన దేశం ప్రపంచంలోనే ప్రథమ (అధమ)స్థానానికి చేరింది. పూర్వం కాశీకి పోయినోడు, కాటికి పోయినోడు ఒకటే అనే సామెత వుండేది. ఆరోజుల్లో రోడ్డు, బస్సు సౌకర్యాలు, ఆధునిక కమ్యునికేషన్స్ వంటివిలేవు. ఇంటి నుండి బయలు దేరితే, ఎప్పుడు తిరిగి ఇంటికి చేరుకుంటాడో తెలియని స్థితి. ఇప్పుడు హైవేలు, రోడ్లు, రోడ్డుసౌకర్యాలు ఎంత పెరిగినా రోడ్డు ప్రమాదాలు కూడా పెరుగుతూ ఈ దుస్థితి వచ్చింది. అడగనిదే అమ్మైనా పెట్టదు అనే సామెతలా తీర ప్రాంత ప్రజలు కూడా గతంలోని జల మార్గాల పునరుద్ధరణ కోసం సంబంధింత ప్రజా ప్రతినిధులపై వత్తిడి తెస్తేనే ఫలితం వుంటుంది.

- తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరు

### ఒగ్గు కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

సమాజంలో ఒగ్గుకథలను, బీరప్ప కథలను నమ్ముకుని వాళ్ళ కుటుంబాలను సైతం లెక్కచేయకుండా కథలనే చెప్పుకుంటూ పురాతన కాలసంప్రదాయాలను ఎక్కడ కూడా బోసిపోకుండా నెట్టుకొస్తున్న చాలా మంది ఒగ్గు కళాకారులు ఒగ్గుకథనే వృత్తిగా ఎంచుకుని జీవనం సాగిస్తున్న వాళ్లకు తగిన గుర్తింపును ఇవ్వాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా వాళ్ళ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు ఎంతైనా ఉంది. పురాతన సంప్రదాయాలను భావి తరాలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉంది. అంతరించిపోతున్న ఈ ఒగ్గు కథలకు ప్రాధాన్యత కల్పిస్తూ అందరికి అందుబాటులో ఉండేలా ప్రసారం చేయాలి.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### కొడుకు లేదా కోడలు బాధ్యత

ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తల్లిదండ్రుల పోషణ నిమిత్తం చేసిన జీవో చాలా సంతోషకరం. ఉద్యోగం చేయుచున్న కొడుకు చనిపోయిన తర్వాత అట్టిఉద్యోగి బాధ్యతలను కోడలుకు ఇస్తున్నారు. కుటుంబ పోషణ నిమిత్తం కోడలు కూడా అత్తమామలను పోషించే బాధ్యత కూడా తీసుకోవాలి. ఒకవేళ కోడలు పోషించకపోతే అత్తమామలకు కోడలు జీతంలో నుండి నెలకు పదివేల రూపాయలు ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన వి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# మద్యాన్ని మట్టుపెట్టే మార్గమే లేదా?

**తెలుగు రాష్ట్రాలకు ఎక్సైజ్ ఆదాయమే ఖజానాకు ప్రధాన ఆర్థిక వనరుగా మారిపోయిందని చెప్పొచ్చు. ఒక్క విషయాన్ని విస్మరిస్తున్నారు. ప్రభుత్వం రూపొందించిన మద్యం విధానాలు, అందువల్ల ఆదాయం పెరుగుతున్నా అంతిమంగా సమాజంపై అనేక రూపాల్లో దుష్ప్రభావాన్ని చూపుతున్నది. తాగుడు మూలంగా రహదారి ప్రమాదాలు, మహిళలపై అఘాయిత్యాలు, గృహహింస లైంగిక వేధింపులు లాంటి నేరాలు అంతులేకుండా పెరిగిపోతున్నాయి. నిత్యం రహదారులను రక్తసిక్తం చేస్తున్న ప్రమాదాలకు కారణమైన డ్రైవర్లు అధిక శాతం మద్యం మత్తులోనే వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణాలవుతున్న విషయం అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే ఎన్ని లక్షల కుటుంబాలు ఈ మద్యానికి బానిసై చితికిపోతున్నాయో అంచనాకే అందదు. ఎందరో రోగపీడితులై మంచానికే పరిమితమై తాగి, తాగి కృంగికృశించి అసువులు బాస్తున్నారు. ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని పాలకులు పెంచి పోషించడం, ఆదాయం కోసం ప్రజలతో తాగించడం, ప్రోత్సహిం చడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి.**

దామెర్ల సాయిబాబ

'దొరతనంబునందు దొంగతనంబు నందు భాగ్యవంతునికి ఏదైనా బాధలేదు' ఇది ఎవరిని ఉద్దేశించి, ఏ సందర్భంలో ఎంతకాలం క్రితం చెప్పారో కానీ అందులో అర్థం, పరమార్థం ఎంతో ఉంది. అంతకు పూర్వం కూడా శ్రీనాథ కవి సిరిగలవానికి ఎందరు భార్యలున్నా పర్వాలేదు కానీ, బిచ్చమెత్తుకునే మీకెందుకు ఇద్దరు భార్యలని ఏకంగా పరమ శివుడినే ప్రశ్నించారు. అప్పుడే కాదు నేడు కూడా లక్ష్మీకటాక్షం లేకపోతే జీవనం సాగించడం ఎంత దుర్భరంగా ఉంటుందో వేరే చెప్పాల్సిన పనిలేదు. వ్యక్తికానీ, కుటుంబం కానీ, సంస్థలు కానీ, చివరకు ప్రభుత్వం కూడా ఆదాయం లేకుండా నడవడం, నడపడం సాధ్యం కాదనేది జగమెరిగిన సత్యం. అందులోనూ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పుకుంటూ నిరుపేద బలహీన బడుగు వర్గాల అభ్యున్నతికి లక్షలాది కోట్ల రూపాయలు వివిధ పథకాల ద్వారా వెచ్చిస్తున్న ఈ రోజుల్లో నిధులు ఎంత అవసరమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు. ఇందుకోసం అటుకేంద్రప్రభుత్వం కానీ, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కానీ ప్రజల మీద భారం వేయకతప్పదు. అందులో మరోవాదనకు తావులేదు. నిధుల సమీకరణకు అప్పులో లేక పన్నులో తప్ప మరో మార్గం లేదనేది తెలిసిందే. అధికారంలో ఎవరున్నా ఏదో ఒక రూపంలో ప్రజలవద్ద నుంచి డబ్బులు వసూలు చేయక తప్పదు. అది సరిపోనప్పుడు అప్పుల బాట ఉండనే ఉంది. కానీ అందుకు ఒక పద్ధతి ఉండాలి. ఒక విధానం ఉండాలి. ఒక మార్గం ఉండాలి. ఎన్నిపన్నులు వేసినా, మరే రూపంలో నిధులు సేకరించే ప్రయత్నం చేసినా అందువల్ల ప్రజలకు కష్టనష్టాలు ఉండకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. కానీ అందుకు ప్రభుత్వాలు భిన్నంగా వ్యవహరిస్తున్నాయేమోననిపిస్తున్నది. పన్నులు వేసే కొద్దీ ధరలు పెరుగుతాయి. జిఎస్టీ అన్నా, మరే రూపంలో పన్నులు ఏ వస్తువులపై వేసినా చివరకు ఆ భారమంతా మోయాల్సింది ప్రజలనేది వాస్తవం. అంతేకాదు ఈ ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని పాలకులు వ్యయం చేస్తున్నారు. కానీ గత రెండు, మూడు దశాబ్దాలుగా పరిస్థితులు మారిపోయాయి. ఆదాయం గురించి పట్టించుకోవడం లేదు. ఇష్టానుసారంగా పథకాలు ప్రకటిస్తున్నారు. ఓట్ల కోసం సీట్ల కోసం అధికారం కోసం జనాకర్షణ పథకాలు కోకొల్లలుగా ప్రకటిస్తున్నారు. ప్రధానంగా ఎన్నికల సమయంలో అయితే వరాలకు హద్దే లేకుండాపోతున్నది. ప్రస్తుతం జరగబోతున్న నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతాల ఎన్నికల్లో కొన్ని పార్టీలు చేస్తున్న ప్రకటనలు, హామీలు ప్రజాస్వామ్యవాదులు విస్తుపోతున్నారు. అడిగినవే కాదు ప్రజలు కోరనివి కూడా ప్రకటిస్తున్నారు. అవన్నీ పూర్తిగా అమలుచేయాలంటే ఎన్ని లక్షల కోట్ల రూపాయలు కావాలో పట్టించుకోవడం లేదు. ఇప్పటికే అనేక రాష్ట్రాలు అప్పుల ఊబిలో దిగబడిపోయాయి. నెలనెలా జీతభత్యా లు చెల్లిండానికే నిధులు వెతుక్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పిట్టను కొట్ట పొయ్యిలో పెట్ట అన్నట్లు ఉంది. మరొక పక్క ఆదాయం పెంచుకునేందుకు నిత్యం అన్వేషణ జరుగుతున్నది. ఇందులో మంచి, చెడుల గురించి కూడా ఆలోచిస్తున్నట్లు లేదు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా చెప్పుకుంటున్న పాలకులు చేతల్లోకి వచ్చేసరికి నిధుల సేకరణ ఆరాటంలో అవేమీ పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా మద్యం ఆదాయాన్ని పెంచుకోవడంలో పాలకులు పడుతున్న ఆరాటంలో ఎందరో బడుగు జీవులు సమిధులై పోతున్నారు. యేడాదియేడాదికి ఎక్సైజ్ ఆదాయం వేల కోట్లల్లో పెరుగుతున్నది. ఈ ఆదాయం ఊహించని రీతిలో పెరుగుతున్నదని ఎక్సైజ్ అధికారులు గర్వంగా చెప్పుకుం టున్నారు. పెంచేందుకు అన్ని మార్గాలను అవలంబిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలకు ఎక్సైజ్ ఆదాయమే ఖజానాకు ప్రధాన ఆర్థిక వనరుగా మారిపోయిందని చెప్పొచ్చు. ఒక్క విషయాన్ని విస్మరిస్తున్నారు. ప్రభుత్వం రూపొందించిన మద్యం విధా నాలు, అందువల్ల ఆదాయం పెరుగుతున్నా అంతిమంగా సమాజంపై అనేక రూపాల్లో దుష్ప్రభావాన్ని చూపుతున్నది. తాగుడు మూలంగా రహదారి ప్రమాదాలు, మహిళలపై అఘాయిత్యాలు, గృహహింస లైంగిక వేధిం పులు లాంటి నేరాలు అంతులేకుండా పెరిగిపోతున్నాయి. నిత్యం రహదారులను రక్తసిక్తం చేస్తున్న ప్రమాదాలకు కారణమైన డ్రైవర్లు అధిక శాతం మద్యం మత్తులోనే వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణాలవుతున్న విషయం అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే ఎన్ని లక్షల కుటుంబాలు ఈ మద్యానికి బానిసై చితికిపోతున్నాయో అంచనాకే అందదు. ఎందరో రోగపీడితులై మంచానికే పరిమితమై తాగి, తాగి కృంగికృశించి అసువులు బాస్తున్నారు. ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని పాలకులు పెంచి పోషించడం, ఆదాయం కోసం ప్రజలతో తాగించడం, ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. దేశవ్యాప్తంగా కూడా కొన్ని రాష్ట్రాలు నిషేధించినా మద్యం వాడకం అంతకంతకు పెరిగిపోతున్నది. యేటా మద్యం అమ్మకాల విలువ దేశవ్యాప్తంగా దాదాపు ఐదారు లక్షల కోట్ల రూపాయల వరకు ఉంటుందని అనధికార అంచనా. అన్నిటికంటే ముఖ్యంగా అక్రమ సారాను నిరోధించేందుకు ఎవరి ఆలోచనోఏమో కానీ చీప్ లిక్కర్‌ను ప్రవేశపెట్టారు. ఇప్పుడు దేశంలోకానీ, తెలుగు రాష్ట్రాల్లో కానీ అధిక శాతం అమ్మకాలు ఈచీప్ లిక్కరే. ఇదే ప్రజల ఆరోగ్యానికి తూట్లు పొడుస్తున్నది. ఎందరో నిరుపేదలు ఈ చీప్ లిక్కర్ తాగి అర్థాంతరంగా మరణిస్తున్నారు. కల్తీసారా కూడా ప్రజారోగ్యా న్ని కాటేస్తున్నది. మొన్నామధ్య తమిళనాడులో కల్తీసారా కాటుకు ఏకంగా అరవైమందికి పైగా అమాయకులు బలైపోయారు. తమిళనాడులోని కళ్లకుర్చి జిల్లా కరుణాపురానికి చెందిన దంపతులిద్దరు కల్తీసారా తాగి చనిపోయారు. ఇది అధికారులకు సమాచారం అందినా చర్యలుతీసుకోలేదు. పైగా దంపతులు ఇద్దరు చనిపోయారు. కల్తీసారా వల్ల చనిపో యారనే బాధితుల ఆరోణలను కొట్టివేస్తూ కల్తీసారా వల్ల కాదని ఆ జిల్లాకలెక్టర్ అధికారికంగానే ప్రకటించారు. దాంతో ఈ దంపతుల పార్థివదేహాలకు జరిగిన అంత్యక్రియల్లో పాల్గొన్న కరుణాపురం వాసులు నూట తొంభై మూడు మంది అదే కల్తీసారా తాగారు. ఆరోగ్యం విషమించి మరుసటి రోజుకు యాభైనాలుగు మంది, ఆ తర్వాత మరో అరడజన్ కుపైగా మృతిచెందారు. జరగాల్సింది జరిగిన తర్వాత స్పందించిన తమిళనాడు ప్రభుత్వం విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేసినందుకు కలెక్టర్‌ను బదలీ చేసింది. అంతకుముందు తమిళనాడులోని కల్తీసారా రక్కసి ఇరవైమూడు మందిని మింగేసింది. సారా నిషేధం ప్రకటించిన బీహార్ రాష్ట్రంలో కూడా పదిమంది పరలోకానికి పయనంకట్టారు. ఇలా దేశవ్యాప్తంగా ఎందరో బలైపోతున్నారు. పంజాబ్, కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో సారా మహమ్మారి విజృంభించి ఎన్నో కుటుంబాలను చిదిమేస్తున్నది. ఇందులో చాలా మరణాలు ప్రభుత్వ రికార్డుల్లోకి ఎక్క దంలేదు. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెంలో సారా మహమ్మారి ఇరవైఏడు మంది ప్రాణాలను బలికొన్నది. మృతులుఎందరో రెక్కాడితే డొక్కాడని నిరుపేదలు. ఇలా ఎన్నో ఉదాహరణలను చెప్పొచ్చు. ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదని మన రాజ్యాంగం స్పష్టం చేస్తున్నది. ఏరకంగా చూసినా ప్రజారోగ్యంతో ఆటలాడు తున్న ఈ మద్యాన్ని నిషేధించాల్సిన అవసరం గురించి పెద్దలకు తెలియంది కాదు. అయినా దశలవారీగా తగ్గిస్తామని వేదికలెక్కి ఉపన్యాసాలు, హామీలు ఇచ్చిన పెద్దలే అంచలం చెలుగా విస్తరిస్తున్నారు. మద్యాదాయమే మహాప్రసాదంగా మారిపోయింది. ప్రస్తుత పరిస్థితుల్లో మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని కోల్పోయే స్తోమత ప్రభుత్వాలకు లేదని పెద్దలు చెప్తున్నారు. ఈ కారణంగానే బార్లు, షాపులు అవసరమైతే సమయాన్ని అర్థరాత్రివరకు పొడిగించి ఆదాయాన్ని పెంచుకుంటున్నారు. జూదం, వ్యభిచారం, మత్తుపదార్థాలు లాటరీ లాంటివి ప్రభుత్వ ఆదాయవనరులు కారాదని రాజ్యాంగంలోని 47వ నిబంధన స్పష్టం చేస్తున్నది. ఈ నిబంధనలను కొట్టివేయించేందుకు కొందరు మద్యం వ్యాపారులు 1978 లోనే దేశ అత్యున్నత న్యాయస్థానంలో వ్యాజ్యం వేశారు. వాదోపవాదాలు విన్న సుప్రీం కోర్టు మద్యపాన నిషేధాన్ని సమర్థిస్తూ తీర్పుఇచ్చింది. అటు రాజ్యాంగాన్ని, ఇటు న్యాయ స్థానాల ఆదేశాలను పాటించకుండా ఆదాయమే పరమావధి గా పాలకులు వ్యవహరించడం అత్యంత బాధాకరం.

ఒక్క మాట

# పర్యవేక్షణలోపమే కల్తీలకు ప్రధాన కారణం

చిలగాని జనార్థన్

ప్రజారోగ్యాన్ని గాలికొదిలేశాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు. ఫలితంగా కల్తీ పదార్థాలు మార్కెట్‌లో విచ్చలవిడిగా పుట్టుకొస్తున్నాయి. దీంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. దేశవ్యాప్తంగా ఫుడ్‌సేఫ్టీ అధికారులు సేకరించిన ప్రతీ వంద శాంపిల్స్‌లో 20కి పైగా కల్తీకి గురైనట్లు నివేదికలు చెబుతున్నాయి. 2021-24 మధ్య కాలంలో పార్లమెంటుకు నివేదించిన అహార కల్తీలే ఇందుకు నిదర్శనం. దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో భారీగా ఆహార పదార్థాలు, సరుకుల కల్తీలు జరుగుతోన్నా నియంత్రణకు తీసుకున్న చర్యలు నామమాత్రమే. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ వైద్య ఆరోగ్య శాఖకు అత్తెసరు నిధులే కేటాయించిన విషయం తెలిసిందే. బడ్జెట్‌లో రెండు శాతమే కేటాయించినా ఇందులో ప్రజారోగ్యశాఖ పరిధిలో ఫుడ్‌సేఫ్టీ విభాగం ఊసే లేకుండా పోయింది. ఆహార కల్తీ నిర్ధారణకు ల్యాబ్‌ల విస్తరణ, సిబ్బంది నియామకం లేనట్లేనని తేలింది. ఏపీలో తిరుపతి లడ్డు, పాల కల్తీ దూమారం రేపుతున్న విషయం తెలిసిందే. గతంలో హైదరాబాద్‌లో మోమోస్ మయోనైజ్ తినడం వల్ల మృతి చెందిన సంఘటనలున్నాయి. తెలంగాణాలోనూ రోజూ ఎక్కడో చోట ఆహార కల్తీలతో అనారోగ్య పాలౌతున్నారు. తరచూ విద్యా సంస్థల్లోని స్టూడెంట్స్ ఫుడ్ పాయిజక్కు గురై ఆసుపత్రి పాలౌతున్నారు. మార్కెట్‌లో రోజు తినే వస్తువులు, పదార్థాలు కల్తీయా, నాసిరకమా? అనేది తెలియడంలేదు. ఎక్కువగా కల్తీపదార్థాలు తయారు చేస్తున్నట్లు స్పష్టమోతుంది. పసుపు, కారం, ధనియాలు, పప్పులు, నూనెలు ఇలా నిత్యవసర సరుకులతోపాటు ఇతర వస్తువుల్లో కల్తీ జరుగుతున్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారుల పరీక్షల్లో స్పష్టమోతుంది. అరటిపండ్లలో ఇథోఫాన్ పెస్టిసైడ్, ఆపిల్‌పై ప్యారాఫిన్, సపోట, దానిమ్మ, సంత్ర వీటిల్లో కార్బైడ్ అవశేషాలుంటున్నాయి. కన్ఫెక్షనరీలో పల్లిపట్టిలో సల్ఫర్ డైయాక్సైడ్, కుర్‌కురే, చాక్‌లెట్స్‌స్వీట్స్ హౌజ్‌ల్లో లడ్డు, జిలేబీ, కేక్‌లలో విచ్చలవిడిగా కలర్స్ వినియోగిస్తున్నారు. దీనివల్ల క్యాన్సర్‌తో పాటు లివర్ సంబంధిత వ్యాధులు కబళిస్తున్నాయి. ఇక ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో వినియోగించే ఆయిల్, కలర్స్, ముడి పదార్థాల గురించి చెప్పనవసరం లేదు. తెలంగాణలో ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్‌ను గుర్తించే ఒకే ల్యాబ్ ఉంది. ప్రతీ రోజు కొన్ని మాత్రమే టెస్ట్ చేసేందుకు వీలుంది. రాష్ట్రంలోని 33జిల్లాలకు వందలోపు ఫుడ్ సేఫ్టీ అధికారులు, సిబ్బందిమాత్రమే ఉన్నారు. సుమారుకోటిన్నర జనాభా గల హైదరాబాద్‌లో 32 సర్కిళ్లలో ఉన్న అరకొర సిబ్బంది వల్ల తనిఖీలు ఏమాత్రం చేయవచ్చో అర్థంచేసుకోవచ్చు. రాష్ట్రానికి ఆరు ఎఫ్ఎస్ఎస్ఐల్యాబ్‌లు, మరో ఆరు మోబైల్ ల్యాబ్‌లు మంజూరు చేయాలని కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేకుండాపోయింది. దీనివల్లతనిఖీలు, శాంపిల్స్ సేకరణ పరిమితంగా చేస్తున్నట్లు తెలుస్తుంది. దుకాణాలు, ఆహార ఉత్పత్తి సంస్థల రిజిస్ట్రేషన్, లైసెన్సుల జారీ ఇలా అన్నీఇక్కడ చిదంబర రహస్యాలే. ఆహార పదార్థాల తయారీ దారులు, హోటళ్ల యజమానులు, ఇతర దుకాణాదారులు దరఖాస్తులను జీఎఫ్ఐ పరిశీలించి రిజిస్ట్రేషన్, లైసెన్సులు జారీచేయాల్సి ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వాలు అహార పదార్థాల కల్తీల నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా

# ఆకలి బాధలు తీర్చలేని ఆయుధపోటీలెందుకు?

ముద్దం నరసింహా స్వామి

మానవ సమాజం ఎదుట నిలిచిన అత్యంత విరుద్ధమైనవాస్తవం ప్రపంచాన్ని నివ్వెరపరుస్తోంది. ప్రపం చం శాస్త్రసాంకేతిక రంగాల్లో ఎన్నడూ లేనంత వేగంగా ముందుకు సాగుతున్న ఈ కాలంలో కూడా కోట్లాది మంది ఆకలితో బాధపడుతున్నారంటే అది మానవ నాగరికతకు ఒక పెద్ద అవమానం. ఒకవైపు కృత్రిమ మేధస్సు, అంతరిక్ష పరిశోధనలు, అణు సాంకేతికతలో దేశాలు పోటీ పడుతుం డగా, మరోవైపు చిన్నపిల్లలు ఒక్క గింజ అన్నం కోసం ఏడవాల్సిన పరిస్థితి కొనసాగుతోంది. ఇది కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాదు. ప్రాధాన్యతల సమస్య. ప్రపంచ దేశాలు మానవ సంక్షేమం కంటే ఆయుధ సంపత్తికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాయనే విషాదకరమైన వాస్తవాన్ని ఇది బహిర్గతం చేస్తోంది. ప్రస్తుతం ప్రపంచ దేశాల బడ్జెట్లను పరిశీలిస్తే ఒక స్పష్టమైన విరుద్ధత కనిపిస్తుంది. కోట్లాది మంది ఆకలి, పేదరికం, నిరక్షరాస్యత, ఆరోగ్య సమస్యలతో బాధపడుతుండగా, లక్షల కోట్ల డాలర్లు ఆయుధాల తయారీకి వెచ్చించబడుతున్నాయి. ఇది మానవ విలువల కంటే భద్రతా భయాలు, ఆధిపత్య రాజకీయాలు ముందంజలో ఉన్నాయని సూచిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 67 కోట్ల మంది తీవ్ర ఆకలితో బాధపడుతున్నారని అంచనాలు చెబుతున్నాయి. మరో 230 కోట్ల మంది సరైన ఆహార భద్రత లేకుండా జీవిస్తున్నారు. ఈసంఖ్యలు కేవలం గణాంకాలు మాత్రమే కావు, ఇవి కోట్లాది కుటుంబాల బాధను ప్రతిబింబించే కఠినమైన వాస్తవాలు. ఆహారం దొరకకపోవడం ఆకలితో అలమటించడంతో పాటు ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. పిల్లల్లో ఎదుగుదల లోపాలు, గర్భిణీ స్త్రీల్లో పోషకాహార లోపం, యువతలో శారీరక బలహీనత వంటి సమస్యలు దీని ప్రభావాలు. దీర్ఘకాలంలో ఇది దేశాల ఆర్థికాభివృద్ధిపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుంది. ఆకలి కారణంగా విద్యకు దూరమవుతున్న పిల్లలు భవిష్యత్తులో నైపుణ్యాలు పొందలేకపోతారు. తద్వారా సమాజంలో అసమానతలు మరింత పెరుగుతాయి. ఆకలి ఒక వ్యక్తిగత సమస్య మాత్రమే కాదు, సమాజాన్ని వెనక్కి నెట్టే ఒక ప్రధాన కారణం. ప్రపంచంలో ఆహార ఉత్పత్తి సరిపడా ఉంది. అయినప్పటికీ ఆకలి సమస్య కొనసాగుతోంది. ఇది వనరుల కొరత వల్ల కాదు, సమాన పంపిణీ లోపం వల్ల. ప్రతి సంవత్సరం కొద్దిపాటి నిధులను సమర్థవంతంగా వినియోగిస్తే ప్రపంచాన్ని ఆకలి నుంచి విముక్తి చేయవచ్చని యునైటెడ్ నేషన్స్ నివేదికలు సూచిస్తున్నాయి. ప్రపంచ సైనిక వ్యయంలో కేవలం నాలుగు శాతం మాత్రమే ఆకలి నిర్మూలనకు కేటాయించినా కోట్లాది మంది జీవితాల్లో మార్పు తీసుకురావచ్చు. అయినప్పటికీ దేశాలు ఆయుధాలపై భారీగా ఖర్చు చేయడాన్ని కొనసాగిస్తున్నాయి. ఇది మనిషి ప్రాధాన్యతలు ఎటువైపు ఉన్నాయో స్పష్టంగా చూపిస్తోంది. దేశాలు ఆయుధ సంపత్తిని పెంచుకోవడానికి ప్రధాన కారణంగా



భద్రతా అవసరాలను చూపిస్తాయి. ఒక దేశం ఆయుధాలను పెంచుకుంటే మరో దేశం కూడా అదే మార్గాన్ని అనుసరిస్తుంది. ఇలా ఆయుధ పోటీ ఒక అంతులేని చక్రంలా కొనసాగుతుంది. కానీ వాస్తవానికి ఈ పోటీ వల్ల భద్రత పెరుగుతుందా? లేక అస్థిరత పెరుగుతుందా? అనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం అవసరం. ఆయుధాల పెరుగుదలతో దేశాల మధ్య అనుమానాలు పెరుగుతాయి. ఉద్రిక్తతలు పెరుగుతాయి. యుద్ధాల ప్రమాదం పెరుగుతుంది. ఈ పరిస్థితుల్లో ప్రపంచం మరింత సురక్షి తంగా మారడం కంటే మరిం త ప్రమాదకరంగా మారే అవకాశమే ఎక్కువ. ఒకవైపు చిన్న పిల్లలు ఆకలితో బాధపడుతుండగా మరోవైపు అణుబాంబుల తయారీకి కోట్లాది డాలర్లు ఖర్చుచేయడం ఒక నైతిక సంక్షో భం. ప్రభుత్వాలు ప్రజల పన్నులతో సేకరించిన నిధులను ఆయుధాల కోసం వినియోగించడం సమాజంలో అసంతృప్తి ని పెంచుతుంది. ప్రజలు ప్రభుత్వాల నుంచి ఆశించేది భద్రత మాత్రమే కాదు, ఆరోగ్యం, విద్య, ఉపాధి, శుద్ధమై న తాగునీరు, గృహ వసతి వంటి మౌలిక అవసరాలు. కానీ ఈ అవసరాలు పూర్తిగా తీరకముందే ఆయుధాలపై అధిక వ్యయం జరగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా కనిపిస్తుంది. యుద్ధాలు జరిగే ప్రాంతాల్లో ఆకలి సమస్య మరింత తీవ్రమవుతుంది. వ్యవసాయం దెబ్బతిం టుంది. సరఫరా వ్యవస్థలు కూలిపోతాయి. ప్రజలు తమ ఇళ్లను వదిలి శరణార్థులుగా మారుతారు. పిల్లలు విద్యకు దూరమవుతారు. ఇలా యుద్ధాలు ఒక ప్రాంతాన్ని మాత్రమే కాదు, పూర్తి తరాలను ప్రభావితం చేస్తాయి. ఒక దేశంలో జరిగిన యుద్ధం ప్రపంచవ్యాప్తంగా ఆహార ధరలను కూడా ప్రభావితం చేస్తుంది. దీని ప్రభావం పేద దేశాలపై ఎక్కువగా పడుతుంది. నిజమైన అభివృద్ధి అంటే ఒక దేశంఎంత శక్తివంతమైన ఆయుధాలు కలిగి ఉందో కాదు, ఆ దేశంలో ప్రజలు ఎంత ఆరోగ్యంగా, సురక్షి తంగా, గౌరవప్రదంగా జీవిస్తున్నారో అనే విషయంపై ఆధారపడాలి. ఆకలి లేకుండా జీవించే సమాజం, అందరికీ విద్య అందుబాటులో ఉండే దేశం, అందరికీ ఆరోగ్య సేవలు అందే వ్యవస్థ ఇవే నిజ మైన అభివృద్ధి సూచికలు. కానీ ప్రపంచ దేశాలు ఇంకా ఆయుధ శక్తినే అభివృద్ధి ప్రమాణంగా భావిస్తున్నాయి. అభి వృద్ధి చెందుతున్న దేశాలు ఈ పరిస్థితిలో ఎక్కువగా నష్ట పోతున్నాయి. ఒకవైపు భద్రతాఅవసరాలు ఉంటాయి. మరో వైపు పేదరికం, నిరుద్యోగం, విద్య లోపంవంటి సమస్యలు ఉంటాయి. ఈ రెండు మధ్య సమతౌల్యం సాధించడం చాలా కష్టం. ఈ దేశాలు రక్షణ వ్యయాన్ని తగ్గిస్తే భద్రతా సమస్యలు ఎదురవుతాయి. పెంచితే సామాజిక అభివృద్ధి మందగిస్తుంది. ఈ ద్వంద్వ పరిస్థితి వారి అభివృద్ధి మార్గాన్ని ప్రభావితం చేస్తోంది. ప్రపంచ దేశాలు తమ ప్రాధాన్యతలను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉంది. ఆయుధ పోటీకి బదులుగా మానవ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఆకలి నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య భద్రత, విద్యావిస్తరణ వంటి అంశాలను అంతర్జాతీయ రాజకీయాల కేంద్రంగా మార్చాలి. ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి దేశాలు కలిసి పనిచేయాలి. పరస్పర సహకారం ద్వారానే ఆకలివంటి సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు. భవిష్యత్తు తరాలకోసం బాధ్యత మనతరం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తు తరాల భవిష్యత్తును నిర్ణయిస్తాయి. ఆకలి సమస్యను పరిష్కరించకుండా ఆయుధపోటీ కొనసాగితే భవి

# పాక్‌లో చమురు మంటలు

- పెట్రోల్‌పై 43శాతం, డీజిల్‌పై 55శాతం పెంపు
- రూ.458.41కి చేరిన పెట్రోల్ ధర
- రూ.520.35కి పెరిగిన డీజిల్ ధర
- ప్రభుత్వ తీరుపై మండిపడుతున్న పాక్ ప్రజలు



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 3:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్తాన్‌లో చమురు సంక్షోభం నెలకొంది. దిగుమతులు ఆగిపోయాయి. వచ్చే అరకొర దిగుమతులు దేశీయ అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదు. ఇప్పటికే ఉద్యోగులకు 'వర్క్ ఫ్రమ్ హోం', రోజు విడిచి రోజు వంటి విధానాలు అమలు చేస్తోంది. అధికార యంత్రాంగం పొదుపు చర్యలు చేపట్టింది. ఇదిలా ఉండగా, మరోమారు పెట్రోల్, డీజెల్ ధరలను పాకిస్తాన్ ప్రభుత్వం పెంచింది. పెట్రోల్ ధర 43శాతం, హైస్పీడ్ డీజిల్ ధర 55శాతం పెరిగింది. పాకిస్తాన్ కరెన్సీ (పికెఆర్) ప్రకారం, పెట్రోల్ ధర లీటరుకు రూ.137.23 పెరిగి, రూ.321.17 నుండి రూ.458.41కి చేరింది. అదే సమయంలో, హైస్పీడ్ డీజిల్ ధర లీటరుకు రూ.184.49 పెరిగి, రూ.335.86 నుండి రూ.520.35కి చేరింది. కిరోసిన్ ధరలు కూడా లీటరుకు రూ.34.08 పెరిగి, రూ. 457.80కి చేరాయి. ఈ పెరుగుదల వల్ల కలిగే విస్తృత ఆర్థిక ప్రభావాన్ని తగ్గించడానికి, అధికారులు పెట్రోలియం లెవీ రేట్లను సర్దుబాటు చేశారు. రవాణా, సరుకు రవాణా ఖర్చులపై ప్రభావాన్ని పరిమితం చేసే ప్రయత్నంలో, పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ. 105 నుండి రూ.160కి పెంచగా, డీజిల్‌పై రూ.55 నుండి సున్నాకి తగ్గించారు. అధ్యక్షుడు, ప్రధానమంత్రి, సైనిక అధికారులు, రాష్ట్ర ముఖ్యమంత్రులతో సహా దేశ ఉన్నత నాయకత్వంతో సంప్రదింపుల అనంతరం ఈ "కష్టమైన, బాధ్యతాయుతమైన" నిర్ణయం తీసుకున్నట్లు పెట్రోలియం మంత్రి అలీ పర్వేజ్ మాలిక్ తెలిపారు. అంతర్జాతీయ ఒప్పందాల ప్రకారం ద్రవ్య క్రమశిక్షణ, ఆర్థిక స్థిరత్వాన్ని పాటిస్తూనే, అత్యంత అర్హులైన వర్గాలకు మాత్రమే సబ్సిడీలను పరిమితం చేయడమే ఈ చర్య లక్ష్యమని ఆయన అన్నారు. పెట్రోలియం ధరలు పెంచడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికే ద్రవ్యోల్బణంతో సతమతమవుతున్న తమకు ఈ ధరల పెరుగుదల మరింత భారంగా మారిందని మరికొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# విజయ్ ఎన్నికల అఫిడవిట్లో తేడాలు ముసురుతున్న మరో వివాదం



**చెన్నై, ఏప్రిల్ 3:** తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో నటుడు, తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తోన్న విషయం తెలిసిందే. దీంతో ఎన్నికలకు ముందు ఈ వ్యవహారం న్యాయ పరిశీలనకు దారితీయవచ్చని పలువురు అంటున్నారు. పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ అసెంబ్లీ స్థానాల కోసం రూపొందించిన అఫిడవిట్‌లలో పెండింగ్ క్రిమినల్ కేసులు, ఎన్నికల బ్యాంకు ఖాతాలకు సంబంధించిన వివ రాలు విరుద్ధంగా ఉన్నట్లు సమాచారం. పెరంబూర్‌లో ఇచ్చిన అఫిడవిట్‌లో ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని పేర్కొన్నట్లు తెలిసింది. అదే తిరుచ్చి ఈస్ట్ కోసం సమర్పించిన నామినేషన్ పత్రాల్లో పెండింగ్‌లో రెండు ఎఫ్ఐఆర్‌లు ఉన్నట్లు పేర్కొనడం గమనార్హం. మరోవైపు, ఎన్నికల ఖర్చు కోసం ఒక బ్యాంకు ఖాతా తెరిచామని, ఇందులో రూ.లక్ష రూపాయలు ఉన్నట్లు పెరంబూర్ అఫిడవిట్‌లో పేర్కొనగా తిరుచ్చి అఫిడవిట్‌లో మాత్రం రెండు బ్యాంకు ఖాతాలు ఉన్నాయని పేర్కొన్నట్లు తెలిసింతది. అయితే ఇలాత ఎన్నికల అఫిడవిట్‌లో వాస్తవాలను దాచిపెట్టడం తప్పుగా పేర్కొన్నారు.



# విధ్వంసం వదిలి చర్చల వైపు రావాలి

## ఇరాన్ అమెరికా, ఇజ్రాయెల్‌కు యుఎన్ చీఫ్ పిలుపు

**న్యూయార్కు, ఏప్రిల్ 3:** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు మొదలై రెండో నెలకు చేరడంపై యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ యుద్ధ ప్రభావం అనేక మందిని బలితీసుకోవడం సహా తీవ్ర ఆర్థిక పరిణామాలకు కారణమవుతోందని తక్షణమే దీనికి ముగింపు పలకాలని పిలుపునిచ్చారు. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే విస్తృత యుద్ధంగా మారే ప్రమాదముందని హెచ్చరించారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు, గల్ఫ్ దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులను ఆపి శాంతియుత పరిష్కారం దిశగా ఆలోచించాలన్నారు. యుద్ధాలు వాటంతట అవే ముగియవు. నాయకులు విధ్వంసం కంటే చర్చలకు మొగ్గు చూపినప్పుడే ముగుస్తాయి. దానికి ఇదే సరైన సమయం. ఆ దిశగా సంబంధిత పక్షాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. ఆ ప్రయత్నాలకు మద్దతుగా నా వ్యక్తిగత రాయబారి జీన్ ఆర్నాల్ట్‌ను ఆ ప్రాంతానికి పంపుతున్నానుళి అని గుటెరస్ అన్నారు. ఈ దాడులను తాను పూర్తిగా ఖండిస్తున్నానన్న ఆయన హార్ముజ్ జలసంధి సహా కీలక సముద్ర మార్గాల్లో నౌకాయాన హక్కులు, స్వేచ్ఛను గౌరవించాల్సిన అవసరాన్ని పునరుద్ఘాటించారు. నౌకాయాన స్వేచ్ఛను నిరాకరించడం వల్ల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పెరుగుతున్న ఆహార, ఇంధన ధరలతో ప్రపంచంలో పేద, బలహీన వర్గాలపై దీని ప్రభావం ఉంటుందని గుటెరస్ హెచ్చరించారు. ఫిలిప్పీన్స్ నుంచి శ్రీలంక, మొజాంబిక్ వరకు ఉన్న ప్రపంచంలోని నిరుపేదలు ఆహార, ఇంధన ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడటాన్ని ఆయన ఉదహరించారు. పశ్చిమాసియా సంక్షోభం అదుపు తప్పి విధ్వంసం, విచక్షణారహిత దాడులు రోజురోజుకూ పెరిగిపోతూ రెండో నెలకు చేరిందన్నారు. ఇది మొత్తం ప్రాంతాన్ని కమ్మేసే విస్తృత యుద్ధంగా మారే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు గుటెరస్. మరో రెండు మూడు వారాల్లో ఇరాన్‌పై భీకర స్థాయిలో దాడులకు దిగబోతున్నామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే హెచ్చరించారు. ఈ సారి శత్రువును గట్టిగా దెబ్బకొడతామని, త్వరలోనే యుద్ధం ముగిసిపోవచ్చని సంకేతాలిచ్చారు. ఇరానియన్లు రాతి యుగానికి చెందినవారు కాబట్టి వారిని మళ్లీ అక్కడికే పంపిస్తామని వ్యాఖ్యానించారు ట్రంప్.

# భారత్ రావాల్సిన చమురు నౌక చైనాకు..

## దారి మార్చుకున్న ఇరాన్ నౌక.. కారణం ఇదేనా?



**టెహ్రాన్, ఏప్రిల్ 3:** ఇరాన్ నుంచి ఏడు సంవత్సరాల తర్వాత ఒక చమురు నౌక ఇండియాకు బయల్దేరిన సంగతి తెలిసిందే. అయితే, ఈ నౌక ఇప్పుడు దారి మార్చుకుని చైనాకు వెళ్లినట్లు తెలుస్తోంది. ఆర్థికపరమైన అంశాలే కారణమై ఉంటాయని నిపుణుల ప్రాథమిక అంచనా. ఇరాన్ యుద్ధం కారణంగా చమురు సంక్షోభం తలెత్తిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇండియాకు రష్యా నుంచి చమురు కొనుగోలు చేసేందుకు అమెరికా అనుమతినిచ్చింది. అలాగే, అవసరమైతే ఇరాన్ నుంచి కూడా చమురు కొనొచ్చని సూచించింది. ఈ నేపథ్యంలో ఇరాన్‌కు చెందిన పింగ్ షున్ అనే చమురు నౌక ఇండియాకు బయల్దేరింది. దాదాపు ఏడు సంవత్సరాల తర్వాత ఇండియాకు బయల్దేరింది. ఈ నెల 4న గుజరాత్‌లోని విడినార్ పోర్టుకు రావాల్సి ఉంది. కానీ, ఇప్పుడు ఈ నౌక, మార్గం మధ్యలో తన దిశ మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఇండియా రావాల్సిన ఈ చమురు నౌక ఇప్పుడు చైనా వైపు కదుల్తోందని షిప్ ట్రాకింగ్ సంస్థ కెప్లర్ తెలిపింది. పింగ్ షున్ నౌకలోని ఆటోమెటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (ఎఐఎస్) ప్రస్తుతం చైనా దిశను సూచిస్తోందని వెల్లడించింది. వాణిజ్య నౌకల్ని కెప్లర్ ట్రాక్ చేస్తుంటుంది. అప్పుడప్పుడూ ఇలా ఈ నౌకలు దిశను మార్చుకోవడం మామూలే అని తెలుస్తోంది. మూడు రోజు క్రితం బయల్దేరిన ఈ నౌక మొదట ఇండియా మార్గంలోనే పయనించింది. 2022లో నిర్మితమైన ఈ నౌకపై గతంలో అమెరికా ఆంక్షలు విధించింది. ఇరాన్ నుంచి ఇండియా గతంలో భారీగా చమురు కొనేది. కానీ, ఇరాన్ నుంచి చమురు దిగుమతులపై అమెరికా ఆంక్షలు విధించింది. దీంతో 2019 నుంచి ఇప్పటివరకు ఇరాన్ చమురు కొనుగోలు చేయడాన్ని ఇండియా నిలిపివేసింది. తాజాగా, అమెరికా ఆంక్షలు ఎత్తివేయడంతో ఇరాన్ చమురు నౌక ఇండియా బయ ల్దేరింది. అయితే, ఇండియా రావా ల్సిన నౌక ఇప్పుడు అకస్మాత్తుగా వేరే దేశానికి వెళ్లడానికి గల కారణాలు ఇంకా తెలియ రాలేదు. దీనిపై అధికారిక ప్రకటన లేదు. చమురు నౌకకు చేయాల్సిన చెల్లింపులు నిబంధనల్లో మార్పుల కారణంగానే ఈ నౌక చైనా వెళ్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటిదాకా ఒక చమురు నౌకకు 30-60 రోజుల వరకు చెల్లింపులకు అవ కాశం ఉండేది. అయితే, ఇప్పుడు కొంత ముందుగానే చెల్లించాలని కోరవడం వంటి నిబంధనల కారణంగా ఈ పరిస్థితి తలెత్తినట్లు సమాచారం.

# జ్యుడీషియల్ అధికారుల నిర్బంధం కేసులు - మాస్టర్‌మైండ్ అరెస్టు

## మొత్తం 35 మందిని అరెస్టు చేసినట్లు ప్రకటించిన పోలీసులు





**కోల్‌కత్తా, ఏప్రిల్ 3:** పశ్చిమ బెంగాల్‌లో ఏడు మంది జుడిషియల్ అధికారుల్ని నిరసనకారులు ఘెరావ్ చేసిన విషయం తెలిసిందే. ఆ ఘటనకు చెందిన మాస్టర్‌మైండ్‌ను శుక్రవారం బెంగాల్ పోలీసులు అరెస్టు చేశారు. సిలిగురిలోని బాగ్‌డోగ్రా ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. పశ్చిమ బెంగాల్ లోని మాల్దా జిల్లాలో ఏడుగురు జుడిషియల్ అధికారుల్ని బుధవారం నిరసనకారులు ఘెరావ్ చేసిన విషయం తెలిసిందే. ఆ ఘటనకు చెందిన మాస్టర్‌మైండ్‌ను శుక్రవారం బెంగాల్ పోలీసులు అరెస్టు చేశారు. సిలిగురిలోని బగ్‌డోగ్రా ఎయిర్‌పోర్టు నుంచి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని మొఫక్కరుల్ ఇస్లామ్‌గా గుర్తించారు. అతను ఓ అడ్వకేట్. అయితే విమానం ఎక్కేందుకు వెళ్లిన అతన్ని అరెస్టు చేశారు. కాలియాచాక్‌లో జరిగిన ఘటనలో అతనే మాస్టర్‌మైండ్ అని, ఓ బీడీఓ ఆఫీసులో ఏడు మంది జడ్జీలను నిర్బంధించారని, పారిపోయేందుకు అతను ఫ్లయిట్ ఎక్కే సమయంలో అదుపులోకి తీసుకున్నట్లు ఓ అధికారి తెలిపారు. జుడిషియల్ అధికారుల్ని నిర్బంధించిన ఘటనలో ఇప్పటి వరకు పోలీసులు 35 మందిని అరెస్టు చేశారు. దాంట్లో ఓ ఐఎస్ఎఫ్ అభ్యర్థి కూడా ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల వేళ పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) విధుల్లో ఉన్న జ్యుడీషియల్ అధికారులను నిర్బంధించడం తీవ్ర దుమారం రేపింది. బెంగాల్ పాలనా యంత్రాంగంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

జ్యుడీషియల్ అధికారులను నిర్బంధించడాన్ని కోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఈ ఘటనను నేరపూరిత వైఫల్యంగా అభివర్ణించిన ధర్మాసనం.. ఈ ఉదంతంపై సీబీఐ లేదా ఎన్ఐఏతో దర్యాప్తు జరిపించాలంటూ ఎన్నికల సంఘానికి (ఈసీ) సూచించింది.

సర్ ప్రక్రియకు అడ్డంకులు కలుగకుండా ఉండేందుకు కేంద్ర బలగాలను మోహరించాలని ఈసీని ఆదేశించింది.

# నా గొంతు నొక్కేందుకే డిప్యూటీ లీడర్‌గా తొలగించారు: ఆప్ ఎంపి రాఘవ్‌చద్దా



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** ఆమ్ ఆద్మీ పార్టీలో కీలక పరిణామం చోటు చేసుకుంది. పార్టీ యువనేత, ఎంపీ రాఘవ్ చద్దాను రాజ్యసభ డిప్యూటీ లీడర్ పదవి నుంచి ఆప్ అధిష్ఠానం తొలగించడంపై నిర్ణయంపై రాఘవ్ చద్దా తీవ్రంగా స్పందించారు. పార్లమెంటులో తన గొంతు నొక్కేందుకే ఈ చర్య తీసుకున్నారని ఆయన ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఒక వీడియో సందేశంలో ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు. నేను పార్లమెంటులో మాట్లాడే అవకాశం వచ్చినప్పుడల్లా ప్రజా సమస్యలను లేవనెత్తుతాను. బహుశా సాధారణంగా ఎవరూ ప్రస్తావించని అంశాలను నేను చర్చిస్తాను. కానీ, ప్రజా సమస్యలను లేవనెత్తడం నేరమా నేను ఏదైనా తప్పు చేశానా ఏదైనా పొరపాటు జరిగిందా అని చద్దా ప్రశ్నించారు. రాజ్యసభలో రాఘవ్ చద్దాను మాట్లాడకుండా ఆపాలని పార్టీ సెక్రటేరియట్‌కు చెప్పినందుకే నేను ఈ ప్రశ్న అడుగుతున్నానని ఆయన పేర్కొన్నారు. మౌనంగా ఉన్నా, ఓడిపోలేదనే సందేశంతో ఈ వీడియోను విడుదల చేశారు. గురువారం జరిగిన నాటకీయ పరిణామాల తర్వాత చద్దా ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యసభలో ఆయనకు మాట్లాడే అవకాశం ఇవ్వవద్దని కోరుతూ పార్టీ ఆయనను డిప్యూటీ లీడర్ పదవి నుంచి తొలగించినట్లు వార్తలు వచ్చాయి. తనను మాట్లాడకుండా చేసేందుకే డిప్యూటీ లీడర్ పదవి నుంచి తొలగించారని, తద్వారా ఆయన తనకు తానుగా సమయం కేటాయించుకోలేరని చద్దా సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఒకప్పుడు ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌కు అత్యంత సన్నిహితుడిగా, పార్టీలో కీలక నేతగా భావించిన రాఘవ్ చద్దా భవిష్యత్తుపై ఈ పరిణామంతో ఊహాగానాలు మొదలయ్యాయి. చద్దాను ఎందుకు తొలగించారనే దానిపై ఆప్ ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి వివరణ ఇవ్వలేదు. లిక్కర్ పాలసీ కేసులో కేజ్రీవాల్, మనీశ్ సిసోడియాలకు క్లీన్ చిట్ వచ్చిన సమయంలో ఇతర కీలక పార్టీ కార్యక్రమాలకు చద్దా దూరంగా ఉండటమే దీనికి కారణమని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే, ఇటీవల రాజ్యసభలో విమానాశ్రయాల్లో అధిక ధరలు, గిగ్ వర్కర్ల హక్కులు, నగరాల్లో ట్రాఫిక్ రద్దీ వంటి ముఖ్యమైన అంశాలను చద్దా ప్రస్తావిస్తూ చురుగ్గా ఉన్నారు. తనను పదవి నుంచి తొలగించారన్నారు.

# మొత్తం 27 స్థానాలకు బిజెపి అభ్యర్థుల జాబితా విడుదల

**చెన్నై, ఏప్రిల్ 3:** తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ తన అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. మొత్తం 27 మందితో కూడిన జాబితాను శుక్రవారం మధ్యాహ్నం విడుదల చేసింది. ఇందులో తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు అన్నామలై పేరు లేకపోవడం విశేషం. తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మైలపోర్ నుంచి, కేంద్ర మంత్రి ఎల్ మురుగన్ అవనాషి స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ సత్తూర్ స్థానం నుంచి పోటీ చేయబోతున్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ ఎన్‌డీయే కూటమిగా పోటీ చేయబోతుంది. 234 అసెంబ్లీ స్థానాలున్న తమిళనాడులో ఎన్‌డీయే కూటమి తరఫున ఏఐఏడీఎంకే పార్టీ 169 స్థానాల్లో పోటీ చేయబోతుంది. బీజేపీ 27 స్థానాల్లో, అన్బుమణి రామదాస్ ఆధ్వర్యంలోని పీఎంకే పార్టీ 18 స్థానాల్లో, టీటీవీ దినకరన్ స్థాపించిన ఏఎంఎంకే పార్టీ 11 స్థానాల్లో పోటీ చేయబోతుంది. తమిళనాడులో ఏప్రిల్ 23న ఒకే దశలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. మే 4న ఫలితాలు వెల్లడవుతాయి. ప్రస్తుత ప్రభుత్వ పదవీకాలం మే 10న ముగుస్తుంది. మరోవైపు అధికార డీఎంకే కూడా సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (ఎస్‌పీఏ) పేరుతో కూటమిగా పోటీ చేస్తోంది. ఈ కూటమిలో డీఎంకేతోపాటు, వామపక్షాలు, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్, ఇతర చిన్న పార్టీలు కలిసి పోటీ చేస్తున్నాయి.

# పామ్‌బాండీ ఔట్.. అటార్నీ జనరల్‌పై ట్రంప్ వేటు



**న్యూయార్క్, ఏప్రిల్ 3:** అమెరికా అటార్నీ జనరల్ పామ్ బాండీపై డోనాల్డ్ ట్రంప్ వేటు వేశారు. వ్యాపారి, సెక్స్ అఫెండర్ జెఫ్రీ ఎప్‌స్టీన్ కేసులో ఫైళ్లను సరైన రీతిలో హ్యాండల్ చేయలేదన్న నెపంతో పామ్ బాండీపై వేటు వేసినట్లు తెలుస్తోంది. వాస్తవానికి ట్రంప్, బాండీ సన్నిహితులే. కానీ ఎప్‌స్టీన్ ఫైళ్ల కేసును హ్యాండిల్ చేసిన తీరు పట్ల డెమోక్రాట్లు, రిపబ్లికన్లు ఆమెపై ఆగ్రహంగా ఉన్నారు. మన్‌హట్టన్ జైలులో ఎప్‌స్టీన్ మృతి చెందిన అంశాన్ని కూడా సరైన రీతిలో కవరప్ చేయలేదన్న ఆరోపణలు ఉన్నాయి. ట్రుత్ సోషల్‌లో బాండీకి ట్రంప్ థ్యాంక్స్ చెప్పారు. విధ్వంసాన్ని ఎదుర్కోవడంలో ఆమె తీవ్ర పోరాటం చేసినట్లు తెలిపారు. పామ్‌ను ప్రేమిస్తామని, కానీ ఆమె కొత్త జాబ్‌కు వెళ్తోందని, ప్రైవేట్ సెక్టార్‌లో ఆమె పనిచేయనున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. బాండీకి డిప్యూటీగా చేసిన ట్రంప్ మాజీ లాయర్ టాడ్ బ్లాంకె ఇప్పుడు అటార్నీ బాధ్యతలను స్వీకరించనున్నారు.

# మయన్మార్ దేశాధ్యక్షుడిగా మిన్ ఆంగ్ ఎన్నిక



**బ్యాంగ్‌కాక్, ఏప్రిల్ 3:** మయన్మార్ కొత్త దేశాధ్యక్షుడిగా మిన్ ఆంగ్ హాయింగ్‌ను శుక్రవారం ఆ దేశ పార్లమెంట్ ఎన్నుకున్నది. మిలిటరీ జనరల్ అయిన మిన్ ఆంగ్.. ఇటీవల తన పదవికి రాజీనామా చేశారు. 2021లో ఆంగ్ సాన్ సూకీ ప్రభుత్వం కూల్చివేతలో మిన్ ఆంగ్ కీలక పాత్ర పోషించారు. సైనిక తిరుగుబాటుకు ఆయన పాల్పడ్డారు. అయితే గత అయిదేళ్ల నుంచి ఆయన మయన్మార్‌లో తన అధికారం పట్టును కోల్పోలేదు. దేశాధ్యక్షుడి పోస్టుకు పోటీపడిన ముగ్గురు నామినీల్లో మిన్ ఆంగన హాయింగ్ ఒకరు. మిలిటరీ జుంటా మద్దతుతో పాటు ఆయన రాజకీయ మద్దతును కూడా కూడబెట్టుకున్నారు. దీంతో దేశాధ్యక్ష పదవి సులువుగా సొంతం చేసుకున్నారు. నిక తిరుగుబాటు తర్వాత తొలిసారి పార్లమెంట్ సమావేశం అయింది. అయితే దీంట్లో ఎక్కువ శాతం ప్రతినిధులు మిన్ ఆంగ్‌కు మద్దతుగా నిలిచారు. పార్లమెంట్‌లో సైనిక దళాలకు పావువంతు సీట్లను కేటాయించారు. ఇంకా మిలిటరీకి చెందిన యుఎస్‌డీపి పార్టీ ఎన్నికల్లో సుమారు 80 శాతం సీట్లను కైవశం చేసుకున్నది.

# లివిన్ రిలేషన్ 'గ్లీడెన్' తెలంగాణలో ఎక్కువే!

**బెంగళూరు, ఏప్రిల్ 3:** వివాహేతర సంబంధాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఫ్రెంచ్ డేటింగ్ యాప్ గ్లీడెన్ భారత్‌లో అనూహ్యంగా విస్తరిస్తోంది. దేశవ్యాప్తంగా ఈ యాప్ వినియోగదారుల సంఖ్య 40 లక్షల (4 మిలియన్ల) మైలురాయిని దాటినట్లు కంపెనీ తాజాగా వెల్లడించింది. ఈ జాబితాలో టెక్ హబ్స్ బెంగళూరు, హైదరాబాద్ నగరాలు అగ్రస్థానంలో నిలవడం గమనార్హం. గ్లీడెన్ విడుదల చేసిన గణాంకాల ప్రకారం మొత్తం యూజర్లలో 18 శాతం మందితో బెంగళూరు మొదటి స్థానంలో ఉంది. ఆ తర్వాతి స్థానంలో 17 శాతం యూజర్లతో హైదరాబాద్ నిలిచింది. వీటి తర్వాత ఢిల్లీ (11 శాతం), ముంబై (9 శాతం), పుణె (7 శాతం) నగరాలు ఉన్నాయి. కేవలం మెట్రో నగరాలే కాకుండా లక్నో, చండీగఢ్, సూరత్ వంటి టైర్2 నగరాల్లోనూ వినియోగం పెరుగుతున్నట్లు కంపెనీ పేర్కొంది. ఈ ప్లాట్‌ఫారమ్‌పై పురుషుల వాటా 65 శాతం ఉండగా, మహిళల వాటా 35 శాతంగా ఉంది. గత రెండేళ్లలో మహిళా వినియోగదారుల సంఖ్య 148 శాతం పెరగడం ఈ మార్పుకు అద్దం పడుతోంది.

# మంటల్లో పశ్చిమాసియా

## యుఎస్ ఆర్మీచీఫ్‌ను తొలగించిన రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్



**వాషింగ్టన్, ఏప్రిల్ 3:** అమెరికా సైన్యంలో సంచలన పరిణామం చోటుచేసుకుంది. యూఎస్ ఆర్మీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ జనరల్ రాండీ జార్జ్‌ను తక్షణమే పదవి నుంచి వైదొలగాలని రక్షణ కార్యదర్శి పీట్ హెగ్‌సెత్ ఆదేశించారు. ఇరాన్‌తో అమెరికా యుద్ధం కొనసాగుతున్న కీలక తరుణంలో ఆర్మీ అత్యున్నత అధికారిపై వేటు వేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. జనరల్ జార్జ్ వెంటనే పదవీ విరమణ చేస్తున్నారని పెంటగాన్ అధికారికంగా ధ్రువీకరించింది. జార్జ్‌ను అర్ధాంతరంగా తొలగించడానికి గల కచ్చితమైన కారణాలను పెంటగాన్ వెల్లడించలేదు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, తన ఆలోచనా విధానాలకు అనుగుణంగా పనిచేసే నాయకత్వం సైన్యంలో ఉండాలని హెగ్ సెత్ భావిస్తున్నారని, అందుకే ఈ మార్పులు చేస్తున్నారని కథనాలు వెలువడుతున్నాయి. సాధారణంగా నాలుగేళ్ల పదవీకాలం ఉండగా, 2023లో బాధ్యతలు చేపట్టిన జార్జ్ కేవలం 18 నెలల్లోనే వైదొలగాల్సి వచ్చింది. గతేడాది హెగ్ సెత్ రక్షణ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సైన్యంలో ఉన్నతస్థాయి అధికారుల తొలగింపు పరంపర కొనసాగుతోంది. ఇప్పటివరకు ఆయన డజనుకు పైగా ఉన్నతాధికారులను పదవుల నుంచి తప్పించారు. జార్జ్ స్థానంలో ఆర్మీ వైస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ జనరల్ క్రిస్టోఫర్ లానేవ్ యాక్టింగ్ చీఫ్‌గా వ్యవహరించనున్నారు. లానేవ్ గతంలో హెగ్ సెత్‌కు టాప్ మిలిటరీ ఎయిడ్‌గా పనిచేయడం గమనార్హం. ఇరాక్, ఆఫ్ఘనిస్థాన్ యుద్ధాల్లో పనిచేసిన అనుభవజ్ఞుడైన జార్జ్‌ను తొలగించడం అమెరికాలో చర్చనీయాంశం అయింది. 1988 వెస్ట్ పాయింట్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేట్, పదాతిదళ అధికారి అయిన జార్జ్.. అమెరికన్ ఆర్మీ 41వ చీఫ్ ఆఫ్ స్టాఫ్ జనరల్‌గా 2023 సెప్టెంబర్ 21న బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఆయన 38వ వైస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా తొలి గల్ఫ్ యుద్ధంతో పాటు ఇరాక్, అఫ్గానిస్థాన్‌లలోనూ పనిచేశారు. సైన్యంలో బాధ్యతలు చేపట్టడానికి ముందు ఆయన యూఎస్ మాజీ ప్రెసిడెంట్ బైడెన్ పాలనలో కాలంలో రక్షణ కార్యదర్శి లాయిడ్ ఆస్టిన్‌కు అగ్రశ్రేణి సైనిక సహాయకుడిగానూ సేవలందించారు. ఆపరేషన్ డెసర్ట్ షీల్డ్, డెసర్ట్ స్టార్మ్, ఇరాకీ ఫ్రీడమ్, ఎండ్యురింగ్ ఫ్రీడమ్ పలు కీలక ఆపరేషన్లలో పాల్గొన్నారు.

# ఎఫ్-35ఫైటర్ జెట్‌ను కూల్చివేసిన ఇరాన్



**టెహ్రాన్, ఏప్రిల్ 3:** పశ్చిమాసియాలో ఇప్పటికే యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ, ఇరాన్ సంచలన ప్రకటన చేసింది. అమెరికాకు చెందిన రెండో ఎఫ్35 ఫైటర్ జెట్‌ను తమ సైనిక దళాలు కూల్చివేసినట్లు శుక్రవారం ప్రకటించింది. ఇరాన్ ప్రభుత్వ మీడియా ఈ వార్తను ప్రసారం చేసింది. ఈ క్లెయిమ్‌ను అమెరికా రక్షణ శాఖ (పెంటగాన్) ఇంతవరకు ధ్రువీకరించలేదు. ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) కథనం ప్రకారం సెంట్రల్ ఇరాన్ గగనతలంలోకి ప్రవేశించిన అమెరికా ఎఫ్35 యుద్ధ విమానాన్ని తమ సరికొత్త ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థ ద్వారా కూల్చివేసినట్లు తెలిపింది. కేవలం కొన్ని రోజుల వ్యవధిలోనే ఇది రెండో అమెరికా ఫైటర్ జెట్‌ను కూల్చివేయడం అని ఇరాన్ పేర్కొంది. ఈ ప్రకటనతో అంతర్జాతీయంగా తీవ్ర కలకలం రేగింది. ఇరాన్ చేస్తున్న ఆరోపణలపై అమెరికా ఇంతవరకు అధికారికంగా స్పందించలేదు. గతంలో మార్చి 19న కూడా ఇరాన్ ఇలాంటి ప్రకటనే చేసింది. ఆ సమయంలో తమ ఎఫ్35 విమానం దెబ్బతిని అత్యవసరంగా ల్యాండ్ అయిందని అమెరికా సెంట్రల్ కమాండ్ అంగీకరించింది ఇరాన్ దాడిలో కూలిపోయిందన్న వార్తలను ఖండించింది. మార్చి 22న తమ యుద్ధ విమానాలు ఏవీ ఇరాన్ చేతిలో కూలిపోలేదని స్పష్టం చేసింది. తాజాగా ఇరాన్ చేసిన ఈ రెండో క్లెయిమ్‌పై అమెరికా స్పందన కోసం ప్రపంచ దేశాలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి.

# ఎనిమిది వంతెనలు పేల్చివేస్తామన్న ఇరాన్

**టెహ్రాన్,ఏప్రిల్ 3:** ఇరాన్‌లోని అతిపెద్ద, అత్యంత కీలకమైన వంతెనను అమెరికా ధ్వంసం చేసిందన్న వార్తల నేపథ్యంలో ప్రతీకార చర్యలకు దిగుతామంటూ టెహ్రాన్ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో గల్ఫ్ దేశాల్లోని 8 ప్రధాన వంతెనలను లక్ష్యంగా చేసుకున్నట్లు ఓ హిట్‌లిస్ట్‌ను విడుదల చేసింది. ఇరాన్‌లోని బీ1 వంతెనపై అమెరికా దాడులు జరిపిందని, అది కూలిపోయిందని వార్తలు వచ్చాయి. ఈ ఘటన తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇంకా ముందుంది అని హెచ్చరించడం ఉద్రిక్తతలను మరింత పెంచింది. దీనికి ప్రతిస్పందనగానే ఇరాన్ ప్రభుత్వ మీడియా ఈ హిట్‌లిస్ట్‌ను ప్రకటించింది. ఇరాన్ లక్ష్యంగా చేసుకున్న వంతెనల జాబితాలో గల్ఫ్ ప్రాంతంలోని అత్యంత వ్యూహాత్మకమైన నిర్మాణాలు ఉన్నాయి. వాటిలో సౌదీ అరేబియా బహ్రెయిన్‌లను కలిపే కింగ్ ఫహద్ కాజ్‌వే, అబుదాబిలోని షేక్ జాయెద్ బ్రిడ్జ్, దోహాలోని కతారా బ్రిడ్జ్, కువైట్‌లోని షేక్ జాబర్ అల్‌అహ్మద్ అల్ సబా కాజ్‌వే ఉన్నాయి. వీటితో పాటు ఒమన్, ఇతర గల్ఫ్ దేశాల్లోని మరికొన్ని కీలక వంతెనలు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వంతెనలపై దాడి జరిగితే గల్ఫ్ దేశాల మధ్య రవాణా వ్యవస్థ స్తంభించిపోవడమే కాకుండా ప్రపంచ చమురు సరఫరా, ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమెరికా తమ మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటే, తాము కూడా గల్ఫ్‌లోని అమెరికా మిత్రదేశాల వంతెనలను ధ్వంసం చేస్తామని ఇరాన్ పరోక్షంగా హెచ్చరించినట్లయింది.

# ఇరాన్ సైనిక సామర్థ్యం ఇప్పటికీ పటిష్టమే!

## అమెరికా నిఘా నివేదికలు వెల్లడి



**వాషింగ్టన్, ఏప్రిల్ 3:** అమెరికా, ఇజ్రాయెల్ భారీ దాడులు జరిపి నెల రోజులు దాటినా, ఇరాన్ సైనిక సామర్థ్యం ఇంకా పటిష్టంగానే ఉందని అమెరికా నిఘా వర్గాలు అంచనా వేసాయి. చేస్తున్నాయి. ఇరాన్‌కు చెందిన దాదాపు సగం క్షిపణి లాంచర్లు చెక్కుచెదరలేదని, వేలాది వన్ వే ఎటాక్ డ్రోన్లు ఇంకా వారి అమ్ములపొదిలో భద్రంగా ఉన్నాయని వెల్లడించింది. పశ్చిమాసియా అంతటా భారీ విధ్వంసం సృష్టించేందుకు ఇరాన్ ఇప్పటికీ పూర్తి సన్నద్ధంగా ఉందని నిఘా నివేదిక గురించి తెలిసిన ఒక అధికారి అమెరికన్ మీడియాకు తెలిపారు. ఇరాన్ వద్ద ఇంకా పెద్ద సంఖ్యలో క్షిపణులు ఉన్నాయని, ముఖ్యంగా హార్మూజ్ జలసంధిని నియంత్రించగల తీరప్రాంత రక్షణ క్రూయిజ్ క్షిపణులు గణనీయమైన సంఖ్యలో మిగిలి ఉన్నాయని ఈ అంచనాలు సూచిస్తున్నాయి. దాడుల్లో ఇరాన్ నౌకాదళానికి చెందిన నౌకలు చాలా వరకు ధ్వంసమైనప్పటికీ, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఐఆర్‌జీసీకి చెందిన ప్రత్యేక నావికా దళాలు తమ సామర్థ్యంలో దాదాపు సగాన్ని నిలుపుకున్నట్లు సమాచారం. వారి వద్ద వందల, వేల సంఖ్యలో చిన్న పడవలు, మానవరహిత ఉపరితల నౌకలు ఉన్నాయని సీఎన్ఎన్ కథనం పేర్కొంది. భూగర్భంలో విస్తృతమైన సొరంగాలు, గుహల నెట్‌వర్క్‌లో తన క్షిపణి లాంచర్లను దాచడం వల్లే ఇరాన్ ఈ నష్టం నుంచి తప్పించుకోగలిగిందన్నారు.

# రాజధాని అమరావతి సాధనలో జనసేన పాత్రపై పవన్ వీడియో



విజయవాడ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త ప్రతినిధి: అమరావతికి చట్టబద్దత సహా రాజధాని రైతులకు అండగా నిలవడంలో జనసేన పార్టీ క్రియాశీలక పాత్ర పోషించిందని ఏపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. జనసేన అధినేతగా వివిధ సందర్భాల్లో ఆయన అమరావతికి అండగా నిలిచిన విధానంపై ఓ వీడియో విడుదల చేశారు. వైకాపా అధికారం లోకి రాంగానే అమరావతి పనులు ఆపివేసినప్పుడు రాజధానిలో పర్యటించడం, మూడు రాజధానుల ప్రకటన తర్వాత ముళ్ళ కంచెలు దాటుకుని రైతులకు అండగా నిలవడం, కూటమి అధికారం లోకి వచ్చాక అమరావతికి చట్టబద్దత సాధించేందుకు జనసేన అందించిన సహకారాన్ని వీడియోలో ప్రస్తావించారు. దేశంలోనే కాదు ప్రపంచంలో అత్యుత్తమ రాజధానిగా అమరావతి నిలుస్తుందన్నారు. రాజధానిపై కుట్రలు చేసిన వ్యక్తిని, ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా వ్యవహరించిన వ్యక్తిని నియంత అనాలా లేక ఏమనాలో తెలియడం లేదని విమర్శించారు. వైఎస్సార్సీపీ తిక్కకు పరిష్కారం ఏమిటో తనకు అర్థం కావట్లేదని ఎద్దేవా చేశారు. ప్లాన్ ఏ మూడు ముక్కలాటైతే, ప్లాన్ బి మావిగన్ అనే మనస్తత్వం ఎవరికీ అంతుబట్టట్లేదని ధ్వజమెత్తారు. కొందరు సైకో అంటుంటే ఇంకొందరు ఇంకేదో అంటున్నారని దుయ్యబట్టారు. తెలుగుజాతి ఉనికి లేకుండా చేయాలని విషం కక్కటం నీచమని ధ్వజమెత్తారు. చరిత్ర ఎప్పటికీ వారిని క్షమించదన్నారు. 9 నగరాలుగా అమరావతిని నిర్మించాలని ప్రణాళికలు చేశామన్నారు. హక్కుల కోసం వీరోచితంగా పోరాడి సాధించిన ఘనత అమరావతి ఉద్యమానిదని పవన్ ప్రశంసించారు. అమరావతి- అరసవల్లి పాదయాత్రలో నాడు ఒక అడుగు వెనక్కి తగ్గినా 10 అడుగులు ముందుకు దూకి అమరావతిని సాధించుకున్నామని అన్నారు. ప్రపంచం మెచ్చే రాజధానిగా అమరావతిని నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఆదర్శ రాజధాని తెలుగు జాతి గుండె, గౌరవం అమరావతే అని చంద్రబాబు స్పష్టం చేశారు. ఓ ప్రాజెక్టుకు రెండు సార్లు ప్రధాని రావడం అమరావతి పనుల విషయంలోనే జరిగిందని డీసీఎం అన్నారు. ప్రతి ఉద్యమంలో జనసేన ఉందన్నారు.

అమరావతిపై జగన్‌కు బుద్దిరాలేదన్నారు. చట్టాన్ని మారుస్తామని వాగే పిచ్చి పిచ్చి మాటలు ఆచరణ సాధ్యం కాదని స్పష్టం చేశారు. అమరావతితో పాటు రాష్ట్రంలో ప్రతీ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. అమరావతి విషయంలో ఇంత జరిగినా వైఎస్సార్సీపీకి మాత్రం బుద్ధి రాలేదని దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీవి అన్నీ బుద్దిలేని వ్యాఖ్యలు, దుర్మార్గపు ఆలోచనలే అని ధ్వజమెత్తారు. అమరావతిని చంపాలనుకున్న వైఎస్సార్సీపీ బాగుపడదని పవన్‌కల్యాణ్ హెచ్చరించారు.



# అప్పుడు విశాఖ.. ఇప్పుడు మావిగన్ ఊసరవిల్లిని మించిపోయిన జగన్

## భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: అధికారంలో ఉండగా విశాఖను రాజధానిగా ప్రకటించిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు మావిగన్‌ను రాజధాని చేయాలని యు టర్న్ తీసుకుని విశాఖను వదిలేశారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శించారు. శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజధాని విషయంలో జగన్మోహన్ రెడ్డి మాటలు మారుస్తూ ఊసరవిల్లిని మించిపోయారని పేర్కొన్నారు. అమరావతి రాజధానిగా స్వాగతిస్తున్నామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన జగన్ 2019 లో అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖ పరిపాలన రాజధాని అంటూ మాట మార్చారన్నారు. తాజాగా మచిలీపట్నం- విజయవాడ- గుంటూరు (మావిగన్)ను రాజధాని చేయాలని ప్రతిపాదించారంటే విశాఖ వద్దని పరోక్షంగా చెప్పినట్టేనని పేర్కొన్నారు. ఆల్ ఫూల్స్ డే ఏప్రిల్ 1వ తేదీన మావిగన్‌ను రాజధాని చేయాల నడం ఆయన మానసిక స్థితిపై అనుమానం రేకెత్తిస్తోందన్నారు. అమరావతి రాజధాని బిల్లు లోక్‌సభ, రాజ్యసభలలో దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఆమోదించగా వైసిపి మాత్రమే వ్యతిరేకించి చరిత్రహీనంగా మారిందని తెలిపారు. అమరావతిపై మొదటినుంచి జగన్మోహన్‌రెడ్డి విషం చిమ్ముతున్నా రని దుయ్యబట్టారు. రాష్ట్రాలకు అసలు రాజధానే అవసరం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. విశాఖ ఎయిర్‌పోర్టు ఈగలు తోలుతుంటే భోగాపురంలో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ఎందుకని.. ఎర్ర బస్సు రాని భోగాపురానికి ఎయిర్ బస్సు ఎందుకని ప్రశ్నించిన జగన్ ఆ తర్వాత మాట మార్చి భోగాపురం ఎయిర్ పోర్టు రావడానికి కారణం తానేనని చెప్పుకోవడం ఆత్మవంచనగా వ్యాఖ్యానించారు. ఒడిశాలో లక్ష కోట్లతో స్టీల్ ప్లాంటు ఏర్పాటు చేసిన నిప్పాన్ అనకాపల్లి జిల్లాలో ఎందుకు ప్రతిపాదిస్తుందని వెటకారంగా ప్రశ్నించిన జగన్ ఆ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయడంతో దావోస్‌లో మిట్టల్‌తో మాట్లాడి స్టీల్ ప్లాంట్ తీసుకువచ్చింది తానేనని చెప్పుకోవడం దిగజారుడుతనమన్నారు. గూగుల్ డేటా సెంటర్ విషయం లోనూ క్రెడిట్ చోరీకి పాల్పడ్డారని చెప్పారు. కూటమి నాయకులు పంచకర్ల సందీప్, చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, పివి నరసింహం, శాఖారి శ్రీనివాస్, లొడగల అప్పారావు, కంటుభుక్త రామానాయుడు, కాళ్ల నగేష్ కుమార్, మొల్లి లక్ష్మణరావు, నాగోతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాజధానిపై చంద్రబాబు మాట మారుస్తున్నారు

## - వైసిపి నేత శ్రీకాంత్ రెడ్డి



విజయవాడ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త ప్రతినిధి: రాజధానిపై చంద్రబాబు మాట మారుస్తున్నారని వైసిపి నేత శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. అమరావతిని రెండేళ్లలో పూర్తి చేస్తానన్న వ్యక్తి, ఇప్పుడు అది 'నిరంతర ప్రక్రియ' అనడం ప్రజలను మోసం చేయడమే నన్నారు. శ్రీకృష్ణ, శివరామకృష్ణన్ కమిటీలు అమరావతిని రాజధానిగా చెప్పలేదని, కేవలం ఇన్‌సైడర్ ట్రేడింగ్ కోసమే చంద్రబాబు కమిటీల పేర్లు వాడుతున్నారని ఆరోపించారు. అమరావతిని దేవతల రాజధాని అంటున్న బాబు, పరమశివుడు తిరుగాడిన కర్నూలుకు హైకోర్టు రాకుండా అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. రాయలసీమ ప్రాజెక్టులను తాకట్టు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ భవనం చదరపు అడుగు రూ.4 వేలకు కడితే, అమరావతిలో రూ.12 వేలు ఎందుకు ఖర్చు చేస్తున్నారని నిలదీశారు. ప్రస్తుతం ఉన్న నగరాలను ఈ సొమ్ముతో అభివృద్ధి చేస్తే ఎంతో సంపద సృష్టించేవాళ్లమన్నారు. విట్, ఎస్ఆర్ఎం వంటి ప్రైవేటు సంస్థల కోసం వెంపర్లాడే బాబు, జగన్ తెచ్చిన 17 మెడికల్ కాలేజీలను నిర్లక్ష్యం చేయడం దారుణమన్నారు. మిగతా రాష్ట్రాల్లాగే మనకూ ఒక మంచి నగరం ఉండాలని వైజాగ్ గురించి జగన్ చెబితే నానా యాగీ చేశారని విమర్శించారు. విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం వంటి నగరాలను తక్కువ ఖర్చుతో అభివృద్ధి చేసే అవకాశం ఉన్నా చంద్రబాబు పట్టించుకోలేదని మండిపడ్డారు. చట్టబద్ధత పేరుతో అమరావతిని కేంద్రం చేతుల్లో పెట్టి రాష్ట్రానికి అన్యాయం చేశారని మండిపడ్డారు.

# 6న అనంతపురం జిల్లాలో సిఎం పర్యటన

● అదే రోజు జెఎన్‌టియు గవర్నర్ నజీర్ రాక

అనంతపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త బ్యూరో: ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 6వ తేదీన అనంతపురం జిల్లా పర్యటనకు వస్తున్నారు. జలధార కార్యక్రమంలో పాల్గొనేందుకు యాడికి మండలంలో పర్యటిస్తున్నారు. సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆనంద్, తాడపత్రి ఎమ్మెల్యే అస్మిత రెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్రీ విష్ణు చరణ్, ఇతర జిల్లా అధికారులు, తాడపత్రి నియోజకవర్గ అధికారులు యాడికిలో పర్యటించారు. యాడికి, రాయల్ చెరువు, మరికొన్ని గ్రామాల్లో పర్యటించి చివరకు యాడికి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ స్థలంలో సిఎం పాల్గొనే బహిరంగ సభను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. యాడికి వేములపాడు రోడ్‌లో వన్నప్పతోట ఎదురుగా ఉన్న భూముల్లో ఎలిప్యాడ్ ఏర్పాటు చేయనున్నారు.

జిల్లా పర్యటనలో భాగంగా జలధార కార్యక్రమం కింద సిఎం ఏమి హామీలు ఇస్తాడు అన్నది తాడపత్రి నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. డ్రాప్ ఏరియాగా గుర్తింపు ఉన్న యాడికి మండలం అభివృద్ధికి సిఎం ఏమి హామీలు ఇస్తాడు అన్నది యాడికి ప్రాంత ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇదే సమయంలో ఏప్రిల్ 6వ తేదీన అనంతపురం జిల్లా లో సీఎం పర్యటన సంబంధించి ఇంకా అధికారికంగా షెడ్యూల్ ప్రకటించాల్సి ఉంది. సిఎం చంద్రబాబు ఆరో తేదీన యాడికి పర్యటనకు మాత్రమే వస్తారా? లేక కల్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తారా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది.

కాగా సిఎం జిల్లా పర్యటనకు వచ్చిన రోజే స్థానిక జేఎన్టీయూ స్నాతకోత్స వానికి రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ హాజరుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సిఎం, రాష్ట్ర గవర్నర్ జిల్లా పర్యటనలను విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ అనంతపురంలో శుక్రవారం అధికారుల సమావేశం ఏర్పాటు చేసుకొని ఆదేశాలిచ్చారు.

# అప్పన్న ఉంగరం పోయింది

## భక్తుల్లో ఉత్కంఠ రేపిన వినోదోత్సవం

● బందీల విచారణతో అలరించిన సంప్రదాయ ఉత్సవం ● చివరకు పట్టు పీతాంబరాల్లో లభించిన ఉంగరం



సింహాచలం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవాల్లో భాగంగా, నేడు అత్యంత ఆసక్తికరమైన 'అంగులీయక అన్వేషణ' (ఉంగరాల వేట) ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. భక్తికి వినోదాన్ని జోడించి, స్వామివారి లీలలను కళ్లకు కట్టేలా నిర్వహించిన ఈ ఘట్టం భక్తజనులను మంత్రముగ్ధులను చేసింది. కళ్యాణ సమయంలో అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన బంగారు ఉంగరం కనిపించకుండా పోయిందనే నెపంతో ఈ సరదా ఉత్సవాన్ని నిర్వహించడం ఇక్కడి అనాదిగా వస్తున్న ఆచారం. అమ్మవారి ఆగ్రహంతో ఉంగరం లేకుండా ఆలయం లోకి ప్రవేశం లేదని అమ్మవారు తలుపులు మూసి వేయడంతో, స్వామివారు మహారాజా అలంకారంలో తన పరివారంతో కలిసి గ్రామ వీధుల్లో అన్వేషణకు బయలుదేరారు. ఈ అన్వేషణలో భాగంగా స్వయంగా ఆలయ ఈవో జె. వెంకట్రావు దంపతులతో పాటు, సహాయ ఈఓలు, పోలీసులు, పలువురు భక్తులను స్వామివారి పరివారం బందీలుగా పట్టుకోవడంవారిని ఉత్కంఠభరిత విచారణచేయడం విశేషం. ఉంగరం ఎక్కడుందో చెప్పాలంటూ వారిని విచారించిన తీరు భక్తులకు కనువిందు చేసింది. ఎక్కడ వెతికినా దొరకని ఉంగరం, చివరకు స్వామివారి పట్టు పీతాంబరాల్లోనే లభించడంతో ఉత్కంఠ వీడి భక్తులందరూ హర్షధ్వానాలు చేశారు. ఈ ఉత్సవమంతటనీ దేవస్థానం కార్యనిర్వహణాధికారి జె. వెంకట్రావు అత్యంత ప్రణాళికాబద్ధంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు. కేవలం పరిపాలనకే పరిమితం కాకుండా, సంప్రదాయ ఉత్సవంలో స్వయంగా బందీగా పాల్గొని భక్తులలో భక్తి భావాన్ని, ఉత్సాహాన్ని నింపారు. అనంతరం స్వామి, అమ్మవార్ల మధ్య జరిగిన సంవాద సేవతో అన్వేషణ ఉత్సవం మంగళప్రదంగా ముగిసింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు సింహగిరిపై సాగిన ఈ అద్భుత దృశ్యాన్ని దర్శించుకుని భక్తి పారవశ్యంలో మునిగితేలారు. సింహగిరిపై నిర్వహించిన ఈ వినోదోత్సవం అందరినీ ఆనందంపజేసింది.

# పల్నాడు ఘటనపై పల్లాకు నరసరావుపేట ఎమ్మెల్యే వివరణ

విజయవాడ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త ప్రతినిధి: పల్నాడు ఎస్‌పి కార్యాలయంలో లీగల్ అడ్వైజర్ నియామక ఘటనపై టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌ను కలిసి నరసరావుపేట ఎంఎల్‌ఏ చదలవాడ అరవిందబాబు వివరణ ఇచ్చారు. స్థానిక పరిస్థితుల దృష్ట్యా అలా చేయాల్సి వచ్చిందని తెలిపారు. ఈ ఘటనపై సిఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారని పల్లా శ్రీనివాస్, అరవింద బాబుకు తెలిపారు. పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే ఇలాంటి చర్యలను పార్టీ ఉపేక్షించదని సిఎం మాటగా స్పష్టం చేశారు. స్థానిక పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర అధ్యక్షుడితో మాట్లాడి సమన్వయం చేసుకోవాలే తప్ప ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని సిఎం మాటగా పల్లా తేల్చి చెప్పారు.

# పోలవరం డయాఫ్రంవాల్ నష్టానికి బాధ్యుల నుంచి రూ.1000 కోట్లు రాబట్టాలి: సిపిఎం

విజయవాడ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త ప్రతినిధి: పోలవరం డయాఫ్రంవాల్ నష్టానికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, రూ.1000 కోట్ల ప్రజాధనాన్ని తిరిగి రాబట్టాలని సిపిఐ(యం) డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి శుక్రవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఓ ప్రకటనను విడుదల చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమైన డయాఫ్రం వాల్ దెబ్బతినడం మూలంగా పునర్నిర్మించడానికి అదనంగా రూ.1000 కోట్లు ఖర్చు పెట్టినట్లు ముఖ్యమంత్రి, రాష్ట్ర గవర్నర్ చేసిన ప్రకటనలపై సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ ఆందోళన వ్యక్తం చేస్తున్నదన్నారు. డయాఫ్రంవాల్ 2019లోనే పూర్తయినప్పటికీ ఆ తర్వాత వచ్చిన భారీ వరదలకు అది దెబ్బతిన్నదని, దీనికి ఎవరు కారణమో గత, ప్రస్తుత ప్రభుత్వాలు తేల్చకుండా తిరిగి కాంట్రాక్టర్లకు అదనపు నిధులు సమకూర్చినందున రూ.1000 కోట్లు ప్రజాధనం వృధా అయిందని, దీన్ని సంబంధిత బాధ్యుల నుండి రాబట్టాలని కోరారు. దీనికి బాధ్యత ఎవరిదో తేల్చాలన్నారు. ప్రభుత్వ అధికారులదా? లేక కాంట్రాక్టర్లదా? నిర్ధారణ చేయాలని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్య తీసుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదన్నారు. రెండోసారి డయాఫ్రంవాల్ నిర్మాణం పూర్తయినట్లు ప్రభుత్వం ప్రకటించిందని, దీని భద్రతపై నిపుణులతో పర్యవేక్షణ చేయించాలని, వారి నివేదికను ప్రజలకు వెల్లడించాలని సిపిఐ(యం) కోరుతున్నదని వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# నేతన్నలకు విద్యుత్ సబ్సిడీ వరం

## - ఎస్‌పిడిసిఎల్ పరిధిలో 41వేల మందికి లబ్ధి: సిఎండి

తిరుపతి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేనేత రంగానికి చేయూతనందిస్తోంది. ఈ రంగంలో రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షలకు పైగా నేతన్నల కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. నేతన్నల కుటుంబాల్లో వెలుగులు నింపేలా కూటమి ప్రభుత్వం కీలకమైన పథకానికి శ్రీకారం చుట్టింది.

ఈ యేడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం అమలులోకి వచ్చింది. మగ్గంపై వస్త్రాలు నేచే నేతన్నలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ మగ్గాల నేతన్నలకు నెలకు 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు. సంస్థ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్య సాయి జిల్లాల్లో 29,075 హ్యాండ్ లూమ్స్ సర్వీసులు, 11,971 పవర్ లూమ్స్ సర్వీసులు ఉన్నాయి. మొత్తం ఈ పథకం ద్వారా ఎస్పీడీసీఎల్ పరిధిలో 41,046 మంది నేతన్నలు విద్యుత్ బిల్లుల కోసం యేడాదికి చెల్లించాల్సిన 25.56 కోట్లు రూపాయలు మొత్తాన్ని సబ్సిడీ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని శివశంకర్ తెలిపారు. సంస్థ పరిధిలో నేతన్నల విద్యుత్ సర్వీసులకు మెరుగైన సేవలందించేందుకు ఎస్పీడీసీఎల్ కృషి చేస్తోందన్నారు.

నేతన్నల విద్యుత్ సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతోందని, మగ్గాలు, పవర్ లూమ్స్ ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ లోడ్‌కు అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడం, విద్యుత్ సర్వీసులకు కెపాసిటర్ల ఏర్పాటు తదితర అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించడం జరుగుతుందన్నారు.

# అల్యూమినియం స్మెల్టర్ ఏర్పాటుకు పెదకంచురులో భూములు పరిశీలన



పాచిపెంట (విజయనగరం జిల్లా), ఏప్రిల్ 3 ప్రభాతవార్త: విజయనగరం జిల్లాలో పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వేగవంతంగా చర్యలు చేపడుతుందని రాష్ట్ర పారిశ్రామిక వాణిజ్య ప్రధాన కార్యదర్శి డాక్టర్ యువరాజు అన్నారు. ఈ నేపథ్యంలో భాగంగా శుక్రవారం జాయింట్ కలెక్టర్ సి.యస్వంత్ కుమార్ రెడ్డితో కలిసి పాచిపెంట మండలం పెద కంచూరు గ్రామాన్ని పర్యటించి గ్రామ సమీపంలో అల్యూమినియం స్మెల్టర్ యూనిట్ ఏర్పాటుకు సంబంధించి ముందస్తు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రెవెన్యూ, సర్వేయర్, అటవీశాఖ అధికారులతో మాట్లాడి భూమికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన అప్రోచ్ రోడ్ల నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై గల అవకాశాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ యువరాజ్ మాట్లాడుతూ, జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అనుకూలంగా భూముల వినియోగంపై సమగ్రంగా పరిశీలించి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల అధికారి సీతారామ్, తహసీల్దార్ రవి, సాలూరు రూరల్ సిఐ రామకృష్ణ స్థానిక ఎస్ఐ ఎల్ అర్జున్, అటవీ శాఖ రేంజ్ అధికారి సెక్షన్ ఫారెస్ట్ అధికారి జి శ్రీనివాసరావు, పరిశ్రమల ప్రోత్సాహక అధికారి బ్రహ్మాజీ, ఎపిఐఐసి అధికారులు, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

## రాష్ట్రస్థాయి రిజిస్టర్డ్ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక రుసో డిమాండ్



గుంటూరు (విద్య), ఏప్రిల్ 3 ప్రభాతవార్త: విజయవాడలోని స్వాతంత్ర సమరయోధుల భవనం నందు రిజిస్టర్ ఉపాధ్యాయ సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏపిటిఎఫ్ అమరావతి రాష్ట్ర అధ్యక్షులు సివి ప్రసాద్ అధ్యక్షత వహించారు. సివిప్రసాద్ మాట్లాడుతూ 30 రిజిస్టర్ ఉపాధ్యాయ సంఘాల పైగా కలయికతో ఐక్యవేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఇన్ని సంఘాలు ఏకమై సమస్యల సాధన కోసం జతకట్టడం ఇదే మొదటి సారి అని తెలిపారు. రిజిస్టర్ సంఘాలను రాష్ట్ర విద్యాశాఖ చర్చలకు పిలవకుండా కేవలం రికగ్నైజ్డ్ సంఘాలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడాన్ని ఐక్యవేదిక ఖండిస్తున్నదనీ అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల సాధన కోసం, పిఆర్సి, ఐఆర్, డిఏ, పాత బకాయిలు ఆర్థికపరమైన సమస్యలు పొందడంపై కార్యాచరణ ఏర్పాటు చేయడం కోసం రిజిస్టర్ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో కృష్ణమోహన్ (టిఎన్‌యు ఎస్ఎపి), శరత్చంద్ర (బిటియే అమరావతి), సోమరౌతు శ్రీనివాస రావు (పిఎంటిఎఫ్), గంగాభవాని, వీర రాఘవరావు (జివిటి), అన్నం శ్రీనివాస్, వాసవి సురేష్ (పిటిఎఫ్), కాజా రహమతుల్లా (ఆర్‌టిఏ), ఇర్ఫాన్ అలీ ఖాన్ (ఏఐఐటిఏ), పద్మజ (మహిళా ఉపాధ్యాయ సంఘం), టీవీ రామకృష్ణ (ఎంఇఓ2 అసోసియేషన్), శ్రీనివాసులు (ఏపిపిఎస్ హెచ్‌ఎం అసోసియేషన్), పెంచలయ్య (ఎంటిఏ), సుధాకర్ రెడ్డి (ఎస్‌టియుడి), గణేష్ (దివ్యాంగుల టీచర్స్ అసోసియేషన్), వెంకట సుబ్బయ్య, వీరయ్య (ఏపిపిజిటిఏ), చందనరావు (ఎస్‌టిఏ), పూర్ణచంద్ర నాయక్(ఏపిటిడబ్ల్యూటిఏ), అమర్నాథ్ (ఆదివాసి టీచర్స్ అసోసియేషన్), లక్ష్మణ్ (ఏపిజిటిడబ్ల్యూఎస్‌సిఆర్‌టిఏ), పోలయ్య (టిఆర్ఇఓటిఎ), సోమశేఖర్(ఎస్ఇఏ), రెడ్డమ్మ (అమరావతి టీచర్స్ అసోసియేషన్)తో పాటు ఎస్సీ, ఎస్టీ యు ఏపీ, ఎస్సీ, ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్, బిటియు ఏపి, నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ (జయరాం నాయక్ వర్గం), ఇతర సంఘాలు మద్దతు పలికాయి.

**రిజిస్టర్ ఉపాధ్యాయ సంఘాల యునైటెడ్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కమిటీ ఎన్నిక:** ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో రిజిస్టర్ ఉపాధ్యాయ సంఘాల యునైటెడ్ ఆర్గనైజేషన్, రుసో రాష్ట్ర కమిటీ ఎన్నిక జరిగింది. రిజిస్టర్ ఉపాధ్యాయ సంఘాల యునైటెడ్ ఆర్గనైజేషన్ ఛైర్మన్‌గా సివి ప్రసాద్, సెక్రటరీ జనరల్‌గా సోమరౌతు శ్రీనివాసరావు, కోశాధికారిగా ఎం.మీరయ్య, కో ఛైర్మన్‌లుగా ఎస్.రాజేశ్వరి, ఆర్.సుధాకర్ రెడ్డి, అన్నం శ్రీనివాస్, ఖాజా రహమతుల్లా, ఎం.అమర్నాథ్, కే.పూర్ణచంద్రనాయక్, శ్రీనివాసులు, డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా డి.పెంచలయ్య, గణేష్, లక్ష్మణ్, పారయ్య, సుధీర్, వెంకటసుబ్బయ్య, మహిళా కార్యదర్శులుగా గంగాభవానితో పాటు 20 మంది కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేశారు.

# జగన్ మతిభ్రమించి మాట్లాడుతున్నాడు

## జనసేన నేత కిరణ్ రాయల్



తిరుపతి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా దేవతల నగరం అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్‌లో తీర్మానం చేస్తే దానిపై వైసిపి నేత జగన్‌మోహన్‌రెడ్డి విమర్శలు చేయడం, పిచ్చికి పరాకాష్ట అని జనసేన నేత తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్ రాయల్ ఎద్దేవా చేశారు. ఆయన మీడియా సమావేశంలో జగన్ తీరుపై విరుచుకుపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా చేసింది జగన్ అని, మామిడాకుల నుంచి మా విభూది నుంచి వా గన్ నుంచి గన్ తీసుకున్నావా జగన్ అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గతంలో మూడు రాజధానులంటూ మతి భ్రమించి మాట్లాడావని ఎగతాళి చేశారు. వైజాగ్‌లో పిచ్చాసుపత్రి ఉంది కాబట్టి రాజధాని అక్కడే ఉండాలని గతంలో జగన్ చెబుతూ వచ్చాడనీ, కూటమి ప్రభుత్వం జగన్‌ను లండన్ వెళ్ళేందుకు అనుమతులు ఇవ్వాలని కిరణ్ రాయల్ కోరారు. లండన్‌లో జగన్ మందులు మర్చిపోయాడని, ఆరునెలలకు ఒకసారి జగన్‌ను లండన్‌కు పంపండి అని విమర్శించారు. ఆరవ తరగతి పిల్లలకు ఉన్న కనీక పరిజ్ఞానం జగన్‌కు లేదని, రాష్ట్రానికి రాజధాని ఉన్న చరిత్ర లేదని జగన్ చెప్పడం హాస్యాస్పదమన్నాడు.

జగన్‌కు పాఠాలు చెప్పిన గురువులకు శాలువాలు కప్పి సన్మానం చేయాలనీ రాయల్ వ్యంగ్యంగా చలోక్తులు మాట్లాడారు. వై.ఎస్.జగన్ మూడేళ్ళు ఏమీ మాట్లాడకుండా ఇంట్లో కూర్చుంటే బాగుంటుందనీ హితవు పలికారు. ఈ సమావేశంలో జనసేనపార్టీ నేతలు హేమ కుమార్, మనోజ్, ముని, సాయి, సాయి దేవ్, పురుషోత్తం, అదికేశవ పాల్గొన్నారు.

# డిప్రెషన్‌లో జగన్

## అందుకే మావిగన్ వ్యాఖ్యలు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్



విజయవాడ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త ప్రతినిధి: అసెంబ్లీ ఎన్నికల ఓటమి అనంతరం వైకాపా అధినేత జగన్ మానసిక స్థితి సరిగా లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ అన్నారు. శుక్రవారం నాడిక్కడ మీడియాతో మాధవ్ మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధి, అమరావతికి చట్టబద్ధత చూసి జగన్ డిప్రెషన్‌లోకి వెళ్లారని విమర్శించారు. రాజధాని అంశంలో అర్థం లేకుండా జగన్ మావిగన్ అని మాట్లాడటానికి ఇది పరాకాష్ఠ అన్నారు. పార్లమెంట్‌లో అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదానికి సహకరించిన వారికి భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ధన్యవాదాలు తెలిపారు.

# అమరరాజ ఉద్యోగి హత్య

## చిత్తూరు జిల్లా తవణంపల్లిలో ఘటన

తవణంపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా రూరల్ మండలం పరిధిలో శుక్రవారం దారుణం జరిగింది. ఓ యువకుడిని హత్య చేసి దుండగులు చెరువులో పడేశారు. ఉదంతం ఆలస్యంగా వెలుగు చూసింది. చిత్తూరు జిల్లాలోని తవణంపల్లి మండలంలో ఈ దారుణ ఘటన జరిగింది. మొదలపల్లి గ్రామానికి చెందిన లవ కుమార్ (28)ని గుర్తు తెలియని దుండగులు అత్యంత కిరాతకంగా హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని సమీప చెరువులో పడేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. లవకుమార్ అమర్ రాజా ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. గుర్తు తెలియని వ్యక్తులు అతడిని హతమార్చి, మృతదేహాన్ని సమీపంలోని చెరువులో పడేశారు. చెరువులో మృతదేహం తేలడాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలంలో వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించిన పోలీసులు, నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ హత్యకు గల కారణాలపై అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ong-7_ong-7.qxd 4/4/2026 12:03 AM Page 1









విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త

# గ్రామ సేవకు గౌరవ వందనం..

## ఘన సన్మానం పొందిన సర్పంచ్ వేచలపు దొరబాబు



**కోటపాడు, ప్రభాతవార్త**

లంకవానిపాలెం గ్రామ సర్పంచ్‌గా తన పదవి కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా వేచలపు దొరబాబుని కోటపాడు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యురాలు ఈర్ల అనురాధ గ కలిసి ఘనంగా సన్మానించారు.గ్రామ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి, తన సొంత నిధులతో పాటు ప్రభుత్వ సహకారంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామానికి తీసుకువచ్చిన పేరు ప్రతిష్ఠలు అందరికీ ఆదర్శంగా నిలిచాయి.ఈ సందర్భంగా దొరబాబు గకి శాలువాలు కప్పి, సన్మానిస్తూ ఆయన సేవలను కొనియాడారు.ఇదే వేదికపై ఇతర గ్రామాల సర్పంచులను కూడా సత్కరించడం జరిగింది.

# ఐఎన్ఎస్ తారాగిరి జలప్రవేశం..

## - నేవీ అమ్ములపొదలోకి అత్యాధునిక అస్త్రం





**విశాఖపట్నం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త**

ఆత్మనిర్భర్ భారత్‌తో దేశం శరవేగంగా దూసుకెళ్తోంది. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించడంలో కీలక ముందడుగు పడింది. నౌకాదళ అమ్ముల పొదిలో మరో అత్యాధునిక అస్త్రం చేరింది. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన స్టెల్త్ ఫ్రిగేట్ యుద్ధ నౌక ఐఎన్ఎస్ తారాగిరి జలప్రవేశం చేసింది. విశాఖ నేవల్ డాక్ యార్డులో శుక్రవారం ఈ నౌకను కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితం చేశారు . ఈ కార్యక్రమంలో సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్, నేవీ చీఫ్ దినేశ్ కె.త్రిపాఠి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ముంబయిలోని మజగావ్ డాక్స్ లిమిటెడ్ నిర్మించిన ఈ యుద్ధ నౌక సముద్ర రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. నీలగిరి శ్రేణి 17ఏలో ఇది నాలుగోది. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా 75 శాతానికిపైగా స్వదేశీ సాంకేతిక పారిశ్రామిక రక్షణ ఉత్పత్తుల తయారీ సంస్థలు ఇందులో భాగస్వామ్యమైనట్టు నేవీ వర్గాలు పేర్కొన్నాయి. శత్రువుల రాడార్‌లకు చిక్కకుండా అత్యంత రహస్యంగా పనిచేయడం దీని ప్రత్యేకత. గాలిలోని లక్ష్యాలు, ఉపరితలంతో పాటు సముద్రగర్భంలోని జలాంతర్గాములను ఏకకాలంలోనే ఇది ఎదుర్కోగలదు. గతేడాది నవంబరు 28న ఐఎన్ఎస్ తారాగిరిని నేవీకి అప్పగించారు. మొత్తం 149 మీటర్ల పొడవు, 17.8 మీటర్ల వెడల్పు ఉండే మిగతా 8..లో

# భక్తి శ్రద్ధలతో "గుడ్ ఫ్రైడే"

## - గాజువాకలో క్రీస్తు త్యాగస్మరణ



**గాజువాక, ఏప్రిల్ 3,ప్రభాతవార్త**

మానవజాతి పాప విముక్తి కోసం క్రీస్తు చేసిన పరమ త్యాగాన్ని స్మరిస్తూ గాజువాకలో పలు చర్చ్ లలో పవిత్ర శుక్రవారం (గుడ్ ఫ్రైడే) వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య జరిగాయి. గాజువాక, పెదగంట్యాడ, కూర్మన్నపాలెం, మల్కాపురం, సింధియా, శ్రీనగర్,శ్రీహరిపురం, అగనంపూడి, అక్కిరెడ్డిపాలెం తదితరప్రాంతాలలో క్రైస్తవులు సిలువ యాత్ర నిర్వహించారు. గాజువాక హోలీ క్రాస్ చర్చి లో ఈ వేడుకల్లో భాగంగా క్రీస్తు పడిన శ్రమలను కళ్లకు కట్టేలా ఖిసిలువ యాత్ర నిర్వహించారు. కణితి రోడ్డులోని ఎస్.ఎఫ్.ఎస్ స్కూల్ ఆవరణ నుండి ప్రారంభమైన ఈ ప్రదర్శన పాత గాజువాక జంక్షన్ మీదుగా 70వ వార్డు సర్వీస్ రోడ్డులోని చర్చి వరకు సాగింది. యేసు క్రీస్తు వేషధారిని సిలువ మోయిస్తూ తీసుకెళ్తున్న దృశ్యం భక్తులలో కరుణ రసాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో పుర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని క్రీస్తు త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఫాదర్ ఆర్జీ ప్రకాష్ మాట్లాడుతూ.. "మానవజాతిని సమభావం, సమతావాదం మరియు శాంతియుత జీవనం వైపు నడిపించేందుకు యేసు క్రీస్తు తన జీవితాన్ని ఆచరణగా మార్చుకున్నారని కొనియాడారు. నాటి రోమన్ సామ్రాజ్య నియంతృత్వ పాలకులు ఆయనకు దారుణంగా సిలువ శిక్ష విధించి, దేహానికి మేకులు కొట్టి హింసించినా.. ఆయన చూపిన ప్రేమ, ఓర్పు మరణాన్ని జయించాయన్నారు. ఆయన త్యాగానికి చిహ్నంగానే నేడు ప్రపంచవ్యాప్తంగా గుడ్ ఫ్రైడేను జరుపుకుంటున్నట్లు"ఆయన తెలిపారు.

# రక్షణ శాఖ మంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

## - ఏర్పాట్లపై సమీక్షలో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

**విశాఖపట్నం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**



కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విశాఖపట్నం పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు కచ్చితంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం తన ఛాంబర్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పలు కీలక సూచనలు చేశారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా పర్యటన సజావుగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. ముఖ్యంగా భద్రతా ఏర్పాట్లు అత్యంత కట్టుదిట్టంగా ఉండాలని, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రోటోకాల్ నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర మంత్రి పర్యటనలో భాగంగా నావల్ డాక్‌యార్డ్‌లో ఐఎన్ఎస్"తరగిరి" నౌక కమిషనింగ్ కార్యక్రమం, నావల్ సదుపాయాల పరిశీలన, నావల్ సైన్స్ అండ్ టెక్నాలజికల్ లాబొరేటరీ సందర్శన వంటి కార్యక్రమాలు ఉన్నందున సంబంధిత విభాగాలు పూర్తి సన్నద్ధతతో ఉండాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీసీపీలు మేరీ ప్రశాంతి, మణికంఠ, డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, రవాణా, మున్సిపల్, వైద్యారోగ్య, ఫుడ్ సేఫ్టీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### మరిడమ్మ పండుగ విజయాన్ని తట్టుకోలేకనే

# ప్రతిపక్షాల బురదజల్లే రాజకీయం

## - చింతకాయల విజయ్



**నర్సీపట్నం, ప్రభాతవార్త**

సుమారు 3 లక్షల మంది భక్తులు వచ్చినా, చిన్న అవాంఛనీయ సంఘటన లేకుండా మరిడమ్మ పండుగ అత్యంత వైభవంగా ముగియడంపై టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ సంతోషం వ్యక్తం చేశారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడి పర్యవేక్షణలో అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు ఎలాంటి లోటు లేకుండా పండుగను ఘనంగా నిర్వహించామన్నారు. అయితే, ఈ విజయాన్ని చూసి తట్టుకోలేకనే ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అనవసరంగా బురదజల్లుతున్నాయని ఆయన మండిపడ్డారు. పండుగ ప్రశాంతంగా జరిగితే చూడలేని ప్రతిపక్ష నాయకులు, అభివృద్ధి పనులను అడ్డుకోవడమే లక్ష్యంగా కోర్టులకు వెళ్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. గతంలో గుడి నిధులు, నగలను అడ్డగోలుగా వాడుకున్న వారే ఇప్పుడు విమర్శలు చేయడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. పవిత్రమైన పండుగ వేళ కూడా నీచ రాజకీయాలు చేస్తూ, పచ్చని నర్సీపట్నంలో విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్న ప్రతిపక్షాల తీరును ప్రజలు అసహ్యించుకుంటున్నారని విజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

దళితుడు అని నాపేరు చెప్పి వైసీపీ రాజకీయం చేస్తుంది, నా చిన్నప్పటి నుంచి మేము అయ్యన్నపాత్రుడు గారు వద్దే ఒకే కుటుంబంగా ఉంటున్నాము. జాతరను అయ్యన్నపాత్రుడు గారు చాలా గొప్పగా జరిపించారు, అందరూ జాతర గురించి గొప్పగా చెప్పుకుంటున్నారు. ఆ జాతరను రాజకీయం చేయవద్దు.

# సిగ్గుతో తలదించుకునేలా గురుకుల పాఠశాల పరిస్థితి

## - సౌకర్యాల లేమి పట్ల గంటా ఆగ్రహం: బాధ్యులపై కఠిన చర్యలకు ఆదేశం

**సింహాచలం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**



మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాలలో నెలకొన్న దయనీయ పరిస్థితుల పట్ల భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్ లో నిర్లక్ష్యంగా వ్యవహరించడానికి సైతం భయపడేలా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. డార్మెటరీలు టాయ్ లెట్లు, కిచెన్, స్టోర్ రూం లను పరిశీలించారు. డార్మెటరీలో బెడ్స్ విద్యార్థులు వాడుకోవడానికి వీలు లేని దారుణమైన స్థితిలో ఉన్నాయన్నారు. తీవ్ర దుర్గంధం వల్ల టాయ్ లెట్ల దగ్గరకు వెళ్లలేని దుస్థితి ఉందని.. ప్రిన్సిపాల్ కు తప్పదు కాబట్టి తనతో వచ్చారని, కేడర్ కూడా కలిసి రాలేనంత ఘోరంగా టాయ్ లెట్ల పరిసరాలు ఉన్నాయని అసంతృప్తి వ్యక్త పరిచారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఇలాంటి పరిస్థితులు ఉండడం చాలా అవమానకరంగా ఉందన్నారు. నిద్రపోతున్న మిగతా 8..లో

# అప్పుడు విశాఖ.. ఇప్పుడు మావిగన్..

## - బ్రహ్మానందాన్ని తలపిస్తున్న జగన్: ఎమ్మెల్యే గంటా



**విశాఖపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

అధికారంలో ఉండగా విశాఖను రాజధానిగా ప్రకటించిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు మావిగన్ ను రాజధాని చేయాలని యు టర్న్ తీసుకుని విశాఖను వదిలేశారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శించారు. శుక్రవారం జరిగిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రాజధాని విషయంలో జగన్మోహన్ రెడ్డి మాటలు మారుస్తూ ఊసరవిల్లిని మించిపోయారని పేర్కొన్నారు. అమరావతి రాజధానిగా స్వాగతిస్తున్నామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన జగన్ 2019 లో అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖ పరిపాలన రాజధాని అంటూ మాట మార్చారన్నారు. తాజాగా మచిలీపట్నం విజయవాడ గుంటూరు (మావిగన్) ను రాజధాని చేయాలని ప్రతి పాదించారంటే విశాఖ వద్దని పరోక్షంగా చెప్పినట్టేనని పేర్కొన్నారు. ఆల్ ఫూల్స్ డే ఏప్రిల్ 1వ తేదీన మావిగన్‌ను రాజధాని చేయాలనడం ఆయన మానసిక స్థితిపై అనుమానం రేకెత్తిస్తోందన్నారు. సినీ నటుడు బ్రహ్మానందం సినిమాలు తగ్గించిన లోటును జగన్మోహన్ రెడ్డి మిగతా 8..లో

# ఘోర రోడ్డు ప్రమాదం ముగ్గురు యువకులు దుర్మరణం..

*- బైక్‌ను ఢీ కొట్టిన ప్రైవేటు ట్రావెల్ బస్సు*
*- సంఘటనల స్థలంలో ఒకరు మృతి..*
*ఆసుపత్రికి తరలిస్తుండగా మరో ఇద్దరు మృతి..*

**ఎలమంచిలి ఏప్రిల్ 3, ప్రభాతవార్త**



మండలంలోని గురువారం అర్ధరాత్రి చోటు చేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం మూడు కుటుంబాలలో తీరని విషాదం నింపింది. రూరల్ ఎస్సై ఉపేంద్ర స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గురువారం రాత్రి సుమారు 11:45 నిమిషాలకు పోతిరెడ్డి పాలెం కోడలి వద్ద జాతీయ రహదారిపై యూటర్న్ తీసుకుంటున్న పల్సర్ మోటార్ సైకిల్ను అనకాపల్లి నుండి తుని వైపు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్ బస్సు వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే నేషనల్ హైవే కి చెందిన అంబులెన్స్‌లో బాధితులను అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే పురుషోత్తపురం గ్రామానికి చెందిన బంగారు నాని (24) ఇలప గోవింద్ (25) ప్రాణాలు కోల్పోయారు. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పదహారేళ్ల మైనర్ బాలుడు బంగారు దుర్గాప్రసాద్ కూడా చికిత్స విఫలమై మరణించాడు. మృతులలో నాని మృతదేహాన్ని ఎలమంచిలి శివ గారానికి తర లించగా అనకాపల్లి ఆసుపత్రి వద్ద గోవిందు, దుర్గాప్రసాద్‌లను మార్చురీలో భద్రపరిచారు. అల్లరి ముద్దుగా పెరిగిన యువకులు కళ్ళముందే మిగతా జీవులుగా పడి ఉండడంతో మిగతా 8..లో

# అమరావతికి చట్టబద్ధత: అంబరాన్నంటిన సంబరాలు





**నర్సీపట్నం, ప్రభాతవార్త**

నర్సీపట్నంలో అమరావతి రాజధాని సంబరాలు అంబరాన్నంటాయి. ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి పార్లమెంటులో చట్టబద్ధత లభించిన నేపథ్యంలో నర్సీపట్నంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరుపుకున్నారు. రాష్ట్రంలో చీకట్లు తొలిగి వెలుగులు వచ్చినట్లుగా సూచిస్తూ, ఆనంద జ్యోతుల పేరిట స్కై లాంతర్లను గాలిలోకి వదిలారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి, ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ గారు మాట్లాడుతూ.. అమరావతి రాజధానిగా చట్టబద్ధత కల్పించిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తో పాటు ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మొదటి నుంచి ఒకే రాజధాని నిర్ణయానికి నిబద్ధతతో కట్టుబడి ఉన్న ఏకైక నాయకుడు చంద్రబాబు మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. అమరావతిని రాజధానిగా నిర్మిస్తూనే, విశాఖను ఆర్థిక రాజధానిగా, రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్ది అన్ని ప్రాంతాల సమ్మిళిత వృద్ధికి అప్పట్లోనే చంద్రబాబు రూపకల్పన చేశారని గుర్తు చేశారు.

# విశాఖ నగరాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్ళడమే లక్ష్యం..

*- జీవీఎంసీ ఆదాయ పరిపుష్టికి ప్రత్యేక దృష్టి..*
*- జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్*
*- జీవీఎంసీ ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి సమీక్ష*

**విశాఖపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**



విశాఖ నగరాన్ని ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దటమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ అన్నారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశం లో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర జీవీఎంసీ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా నూతన విశాఖ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టి మొదటిసారి జీవీఎంసీ ప్రత్యేక అధికారి హోదాలో జీవీఎంసీకి విచ్చేసిన జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ప్రత్యేక అధికారికి జీవీఎంసీ కమిషనర్ తోపాటు అదనపు కమిషనర్లు ఇతర ఉన్నతాధికారులు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ విశాఖ నగరం పై అంతర్జాతీయ స్థాయిలో చర్చ జరుగుతుందని అందరి దృష్టి విశాఖ పై కేంద్రీకృతమవుతు న్నదని అందుకు మునిసిపల్ యంత్రాంగం అందుకు తగిన విధంగా ప్రణాళికలు రూపొందించి పనిచేయాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అమలవుతున్న అత్యుత్తమ ప్రాజెక్ట్ ను స్ఫూర్తి గా తీసుకొని విశాఖలో నూతన పనులు ప్రారంభించాలని సూచించారు. అధికారులు నిరంతరం క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యలు తెలుసుకొని ప్రజాప్రతినిదుల సూచనల మేరకు పనులు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ పనులు చేపట్టాలన్నారు. జీవీఎంసీ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టేలా సిబ్బంది పనితీరు ఉండాలని పేర్కొన్నారు. వార్డు సెక్రేటేరియట్ సిబ్బందిపై వస్తున్న ఆరోపణలను దృష్టిలో ఉంచుకుని వారిపై కటినంగా వ్యవహరించాలని అన్నారు. మిగతా 8..లో



ong-8_ong-8.qxd 4/4/2026 12:03 AM Page 1



**మొదటిపేజీ తరువాయిలు**

## అప్పుడు విశాఖ.. ఇప్పుడు మావిగన్..

తన కామెడీతో భర్తీ చేస్తున్నారని చెప్పారు. అమరావతి రాజధాని బిల్లు లోక్ సభ, రాజ్య సభలలో దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఆమోదించగా.. వైసీపీ మాత్రమే వ్యతిరేకించి చరిత్రహీనంగా మారిందని తెలిపారు. అమరావతిపై మొదటినుంచి జగన్మోహన్ రెడ్డి విషం చిమ్ముతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రాలకు అసలు రాజధానే అవసరం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. విశాఖ ఎయిర్ పోర్టు ఈగలు తోలుతుంటే భోగాపురంలో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ఎందుకని.. ఎర్ర బస్సు రాని భోగాపురానికి ఎయిర్ బస్సు ఎందుకని.. ప్రశ్నించిన జగన్ ఆ తర్వాత మాట మార్చి భోగాపురం ఎయిర్ పోర్టు రావడానికి కారణం తానేనని చెప్పుకోవడం ఆత్మవంచనగా వ్యాఖ్యానించారు. ఒరిస్సాలో లక్ష కోట్లతో స్టీల్ ప్లాంటు ఏర్పాటు చేసిన నిప్పాన్ అనకాపల్లి జిల్లాలో ఎందుకు ప్రతిపాదిస్తుందని వెటకారంగా ప్రశ్నించిన జగన్.. ఆ ప్లాంట్ కు శంకుస్థాపన చేయడంతో దావోస్ లో మిట్టల్ తో మాట్లాడి స్టీల్ ప్లాంట్ తీసుకువచ్చింది తానేనని చెప్పుకోవడం దిగజారుడుతనమన్నారు. గూగుల్ డేటా సెంటర్ విషయంలోనూ క్రెడిట్ చోరీకి పాల్పడ్డారని చెప్పారు. కూటమి నాయకులు పంచకర్ల సందీప్, చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, పీవీ నరసింహం, శాఖారి శ్రీనివాస్, లొడగల అప్పారావు, కంటుభుక్త రామానాయుడు, కాళ్ల నగేష్ కుమార్, మొల్లి లక్ష్మణరావు, నాగోతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ నగరాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్ళడమే లక్ష్యం..



విశాఖను ప్రపంచంలోనే పరిశుభ్రమైన, నివాశయోగ్యమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరు అంకితభావంతో పనిచేయాలని కలక్టర్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ స్థాయికి నగర అభివృద్ధి దిశగా జీవీఎంసీ ఆదాయ పరిపుష్టికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. తదుపరి జీవీఎంసీ కమిషనర్ జీవీఎంసీ విభాగాల వారీగా ఉన్నతాధికారుల పేర్లు , విధులు జీవీఎంసీ ప్రత్యేక అధికారికి పరిచయం చేశారు. తదుపరి ప్రత్యేక అధికారి విభాగాల వారీగా సమీక్షిస్తూ జీవీఎంసీ ఆదాయ వ్యయలపై వ్యయ పరిశీలకులు,, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకొని విశాఖ నగర అభివృద్ధి లక్ష్యంగా జిపిఎంసి ఆర్థిక పరిపుష్టికి అధికారులు కృషి చేయాలన్నారు. నగరాన్ని 7 స్టార్ రేటింగ్ కు తీసుకు వెళ్లడా నికి ,మొదటి ర్యాంక్ కు కోసం కృషి చేయాలని ,సాసా కార్యక్రమంలో ప్రభుత్వ తీమ్ ప్రకారం నెలంతా కార్యక్రమాలు నిర్వహించాలని, డ్రైనేజీ లలో మురుగు నిలువ లేకుండా చూడాలని, ప్రజలకు జారీచేసే బర్త్ , డెత్ సర్టిఫికేట్ విషయంలో సర్వీసులు పూర్తి స్థాయిలో డిజిటలైజ్ చేయాలని ,ఇలాంటివి ప్రజల డోర్ స్టెప్ వద్దకు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నం చేయాలన్నారు. నగరపాలక సంస్థ ఏర్పాటు చేసే వేసవి చలివెంద్రాలలో సియేస్ఆర్ ఫండ్స్ ద్వారా త్రాగునీటి తో పాటు మజ్జిక, ఓఆర్ఎస్ అందించడానికి కృషి చేయాలని అన్నారు.భోగాపురం ప్రారంభం నాటికి రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని, ఎక్కడైనా భూ సమస్య ఉంటె జాయింట్ కలక్టర్ తో చర్చించి పరిష్కరించాలన్నారు. తదుపరి ప్రజారోగ్యం పై సమీక్ష నిర్వహిస్తూ నగరంలో పారిశుధ్య నిర్వహణ, క్లాప్ వాహనాలు, పారిశుద్ధ్య కార్మికుల వివరాలు, వ్యర్థాల సేకరణ, తరలింపు, కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ లోని కంపోస్టు తయారీ, విద్యుత్ ప్లాంటు, బయోగ్యాస్ ప్లాంటు, రీసైకిల్ విధానం, తోపాటు వ్యర్థాల నిర్వహణ , మిద్దె తోటల తో పచ్చదనం అభివృద్ధి, ప్రజా మరుగుదొడ్లు, వెటర్నరీ విభాగం, మలేరియా విభాగం, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం మొదలైనవి అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో మొదటి ర్యాంకు లక్ష్యంగా అధికారులు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ విభాగం పై సమీక్షిస్తూ నగరంలో రోడ్లు, కాలువలు, ఇతర పబ్లిక్ వర్క్స్ కు కేటాయించిన బడ్జెట్ వాటి వివరాల తో పాటు భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ, పార్కులు, గ్రీన్ బెల్టులు, సెంటర్ మీడియన్ల , పచ్చదనం అభివృద్ధి,నిర్వహణ, పలు ఆధునిక సౌకర్యాలతో కూడిన స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్స్ , స్మార్ట్ సిటీ కార్పోరేషన్ ద్వారా నిర్వహిస్తున్న వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ నిర్మాణం పురోగతి, భోగాపురం ఎయిర్ పోర్టుకు అనుసంధాన రోడ్లు పనుల పురోగతి, పలుచోట్ల చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులు, జీవీఎంసీ స్టేడియంలు, వీధి దీపాలు, తాగునీరు, మెకానికల్ విభాగం, పట్టణ ప్రణాళిక విభాగం, టిడ్కో ఇల్లు నిర్మాణం, అన్న క్యాంటీన్ల నిర్వహణ, మొదలైనవి జీవీఎంసీ కమిషనర్ ప్రత్యేక అధికారికి వివరించారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాలు ఏర్పాటుకు తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. విశాఖపట్నం ఎంతో సువిశాలమైన అందమైన నగరమని , నగర ప్రజలు విశాఖ నగర అభివృద్ధికి ఎంతో సహకరిస్తారని తెలిపారు. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థరాష్ట్రంలోని పెద్ద కార్పొరేషన్ అని ప్రజలకు కావలసిన అన్ని సర్వీసులు సకాలంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్. ఎస్ .వర్మ, పి.నలనయ్య, జాయింట్ డైరెక్టర్ అమృత్ విజయభారతి, ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఏ .ప్రభాకర్ రావు, డిసిఆర్ శ్రీనివాసరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, ఇంచార్జ్ డిడిహెచ్ వాసుకి, వ్యయ పరిశీలకులు సి. వాసు దేవ రెడ్డి, ఇంచార్జ్ స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ ఎ రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు, ప్రణాళిక అధికారులు, జోనల్ కమిషనర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ఘోర రోఘోర రోడ్డు ప్రమాదం ముగ్గురు యువకులు దుర్మరణం..

వారి స్వగ్రామాలలో విషాదఛాయలు అలుముకున్నాయి. బంగారు నాని, ఎల్లపు గోవింద్ , బంగారు దుర్గాప్రసాద్ ముగ్గురు ఒకే సామాజిక వర్గం ఎస్సీ రెల్లి సామాజిక వర్గం చెందినవారు. ముగ్గురూ కలిసి పెయింటింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. బంగారు నాని కి నాలుగు సంవత్సరాలు బాబు రెండు సంవత్సరాలు పాప ఉన్నారు. ఎల్లపు గోవిందు ఈటీవీలో పెళ్లయింది. బంగారు దుర్గాప్రసాద్ కి తమ్ముడు ఉన్నాడు కుటుంబానికి ఆర్థిక చేయి అందించే ముగ్గులు చనిపోవడంతో మూడు కుటుంబా. పురుషోత్తపురం, ఏటికొప్పాక, పోతిరెడ్డి పాలెం గ్రామాలలో

## సిగ్గుతో తలదించుకునేలా గురుకుల పాఠశాల పరిస్థితి

విద్యార్థులను ఎలుకలు కొరకడం అత్యంత బాధాకరమైన విషయంగా గంటా చెప్పారు. సిగ్గుతో తలదించుకునేలా ఉన్న గురుకుల పాఠశాల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కిచెన్, స్టోర్ కొంత పర్వాలేదని, ఎలుకల సమస్య పరిష్కారానికి చర్యలు మొదలుపెట్టారని చెప్పారు. విద్యా, వైద్య రంగానికి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చుచేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఉపాధ్యాయులు ఉంటారని, ఉచిత మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు ఉన్నా.. పిల్లల భవిష్యత్ బాగుండాలని 90 శాతం మంది పేద తల్లిదండ్రులు లక్షల ఫీజులు కట్టి ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్నారని చెప్పారు. తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించేలా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల స్థాయి పెంచాలన్నారు. ఎన్టీఆర్ ప్రారంభించిన ప్రతిష్టాత్మక గురుకుల పాఠశాలలో అసంపూర్తి భవనాలు.. డార్మెటరీ.. కిచెన్.. డైనింగ్ హాల్ తదితర సమస్యలను ఇప్పటికే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్



దృష్టికి తీసుకు వెళ్లానని, పరిష్కారానికి ఆయన హామీ ఇచ్చారని వివరించారు. అనంతరం విద్యార్థుల కోసం తయారు చేసిన భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పురుషోది, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, పీవీ నరసింహం, గాడు చిన్ని కుమారి లక్ష్మి, కంటుభుక్త రామానాయుడు, పంచదార్ల శ్రీనివాస్, గుసిడి శంకర్రావు పాల్గొన్నారు.

## అప్పన్న ఉంగరం పోయింది..

### భక్తుల్లో ఉత్కంఠ రేపిన వినోదోత్సవంబందీల విచారణతో అలరించిన సంప్రదాయ ఉత్సవం చివరకు పట్టు పీతాంబరాల్లో లభించిన ఉంగరం

**సింహాచలం ప్రభాతవార్త**



శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవాల్లో భాగంగా, నేడు అత్యంత ఆసక్తికరమైన"అంగుళీయక అన్వేషణ (ఉంగరాల వేట) ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. భక్తికి వినోదాన్ని జోడించి, స్వామివారి లీలలను కళ్లకు కట్టేలా నిర్వహించిన ఈ ఘట్టం భక్తజనులను మంత్రముగ్ధులను చేసింది. కళ్యాణ సమయంలో అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన బంగారు ఉంగరం కనిపించకుండా పోయిందనే నెపంతో ఈ సరదా ఉత్సవాన్ని నిర్వహించడం ఇక్కడి అనాదిగా వస్తున్న ఆచారం. అమ్మవారి ఆగ్రహంతో ఉంగరం లేకుండా ఆలయంలోకి ప్రవేశం లేదని అమ్మవారు తలుపులు మూసివేయడంతో, స్వామివారు మహారాజా అలంకారంలో తన పరివారంతో కలిసి గ్రామ వీధుల్లో అన్వేషణకు బయలుదేరారు. ఈ అన్వేషణలో భాగంగా స్వయంగా ఆలయ ఈవో జె. వెంకట్రావు దంపతులతో పాటు, సహాయ ఈఓలు, పోలీసులు, పాత్రికేయులు మరియు పలువురు భక్తులను స్వామివారి పరివారం బందీలుగా పట్టుకోవడంవారిని ఉత్కంఠభరిత విచారణచేయడం విశేషం. ఉంగరం ఎక్కడుందో చెప్పాలంటూ వారిని విచారించిన తీరు భక్తులకు కనువిందు చేసింది. ఎక్కడ వెతికినా దొరకని ఉంగరం, చివరకు స్వామివారి పట్టు పీతాంబరాల్లోనే లభించడంతో ఉత్కంఠ వీడి భక్తులందరూ హర్షధ్వానాలు చేశారు. ఈ ఉత్సవమంతటనీ దేవస్థానం కార్యనిర్వహణాధికారి జె. వెంకట్రావు అత్యంత ప్రణాళికాబద్ధంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు. కేవలం పరిపాలనకే పరిమితం కాకుండా, సంప్రదాయ ఉత్సవంలో స్వయంగా బందీగా పాల్గొని భక్తులలో భక్తి భావాన్ని, ఉత్సాహాన్ని నింపారు. ఆయన సారథ్యంలో ఆలయ సిబ్బంది మరియు అర్చక బృందం ఈ వినోదోత్సవాన్ని రసవత్తరంగా తీర్చిదిద్దారు."ఇది కేవలం ఉత్సవం మాత్రమే కాదు, భక్తజనులకు స్వామి వారి లీలలను గుర్తుచేసే అద్భుత ఘట్టం. లోక రక్షకుడు తన భక్తులతో కలిసి ఆడే ఈ లీలలు అందరికీ పునీత అనుభూతిని ఇస్తాయి." స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ పర్యవేక్షణలో, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు ఈ కార్యక్రమాన్ని నడిపించారు. ఏఈఓలు తిరుమలేశ్వరరావు, వి.రమణమూర్తి, పర్యవేక్షణ అధికారి బి. సత్య శ్రీనివాస్, మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వామి, అమ్మవార్ల మధ్య జరిగిన సంవాద సేవతో అన్వేషణ ఉత్సవం మంగళప్రదంగా ముగిసింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు సింహగిరిపై సాగిన ఈ అద్భుత దృశ్యాన్ని దర్శించుకుని భక్తి పారవశ్యంలో మునిగితేలారు.ఈ సందర్భంగా ఈఓ వెంకట్రావు దంపతులు, సహాయ ఈఓలు, అధికారులు, దాతలు, నూతన వధూవరులు, పాత్రికేయులు, పోలీసు సిబ్బందిని బందీలుగా చేసిన తీరు భక్తులకు కనువిందు – పునీత అనుభూతి కలిగించింది. భారీగా తరలివచ్చిన భక్తులు ఈ వినూత్న అన్వేషణ ఉత్సవాన్ని దర్శించుకుని భక్తి, ఆనందాలతో పునీతులయ్యారు. సింహగిరిపై నిర్వహించిన ఈ వినోదోత్సవం అందరినీ ఆనందపజేసింది.




## అమరావతికి చట్టబద్ధత....కూటమి శ్రేణుల సంబరాలు

**గాజువాక, ఏప్రిల్ 3 ,ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి పార్లమెంటు ఉభయ సభల్లో చట్టబద్ధత లభించడంపై గాజువాకలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. కూటమి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బీసీ రోడ్డులోని కాకతీయ కూడలి వద్ద"జయహో అమరావత్తి పేరుతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకొన్నారు. వార్డు అధ్యక్షుడు రట్టి వాసు అధ్యక్షతన జరిగిన ఈ సభలో మాజీ కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వం ఖిమూడు రాజధానులఖి పేరుతో రాష్ట్రాన్ని గందరగోళంలోకి నెట్టి, అభివృద్ధిని కుంటుపరిచిందని ఆరోపించారు. ప్రధాని మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆంధ్రుల కలైన అమరావతిని సాకారం చేసి చరిత్ర సృష్టించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బైపిల్లి గాంధీ, రెయ్యి రత్నం, భాస్కరరావు, కృష్ణ, మంగ, లక్ష్మీ, దేముడు తదితరులు పాల్గొన్నారు.

## మహిళతో పాటు ఇద్దరు పిల్లలు అదృశ్యం

### - పీఎంపాలెం పోలీసులకు ఫిర్యాదు



**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**

విశాఖ నగరంలోని పీఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళతో పాటు ఇద్దరు పిల్లలు అదృశ్యమైన ఘటన నమోదైంది.పోలీసుల వివరాల ప్రకారం, స్వతంత్రనగర్ ప్రాంతంలోని తుఫాన్ బిల్డింగ్, బ్లాక్3, ఎస్ఎఫ్2లో నివసిస్తున్న తేజస్విని తన కుమారుడు ధనుస్ కుమార్, కుమార్తె వేదితతో కలిసి ఈ నెల 2వ తేదీ మధ్యాహ్నం 1 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు పలు ప్రాంతాల్లో గాలించినప్పటికీ వారి ఆచూకీ లభించకపోవడంతో పీఎం పాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వారి గురించి సమాచారం తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని పోలీసులు కోరారు.

## గంటా శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కె. కె. రాజు

**విశాఖపట్నం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పై శుక్రవారం గంటా శ్రీనివాసరావు చేసిన అనుచిత వ్యాఖ్యలు పూర్తిగా ఖండనీయమని, విశాఖ జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు కె కె రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడానికి విశాఖ ప్రజల మద్దతు తీసుకున్న గంట శ్రీనివాసరావు , అదే విశాఖను రాజధానిగా సమర్థించకుండా అమరావతి వైపు మొగ్గు చూపడం ప్రజల విశ్వాసానికి చేసిన మోసం అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు ఇది ప్రజల ప్రయోజనాల కోసం కాదు అని కేవలం నారా చంద్రబాబు నాయుడు , లోకేష్ మెప్పు కోసం, వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం చేసిన వ్యాఖ్యలు మాత్రమే అని ప్రజలు స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారుఅని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం నాటి ముఖ్య మంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి విశాఖ ను రాజధానిగా ప్రకటించినప్పుడు కనీస మద్దతు తెల్పకుండా గతంలో మోనం వహించిన గంట శ్రీనివాస రావు ఇప్పుడు అమరావతిని రాజధానిగా ప్రకటించగానే హర్షం వ్యక్తం చేయడం ఆయన రాజకీయ ద్వంద్వ వైఖరికి అద్దం పడుతోంది అని ఆయన దుయ్యబట్టారు. ప్రజాధనాన్ని కాపాడాలని, రాష్ట్రాన్ని సమానంగా అభివృద్ధి చేయాలని భావించిన దూరదృష్టి నాయకుడు జగన్ అని అన్నారు .అలాంటి నాయకుడిపై విమర్శలు చేయడం అంటే.. ప్రజల అభివృద్ధి ఆశయాలపై దాడి చేయడమే అని ఆయన చెప్పారు. గంట శ్రీనివాసరావు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, విశాఖ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కె. కె రాజు డిమాండ్ చేశారు.

## గుర్తుతెలియని వృద్ధుడు మృతి

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



అనారోగ్యంతో బాధపడుతున్న గుర్తుతెలియని వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు.సుమారు 60 నుంచి 65 సంవత్సరాల వయసు గల వ్యక్తి గత కొద్ది రోజులుగా సత్యం జంక్షన్ వద్ద గీతా బార్ ఎదురుగా రోడ్డుమధ్య డివైడర్‌పై పడుకుని ఉండేవాడని స్థానికులు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ ఎవరూ పట్టించుకోకపోవడంతో పరిస్థితి విషమించింది. ఆహారం కూడా తీసుకోలేని స్థితిలో ఉండగా, అటుగా వెళ్తున్న ద్వారక పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ అరవింద్ గమనించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న రెడ్‌క్రాస్ సిబ్బంది అతడిని సురక్షితంగా పెద్ద వాల్తేర్‌లోని హోమ్‌లెస్ షెల్టర్‌కు తరలించి, అనంతరం మెరుగైన చికిత్స కోసం కేజీహెచ్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ వృద్ధుడు శుక్రవారం మృతి చెందినట్లు ఎంవిపి పోలీసులు తెలిపారు.మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీలో భద్రపరిచారు. మృతుని వివరాలు తెలిసినవారు ఎంవీపీ పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

## బీచ్‌లోకి దూకి ఆత్మహత్యాయత్నం..

### న- మహారాణిపేట పోలీసుల అప్రమత్తతతో ప్రాణరక్షణ



**(విశాఖక్రైమ్ ప్రభాతవార్త)**

విశాఖపట్నం కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి సముద్రంలోకి దూకి ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించగా, మహారాణిపేట పోలీసులు సమయానికి స్పందించి అతని ప్రాణాలను కాపాడారు. గురువారం రాత్రి 9 గంటల సమయంలో అత్యవసర సేవల నంబర్ 112కు సమాచారం అందడంతో గోకుల్ పార్క్ బీచ్ సమీపానికి మహారాణిపేట పోలీసు సిబ్బంది వెంటనే చేరుకున్నారు. మహారాణిపేట సీఐ దివాకర్ యాదవ్ ఆధ్వర్యంలో పోలీసులు బీచ్ వద్దకు వెళ్లి, సముద్రంలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తిని అడ్డుకుని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు.కుటుంబ సమస్యల కారణంగా తీవ్ర ఆవేదనలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రాథమికంగా తెలిసింది. అనంతరం అతనికి ధైర్యం చెప్పిన పోలీసులు, కుటుంబ సభ్యులను పిలిపించి తల్లిదండ్రులకు అప్పగించారు.సమయానికి స్పందించి ప్రాణరక్షణ చేసిన ఎమ్మార్ పేట సిఐ దివాకర్ యాదవ్ అతని టీం చర్యలను స్థానికులు అభినందించారు








## ఐఎన్ఎస్ తారాగిరి జలప్రవేశం..

ఈ యుద్ధ నౌక బరువు 6,670 టన్నులు. కంబైన్డ్ డీజిల్ లేదా గ్యాస్‌తో సముద్ర జలాల్లో గంటకు 28 నాట్స్ వేగంతో ఐఎన్ఎస్ తారాగిరి ప్రయాణించగలదు. దీనిలో స్టెల్త్ ఫ్రిగేట్‌తో కూడిన ఆధునిక సాంకేతికత ఉంది. బరాక్8 వంటి విమాన విధ్వంసక, బ్రహ్మోస్ నౌకా విధ్వంసక క్షిపణులు ఇందులో ఉన్నాయి. యాంటీసబ్‌మెరైన్ వార్ఫేర్ వ్యవస్థ, శత్రువుల జాడ, ప్రమాదాన్ని ముందే గుర్తించే రాడార్ వ్యవస్థ ఇందులో ఉంది. ఇక, 1980 నుంచి 2013 వరకు నౌకదళానికి సేవలందించిన పాతతరం ఐఎస్ఎస్ తారాగిరి వారసత్వాన్ని ఇది కొనసాగించనుంది. స్టెల్త్, ఆటోమేషన్, అద్భుతమైన పోరాట శక్తి కలయికతో రూపుదిద్దుకున్న కొత్త తారాగిరి భారత రక్షణ ఉత్పాదక వ్యవస్థ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెబుతుందని షిప్ కమాండింగ్ ఆఫీసర్ హేమంత్ గోపాల్ తెలిపారు. హిందూ మహాసముద్రంలో చోటుచేసుకుంటోన్న భౌగోళిక పరిణామాల దృష్ట్యా ఐఎన్ఎస్ తారాగిరి నౌకాదళానికి కీలకంగా మారనుంది.




వార్త VAARTHA CLASSIFIEDS **CLASSIFIEDS** వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ **I, AKULA VENKATA SURYA NAGA MOHAN RAO** S/O AKULA VENKATASWAMY, previously called AKULA NAGA MOHANA RAO R/O 2-63, SIVALAYAM STREET, PANDALAPARRU, NIDADAVOLE, WEST GODAVARI, now changed my name from AKULA NAGA MOHANA RAO to AKULA VENKATA SURYA NAGA MOHAN RAO. Henceforth I will be called as **AKULA VENKATA SURYA NAGA MOHAN RAO** for all purposes. (Ro.No.262)

★ **I, AMRAT LAL JAIN** S/O THAGATHMAL JAIN previously called AMRUTLAL JAIN R/O 27-10-29, SPRING ROAD, POORNA MARKET, VISAKHAPATNAM, now changed my name from AMRUTLAL JAIN to AMRAT LAL JAIN. Henceforth I will be called as **AMRAT LAL JAIN** for all purposes. (Ro.No.267)

★ **I, AKULA SURYA PRAKASHA DEVI** W/O AKULA VENKATA SURYA NAGA MOHAN RAO, previously called AKULA SURYA PRAKASH DEVI R/O 2-63, SIVALAYAM STREET, PANDALAPARRU, NIDADAVOLE, WEST GODAVARI, now changed my name from AKULA SURYA PRAKASH DEVI to AKULA SURYA PRAKASHA DEVI. Henceforth I will be called as **AKULA SURYA PRAKASHA DEVI** for all purposes. (Ro.No.264)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## కె. కోటపాడు మండలంలో వైస్సార్సీపీ సర్పంచ్‌లకు ఘన సన్మానం

కె. కోటపాడు, ప్రభాతవార్త



కె. కోటపాడు మండలంలో గల వైస్సార్సీపీ సర్పంచ్‌లకు మండల ఎంపీపీ రెడ్డి జగన్ మోహన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగం జోన్1 వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లే అనురాధ హాజరై కార్యక్రమాన్ని మరింత గౌరవప్రదంగా చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, సర్పంచ్‌లు తమ బాధ్యతలను ఐదేళ్ల పాటు చిత్తశుద్ధితో నిర్వహిస్తూ గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని రెడ్డి జగన్ మోహన్ , ఈర్లే అనురాధ ప్రశంసించారు.ప్రత్యేకంగా లంకావానిపాలెం గ్రామ సర్పంచ్ వేదులు దొరబాబు తన పదవి కాలంలో గ్రామానికి చేసిన సేవలు, సొంత నిధులతో పాటు ప్రభుత్వ సహకారంతో చేపట్టిన అభివృద్ధి పనులు అందరికీ ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లకు దుస్సాలువాలు కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే ఇతర గ్రామ ప్రజాప్రతినిధులు కూడా ఈ సత్కార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉచిత శాస్త్రీయ సంగీత శిక్షణ దరఖాస్తుల స్వీకరణ

విశాఖపట్నం ఏప్రిల్ 3 ప్రభాతవార్త

ఐడియల్ శాస్త్రీ సంగీత సమితి విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో ఉచిత శాస్త్రీయ సంగీత శిక్షణ తరగతులను ప్రారంభించనున్నట్లు సంస్థ చైర్మన్ ఆకోండి వెంకటరావు తెలిపారు . 1 సంవత్సరం సంగీతం ఫౌండేషన్ కోర్సు ను , 1 సంవత్సరం డిప్లొమా సంగీతం కోర్సును , 4 సంవత్సరాల సంగీతం ప్రవీణ కోర్సును , సంగీతం డిప్లొమా కోర్సులను ప్రారంభించనున్నారు . ఈ కోర్సులలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలకు అంతేకాకుండా కళాశాలలకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు స్త్రీ పురుషులు ఆసక్తి గలవారు ఎవరైనా పాల్గొనవచ్చును . 5 సంవత్సరాల నుండి ఆ పైబడిన వారందరూ అర్హులే . దరఖాస్తులను పొంద కోరువున్నవారు ఈనెల 5వ తేదీ ఆదివారం రాంనగర్ మెయిన్ రోడ్డు శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో గల 2వ అంతస్తులో ఉదయం 6 గంటల 30 నిమిషాల నుండి 9 గంటల లోపు సంగీత సమితి ప్రతినిధులను సంప్రదించవచ్చును . మరిన్ని వివరములు కొరకు పాల్గొన్న తలచిన వారు చైర్మన్ వెంకటరావు 63026 61211 , కార్యదర్శి జగన్నాథ రావు 83092 20060 సెల్ నెంబర్ల నందు సంప్రదించవలెను

## టీచర్ల సమస్యలపై ఎమ్మెల్యే గంటాకు వినతి

ఆనందపురం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) విశాఖ జిల్లా శాఖ ప్రతినిధి బృందం జిల్లా అధ్యక్షులు అవనాపు అరుణకుమార్ నేతృత్వం లో భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ను కలిసి పలు ఉపాధ్యాయ సమస్యలను శుక్రవారం నివేదించారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పి ఆర్ సి కమీషనర్ నియామకం ఐ ఆర్ మంచిగా ప్రకటించడం అర్హత గల ఉపాధ్యాయులకు జేఎల్ ప్రమోషన్స్, ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు తదితర సమస్యలు ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసి పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని ఆపస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ పట్నాయక్, రాష్ట్ర కార్యదర్శి ఎం పి శ్రీనివాస్, మహిళా కార్యదర్శి అనపర్తి రామలక్ష్మి, అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి కె. సన్యాసినాయుడు, అనకాపల్లి జిల్లా మీడియా కన్వీనర్ విన్నకోట ఫణికుమార్, నాయకులు అప్పలనాయుడు, బాబురావు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు పూర్తైన గ్రామాల మధ్య కల్వర్టు నిర్మాణం

పద్మనాభం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



మండలంలో అనంతవరం,గందవరం గ్రామాల మధ్య ఉన్న అలోపాలో గెడ్డపై సుమారు ముప్పై లక్షల రూపాయల చేపట్టిన కల్వర్టు నిర్మాణం ఎట్టకేలకు పూర్తయింది. దీంతో పలు గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వం విస్మరించిన కల్వర్టు నిర్మాణంను కూటమి ప్రభుత్వం పూర్తి చేసింది. వర్షాల కాలంలో గెడ్డ ఉధృతంగా ప్రవహించడంతో ఈ రెండు గ్రామాల ప్రజలు ఆయా గ్రామాలను చేరుకోవడానికి సుమారు పదిహేను కిలోమీటర్ల దూరం ప్రయాణించేవారు. అయితే ప్రజలు కోరిన వెంటనే స్పందించిన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నిధులను మంజూరుకి చర్యలు తీసుకొన్నారు. ఇపుడు ఆ బాదలు తప్పాయని ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.

## బోయపాలెంలో భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ఆరాధనలు

- యేసుక్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలపై బిషప్ డా. కె.ఆర్. సింగ్ ధ్యాన ప్రసంగం

(మధురవాడ ప్రభాతవార్త)



క్రైస్తవుల పవిత్ర దినమైన గుడ్ ఫ్రైడే సందర్భంగా బోయపాలెంలోని నెతన్యా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.మానవాళి పాప విమోచనార్థం యేసుక్రీస్తు సిలువపై ప్రాణత్యాగం చేసిన దినంగా గుడ్ ఫ్రైడేను క్రైస్తవులు ఆచరిస్తారని, ప్రేమ, త్యాగం, క్షమాపణకు ఇది ప్రతీకగా నిలుస్తుందని సంఘ అధ్యక్షులు డా. కె. ఆర్. సింగ్ తెలిపారు.ఈ సందర్భంగా యేసుక్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలపై ఆయన ధ్యాన ప్రసంగం చేస్తూ, క్రీస్తు చూపిన ప్రేమ, క్షమ, దయ వంటి గుణాలు ప్రతి మనిషి జీవితంలో ఉండాలని సూచించారు . ఈ విలువలు సమాజంలో శాంతి, ఐక్యత, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తాయని వివరించారు.ప్రజలందరూ సంతోషం, సమాధానం, ఆరోగ్యం, అభివృద్ధితో జీవించాలని ఆశీర్వదించారు . కార్యక్రమంలో పాల్గొన్న పలువురు దైవజనులు కూడా యేసుక్రీస్తు పలికిన ఏడు మాటలపై ధ్యాన సందేశాలు అందించారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రార్థనల్లో పాల్గొన్నారు.

## 114 పరుగుల తేడాతో సిటీ పోలీస్ టీమ్ ఘన విజయం

- టి.రాజు అర్ధశతకం మెరుపు .. బౌలర్ల అద్భుత ప్రదర్శన

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త):



విశాఖలోని స్టీల్ ప్లాంట్ తృష్ణ గ్రౌండ్ లో శుక్రవారం జరిగిన వీడిసిఎ ఇనిస్ట్యూషనల్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్‌లో విశాఖపట్నం సిటీ పోలీస్ క్రికెట్ జట్టు ఘన విజయం సాధించింది. కస్టమ్స్ జట్టుతో జరిగిన పోటీలో సిటీ పోలీస్ జట్టు 114 పరుగుల భారీ తేడాతో ప్రత్యర్థిని చిత్తు చేసింది.మొదట బ్యాటింగ్ చేసిన సిటీ పోలీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 180 పరుగులు చేసింది. ఓపెనర్లు జట్టుకు శుభారంభం అందించారు. టి.రాజు దూకుడుగా ఆడి 44 బంతుల్లో 78 పరుగులు చేసి ఇన్నింగ్స్‌కు బలం చేకూర్చాడు. అతని ఇన్నింగ్స్‌లో 8 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. వి.త్రినాథ్ 41 బంతుల్లో 50 పరుగులు చేసి సమర్థవంతమైన భాగస్వామ్యం నెలకొల్పాడు. అతను 5 ఫోర్లు, ఒక సిక్సర్ బాదాడు.181 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన కస్టమ్స్ జట్టు ఆరంభం నుంచే ఒత్తిడికి లోనైంది. సిటీ పోలీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో వరుసగా వికెట్లు కోల్పోయిన కస్టమ్స్ జట్టు 14.3 ఓవర్లలో కేవలం 66 పరుగులకే ఆలౌటైంది. మహేశ్ చేసిన 21 పరుగులు మాత్రమే ఆ జట్టులో గమనార్హం.సిటీ పోలీస్ బౌలర్లలో ఎల్.శ్రీను 3 వికెట్లు తీసి ప్రత్యర్థి నడుం విరిచాడు. టి.ఉమా మహేశ్వరరావు కూడా 3 వికెట్లు సాధించి రాణించాడు. పి.హేమసుందర్ 2 వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న సిటీ పోలీస్ జట్టు టోర్నమెంట్‌లో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ప్రేక్షకులు కూడా జట్టు ప్రదర్శనకు అభినందనలు తెలిపారు.

# బుకీల దందాకు ముసుగు..!

- వ్యవస్థలో మోనా లింకులపై ప్రశ్నలు
- సీజన్ మొదలైతే యాక్టివ్ అయ్యే బెట్టింగ్ నెట్‌వర్క్‌లు
- సమాచారం లీకేజీపై అనుమానాలు
- పోలీసు వ్యవస్థలో అంతర్గత పర్యవేక్షణ అవసరమంటున్న వర్గాలు..!

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)




విశాఖ నగరంలో క్రికెట్ సీజన్ ప్రారంభం కాగానే యాక్టివ్ అయ్యే బెట్టింగ్ నెట్‌వర్క్‌లపై ప్రతి ఏడాది దాడులు జరుగుతున్నప్పటికీ, కొన్ని ముఠాలు ముందుగానే జాగ్రత్త పడుతూ బయటపడకుండా తప్పించుకోవడం వెనుక సమాచారం ఎక్కడి నుంచి చేరుతోంది అన్న ప్రశ్న మళ్లీ ముందుకు వస్తోంది.? ఫీల్డ్ స్థాయిలో క్రికెట్ బుకీలు , కొంతమంది పోలీసు అధికారులు, సిబ్బంది మధ్య అనధికార సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశమవుతున్నాయి.? బయటకు సాధారణ వ్యక్తుల్లా కనిపించే కొందరు, సీజన్ వచ్చినప్పుడల్లా బెట్టింగ్ కార్యకలాపాల్లోకి తిరిగి ప్రవేశిస్తున్నారని విచారణల్లో బయటపడుతోంది. కూలీ పనులు చేసుకునే వారిలా, చిన్న వ్యాపారులు, ప్రైవేట్ ఉద్యోగులు, సాధారణ కుటుంబ సభ్యుల్లా కనిపించే కొందరు వ్యక్తులు, వాస్తవానికి సీజన్ వారీగా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు గత కేసుల్లో గుర్తించారు. వీరిలో కొందరు గతంలో కేసులు ఎదుర్కొన్నవారే కాగా, మరికొందరు ఇప్పటికే నిఘాలో ఉన్న వ్యక్తులేనని సమాచారం.ఆన్‌లైన్ వ్యవస్థలో ఇప్పుడు ప్రతి బెట్టింగ్ నిర్వాహకుడికి ప్రత్యక్ష కస్టమర్ బేస్ వేరుగా ఉండటం, మధ్యవర్తుల ద్వారా చైన్ నిర్మించడం, ప్రతి లావాదేవీకి వేర్వేరు ఖాతాలు వినియోగించడం వంటి మార్పులు చోటుచేసుకున్నాయి. టెలిగ్రామ్ గ్రూపులు, ప్రైవేట్ లింకులు, యాప్ ఆధారిత కోడ్ సిస్టమ్‌లతో బెట్టింగ్ నిర్వహణ సాగుతోంది. ఒక మ్యాచ్‌కు ముందే కస్టమర్లకు ప్రత్యేక లింకులు పంపించడం, ప్రతి ఒక్కరికీ వేర్వేరు యూజర్ ఐడీలు ఇవ్వడం, డబ్బు చెల్లింపులకు మధ్యవర్తుల ఖాతాలు ఉపయోగించడం జరుగుతున్నట్లు దర్యాప్తుల్లో ఎప్పటికప్పుడు బయట పడుతూనే ఉన్నాయి..ఈ వ్యవస్థలో కీలకంగా కనిపిస్తున్న అంశం స్థానిక కదలికలపై ముందస్తు సమాచారం అందుతున్నదా? అన్నది. కొన్ని సందర్భాల్లో దాడులు జరగకముందే నిర్వాహకులు తమ మొబైల్ ఫోన్లు ఆఫ్ చేయడం, తాత్కాలికంగా లొకేషన్ మార్చడం, బ్యాంక్ ఖాతాలు ఖాళీ చేయడం వంటి చర్యలు చేయడంతో వాళ్ల సేఫ్ జోన్ లో ఉన్నట్టు తెలుస్తుంది. దీనివల్ల తనిఖీల సమాచారం ముందుగానే బయటకు వెళ్తోందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.స్థానికంగా కొందరు నిర్వాహకులు "మేనేజ్‌మెంట్" అనే పదాన్ని వాడుతూ తమకు ఎలాంటి ఇబ్బంది ఉండదనే ధైర్యంతో వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొంతమంది పోలీసు అధికారులకు, సిబ్బందికి సీజన్ వారీగా లేదా నెలవారీగా డబ్బులు అందుతున్నాయన్న ఆరోపణలు స్థానికంగా చర్చకు వస్తున్నాయి.? పోలీస్ స్టేషన్ స్థాయిలో ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు స్థానిక బెట్టింగ్ కదలికలపై అవగాహన ఉండే అవకాశముందని విశ్లేషకులు చెబుతున్నారు. అయినప్పటికీ కొన్నిసార్లు చిన్న స్థాయి దాడులు జరిగి, పెద్ద నెట్‌వర్క్‌లు మాత్రం కొనసాగుతున్నాయన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఫీల్డ్‌లో కనిపించే నిర్వాహకులు పట్టుబడుతున్నప్పటికీ, వారి వెనుక ఉన్న ఆర్థిక నియంత్రణ వలయం పూర్తిగా బయటపడటం అరుదుగా కనిపిస్తోంది.ముఖ్యంగా ప్రత్యేక సమాచార విభాగాలకు స్థానికంగా జరిగే వసూళ్ల వివరాలు తెలిసినా, అవి అన్ని స్థాయిల్లో ముందుకు వెళ్తున్నాయా లేదా అన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. కొన్ని వర్గాలు ప్రత్యేక విభాగాలకూ సమాచారం చేరుతుందని, కానీ ప్రతి సమాచారం చర్య దాకా వెళ్లకపోవచ్చని అభిప్రాయపడుతున్నాయి. పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి బాధ్యతలు చేపట్టిన తరువాత సైబర్ ఆధారిత బెట్టింగ్ నెట్‌వర్క్‌లపై కఠిన చర్యలు పెరిగాయి. సైబర్ క్రైమ్ విభాగం ద్వారా అనేక ఖాతాలు ఫ్రీజ్ చేయడం, డిజిటల్ ఆధారాలు సేకరించడం, యాప్ ఆధారిత బుకీలను అరెస్టు చేయడం జరిగింది. అయినప్పటికీ భౌతిక స్థాయిలో పనిచేసే మధ్యవర్తుల వ్యవస్థ ఇంకా పూర్తిగా చెదరలేదన్న అభిప్రాయం ఉంది.సమాజంలో యువత ఈజీ మనీ ఆశతో ఈ వలలో చిక్కుకుంటుండగా, బయటకు సాధారణ వ్యక్తుల్లా కనిపించే నిర్వాహకులు లోపల పెద్ద స్థాయి బెట్టింగ్ వ్యవస్థ నడపడం సామాజికంగా ప్రమాదకరంగా మారుతోంది. వ్యవస్థలోనే ఎక్కడైనా బలహీనత ఉంటే, బయట దాడులు మాత్రమే సరిపోవని సామాజిక వర్గాలు పేర్కొంటున్నాయి .బెట్టింగ్‌ను పూర్తిగా అరికట్టాలంటే డిజిటల్ ట్రాకింగ్‌తో పాటు ఫీల్డ్ ఇంటెలిజెన్స్, అంతర్గత పర్యవేక్షణ, ఆర్థిక లావాదేవీల సమగ్ర పరిశీలన ఒకేసారి జరగాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు సూచిస్తున్నారు.ఈ నేపథ్యంలో సంబంధిత ఆరోపణలపై పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి దృష్టి సారించి, స్థానిక స్థాయిలో దర్జాగా బెట్టింగ్ నిర్వహిస్తున్న నెట్‌వర్క్‌లతో పాటు వారికి మద్దతు ఇస్తున్నారనే అనుమానాలపై కూడా సమగ్ర విచారణ జరగాలని పలువురు కోరుతున్నారు.

## అదే దూకుడు..!

- కొనసాగుతున్న ప్రత్యేక డ్రైవ్‌లు - ఒక్కరోజే 2,363 ట్రాఫిక్ చలానాలు
- హెల్మెట్ లేకుండా ప్రయాణించిన 1,183 మందిపై కేసులు..
- డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 35 మంది పట్టుబాటు

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)



విశాఖ నగరంలో ట్రాఫిక్ ఉల్లంఘనలపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు కొనసాగిస్తున్నారు.. ఈ నేపథ్యంలో గురువారం ఒక్కరోజులోనే 2,363 ఈచలానాలు విధించారు. రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీ, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనల కారణంగా ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన 1,183 మందిపై కేసులు నమోదు చేశారు. పిలియన్ రైడర్ హెల్మెట్ లేకుండా ప్రయాణించిన 242 మందిపై, త్రిబుల్ రైడింగ్ చేసిన 66 మందిపై చర్యలు తీసుకున్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 95 మందిపై కేసులు నమోదయ్యాయి. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసిన 28 మంది, మైనర్ డ్రైవింగ్ చేసిన ఒకరిపై కేసులు పెట్టారు.ఓవర్‌స్పీడ్‌పై ఇంటర్‌సెప్టర్ వాహనం ద్వారా 185 కేసులు నమోదు చేశారు. స్కూల్ ఆటోల్లో పరిమితికి మించి పిల్లలను ఎక్కించిన ముగ్గురు డ్రైవర్లపై చర్యలు తీసుకున్నారు. రాంగ్ పార్కింగ్‌పై 156 కేసులు నమోదు చేయగా, టోయింగ్ ద్వారా 53 వాహనాలపై కేసులు పెట్టారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన 35 మంది డ్రైవర్లు పట్టుబడగా, మొత్తం 52 వాహనాలను సీజ్ చేశారు. ఇతర మోటార్ వాహన చట్ట ఉల్లంఘనలపై 441 కేసులు నమోదు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ తో కలిసి ట్రాఫిక్ పోలీసులు సంయుక్త తనిఖీలు నిర్వహించి 9 ప్రైవేట్ సీసీ బస్సులు, ఆర్టీసీ బస్సులను పరిశీలించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 10 మందికి గౌరవ మేజిస్ట్రేట్ రూ.1 లక్ష జరిమానా విధించగా, మరో 5 మందికి 10 రోజుల జైలు శిక్ష విధించారు.బైక్ రేసింగ్, రాష్ డ్రైవింగ్, మోడిఫైడ్ సైలెన్సర్లు వినియోగించడం వంటి ఉల్లంఘనలపై కూడా కఠిన చర్యలు కొనసాగుతాయని ట్రాఫిక్ అధికారులు హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి రోడ్డు భద్రతకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## ఆలయాలలో రాజకీయ సమావేశాలు నిర్వహించరాదు

పద్మనాభం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి ఆలయాల ప్రదేశాలలో ఆలయాలకి సంబందించిన సమావేశాలు తప్ప మరే ఇతర రాజకీయ పార్టీల సమావేశాలు గాని ఇత్యాది సమావేశాలు నిర్వహించడానికి అవకాశం లేదని ఆలయ కార్యనిర్వాహణ అధికారి పి ఎల్ ఎన్ రాజు తెలిపారు. దైవ దర్శనాలు తప్ప ధర్నాలు, నిరసనలు నిర్వహించకూడని ఆయన హెచ్చరించారు.దీనికి సహకరించాలని ఆయన కోరారు.

## అమరావతి రాజధానిపై హర్షం

మాధవధార, ఏప్రిల్ 3, ప్రభాతవార్త




ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో అమరావతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పి విష్ణు కుమార్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రియతమ నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ సహకారం రాష్ట్ర ప్రజలు మరవలేని వరం అన్నారు. అమరావతిని ఏపీ రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంటు ఉభయ సభలో రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదము పొందడము హర్ష నియమని అన్నారు. అమరావతి శాశ్వత చట్టబద్ధత రాష్ట్ర ప్రజల కల సహకారం అయిందని, కూటమి హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి అడుగులు వేస్తుందని, ఎమ్మెల్యే కొనియాడారు. ఎమ్మెల్యే కుమార్తె శ్యామల దీపికా పాల్గొన్నారు. విశాఖ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు, బగాది శ్యామల మూర్తి ,మాధవధార మండల అధ్యక్షులు సత్తారు రామకృష్ణ , బిజెపి 50వ వార్డు అధ్యక్షులు కూన వెంకటరావు , నార్త్ నియోజకవర్గం మండల స్థాయి, వార్డ్ స్థాయి, పది అధికారులు నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆవుల అక్రమ రవాణా అడ్డుకున్న పీ.ఎం.పాలెం పోలీసులు

- బొలెరో స్వాధీనం.. ముగ్గురిపై కేసు

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖ నగర పరిధిలో పశువుల అక్రమ రవాణాపై పోలీసులు కట్టుదిట్టమైన తనిఖీలు కొనసాగిస్తున్న నేపథ్యంలో మరో ఘటన వెలుగుచూసింది. పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో నైట్ రౌండ్స్ నిర్వహిస్తున్న ఏఎస్ఐ కిషోర్ కుమార్‌కు అందిన నమ్మదగిన సమాచారం మేరకు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో శ్రీకాకుళం వైపు నుంచి నగరంవైపు వస్తున్న ఏపీ 39 వీబీ 2706 నంబర్ గల మహేంద్ర బొలెరో వాహనాన్ని ఆపి పరిశీలించగా, అందులో 9 ఆవులను తిండి, నీరు లేకుండా ఒకదానికొకటి కుక్కి తరలిస్తున్నట్లు గుర్తించారు. వాహనం డ్రైవర్ వడ్డే మహేష్‌బాబు, క్లీనర్ లక్ష్మణ్‌ను విచారించగా కోటబొమ్మాలి ప్రాంతానికి చెందిన నరసింహ అనే వ్యక్తి సూచనల మేరకు పశువులను తరలిస్తున్నట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. పశువుల రవాణాలో నిబంధనలు పాటించకపోవడం, జంతు సంక్షేమ చట్టాల ఉల్లంఘన నేపథ్యంలో పీఎంపాలెం సీఐ బాలకృష్ణ ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్వాధీనం చేసుకున్న ఆవులను సంరక్షణ కోసం గోశాలకు తరలించే చర్యలు చేపట్టినట్టు తెలుస్తుంది. ఇటీవలి కాలంలో విశాఖ నగర పరిధిలో పశువుల అక్రమ రవాణాపై వరుసగా కేసులు నమోదవుతున్న నేపథ్యంలో పోలీసులు తనిఖీలు మరింత కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు.

## క్రిస్తు పునరుత్థాన పండుగకు వాల్తేరు సిమెటరీకి విద్యుత్ శోభగులు

విశాఖపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతావార్త




ఆదివారం యేసు క్రిస్తు పునరుత్థానం పండుగను పురస్కరించుకుని గత రెండు నెలలుగా జీవీఎంసీ సమీపంలోని వాల్తేరు సిమెట్రీ లో సమాధులను, జగదాంబ జంక్షన్లోని సమాధుల లోని సుమారు డెబ్బై టన్నులు డేబ్రిసును తొలగొంచి, వాల్తేరు సిమెట్రీని రంగు రంగులా విద్యుత్ దీపాలతోను, నూతన దైవ వాక్య సందేశాలతోను అందంగా తీర్చిదీదామని వాల్తేరు సిమెటరీ అధ్యక్ష కార్యదర్శులు జార్జ్ చీడి, డ్సి. జి . మాత్యూ పీటర్ తెలిపారు. శుక్రవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదివారం తెలవారుజామున ముడు గంటల నుంచి సమాధులలో ఉన్న వారి ఆత్మీయులను సందర్శించుకునెందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల పాస్టర్లు, బిషప్ లు , ఆత్మీయుల సమాధుల వద్ద ప్రార్థనలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భం పురస్కరించుకొని ఆత్మీయుల సమాధులును ఎవరి స్థాయిని బట్టి వారు సమాధులను సుందరంగా తీర్చిదిదుకున్నారు . ఈ సందర్భంగా ఉదయం ఐదు గంటల నుంచి బిజడ్ లూతేరన్ చర్చి క్వాయిర్చె క్రిస్తు భక్తి గీతాలను మధురంగా ఆలపిస్తారు అని తెలిపారు. భక్తులు సధవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## బూత్ స్థాయి నుంచే పార్టీ బలోపేతం

- పశ్చిమ వైకాపా ఇంచార్జ్ మళ్ల విజయప్రసాద్

గాజువాక,ఏప్రిల్ 3,ప్రభాతవార్త



వైకాపా బలోపేతానికి ప్రతి కార్యకర్త బూత్ స్థాయి నుంచి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ మళ్ల విజయప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం పశ్చిమ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో 14వ వార్డు ముఖ్యనేతలు, పార్టీ పరిశీలకులు డా. జహీర్ అహ్మద్‌తో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు వార్డుల్లో క్యాడర్‌ను పటిష్టం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 14వ వార్డు నుంచి అందిన కార్యకర్తల బయోడేటాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగంగా పూర్తి చేశామన్నారు. మిగిలిన వార్డుల్లోనూ కమిటీల నియామకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని పార్టీ నేతలను ఆదేశించారు. నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. గత తప్పిదాలు పునరావృతం కాకుండా, ప్రతి కార్యకర్తను ప్రోత్సహించేలా అధినేత జగన్మోహన్ రెడ్డి నూతన ఆలోచనా విధానంతో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. జీవీఎంసీ వార్డుల పునర్విభజన (డిలిమిటేషన్) ప్రక్రియపై పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. వార్డుల సంస్థాగత నిర్మాణంలో సహకరించిన వారిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, జిల్లా స్థాయి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో జై అమరావతి జై ఆంధ్ర అంటూ సంబరాలు

ఆరిలోవ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



అమరావతి శాశ్వత రాజధానిగా ప్రకటించిన శుభ తరుణంలో 9వ వార్డు లో హనుమంతువాక జంక్షన్ వద్ద వార్డు ఇంచార్జి బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం కార్యకర్తలతో కలిసి కేక్ కట్ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతికి లోక్ సభలో చట్టబద్ధత కల్పించడంతో అది శాశ్వత రాజధానిగా నిలుస్తుందని, అమరావతి బిల్లుకు లోక్ సభ ఆమోదం తెలపటం రాష్ట్ర ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. పార్లమెంట్ లో సహకరించిన పార్టీ లకు, నేతలకు, ముఖ్యంగా దేశం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతేక ధన్యవాదాలు తెలియజేసారు. జై అమరావతి జై ఆంధ్ర అంటూ నినాదాలు చేసి ఆంధ్రుల గౌరవాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి బాదరు బాలరాజు, ఓమ్మి రాజు, మహిళా అధ్యక్షురాలు బుడుమూరి భూలక్ష్మి, నల్ల ఈశ్వరరావు, గుడివాడ భారతి, రాయవలస సునీల్, శంకర్, గాంధీతో పాటు పెద్ద ఎత్తున స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ బస్సులపై ఆర్టీవో కొరడా

విశాఖపట్నం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త




ఆర్టీవో అనుమతులు లేకుండా తిప్పుతున్న బస్సులపై అధికారులు కొరడా జూలిపించారు. ఈనెల ఒకటి రెండు తారీకుల్లో కాంట్రాక్ట్ క్యారేజ్ (సీసీ) బస్సులపై ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించారు. ఈ ప్రత్యేక తనిఖీలలో మొత్తం 07కేసులు నమోదు చేయబడగా, వాటి ద్వారా రూ. 55,000/ చలానా విధించారు. అనుమతులు లేకుండా నడపడం, పర్మిట్ నిబంధనలు ఉల్లంఘించడం, పన్నులు చెల్లించకపోవడం, ఎమర్జెన్సీ డోర్స్ పనిచేయకపోవడం మరియు ఇతర మోటారు వాహన చట్ట ఉల్లంఘనలపై కేసులు నమోదు చేయబడ్డాయి. ప్రజల భద్రత దృష్ట్యా ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# పూడిమడకలో శిథిలావస్థలో వాటర్ ట్యాంక్

## అంగన్వాడి పక్కనే ప్రమాద ఘంటిక, అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం



అచ్యుతాపురం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

అచ్యుతాపురం మండలం పూడిమడక ఎస్సీ కాలనీలో శిథిలావస్థకు చేరుకున్న వాటర్ ట్యాంక్ గ్రామస్తుల్లో తీవ్ర భయాందోళన నెలకొంది. అచ్యుతాపురం మండలం పూడిమడక గ్రామం లోని ఎస్సీ కాలనీలో ఉన్న వాటర్ ట్యాంక్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ఏ క్షణంలో అయినా కూలిపోయే ప్రమాదం ఉంది. ఈ ట్యాంక్‌కు ఆనుకొని అంగన్వాడీ కేంద్రం ఉండటంతో చిన్నారులు, స్థానికులు ప్రాణభయంతో రోజులు గడుపుతున్నారు. ప్రతి రోజూ అంగన్వాడికి కేంద్రంకి వచ్చే పిల్లలు, మహిళలు ఈ ప్రమాదకర పరిస్థితిలో ఉన్న వాటర్ ట్యాంకును చూసి భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. "ఏ సమయంలో ఏం జరుగుతుందో తెలియని భయం వెంటాడుతోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య ను గ్రామస్తులు పలుమార్లు క్షేత్రస్థాయి అధికారులకు, అలాగే సంబంధిత అధికారులకు (ఎంపీడీవో కి (ఆర్డబ్ల్యూఎస్‌కి) (డిఈ)లకు తెలియ జేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు ఈ విషయాన్ని తెలుసుకున్నప్పటికీ కాలయాపన చేయడం తప్ప క్షేత్రస్థాయిలో పరిష్కారం కనిపించడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని ప్రశ్నిస్తు న్నారు స్థానికులు "చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకునే పరిస్థితి రాకముందే" వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి శిథిలావస్థలో ఉన్న ట్యాంక్‌ను తొలగించాలి లేదా మరమ్మతులు చేయాలా అన్నది క్షుణంగా పరిశీలించి తగు చర్యలు చేపట్టి గ్రామ ప్రజల కోరుతున్నారు.

# కొల్లివానిపాలెం రోడ్డు సాకారం

## ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కృషికి ఫలితం



అచ్యుతాపురం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం కొల్లివానిపాలెం గ్రామంలో దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న రహదారి కల నెరవేరింది. గ్రామ అభివృద్ధికి దూరంగా మిగిలిపోయిన ఈ ప్రాంతానికి, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కృషి, పట్టుదలతో కొత్త జీవం లభించింది. దాదాపు 40 సంవత్సరాల క్రితం వేసిన గ్రావెల్ రోడ్డు తర్వాత, ఈ మార్గం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. హుదూహుద్ తుఫాను అనంతరం 2015లో అప్పటి ప్రభుత్వం రోడ్డును మంజూరు చేసినప్పటికీ, శాఖాపరమైన ఇబ్బందులు, టెండర్ ప్రక్రియలో ఎదురైన ఆటంకాల వల్ల పనులు ముందుకు సాగలేదు. పలుమార్లు టెండర్లు పిలిచినా స్పందన లేకపోవడం, ఎన్నికల నోటిఫికేషన్ కారణంగా పనులు నిలిచిపోవడం వంటి సమస్యలు అభివృద్ధిని ఆపేశాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చొరవ తీసుకుని, రూ.1,72,80,000 అంచనా వ్యయంతో రోడ్డును పూర్తిచేయించారు. ఈ రహదారి నిర్మాణంతో గ్రామ ప్రజల ఎన్నో ఏళ్ల కల సాకారమై, ప్రయాణ సౌకర్యం మెరుగుపడింది. గ్రామంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ రహదారి ఒక పేద గ్రామం అభ్యున్నతికి ప్రతీకగా, యువసేన సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలిచిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. అధికారులు, ప్రభుత్వానికి, ముఖ్యంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌కు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావుకు, దోసూరు పంచాయతీ నాయకుడు రాజాన రమేష్ కుమార్‌కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈరోజు జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొల్లి సత్యారావు, కొల్లి సతీష్, రాజాన సత్యనారాయణ, గండి హరి, గండి చిన్నానాయుడు, సింగంపల్లి అప్పారావు, రొంగలి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమాంబ జాతర పోస్టర్ ఆవిష్కరణ

## ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



అచ్యుతాపురం ఏప్రిల్ 3 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం లో కొరిన కొర్లోలు తీర్చే కల్పవల్లి, అమ్మలు గన్న అమ్మగా భక్తుల అపార విశ్వాసం పొం దిన దుర్గమాంబ అమ్మవారి జాతర సంద ర్భంగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్ర మం ఘనంగా జరిగింది. ఈ నెల 9-3-2026 గురువారం నిర్వహిం చనున్న జాతరను పురస్కరించుకొని, అచ్యుతాపురం మండలం దోసూరు పంచాయతీ పరిధిలోని రాచపేట గ్రామంలో దుర్గమాంబ అమ్మవారి జాతర పోస్టర్‌ను ఎలమంచిలి నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దుర్గమాంబ అమ్మవారి జాతర ప్రజలకు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతుందని, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రముఖులు మరియు భక్తులు పాల్గొన్నారు. జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆర్‌సిఎం చర్చ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

ఎలమంచిలి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



పట్టణంలోని కీర్తిశేషులు ఆదాది తొలిసే రావు ఇంటి సమీపం నుంచి మెయిన్ రోడ్డు మీదుగా సెంటిమరి స్కూల్ వరకు ఎలమం చిలి క్యాథలిక్ చర్చ్ విశ్వాసు దరూ ఆనాడు ఏసుప్రభు ఏ విధంగా శ్రమలు అను భవించారో అదేవిధంగా ప్రదర్శనను ప్రదర్శించారు. ప్రదర్శనగా ఏసుకు మరణశిక్ష విధించడం సిలువ మోయడం సిలువ కింద పడటం సిలువ వేయటం తదితర 14 సన్నివేశాలను మెయిన్ రోడ్డు మీదుగా ప్రదర్శించారు. ఆనాడు జరిగినట్లుగా ప్రదర్శించడంతో ఇటు భక్తులు ప్రజలు ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఏసు పాత్రలో ఎస్ మోహన్, పిలాతు పాత్రలో కె మనోహర్ మరి కొంతమంది వివిధ పాత్రలో ప్రదర్శించారు. పట్టణములో గల కేథలిక్ చర్చ్ ఫాదర్ వెలగా బాలరాజు, సెంట్ మేరీస్ కరస్పాండెంట్ సిస్టర్ యూస్సీ, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. చర్చి పెద్దలు, విశ్వాసులు, ప్రజలు అధిక సంఖ్యలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ బలోపేతంపై పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్‌తో ఎంవిఆర్ భేటీ

అనకాపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



ఇటీ వలె భారతీయ జనతాపార్టీ లో చేరిన ప్రముఖ పారిశ్రామిక వేత్త ముత్యాల వెంకటేశ్వరరావు అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేదిశగా చర్యలు వేగవంతం చేశారు.పట్టణంలోని చదువుల వారి వీధి బిజెపి జిల్లా కార్యాలయంలో ఉత్సాహకర ప్రత్యేక సందడి నెలకొంది. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్ పార్టీ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా, బిజెపి నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. మట్టా ప్రసాద్‌కు ముత్యాల వెంకటేశ్వరరావు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముత్యాల వెంకటేశ్వరరావు జిల్లాలో చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాల పట్ల (ముఖ్యంగా ఉచిత తీర్థయాత్రలు వంటివి) ముట్టా ప్రసాద్ ప్రశంసించారు. ప్రజల్లోకి పార్టీని తీసుకువెళ్లడంలో సేవాగుణం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన కొనియాడారు. ఈ సమావేశంలో అనకాపల్లి జిల్లాలో బిజెపి ప్రస్తుత పరిస్థితి పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యల గురించి లోతుగా చర్చించారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయడం, ప్రజల సమస్యలపై పోరాడటం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్లె రామానాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి భానుమతులతోపాటు జిల్లా స్థాయి ముఖ్య ఇతర బిజెపి నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొని రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో బిజెపి జెండాను రెపరెపలాడిస్తామని నాయకులు స్పష్టం చేశారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రోన్ నిఘా తప్పదు: అనకాపల్లిలో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్



అనకాపల్లి , ఏప్రిల్ 3:( ప్రభాత వార్త)

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ, ఎం.శ్రావణి వారి ఆదేశాల మేరకు, అనకాపల్లి పట్టణంలో ట్రాఫిక్ నిబంధనల అమలుపై పోలీసులు కొరడా ఝుళి పించారు. శుక్రవారం ట్రాఫిక్ సిఐ ఎం.వెంకటనారాయణ ఆధ్వర్యంలో మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, వెహికల్ చెకింగ్‌పై భారీ ఎత్తున స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా మొదటిసారిగా డ్రోన్ టెక్నాలజీని ఉప యోగించారు. రహదారులపై ట్రాఫిక్ నిబంధనలను అతిక్ర మిస్తున్న వారిని డ్రోన్ విజువల్స్ ఆధారంగా గుర్తించారు. ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించడం (ట్రిపుల్ రైడింగ్), అతివేగంగా నడపడం (రాష్ డ్రైవింగ్), హెల్మెట్ ధరించకుండా ప్రయాణించే వారిని డ్రోన్ కెమెరాలు బంధిం చాయి. నిబంధనలు ఉల్లంఘించిన ఒక్కో వాహనదారుడికి రూ.1,035 చొప్పున జరిమానా విధించారు. అలాగే, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న (డ్రంక్ అండ్ డ్రైవ్) వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడకూడదని పోలీసులు ఈ సందర్భంగా హెచ్చరించారు. 'ఇకపై అనకాపల్లి జిల్లాలో ట్రాఫిక్ నిఘా కేవలం రోడ్లపైనే కాకుండా, ఆకాశం నుండి డ్రోన్ల ద్వారా కూడా ఉంటుంది. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అనకాపల్లి ట్రాఫిక్ సి ఐ ఎం.వెంకటనారాయణ తెలిపారు. ట్రాఫిక్ ఎస్సైలు శేఖరం, శేషగిరి, సత్యనారాయణ, అర్జునరావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# క్రైస్తవ సమాధుల ప్రాంతాన్ని శుభ్రపరచిన క్రైస్తవ నాయకులు



కశింకోట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

గ్రామ పంచాయతి క్రైస్తవ స్మశాన వాటికలో ఉన్న సమాధులను అనకాపల్లి నియోజికవర్గ క్రైస్తవ మైనారిటీ సెల్ అధ్యక్షుడు, స్థానిక ఆంధ్ర కల్వరి సెంటినరి బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్. రెవ.కె.సన్నా జేమ్స్ సందర్శించారు, తుప్పలతోను ముళ్ల పొదల తోను నిండిపోయి ఎవరు వెల్ల లేని స్థితిలో ఉన్న సమాధుల చుట్టుపక్కల స్థలాన్ని చూసి విచారం వ్యక్తం చేశారు. వెంటనే వారి స్వంత నిధులతో ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే సమాధులకు సరియైన స్థలం కొరకు అధికారుల దృష్టికి తీసుకు వెళ్తాను అని చెప్పారు. ప్రతి సంవత్సరం ఈస్టర్ పండుగ నాడు క్రైస్తవులు సమాధుల దగ్గరకి వచ్చి వారి పూర్వీకులను స్మరించుకొని పువ్వులు పెట్టి ప్రార్ధన చేయడం ఆనవాయితీ అలాంటిది ఈ సమాధుల వద్దకు రావడానికి ఇంత ఇబ్బంది పడవలసి వస్తుంది ఇటువంటి దుస్థితిలో ఉండడం విచారమని, ప్రభుత్వాల చిన్న చూపుకి నిదర్శనం అని ఆవేధన వ్యక్తం చేసారు. స్థానికి క్రైస్తవ నాయకులు, మంత్రి నతానియేలు, బండారు, డేవిడ్ పాల్, దిమ్మల కుమార్, దమల జీవన్ దగ్గరుండి స్థలాన్ని బాగు చేయించారు.

# గుడ్ ఫ్రైడే ఏసుక్రీస్తు త్యాగాలు, శాంతి,ప్రేమ గుర్తుకొస్తాయి

## మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్

అనకాపల్లి ఏప్రిల్ 3, ప్రభాతవార్త



ఏసుక్రీస్తు శిలువ త్యాగాన్ని, ప్రేమను స్మరించుకునే పవిత్ర దినమే గుడ్ ఫ్రైడే. పాప విముక్తి కోసం ఆయన చేసిన త్యాగం మానవాళికి నిత్యజీవం మార్గాన్ని చూపిస్తుందని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. స్థానిక చర్చిలో ఏసును కీర్తిస్తూ ప్రార్థనలను చేశారు. మనకు క్షమా గుణం, దయ, నిస్వార్థ ప్రేమ గుర్తు చేస్తుందని, గుడ్ ఫ్రైడే అనేది ఏసుక్రీస్తు శిలువ వేయబడిన మరణించిన రోజున స్మరించుకుంటూ క్రైస్తవులు ఆచరించే అత్యంత పవిత్రమైన సంతాపదినం అని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ భోగ లింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ యేసును స్మరించుకుంటూ ప్రార్థనలు చేశారు.

# ఆర్టీసీ డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి..

## 5వ రోజుకు చేరుకున్న నిరాహార దీక్షలు



అనకాపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

ఆర్టీసీ డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఎన్.ఎం.యు.ఏ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా స్థానిక ఆర్టిసి డిపో వద్ద నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని రాష్ట్ర జోనల్ నాయకులు నర్సింగరావు, రాష్ట్ర పబ్లిసిటీ సెక్రటరీ శంకర్రావు, రాములు ప్రదీప్ కుమార్ సందర్శించి సంఘీ భావం తెలియజేశారు. వారు మాట్లాడుతూ అనకాపల్లి డిపోలో అన్యాయంగా విధులు నుండి తొలగించి డ్రైవర్ కె.శ్రీనుపై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతను పెంచుతామని డిపో అధ్యక్షులు ఏఎన్ రావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కె.వి నాయుడు, ఎస్ఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ-క్షమ-త్యాగ సందేశంతో అచ్యుతాపురంలో గుడ్ ఫ్రైడే వేడుకలు

అచ్యుతాపురం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



ప్రేమ, క్షమ, త్యాగానికి ప్రతీకగా నిలిచే గుడ్ ఫ్రైడే పర్వదినం అచ్యుతాపురం మండల కేంద్రంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించ బడింది. మానవాళి పాప విమోచన కోసం యేసు క్రీస్తు సిలువపై ప్రాణత్యాగం చేసిన ఈ దినం విశేష ఆధ్యాత్మిక ప్రాధాన్యతను సంతరించు కుంది. అచ్యుతాపురం ఫిలాడెల్ఫియా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, ఉదయం నుంచే విశ్వాసులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రార్థనల్లో పాల్గొన్నారు. బైబిల్ వచనాలను పఠిస్తూ, భక్తిగీతాలు ఆలపిస్తూ యేసుక్రీస్తు అనుభవించిన శ్రమలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పవిత్ర గ్రంథంలోని సూక్తులను స్మరించుకుంటూ "తండ్రి, వీరిని క్షమించుము; వీరు చేసేది తెలియదు" అనే వాక్యం గుడ్ ఫ్రైడే సందేశాన్ని ప్రతిధ్వనింపజేసింది. అలాగే "దేవుడు లోకాన్ని ఇంతగా ప్రేమించెను గనుక తన ఏకైక కుమారుని ఇచ్చెను" (యోహాను 3:16) అనే వాక్యం ఆయన త్యాగాన్ని తెలియజేసింది. పాస్టర్ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ, "మన పాపాలు, శాపాలు, రోగాలన్నిటిని తనపై వేసుకొని సిలువపై ప్రాణత్యాగం చేసినందునే ఈ రోజు 'శుభ శుక్రవారం'గా నిలిచింది" అని వివరించారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, క్షమ, త్యాగం అనే విలువలను జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. పాస్టర్ సుజాతమ్మ మాట్లాడుతూ, "గుడ్ ఫ్రైడే ఒక మతానికే పరిమితం కాకుండా సమాజానికి శాంతి, సౌభ్రాతృత్వం, మానవత్వం అనే విలువలను అందించే పవిత్ర దినం" అని తెలిపారు. ద్వేషం, హింసలను దూరం చేసి పరస్పర గౌరవంతో జీవించాలనే సందేశాన్ని అందించారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో మంచితనాన్ని పెంపొందించే ఆధ్యాత్మిక సందేశంగా నిలిచి, ప్రేమతో నిండిన సమాజ నిర్మాణానికి దారితీస్తుందని విశ్వాసులు అభిప్రాయపడ్డారు.

# అర్హులైన పేదలందరికి త్వరలోనే పింఛన్లు



అనకాపల్లి ఏప్రిల్, ప్రభాతవార్త

అర్హులైన పేదలందరికీ త్వరలోనే పింఛన్లు రేషన్ కార్డులు మంజూరు చేస్తామని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు, అనకాపల్లి నియోజవర్గం టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జుల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై గ్రీవెన్స్ సెల్ అనకాపల్లి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజలు కార్యకర్తల నుండి వివిధ సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను 100 శాతం అమలుపారుస్తాం అని అన్నారు. రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్, మండల టీడీపీ అధ్యక్షులు కర్రి వెంకట సన్యాసి నాయుడు (బాబీ), 80వ వార్డు టీడీపీ ఇంచార్జి జోగి నాయుడు,క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు, పెద్ద ఎత్తున ప్రజలు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఆంధ్ర కల్వరి బాప్టిస్ట్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు

కసింకోట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కసింకోట్ల గల ఆంధ్ర కలవరి బాప్టిస్ట్ చర్చిలో శు క్రవారం ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు పాస్టర్ సన్నీ జేమ్స్ ఆధ్వర్యంలో జరిపారు. ఈ సందర్భంగా చర్చిలో క్రైస్తవ సోదరులు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. క్రీస్తు విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# అనారోగ్యానికి గురైన పేదలకు సీఎం సహాయ నిధి ఒక వరం

అనకాపల్లి,ఏప్రిల్ 3, ప్రభాతవార్త



అనారోగ్యానికి గురైన పేదలకు సీఎం సహాయనిధి ఒక వరం లాంటిదని అనకాపల్లి జనసేన పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి భీమర శెట్టి రామ్‌కి అన్నారు. స్థానిక రింగ్ రోడ్డు వద్ద ఉన్న జనసేన పార్టీ కార్యాలయం లో శుక్రవారం అనకాపల్లి నియో జకవర్గంలో ఉన్న ఐదు గురు లబ్ధి దారులకు. 7,78,729 రూపాయలు సీఎం సహాయ నిధి నుండి మంజూ రైన చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు ఈ చెక్కులను లబ్ధిదారులకు అందజేసినట్లుగా తెలిపారు. ఎంతో మంది ఆపరేషన్లు చేయించుకోలేని నిరుపేదలకు, ఖరీదైన వైద్యం పొందలేని రోగులకు కొండంత అండగా, అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదలను ఆదుకోవడం కోసమే సీఎం సహాయ నిధి అని అన్నారు. ఈ 20 నెలలకాలంలో అనకాపల్లి నియోజకవర్గంలో వందల మందికి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ సహాయం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మండల కూటమి నాయకులు, పాల్గొన్నారు.




# అచ్యుతాపురం "ఎస్ఇజడ్"లో కాపర్ కేబుల్ దొంగతనం.. నిందితుడు అరెస్ట్

అచ్యుతాపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కాపర్ కేబుల్ దొంగతనం కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. 2026 జనవరి, మార్చి నెలల్లో అచ్యుతాపురం (ఎస్ఇజడ్) పరిధిలో ఉన్న మెగా ఇంజ నీరింగ్ కంపెనీలో సుమారు రూ.1.50 లక్షల విలువ చేసే కాపర్ కేబుల్‌ను దొంగిలించిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిందితుడు గడ్డిపాటి తిలక్ కుమార్ (36), గాజువాక టౌన్ కనితి రోడ్డుకు చెందినవాడిగా గుర్తించారు. ఈ క్రమంలో ఎస్ఐ సుధాకర్ రావు ఆధ్వర్యంలో పోలీసులు నిందితుడిని 2026 ఏప్రిల్ 3న అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం, నిందితుడు దొంగతనాల ద్వారా సంపాదించిన డబ్బుతో ఒక సఫారీ కారును కొనుగోలు చేసి, అప్పుడప్పుడు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. అచ్యుతాపురం( ఎస్ఇజెడ్) పరిధిలోని కంపెనీలలో కాపర్ కేబుల్స్, ఇనుప సామాగ్రి దొంగతనాలకు తరచూ పాల్పడుతున్న వ్యక్తిగా అతనిని గుర్తించారు. అలాగే, నిందితుడిపై గాజువాక పోలీస్ స్టేషన్‌లో అనుమానితుల జాబితాలో కేసులు నమోదు ఉండగా, శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి మరియు విశాఖపట్నం జిల్లాల పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో సుమారు 8 దొంగతనాల కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు.

# రిటైర్డ్ ఉద్యోగులు బకాయిల చెల్లింపులకు చంద్రబాబు ప్రభుత్వ చర్యలు అమోఘం



## ఎపిఎన్ జివో అషోషియేషన్ కితాబు

అమరావతి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యో గులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ బకాయిల చెల్లింపులకు చర్యలు తీసుకోవ డం అమోఘమని అనకాపల్లి జిల్లా ఎపిఎన్ జివో అషోషియేషన్ అధ్యక్షులు పీలా సూర్య నారాయణ (రవి) జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శేషు కుమార్ సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో కొని యాడారు. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న జిపిఎఫ్, గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌కాష్‌మెంట్ వంటి బకాయిల చెల్లింపులపై ప్రభుత్వం తీసుకున్న సానుకూల నిర్ణయం ఉద్యోగుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నారా చంద్రబాబు నాయుడి దూరదృష్టి నాయకత్వం, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సమన్వయంతో ఈ నిర్ణయం సాధ్యమైం దని వారు కొనియాడారు. ఉద్యోగుల సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి ఉండటం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు. ఈ భారీ మొత్తాల విడుదలతో వేలాది మంది ఉద్యో గులు, పింఛన్‌దారులకు ఆర్థిక భరోసా కలుగుతుందని తెలిపారు. ముఖ్యంగా పదవీ విరమణ అనంతరం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఇది పెద్ద ఊరటనిచ్చే చర్యగా అభివర్ణించారు. అదేవిధంగా, రాష్ట్ర స్థాయిలో అసోసియేషన్ అధ్యక్షులు చైర్మన్ విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి జి వి రమణ చేసిన కృషి కూడా ప్రశంసనీయం అని అనకాపల్లి జిల్లా నాయకులు తెలిపారు. వారి నిరంతర ప్రయత్నాలు, ప్రభుత్వంతో జరి గిన చర్చల ఫలితంగానే ఈ నిర్ణయం వెలువడిందని పేర్కొన్నారు. ఇకపై కూడా ఉద్యోగుల పెండింగ్ సమ స్యల పరిష్కారం, జీతభత్యాలు, పదోన్నతులు, సంక్షేమ అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరుతూ, ఉద్యోగుల హక్కుల సాధనలో అషోషియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం పట్ల అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. శుక్రవారం స్థానిక ఎన్జీఓ హోమ్‌లో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అఖిల భారత సమావేశాలకు ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు మీ రాజధాని ఎక్కడ అని తోటి మిత్రులు అడిగినప్పుడు ఏది చెప్పాలో తెలియక బాధపడిన క్షణాలు తాము అనుభవించామన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతి రాజధాని చేసినందుకు హర్షం వ్యక్తపరిచిన

# విశాఖ పార్లమెంటరీ టిఎన్‌టియుసి నాయకులు

అగనంపూడి ప్రభాతవార్త




అగనంపూడి సిడబ్ల్యుసి వద్ద నిర్వహించిన విశాఖ పార్లమెంటరీ టిఎన్‌టియుసి సమావేశం లో విశాఖ పార్లమెంటరీ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి కొర్రాయి నాగార్జున మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందడం రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం శాఖ మంత్రి అమిత్ షా బిల్లుకు మద్దతు తెలిపిన దేశంలోని వివిధ పార్టీల అధినేతలు, ఎన్డీఏ కూటమి సభ్యులు, అలాగే ఈ బిల్లును చట్టబద్ధత సాధించేలా కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తదితరులకు విశాఖ పార్లమెంట్ టి.ఎన్.టి.యు.సి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించడం రాష్ట్ర అభివృద్ధికి ఎంతో ప్రాముఖ్యత కలిగిన అంశమని, ఇతర రాష్ట్రాలకు స్పష్టమైన రాజధానులు ఉండగా ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని అంశంపై స్పష్టత లేకపోవడం వల్ల అభివృద్ధి మందగించిందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంపెనీలు, విద్యాసంస్థలు, పెట్టుబడిదారులు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వెనుకంజ వేసిన పరిస్థితి గతంలో నెలకొందని అన్నారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడిందని, అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని తీసుకెళ్లేందుకు కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. పెట్టుబడిదారులకు భరోసా కల్పించేందుకు అమరావతికి చట్టబద్ధత బిల్లును తీసుకురావడం జరిగిందని, దీంతో ప్రజల్లో ఉన్న అనుమానాలు తొలగిపోయి ఇకపై రాజధాని మార్పుపై ఎలాంటి సందేహాల కు తావు ఉండదని అన్నారు. రాష్ట్రంలో ఇండస్ట్రీలు, విద్యాసంస్థలు, పర్యాటక ప్రాజెక్టులు, వ్యవసాయ రంగ అభివృద్ధి ప్రాజెక్టులు పెరగడం ద్వారా ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని తెలిపారు. ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూసే విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, దీని వలన కార్మిక వర్గానికి కూడా ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని చెప్పారు. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా స్వగ్రామాల్లోనే ఉపాధి పొందే అవకాశం లభించడం వల్ల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తోందని పేర్కొన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల తరపున కూటమి ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్న ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన టిఎన్‌టియుసి కార్యదర్శి శీరంశెట్టి బాబ్జి, నియోజకవర్గ టి.ఎన్.టి.యు.సి ఉపాధ్యక్షులు లంకా జగన్నాథం, బలిరెడ్డి సత్యనారాయణ,మేడిశెట్టి ఉమామహేశ్వరరావు, దాసరి అప్పలకొండ, మోటూరి రాము, సీరంశెట్టి పరమేష్ మరియు వివిధ పరిశ్రమల సంఘటన అసంఘటిత కార్మిక వర్గ టిన్‌ఎన్టియుసి నాయకులు పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంచడం జరిగినది.

# ఏ ఎల్ పురం పాలకవర్గానికి వీడ్కోలు సత్కారం

గొలుగొండ, ఏప్రిల్ 3,ప్రభాతవార్త




పంచాయతీ పాలకవర్గం పదవీ కాలం కావడంతో ముగియడంతో ఏఎల్ పురం మేజర్ పంచా యతీలో పాలకవర్గానికి ఘన సత్కారం నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సత్కార సభకు సర్పంచ్ లోతుల సుజాత తో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. పంచాయితీ కార్యదర్శి కే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది,గ్రామ ప్రజలు సమక్షంలో సర్పంచ్ లోచుల సుజాత పాలకవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా 2021లో ప్రజ లచే ఎన్నుకోబడిన కార్యవర్గం ఐదేళ్లపాటు ప్రజలకు చేరువుగా పాలన అందించి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఎల్లిపాటు ప్రజాసేవకు అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు పెద్దలకు పార్టీ ముఖ్య నాయకులకు గ్రామ పెద్ద చిటికెల భాస్కర్ నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ ఐదేళ్ల కాలంలో ప్రజా సమస్యలపై అధికారులు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్ప పరిష్కారానికి కృషి చేసిన అధికారులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసి పంచాయతీ పారిశుధ్య కార్మికులకు పనితీరును మెచ్చుకున్నారు. కార్యదర్శి శ్రీనివాస్, మాట్లాడుతూ గ్రామం పంచాయతీ కార్యాలయ పరంగా ఎటువంటి సమస్యనైనా సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్తే వెంటనే స్పందించి తప్పక పరిష్కారానికి కృషి చేసేవారని అన్నారు. అలాగే గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైఎస్ఆర్‌సిపి పార్టీ అధ్యక్షులు చిటికెల వివేకానంద నాయుడు, కాళ్ల లక్ష్మణ్, సర్పంచ్ భారీ చిత్రపటాన్ని గిఫ్ట్ ఇచ్చి సత్కరించారు. అలాగే ఈ కార్యక్రములో కర్రి ప్రకాష్ రావు, కాళ్ళ సత్తిబాబు మొదలగు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో పంచాయితీల్లో ప్రారంభం అయిన స్పెషల్ ఆఫీసర్ల పాలన

### తాజా మాజీలైన సర్పంచులు -తుది ఓటర్ల జాబితా అనంతరం పంచాయితీలకు ఎన్నికలు



పాడేరు,ఏప్రిల్3, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీల్లో సర్పంచుల పాలన ఐదేళ్లు ముగియంతో ఈనెల మూడవ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్లు పాలన ప్రారంభం అయింది. గ్రామ సర్పంచులు అంతా తాజా మాజీ సర్పంచులుగా శుక్రవారంతో మారారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహించే వరకు ఆయా గ్రామ పంచాయతీల్లో పాలనంత స్పెషల్ ఆఫీసర్ల చేతుల్లోకి వెళ్ళిపోయింది. శుక్రవారం నుంచి స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో పంచాయతీల పాలన.. పనులు జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం ఈనెల రెండవ తేదీ వరకు ఉన్న ప్రభుత్వం వారం రోజులు ముందుగానే సర్పంచుల చెక్ పవర్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ప్రభుత్వ తీరు పై ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు అసంతృప్తి వ్యక్తం చేశారు.వైసీపీ ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయకుండా ఆ నిధులు పక్కదారి పట్టించడంతో వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలు అభివృద్ధికి నోచుకోలేక పంచాయతీ వ్యవస్థ గ్రామాల్లో నిర్వీర్యం ఐపోయింది. గ్రామ పంచాయితీల నిధులు కోసం కేంద్ర ప్రభుత్వం దృష్టికి రాష్ట్రంలో ఉన్న సర్పంచులు పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్,సర్పంచుల సంఘం డిల్లీ స్థాయిలో పోరాటం చేశారు. అయినా వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీలకు నిధులు విడుదల కాలేదు. అల్లూరి శీతారామరాజు జిల్లా పరిధిలో ఉన్న 11 మండలాల్లో 244 గ్రామ పంచాయితీలు ఉండగా ఇందులో 2443 కార్డులు ఉన్నాయి.జిల్లాలో 2లక్షల30 వేల147 మంది మహిళా ఓటర్లు ఉండగా 2లక్షల19 వేల896 మంది పురుష ఓటర్లు ఉన్నారు. సర్పంచుల పదవీ కాలం ముగియడంతో అరకు అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో ఉన్న అనంతగిరి,అరకు, డుంబ్రిగూడ, హుకుంపేట,పెదబయలు,ముంచంగిపుట్టు మండలాల్లో ఉన్న ఆయా పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. పాడేరు అసెంబ్లీ నియోజక వర్గంలో ఉన్న పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లు నియామక ఉత్తర్వులు కూడా వచ్చాయి.దీంతో పంచాయితీల్లో స్పెషల్ ఆఫీసర్లు పాలన అల్లూరి జిల్లాలో ప్రారంభం అయింది. పంచాయితీల్లో తుది ఓటర్లు జాబితా ప్రకటించిన అనంతరం ఎన్నిక సంఘం ముందుగా పంచాయితీ ఎన్నికలు జూన్ మొదటి వారంలో నిర్వహించే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది.కూటమి ప్రభుత్వం ముందుగా జెడ్పిటీసీ,ఎంపిటిక్ ఎన్నికలకు వెళుతుందా లేదా పార్టీల గుర్తులు లేని పంచాయితీ ఎన్నికలు వెళుతుందా? వేచిచూడాలి ఉంది.

## అమ్మవారి ఆలయంలో భక్తులకు అన్నసమారాధన



పాడేరు,ఏప్రిల్3, ప్రభాతవార్త

గిరిజన ఆరాధ్యదైవం కోరికలు తీర్చే కొంగు బంగారం పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మ వారి ఆలయ కమిటీ చైర్మన్, పాడేరు శాసన సభ్యులు విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు శుక్రవారం జి.మాడుగుల గ్రామస్తులు లకె విహన్ రామ్ జన్మ దినం సందర్భంగా లకె రమేష్ బాబు, మాయావతి దంపతుల, ఆలయ కమిటీ ఆర్థిక సహాయంతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్లూరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సాహిత ఆధ్వర్యంలో అన్నసమారాధన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు రామకృష్ణ, బోనంగి వెంకటరమణ, కిల్లు చంద్రమోహన్ కుమార్, గూడెపు సూర్య ప్రకాష్, కురస లక్ష్మయ్య, లకె రత్నబయి,పలాసి రమణమ్మ, మోద స్వరూప, పిట్ట నవీన్, దిలీప్ కుమార్, ఏ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రూ.7,300 కోట్ల బకాయిల విడుదల ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### ప్రభుత్వ నిర్ణయంపై అల్లూరి జిల్లా ఎన్జీఓ సంఘం హర్షం




పాడేరు,ఏప్రిల్3,ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రికి, కూటమి ప్రభుత్వానికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తూ... ప్రతి ఆంధ్రుడు గర్వపడే క్షణాలుగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించి రూ.7,300 కోట్ల బకాయిల విడుదల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎల్.రవీంద్రబాబు పాత్రుడు పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యా యులు, పెన్షనర్లకు సంబంధించిన 12వ పీఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించి, ఇప్పటికే ఆమోద యోగ్యమైన ఫిట్మెంట్‌ను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం పాడేరు పట్టణంలోని స్థానిక ఎన్జీవో హోమ్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో అల్లూరి జిల్లా ఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్.ఆర్.బి. పాత్రుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజ ధానిగా అమరావతిని కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం ప్రతి ఆంధ్రుడు గర్వపడే చారిత్రక ఘట్టమన్నారు. అలాగే గత ప్రభుత్వ కాలంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న బకాయిల్లో రూ.7,300 కోట్లు విడుదల చేయడం అత్యంత శుభపరిణామమని ఆయన హర్షం వ్యక్తం చేసారు.త్వరలోనే మంచి ఫిట్మెంట్‌తో పీఆర్సీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, రెగ్యులర్ ఉద్యోగులకు సరెండర్ లీవుల బకా యిలు చెల్లించాలని, మిగిలిన కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేయాలన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాను విశాఖపట్నం జోన్-1లోనే కొనసాగించాలని, ఉద్యోగుల బదిలీల సమ యంలో గిరిజన ప్రాంతాల్లోని ఖాళీలను ప్రాధాన్యత క్రమంలో భర్తీ చేయాలని, వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు 100 శాతం గ్రాస్ శాలరీ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. గుల్లేలి సింహాద్రి (అసోసియేట్ అధ్యక్షులు), జి.సుబ్రమణ్యం (జిల్లా కోశాధికారి), కుందూరు సురేష్ కుమార్ (జిల్లా ఉపాధ్యక్షులు), పాడేరు టౌన్ అధ్యక్షులు కంబిడి సుబ్రమణ్యం, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## పొట్టిదొరపాలెంలో వైభవంగా కోదండ సీతారామలయం వార్షిక బ్రహ్మోత్సవం..



బుచ్చయ్యపేట ఏప్రిల్ 3 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం పొట్టిదొరపాలెం కొత్తూరు గ్రామంలో ఉన్న శ్రీ కోదండ సీతారామలయం మూడవ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు భారీగా తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసాదం స్వీకరించారు. అనంతరం సీతారాముల వారి సారి ఊరేగింపు కార్యక్రమం గ్రామంలో భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఈ మహోత్సవాన్ని గ్రామ పెద్దలు, యువత, మహిళలు అందరి సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి స్థలం అందించిన స్థలదాత కొల్లిమల్ల అప్పారావుకు గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## డీఎస్సీ ద్వారా ఏజెన్సీలో నియమించిన గిరిజనేతర ఉపాధ్యాయులకు తక్షణమే తొలగించాలి

### లేదంటే ఏజెన్సీలో పాఠశాలలు నిరవధికంగా మూసివేయిస్తాం - సత్యాగ్రహ ర్యాలీ బహిరంగ సభలో జి ఏ సి అల్లూరి జిల్లా చైర్మన్ రామారావు దొర హెచ్చరిక



పాడేరు,ఏప్రిల్3,ప్రభాతవార్త

సుప్రీం కోర్టు కొట్టివేసిన జి.ఓ నెంబర్3కు ప్రత్యామ్నాయం గా జిఓ తీసుకు వచ్చి స్థానిక గిరిజన నిరుద్యోగులకు వందశాతం ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీ మేరకు శాంతి యుతంగా ఏజెన్సీలో ఉద్యమం కొనసాగిస్తున్నామని సిఎం ఇచ్చిన హామీ అమలు చేయకపోతే ఏజెన్సీలో ఉన్న పాఠశాలలను నిర్వదికంగా మూసి వేయిస్తామని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ అల్లూరి సీతారామరాజు జిల్లా జేఏసి చైర్మన్ రామారావు దొర హెచ్చరించారు.రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు అల్లూరి జిల్లా జేఏసి చైర్మన్ రామారావు దొర సారథ్యంలో గత ఏడాది నవంబర్ 9వ తేదీన ఐదు నెలలు పాటు ఏజెన్సీలో ఆదివాసీ శాంతి యుత సత్యాగ్రహ ర్యాలీ నిర్వహిస్తూ 46 వ రోజు పాడేరులో సత్యాగ్రహ యాత్ర ముగిసిన సందర్భంగా శుక్రవారం ఆదివాసీ జేఏసి ఆధ్వర్యంలో స్థానిక తలారిసింగి నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సత్యాగ్రహ ర్యాలీ అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆదివాసీ జేఏసి అల్లూరి జిల్లా చైర్మన్ రామారావు దొర మాట్లాడుతూ జిఓ నెంబర్ 3 సుప్రీం కోర్టు కొట్టేసిన తర్వాత ప్రభుత్వం డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయగా సుమారు 5 వేల ఉపాధ్యాయ పోస్టులను ఆదివాసీ నిరుద్యోగులు కోల్పోయారన్నారు. డీఎస్సీ ద్వారా ఏజెన్సీ పాఠశాలల్లో నియమించబడిన ఐదు వేల గిరిజనేతర ఉపాధ్యాయులను వెంటనే తొలగించి వారి స్థానంలో స్థానిక ఆదివాసీ యువతను జూన్ నెలలో పాఠశాలలు రీఓపెన్‌లో నియమించాలని లేని యెడల ఏజెన్సీలో నిరవధికంగా పాఠశాలలను మూసివేయిస్తామని జేఏసి చైర్మన్ రామారావు దొర ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసారు.ఏజెన్సీ చట్టాలు ఉల్లంఘన జరుగుతుందన్నారు. 5వ సెడ్యూల్‌లో ఆదివాసీల కోసం ప్రత్యేక హక్కులు కల్పించబడి ఉన్నాయని ఆదివాసీ యువతకు శత ఉద్యోగాలు ఇవ్వాలని ఉన్నా అమలు చేయటం లేదన్నారు డీఎస్సీ రాజ్యాంగ విరుద్ధం భర్తీ చేశారన్నారు. రాజ్యాంగ నియమావళి ప్రకారం ప్రభుత్వం నడుచుకోవాలన్నారు. అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో హక్కులు చట్టాలు ఆదివాసీల కోసం ఉన్నా వాటిని అమలు చేసే అధికారులు చిన్న చూపు చూస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. భూబదలాయింపు చట్టం ఉన్న అక్రమ నిర్మాణాలను పూర్తి స్థాయిలో అధికారులు అమలు చేయటం లేదని ఎమ్మెల్యే మత్యలింగం ఆరోపించారు.జిఓ 3 కు ప్రత్యామ్నాయ జి ఓ ప్రభుత్వం తీసుకు వచ్చి స్థానిక ఆదివాసీ యువతకు వంద శాతం ఉద్యోగాలు కల్పించాలని సిఎం ఇచ్చిన హామీ అమలు చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేసారు. అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మాసాడా ఈశ్వరరావు ఆదివాసి జేఏసీ ముఖ్య సలహాదారులు కిల్లు గంగనపాడల్ పలాసి కృష్ణారావు భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మొట్టడం రాజబాబు, ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టపులి శ్రీనివాస్ పడాల్, సోమేలి సింహాచలం, గదబరి సోంబాబు, గురుదొర,లోచలి రామకృష్ణ కొర్ర మల్లేశ్వరరావు, అంజీరావు, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు మణుగూరు బాబుజీ, బూడిదే మాధవ రావు, కిరాసాని కిషోర్, పార్థు, కుమార్, స్వామి, శంకర్ పాల్గొన్నారు.

## గాలివానకు నేలకొరిగిన వృక్షం



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

మండలంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ గాలి వర్షం కురిసింది. శుక్రవారం మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రతంగా ఉన్న ఒక్కసారిగా వాతావరణం మారి మబ్బులు కమ్మి వర్షం ప్రారంభ మైంది. సుమారు రెండు గంటల పాటు ఉరుములు పిడుగులతో కూడిన వర్షం కురిసింది. ఈ వర్షం కారణంగా చాపగెడ్డ జాతీయ రోడ్డుపై చెట్టు పడడంతో రాకపోకల అంతరాయంతో నిలిచాయి. సుమారు అర కిలోమీటర్ మేర వాహనాలు ఆగిపోయాయి. వాహనదారులు ఆర్‌వి నగర్ గ్రామస్తుల సహాయం తీసుకుని జెసిబి సహాయంతో చెట్టును తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా సహాయపడ్డారు.

## ఒక్క గుడ్డులో రెండు పిల్లలు



గూడెం కొత్తవీధి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

మండలంలోని ఓ అరుదైన దృశ్యం చోటుచేసు కుంది. ఒక కోడిగుడ్డులో ఒక్క పిల్ల పుట్టడం సహ జం. అయితే గూడెం కొత్త వీధిలో అందుకు భిన్నం గా ఒకే గుడ్డులో రెండు కోడి పిల్లలు పుట్టుకొచ్చాయి. జీ.కే వీధి పంచాయతీ కొత్తగూడెం గ్రామంలో బుడి ప్రసాద్ అనే గిరిజనుడి నాటు కోడిపెట్ట గుడ్లు పెట్టింది. శుక్రవారం ఆ గుడ్లు పొదిగే సమయంలో ఒక గుడ్డులో రెండు పిల్లలు పుట్టి కొద్ది సేపటికే చనిపోయాయిని ఆ రైతు తెలిపారు. ఇలాంటి అరుదైన సంఘటనలు జన్యుపరమైన సమస్య వల్లే ఇలా జరుగుతుందని పశు వైద్యాధికారి రమేష్ తెలిపారు.

## పంచాయితీ అభివృద్ధి సహకారకులకు కృతజ్ఞతలు : సర్పంచ్ కాసులమ్మ



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 3,ప్రభాతవార్త

గూడెం కొత్త వీధి మండలం, వంచుల పంచాయితీ మాజీ సర్పంచ్ వనపల కాసులమ్మ తన పదవీకాలం ముగిసిన సందర్భంగా పంచాయతీ అభివృద్ధికి సహకరించిన వారందరి కీ కృతజ్ఞతలు తెలిపారు. 2026 ఏప్రిల్ 2వ తేదీ వరకు సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించిన ఆమె, శనివారం తన భర్త, నియోజకవర్గ వైసీపీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు వనపల రాజేష్‌తో కలిసి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పదవీకాలంలో ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు ఎంతో చక్కని సహకారం అందించారని తెలిపారు. అలాగే పంచాయతీ అభివృద్ధికి వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేశారని పేర్కొన్నారు. అదేవిధంగా, అధికారుల సహకారం, ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధుల మద్దతు గత ఐదేళ్లుగా పంచాయతీ అభివృద్ధికి ఎంతో దోహదపడిందని అన్నారు. ఈ సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వనపల కాసులమ్మ, రాజేష్ దంపతులు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉచిత డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి..



అరకు రూరల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

అరకులోయ మహిళ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న ఉచిత డ్రైవింగ్ శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వంతల దేవదాసు సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఐటిడిఏ ద్వారా గిరిజన యువతకు అందిస్తున్న ఉచిత డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలను పెంపొందించుకొని స్వయం ఉపాధి సాధించుకోవాలని సూచించారు. గిరిజన ప్రాంతాలు పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో శిక్షణ పొందిన డ్రైవర్లకు మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం శిక్షణార్థులతో ముఖాముఖీ సమావేశం నిర్వహించి, వారికి అందిస్తున్న శిక్షణ, వసతులు, ఇతర సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. శిక్షణ నాణ్యతను మెరుగుపరచాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, శిక్షకులు మరియు శిక్షణార్థులు పాల్గొన్నారు.

## 6న గూడెం కొత్తవీధి, ఆర్.వి నగర్ సంత ఆశీలు వేలంపాట

### గ్రామపంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్

గూడెం కొత్తవీధి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

మండలంలోని గూడెం కొత్త వీధి ఆర్‌వి నగర్ వారపు సంతల ఆసీలు వేలం పాట ఈనెల ఆరవ తారీకు సోమవారం నిర్వహించడం జరుగుతుందని గూడెం కొత్త వీధి గ్రామపంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఆరవ తారీకు ఉదయం 10 నుండి మూడు గంటల వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని మూడు గంటలకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి కలిగిన వారు ఈ వేలంపాటలో పాల్గొనాలని ఆయన కోరారు.

## నేడు వడ్డాది వెంకటేశ్వర స్వామి ఉంజల్ సేవ



బుచ్చయ్యపేట ఏప్రిల్ 3 ప్రభాతవార్త

బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామంలో ప్రసిద్ధి చెందిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో సాయం త్రం ఊయల సేవ నిర్వహిస్తున్నట్టు టిఎన్ఎస్ శర్మ తెలిపారు. ఊయల సేవలో స్వామివారిని ఊపడం ద్వారా భక్తుల కష్టాలు, పాపాలు తొలగి పోతాయని, మానసిక ప్రశాంతత లభిస్తుందని భక్తుల నమ్మకం అని తెలియజేశారు. భక్తులు పాల్గొని స్వామి వారు ఊయల సేవలో పాల్గొనాలని కోరారు.

## జిల్లా స్థానిక ఫిర్యాదుల కమిటీ అధ్యక్షురాలుగా కమిడి కృష్ణకుమారి



అరకులోయ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులను పరిష్కరించడానికి గాను జిల్లా స్థాయిలో స్థానిక ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు అయ్యింది. ఈ కమిటీ అధ్యక్షురాలుగా అరకులోయ కేజీబీవీలో సిఆర్‌టిగా పనిచేస్తున్న కమిడి కృష్ణకుమారి నియామకమయ్యారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీలో చైర్ పర్సన్‌తో పాటు విద్య, శాంతి భద్రతల వంటి వివిధ శాఖలకు చెందిన సభ్యులతో కలిసి ఐదుగురు సభ్యులను నియమించారు. కమిటీ నియామకం మూడు సంవత్సరాల పాటు అమల్లో ఉంటుంది. స్థానిక ఫిర్యాదుల కమిటీ అధ్యక్షురాలు కే కృష్ణకుమారితో పాటు కమిటీ సభ్యులుగా ఒక డిప్యూటీ తాసిల్దార్, ఒక గిరిజన సంక్షేమ సంఘం మాజీ సభ్యుడు, ఒక ప్యానెల్ అడ్వకేట్ మరియు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉన్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షురాలు కృష్ణకుమారి మాట్లాడుతూ స్థానిక ఫిర్యాదుల కమిటీ అధ్యక్షురాలుగా తనను నియ మించడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ నియామకంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు.

## కొట్టుకుపోయిన కుంకుంపూడి రహదారి



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

మారుమూల గ్రామాల్లో చేపడుతున్న రహదారుల నిర్మాణంలో నాణ్యత లోపిస్తోంది. రహదారి నిర్మించి కొన్నాళ్ళకే అవి మరమ్మతులకు గురవుతున్నాయి. చిన్నపాటి వర్షాలకు కొట్టుకుపోతున్నాయి. ఇలా జీకేవిధి మండలం కుంకంపూడి రహదారి నిర్మించే ఐదేళ్లు పూర్తవ్వకుండానే పాడయింది. శుక్రవారం కురిసిన వర్షానికి ఈ తారురోడ్డు కొట్టుకుపోయి మట్టిరోడ్డు లా రూపు మారిపోయింది. గతంలో మరమ్మ తులు గురైనప్పుడు కాంట్రాక్టర్లు బాగుచేసినా చిన్నపాటి వర్షాలకే రోడ్డు కొట్టుకుపోవడంపై గిరిజనులు తీవ్ర అసంతృప్తివ్రతం చేస్తు న్నారు. నాణ్యమైన రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

## నేడు మాజీ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ స్వర్గీయ కిడారి సర్వేశ్వరరావు 54వ జయంతి



పాడేరు,ఏప్రిల్3,ప్రభాతవార్త

ఈ నెల 4వ తేదీ శనివారం స్వర్గీయ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు 54వ జయంతి సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కార్యాలయం, పాడేరు కిడారి ఘాట్ వద్ద ఘన నివాళి అర్పించడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొవాలని టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కాలి బూడిదైన వరి గడ్డిమేటు



ఎస్ రాయవరం ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మండలంలో కోరుప్రోలు గ్రామంలో వరిగడ్డిమేటు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. గొడుగు పరిసయ్య అనే రైతు తమ ఇంటి సమీపంలో పశువుల పాక వద్ద ఇటీవల వరిగడ్డి 30 వేల రూపాయలకు కొనుగోలు చేసి గడ్డిమేటు వేసుకున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పూర్తిగా కాలి బూడిదయ్యింది.పశువులకు మేత కొరకు కొనుగోలు చేశానని రైతు వాపోయారు. ఈ పేద రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.




## కలెక్టర్ దినేష్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన బొర్రా నాగరాజు



పాడేరు,ఏప్రిల్3,ప్రభాతవార్త

బదిలీపై వెళుతున్న అల్లూరి జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు కలిసారు. ఈ సందర్భంగా పులబోకేను అందజేసి జిల్లాలో కలెక్టర్ దినేష్ కుమార్ అందించిన సేవలను, ప్రభుత్వ పథకాలు అమలుపై ప్రశంసించారు.

## సెజ్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించకుండానే పనులు ప్రారంభం

### జెడ్ చింతువ గ్రామాల ప్రజల ఆందోళన



రాంబిల్లి ఏప్రిల్ 3 ప్రభాతవార్త

రాంబిల్లి మండలం జిరాయితీ చింతువ, మన్యపు చింతువా పంచాయితీలో ఉన్న గ్రామాల ప్రజలు ఆందోళన చేపట్టారు.వారు మాట్లాడుతూ ఏపీఐఐసీ వారు మా భూములు తీసుకొని మా గ్రామాల్లో గ్రామ సభలు పెట్టకుండా, ప్రజలు అభిప్రాయాలు తీసుకోకుండా, మాకు రావలసిన నష్టపరిహారం పూర్తిగా ఇవ్వకుండా, మా ఇళ్ళను మాత్రమే వదిలేసి మా భూములు, చెరువులు, ఆదాయ వనరులను మొత్తం తీసుకొని మమ్మలను కాలుష్య కోరల్లో ముంచి మాకు మా ముందు తరాలకు భవిష్యత్తు లేకుండా చేస్తున్న ఈ పరిశ్రమలు మాకు వద్దు అని ఆందోళన చేపట్టారు, అలా కాని పక్షంలో మా భూములతో పాటు మా గ్రామాన్ని కూడా తీసుకొని కాలుష్యం లేని ప్రాంతాలకు తరలించి మాకు పునరావాసం కల్పించి మీరు పరిశ్రమలు నిర్మించుకోవాలని వాపోయారు, మా పక్క గ్రామమైన లాలంకోడూరు పరిస్థితి మాకు రాకుండా చూడాలని కోరారు, మా డిమాండ్లు ఒక్కొక్కటిగా మా గ్రామాలు తరలించాలి, మా జిరాయితీలు, డి పట్టాలు, వ్యవసాయ భూములకు పూర్తిగా నష్టపరిహారం చెల్లించాలి, భూముల్లో ఉన్న ఇళ్లకు అన్ని రకాల చెట్లకు ఆదాయ వనరులన్నిటికీ నష్టపరిహారం చెల్లించాలి, లేనిపక్షంలో ఏపీఐఐసీ వారు మాకు ఇచ్చినటువంటి నష్టపరిహారం తిరిగి ఇచ్చేస్తాం మా జీవనోపాధి అయిన మా భూములు మాకు విడిచి పెట్టాలని కోరారు, అప్పటివరకు మా రెండు రెవెన్యూ గ్రామాల భూముల్లో కంపెనీ నిర్మాణ పనులు నిలుపుదల చేయాలని కోరుతూ స్థానిక రెవెన్యూ అధికారులకు శుక్రవారం దరఖాస్తు అందజేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జి దేవుడు నాయుడు, జిరాయితి చింతువా మన్యపు చింతువా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాయితీపై అందించే యంత్రాలను సద్వినియోగం చేసుకోండి ..



గూడెంకొత్తవీధి,ఏప్రిల్ 3, ప్రభాతవార్త

గిరిజన రైతులకు రాయితీలపై అందించే యంత్రాలను సద్విని యోగం చేసుకోవాలని ఉద్యానవన శాఖ పాడేరు ఏడీ లకే బొంజి బాబు సూచించారు. జీకేవీధి మం డలంలోని గిరిజన కాఫీ రైతులకు శుక్రవారం కాఫీ బేబీ పల్పర్లు, టార్పాలిన్లు, నిచ్చెనలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ గిరిజన కాఫీ రైతులకు ప్రభుత్వం రాయితీపై యంత్రాలను అందిస్తోందని తెలిపారు. ఎంతో ఖరీదైన ఈ యంత్రాలు, పరికరాలను రైతులకు రాయితిపై అందజేస్తున్నామని పేర్కొన్నారు. వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి జెడ్పిటిసి పోతురాజు బాలయ్య. జీకే విధి మండల ఉద్యానవన శాఖ అధికారి అరుణకుమారి, జనసేన అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గొర్ల వీర వెంకట్, బిజెపి జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మత్స్యరాస రామ్ కిరణ్‌కుమార్, సుర్ల వీరేంద్ర కుమార్, గాజుల శ్రీను, హార్టికల్చర్ ఎఫ్‌సి చిన్నారావు, లైజాన్ వర్కర్ పలాస బలరాం పాల్గొన్నారు.

## గిరిజన చట్టాల్ని కాలరాస్తే సహించం



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

గిరిజన చట్టాలను కాలరాయ డమే కాకుండా వాటి రక్షణకు పాటు పడుతున్న వారిపై మాన సిక, భౌతిక దాడులకు దిగడం సరికాదని పెసా కమిటీల మండల ఫోరం అధ్యక్షుడు కొర్ర బలరాం అన్నారు. మండలంలోని రింతాడ లో గిరిజనేతరుడు నిర్మిస్తున్న ఇంటి నిర్మాణంలో తలెత్తిన వివా దంపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రింతాడలో గిరిజనేతరుడు ఇంటి నిర్మాణం చేపట్టడంపై గతంలో రెవెన్యూ అధికారులు ఆ నిర్మాణాన్ని ఆపారని అయితే స్థానిక ఈ తాజా మాజీ సర్పంచ్ భర్త, వైకాపా నాయకుడు అండతో మళ్ళీ ఆ నిర్మాణాన్ని మొదలు పెట్టారని తెలిపారు.ఈ విషయంపై అడిగిన స్థానిక తాజా మాజీ ఉప సర్పంచ్ సోమేష్ కుమార్ పై మానసిక, భౌతిక దాడులకు దిగడం సరికాదని పేర్కొన్నారు. సోమేష్ కుమార్‌కు సంఘీభావం తెలిపారు. గిరిజన చట్టాలను కాపాడాల్సిన నాయకులు గిరిజనేతరులకు వత్తాసు పలుకుతూ ఆ చట్టాలను నిర్వీర్యం చేయడం సరికాదని పేర్కొన్నారు. ఇలా జరిగితే భవిష్యత్తులో స్థానిక గిరిజనులకు సెంటు భూమి కూడా దొరికే అవకాశం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పీసా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో గుడ్ ఫ్రైడే వేడుకలు



ఎస్.రాయవరం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

మండలంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు జరిగాయి. ఏసుప్రభుకు సిలువ వేసిన తీరు కళ్ళు కట్టినట్టు తిమ్మాపురం ఆర్‌సిఎం చర్చి క్రైస్తవ సోదరులు క్రీస్తుశిలువ వేసిన సన్నివేశం అందర్నీ కన్నీరు పెట్టించింది. గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని ఎస్.రాయవరం, తిమ్మాపురం ధర్మవరం, పలు గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. ఏసుక్రీస్తు శిలువ త్యాగాన్ని, ప్రేమ ను స్మరించుకునే పవిత్ర దినమే గుడ్ ఫ్రైడే. పాప విముక్తి కోసం ఆయన చేసిన త్యాగం మానవాళికి నిత్యజీవం మార్గాన్ని చూపిస్తుందని చర్చిలో ఏసును కీర్తిస్తూ ప్రార్థనలను చేశారు. గుడ్ ఫ్రైడే అనేది ఏసుక్రీస్తు శిలువ వేయబడి మరణించిన రోజన, పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## మండలంలో గుడ్ ఫ్రైడే వేడుకలు



ఎస్.రాయవరం ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మండలంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు జరిగాయి. ఏసుప్రభుకు సిలువ వేసిన తీరు కళ్ళు కట్టినట్టు తిమ్మాపురం ఆర్‌సిఎం చర్చి క్రైస్తవ సోదరులు క్రీస్తుశిలువ వేసిన సన్నివేశం అందర్నీ కన్నీరు పెట్టించింది. గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని ఎస్ రాయవరం,తిమ్మాపురం ధర్మవరం,పలు గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. ఏసుక్రీస్తు శిలువ త్యాగాన్ని, ప్రేమను స్మరించుకునే పవిత్ర దినమే గుడ్ ఫ్రైడే. పాప విముక్తి కోసం ఆయన చేసిన త్యాగం మానవాళికి నిత్యజీవం మార్గాన్ని చూపిస్తుందని చర్చిలో ఏసును కీర్తిస్తూ ప్రార్థనలను చేశారు.గుడ్ ఫ్రైడే అనేది ఏసుక్రీస్తు శిలువ వేయబడి మరణించిన రోజన,పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## ఎన్టీఆర్ వైద్యాలయంలో మూడు రోజుల బాబు మృతి

### వైద్యుల నిర్లక్ష్యం అంటూ ఆరోపిస్తూ ఆందోళన



అనకాపల్లి రూరల్ ఏప్రిల్ 3, ప్రభాతవార్త

స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయంలో మూడు రోజుల క్రితం జన్మించిన బాబు శుక్రవారం సాయంత్రం వైద్యాలయంలో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటనపై మృతి చెందిన బాబు కుటుంబ సభ్యులు వైద్యుల నిర్లక్ష్యం అంటూ ఆరోపిస్తూ వైద్యాలయంలో ఆందోళన చేపట్టారు. కసింకోట గవర వీధి కి చెందిన వేగి శ్రీనివాసరావు భార్య తులసి ఈనెల 1వ తేదీ బుధవారం రాత్రి ఆసుపత్రిలో 9 గంటల సమయంలో ఆపరేషన్ ద్వారా బాబు పుట్టాడు. ఆరోగ్యంగా జన్మించిన బాబు శుక్రవారం వైద్యాలయంలో చిన్న పిల్లల వైద్యులు పరీక్ష జరిపి ఆరోగ్యంగా ఉన్నట్లుగా నిర్ధారించారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో పుట్టిన బాబు కదలికలో తేడా కనిపించి బాబు తండ్రి శ్రీనివాస్ పిల్లల వైద్యుని సంప్రదించేందుకు చూడగా వైద్యులు అందుబాటులో లేరు. అక్కడ ఉన్న నర్సులకు ఈ విషయాన్ని తెలియజేయగా బాబును వెంటిలేటర్ బాక్సులో ఉంచారు. అయితే ఆ బాక్స్‌కు కరెంటు లేక బాబుకు శ్వాస ఆడక మృతి చెందినట్లు బాబు కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. అయితే వైద్యులు మాత్రం బాబుకు పాలు పెట్టి భుజంపై వేసుకోవడం వల్ల పాలు ముక్కులోకి పోయి శ్వాస ఆడక మృతి చెందినట్లు వైద్యులు ఆరోపిస్తున్నారు. ఈ విధంగా వైద్యాలయంలో వైద్యుల నిర్లక్ష్యం వల్లే బాబు మృతి చెందాడని ఆరోపిస్తూ ఆందోళన కొనసాగుతుంది.

# కమనీయం - ఆదిదంపతుల నదీవిహారం

## - శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్లకు ద్వాదశ ప్రదక్షణలు - దుర్గమ్మవారి ఆలయంలో భక్తుల రద్దీతో కోలాహలం


నదీ విహారంలో భక్తులను అనుగ్రహిస్తున్న శ్రీ స్వామి అమ్మవార్లు

ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: ఆది దంపతుల నదీవిహారం కమనీయంగా కొనసాగింది. చైత్ర మాస కళ్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్లను ప్రత్యేక పల్లకీపై వేంచేపు చేసి వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాలు, డప్పువాయిద్యాలు, భక్త బృందాల కూచిపూడి నృత్యకేళి, కోలాటాలు, భజన సంకీర్తనలు, సాము గిరికీలు, ఢక్క, ఢమరుక, శంఖనాదాలతో వేడుకగా పవిత్ర కృష్ణా నదీతీరానికి తీసుకొచ్చి అక్కడ సిద్ధంగా వుంచిన ప్రత్యేక నావలపై వేంచేపు చేశారు. ఈ సందర్భంగా శ్రీస్వామి అమ్మవార్లకు ఆలయ స్థానాచార్య వి శివప్రసాద్ శర్మ, ముఖ్య అర్యకులు ఆర్.శ్రీనివాస శర్మలు పూజాదికాలు నిర్వహిస్తూ వేదమంత్ర పఠనాలు గావిస్తుండగా ఆదిదంపతుల నదీవిహారం ముమ్మార్లు జరిపించారు. అనంతరం రాత్రి 7.30 గంటలకు పవళింపు సేవ, ద్వాదశప్రదక్షణలు, పుష్పయాగ శయనోత్సవం నిర్వహించారు.

**వేడుకగా ద్వాదశ ప్రదక్షణలు:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లకు ద్వాదశ ప్రదక్షణలు వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచావాయిద్యాలు, వేదపఠనము, రుద్ర సూక్తము, స్తోత్ర పఠనము, భేరినాదాలు, కాహాలకము (కొమ్ము బూర), కాంస్యనాదము, వీణానాదము, మురళీ నాదము, గానము, నృత్యము, మౌనము వంటి ద్వాదశ క్రియలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి అమ్మవార్లకు ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. తదుపరి అద్దాల మండపంలో శ్రీస్వామి అమ్మవార్లను వేంచేపు చేసి, పవళింపు సేవ జరిపారు. కార్యక్రమంలో చైర్మన్ బొర్రా రాదాకృష్ణ, ఇఓ వికె శీనా నాయక్, పాలకమండలి సభ్యులు, వేదపండితులు, అర్చక స్వాములు, ఆలయాధి కారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**భక్తుల సౌకర్యాల కోసం ఇఓ ప్రత్యేక చర్యలు:** దుర్గమ్మవారి ఆలయంలో భక్తులకు సౌకర్యాలు పెంచే దిశగా ఇఓ వికె శీనా నాయక్ పలు చర్యలు చేపట్టారు. రథం సెంటర్ వద్ద ప్రత్యేక ప్రసాదాల విక్రయాలు, ఘాట్‌రోడ్డుపై శ్రీఅమ్మవారికి భక్తులు సమర్పించిన చీరల విక్రయాల కౌంటర్ ఏర్పాటు చేయించారు. వృద్దులు, వికలాంగులు దుర్గమ్మవారిని దర్శించుకోటానికి ప్రత్యేక టైం ఏర్పాటు చేశారు. శుక్రవారం ఆయన ప్రసాదాల కౌంటర్లో ప్రసాదాల బరువు, నాణ్యతను పరిశీలించారు. ఘాట్‌రోడ్డు నుండి గాలిగోపురం వరకు క్యూలైన్లు పరిశీలించి క్రమబద్ధీకరించారు. అనంతరం సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గమనించి వారికి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా భక్తులో మర్యాదతో మెలగాలని ఆదేశించారు. శుక్రవారం భక్తుల రద్దీ అధికంగా వుండడంతో అంతరాలయ దర్శన టికెట్లు అమ్మకాలు నిలిపేసి త్వరితంగా దర్శనమయ్యే చర్యలు తీసుకున్నారు. క్యూలైన్లలో భక్తులకు బిస్కట్లు, మంచినీటి పంపిణీ చేయించారు. క్యూలైన్లలో భక్తులకు బిస్కట్లు, మజ్జిగ పంపిణీ త్వరలో చేపడతామని ఈ సందర్భంగా ఇఓ తెలిపారు.

**విరాళాలు:** నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన గొట్టిపాటి పూర్ణచంద్రరావు, ప్రమీలరాణి రు.1,01,116ల విరాళం అందించారు. దాలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాటు చేసిన అనంతరం దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.


శ్రీ స్వామి అమ్మవార్లకు ద్వాదశ ప్రదక్షణలు నిర్వహిస్తున్న దృశ్యం

# బంగ్లాదేశ్‌లో ఇంధన సంక్షోభం

## దేశం మొత్తం పాక్షిక లాక్‌డౌన్



**ఢాకా, ఏప్రిల్ 3:** ప్రస్తుతం పశ్చిమాసియాలో చెలరేగుతున్న ఇరాన్ యుద్ధ జ్వాలలు కేవలం ఆ ప్రాంతానికే పరిమితం కాకుండా, ప్రపంచ ఇంధన మార్కెట్‌ను కుదిపేస్తున్నాయి. ముఖ్యంగా దిగుమ తులపై ఆధారపడే బంగ్లాదేశ్ వంటి దేశాలు తీవ్రమైన ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొం టున్నా యి. డాలర్ల నిల్వలు తగ్గడం, చమురు ధరలు పెరగడం వల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థ ప్రమాదంలో పడింది. ఈ విపత్కర పరిస్థితుల నుంచి గట్టెక్క డానికి తారిఖ్ రెహ్మాన్ నేతృత్వంలోని ప్రభుత్వం అత్యవసర పొదుపు మంత్రాన్ని పఠిస్తోంది. బంగ్లాదేశ్ తన ఇంధన అవసరాల కోసం దాదాపు 95 శాతం ఇతర దేశాలపైనే ఆధారపడుతోంది. ఈ కష్టకాలంలో పొరుగు దేశం భారత్ వెన్నుదన్నుగా నిలిచింది. ఇప్పటికే బంగ్లాదేశ్ విజ్ఞప్తి మేరకు సుమారు 5 వేల టన్నుల డీజిల్‌ను భారత్ అదనంగా సరఫరా చేసింది. కేవలం బంగ్లాదేశే కాకుండా, శ్రీలంక, మాల్దీవులు కూడా ఇంధన సాయం కోసం భారత్ వైపు చూస్తుండటం గమనార్హం. ఇది దక్షిణాసియాలో భారత్ ప్రాముఖ్యతను తెలియజేస్తోంది. విద్యుత్ ఆదా చేయడమే లక్ష్యంగా ప్రభు త్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆఫీసులు ఇకపై ఉదయం 9 గంటలకు ప్రారం భమై, సాయంత్రం 4 గంటలకే ముగియాలి. అంటే ఒక గంట ముందే పని ముగించుకుని ఇంటికి వెళ్లడం ద్వారా ఏసీలు, లైట్ల వినియోగం తగ్గుతుందని అంచనా. బ్యాంకులు కూడా మధ్యాహ్నం 3 గంటలకే కస్టమర్ సేవలను ఆపివేసి, 4 గంటలకల్లా మూతబడనున్నాయి. ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగా ప్రభుత్వం తన బడ్జెట్‌లో కోతలు విధించింది. ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించిన విద్యుత్, ఇంధన బడ్జెట్‌లో 30 శాతం తగ్గించాలని ఆదేశించింది. విలాసవంతమైన ఖర్చులకు చెక్ పెడుతూ కొత్తగా కార్లు, విమానాలు లేదా నౌకల కొనుగోలును పూర్తిగా నిషేధించింది.

# రోహిత్, రితేష్, నమిత్ మూడోరోజు విచారణ

## నేడు చంచల్‌గూడ జైలుకు తరలింపు

## మొయినాబాద్ ఫాం హౌస్ డ్రగ్స్ పార్టీ కేసు

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన మొయినాబాద్ ఫాం హౌస్ డ్రగ్స్ పార్టీ కేసులో తాండూరు మాజీ ఎంఎ ల్‌ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, ఢిల్లీకి చెందిన రియల్టర్ నమిత్ శర్మల రెండవ దఫా పోలీసు కస్టడీ విచారణ శుక్రవారం మూడో రోజుకు చేరింది. రాజేంద్రనగర్ కోర్టు అనుమతితో చేవెళ్ల పోలీసులు ఈ ముగ్గురిని బుధవారం కస్టడీలోకి తీసుకోవడం తెలిసిందే. అంతకు ముందు వీరిని గత నెల 24వ తేదీన మూడు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించవం విదితమే. వీరిపై మాదకద్రవ్యాలు వాడినం దుకు, పోలీసులపై కాల్పులు జరిపినం దుకు కేసులు నమోదు చేసి నాన్ బెయిలబుల్ సెక్షన్‌ల కింద జైలుకు తరలించారు. వీరిని శంషాబాద్ మండ లంలోని పెద్ద షాపూర్‌లో గల శంషాబాద్ రూరల్ పోలీసు స్టేషన్‌లో విచారిస్తున్న పోలీసులు కీలక సమాచారం రాబట్టారని తెలిసిం ది. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు వీరిని విచారించినట్లు సమాచారం. పోలీసుల విచారణలో ఫాం హౌస్ డ్రగ్స్ పార్టీలో రాజకీయ నాయకులతో పాటు రియల్టర్ల పాత్రపై ఆధారాలు లభించినట్లు తెలిసింది. రోహిత్ రెడ్డి ఫాం హౌస్‌లో ఐదేళ్లుగా డ్రగ్స్ పార్టీలు జరుగుతున్నాయని ఆధారాలు సేకరించిన పోలీసులు దీనికి సంబంధించిన వివ రాలు కోర్టుకు సమర్పించేందుకు వీరిని మరోసారి విచారిస్తున్నారు. రెండు వారాలకు పైగా జైల్లో వున్న వీరిని మొయినాబాద్ ఫాంహౌస్‌కు తీసుకువెళ్లి పార్టీ జరిగిన రోజున ఏం జరిగిందనే దానిపై మరోసారి విచారించే వీలుంది. ఈ కేసు లో డ్రగ్స్ పెడ్లర్ అభిషేక్ సింగ్ ఆచూకీ ఇప్పటి వరకు మిస్టరీగా మారింది. అతన్ని పోలీసులు అరెస్టు చేసినట్లు వార్తలు వచ్చినా ఇది ధృవీకరణ కా లేదు. కాగా రోహిత్ రెడ్డి, రితేష్ రెడ్డి, నమిత్ శర్మల విచారణలో చేవెళ్ల డిసిపి యోగేష్ గౌతం స్వయంగా పర్యవేక్షించారు. శనివారం ఉదయం 11 గంటల తరువాత వీరికి వైద్య పరీక్షలు పూర్తి చేసి ఆనక చంచల్‌గూడ జైలుకు తరలించ నున్నా రు. వీరి విచారణకు సంబంధించి కోర్టులో వచ్చే వారం పోలీసులు నివేదిక సమర్పించనున్నారు.

# ఆశ్రమ పాఠశాలలో కల్తీ ఆహారం

## ఆరుగురు విద్యార్థులకు అస్వస్థత

**పెంచికల్‌పేట్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** పెంచికల్ పేట్ మండలంలోని ఎల్లూర్ ఆశ్రమ పాఠశాలలో కల్తీ ఆహారం తిని ఆరుగురు విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటన శుక్రవారం స్థానికంగా కలకం రేపింది. విషయం తెలు సుకున్న మండల వైద్యాధికారి డాక్టర్ ఆశ్రీన్ పాఠశాలను సందర్శించి పరిస్థితిని సమగ్రంగా సమీక్షి ంచారు. అస్వస్థకు గురైన విద్యార్థులకు తక్షణమే ప్రాథమిక చికత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఉన్నత ఆసు పత్రికి తరలించినట్లు, ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని వైద్య వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా డాక్టర్ ఆశ్రీన్ మాట్లాడుతూ ఆహారం తయారీ విధానం, తాగునీటి సరఫరా, నిల్వ విధానాలను పరిశీలించారు.

# థర్మల్ కేంద్రం నుండి విద్యుత్ కొనుగోలు

## ఎట్టకేలకు తెలంగాణ పంపిణీ సంస్థల ఒప్పందం

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ నుండి విద్యుత్ కొనుగోలుకై ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా రామగుండంలోని తెలంగాణ ఎన్టీపీసీ ప్రాజెక్టు స్టేజ్2 విద్యుత్తు థర్మల్ పవర్ కేంద్రం నుండి విద్యుదుత్పత్తి కొనుగోలు నిమిత్తం రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి. థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి పవర్ కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖత చూపకపోవడంతో ఆ సంస్థ యాజ మాన్యం ప్రత్యామ్నాయంగా ఇతర రాష్ట్రాలతో పవర్ పర్చేస్ అగ్రిమెంట్ (పీపీఏ) చేసుకోవడానికి ప్రయత్నించింది.

# ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో తెలంగాణ పోలీసుల హ్యాట్రిక్ విజయం

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 3:** తెలంగాణ పోలీసు బృందాలు అల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ లో వరుసగా మూడోసారి ఓవరాల్ ఛాంపియన్ ట్రోఫీని గెలుచుకుని హ్యాట్రిక్ సాధించాయి. సీఐడీ పర్యవేక్షణలో నిరంతర శిక్షణతో ఈ విజయం నమోదు చేశాయి. వరుస విజయాలతో జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీసులు మరోసారి తమ ప్రతిభ చాటుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర పోలీసు బృందానికి అభినందనలు తెలిపారు. డీజీపీ శివధర్ రెడ్డి,సీఐడీ అడిషనల్ డీజీ చారు సిన్హాను అభినందించారు. ఈ విజయం రాష్ట్ర పోలీసుల కృషి, క్రమశిక్షణకు నిదర్శనమని అన్నారు. తెలంగాణ పోలీసుల విజయ పరంపర గత 3 సంవత్సరాలుగా కొనసాగుతోంది. 2024లో ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో, 2025లో ఝార్ఖండ్‌లోని రాంచీలో, 2026లో మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన 69వ అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్‌లో వరుసగా తెలంగాణ ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. ఈసారి నాగ్‌పూర్‌లో జరిగిన 69వ పోలీస్ డ్యూటీ మీట్ లో తెలంగాణ బృందం అద్భుత ప్రదర్శన కనబర్చింది. ఓవరాల్ ఛాంపియన్ ట్రోఫీతో పాటు యాంటీ సాబోటేజ్ చెక్, వీడియోగ్రఫీ, కంప్యూటర్ అవేర్‌నెస్ విభాగాల్లో విజేతగా నిలిచింది. శాస్త్రీయ దర్యాప్తు సహాయాలు, పోలీస్ ఫోటోగ్రఫీ విభాగాల్లో రన్నరప్ సాధించింది.

# హార్ముజ్‌లో నావికుల్ని కోల్పోయిన ఏకైక దేశం మాదే!

## 40 దేశాల ప్రతినిధుల భేటీలో

## విదేశాంగ కార్యదర్శి ఆందోళన



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయెల్ మొదలుపెట్టిన యుద్ధం రెండో నెలకు చేరుకుంది. ఈ యుద్ధంలో ముందుగా ఇరాన్ నాయకత్వాన్ని తుడిచిపెడితే చాలని భావించిన ప్రత్యర్థులకు హార్ముజ్ జలసంధిని మూసేసి ఎదురు ఒత్తిడి పెట్టే స్థితికి ఆ దేశం చేరుకుంది. దీంతో ఇప్పుడు హార్ముజ్ జలసంధిని తెరిపించేందుకు అంతర్జాతీ యంగా ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇందులో బ్రిటన్, భారత్‌తోపాటు మొత్తం 35 దేశాలు ఏకతాటిపైకి వచ్చాయి. ఈ నేపథ్యంలో 35 దేశాల ప్రతినిధులు వర్చువల్ గా భేటీ అయి హార్ముజ్ జలసంధిని తెరిపించే మార్గాలపై చర్చించారు. ఈ భేటీలో హార్ముజ్ జలసంధి మూసివేత నేపథ్యంలో తమకు ఎదురవుతున్న కష్టాల్ని పలు దేశాలు ఏకరువు పెట్టాయి. ఇందులో భారత్ కూడా ఉంది.

మన దేశం తరఫున ఈ భేటీకి వర్చువల్‌గా హాజరైన విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ హార్ముజ్ జలసంధిలో నావికుల్ని కోల్పోయిన ఏకైక దేశం తమదేనని ఆందోళన వ్యక్తంచేసారు. హార్ముజ్ జలసంధి ద్వారా రాకపోకలను పునరుద్ధరించడం, పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలను పరిష్కరించడంపై జరిగిన ఈ భేటీలో మిస్రీ ఈ ప్రకటన చేశారు. బ్రిటన్ నిర్వహించిన ఈ అంతర్జాతీయ వేదికపై 60కి పైగా దేశాల ప్రతినిధులు పాల్గొన్నట్లు తెలుస్తోంది.

ఈ వర్చువల్ సమావేశంలో సముద్రంలో స్వేచ్ఛా నౌకాయానాన్ని కొనసాగించడం, ప్రపంచ సముద్ర మార్గాల ద్వారా నిరంతరాయ రాకపోకలను నిర్ధారించడం యొక్క ఆవశ్యకతపై చర్చించారు. ఈ నేపథ్యంలో మధ్యప్రాచ్యంలో ఘర్షణలపై భారత్ తన వైఖరిని కుండబద్దలు కొట్టింది. ఉద్రిక్తతలను తగ్గించడం, చర్చలు, దౌత్యపరమైన సంప్రదింపులకు తిరిగి రావడం ద్వారానే పరిస్థితిని పరిష్కరించగలమని మిస్రీ సూచించారు. ఈ సంఘర్షణ భారతదేశ ఇంధన అవసరాలపై తీవ్ర భారం మోపిందని, గల్ఫ్‌లో వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకుని జరిగిన దాడుల్లో కేవలం భారతీయ నావికులు మాత్రమే మరణించారని మిస్రీ పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో మరో గోల్డ్‌మ్యాన్‌పై ఐటి దాడులు

## ఒంటిపై నుంచి కోటి విలువైన బంగారు నగల జప్తు

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో గోల్డ్‌మ్యాన్‌లపై ఐటి అధికారుల దాడులు కొన సాగుతూనే వున్నాయి. ఒంటిపై భారీగా నగలను ధరిస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చేసు కుంటూ గుళ్లు, గోపురాలు తిరుగుతున్న వ్యక్తులపై ఐటి అధికారులు వరుసగా దాడులు చేస్తూ వారి వ ద్ద లెక్కలోలేని నగలను జప్తు చేస్తున్నారు. వారం రోజుల క్రితం శేరిలింగంపల్లిలో విజయ్‌కుమార్ అనే వ్యక్తి భారీగా బంగారు నగలు ధరించి తిరుపతి సహ పలు నగరాలల్లో విమా నాల్లో తిరగగా ఢిల్లీలో ఐటి అధికారులు పట్టుకుని అతని ఒంటిపై వున్న నగలను జప్తు చేయడం తెలిసిందే. చివరకు ఇవన్నీ రోల్డ్ గోల్డ్‌గా తేలడం సంచలనం రేపింది. ఇతనిపై కేసు నమోదు చేశారు. ఇక తాజా విషయానికి వస్తే మాదా పూర్‌కు చెందిన యాదగిరి చిన్నగౌడ్ అలియాస్ దర్గా చిన్నా పహిల్వాన్ అనే వ్యక్తి ఒంటిపై భారీగా నగలు ధరించి పలు ఛానల్స్‌లో ఇంటర్వ్యూలు ఇవ్వడం, యూట్యూబ్ ఛా నళ్లలో మాట్లాడడంతో శుక్రవారంనాడు ఐటి అధికారులు అతని ఇంటిపై దాడిచేశారు. ఈ సందర్భంగా అతని ఒంటిపై 900 గ్రాముల బంగారు నగలు ఉండగా అందులో 700 గ్రాములకు లెక్కలు లేకపోవడంతో వాటిని ఐటి అధికారులు జప్తు చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి అమల్లో వచ్చిన కొత్త ఆదాయపపు పన్ను చట్టం 2025లోని సెక్షన్ 247 కింద దర్గా చిన్నా పహిల్వాన్‌పై కేసు నమోదు చేశారు గతంలో ఇలాంటి కేసులను సెక్షన్ 132 కింద విచారించే వారు. దాడుల తరువాత దర్గా చిన్నా పహిల్వాన్‌కు 200 గ్రాముల నగలను ఐటి అధికారులు తిరిగి ఇచ్చేశారు.

దేశంలో ఐటి కొత్త చట్టం కింద కేసు నమోదైన మొదటి వ్యక్తి దర్గా చిన్నా పహిల్వాన్ కావడం గమనార్హం. కాగా ఈ దాడులపై ఐటి అ ది. కా ం ు ల ు వీ ు డి య ు గా తో మాట్లాడుతూ యూట్యూబ్‌లతోపాటు టివి ఛానళ్లలో వచ్చిన ఇంటర్వ్యూలు, సోషల్ మీడియాలో వచ్చిన ప్రచారం నేపథ్యంలో విచారణ చేసి లెక్కలో లేని నగలను జప్తు చేసినట్లు తెలిపారు. విచారణలో తన వద్ద లెక్కలోలేని బంగారం వుందని దర్గా చిన్నా పహిల్వాన్ అంగీకరిం చినట్లు ఐటి అధికారులు తెలిపారు. దర్గా చిన్నా పహిల్వాన్ దాఖలు చేసిన ఒకే ఐటి రిటర్న్‌లో కేవ లం నాలుగు లక్షల రూపాయల ఆదాయం మాత్రమే చూపినట్లు వారు తెలిపారు. జనరల్ పవర్ ఆఫ్ అటర్నీపై భూములు కొని వాటిని ఎక్కువ ధరలకు అమ్మి మధ్యలో తేడా మొత్తాన్ని నగదుగా మార్చుకుని, లబ్ధి పొందడం వల్ల దర్గా చిన్నా పహిల్వాన్ నగలను కొన్నట్లు ఐటి అధికారులు గుర్తించారు. దీనిపై విచారణ జరుగుతోంది. ఈ ఉదంతంలో దర్గా చిన్నా పహిల్వాన్ కుటుంబ సభ్యుల ఆదాయంపైనా విచారణ సాగుతోంది.


ఐటి అధికారులకు పట్టుబడిన గోల్డ్‌మ్యాన్ దర్గా చిన్నా పహిల్వాన్

# పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడిపే మీరు మాకు నీతులు చెప్పడమా?

## సిఎం రేవంత్‌ని ఉద్దేశించి

## కేరళం సిఎం విజయన్ కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఏప్రిల్3:** సొంత రాష్ట్రంలో పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడిపే వ్యక్తి, సామాజిక పురోగతి గురించి కేరళకు పాఠాలు చెప్పడానికి ప్రయత్నించడం విడ్డూరంగా ఉందని తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశిస్తూ కేరళ సిఎం పినరయి విజయన్ వ్యాఖ్యానించారు. ఇటీవల కేరళలో ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆ రాష్ట్ర సర్కారుపై సిఎం రేవంత్‌రెడ్డి చేసిన విమర్శనాత్మక వ్యాఖ్యలపై కేరళ సిఎం పినరయి విజయన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, వాస్తవాలను తెలుసుకోకుండా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. కేరళలో అవినీతి, దుష్పరిపాలన ఉందని ఆరోపించే ముందు రేవంత్ రెడ్డి అధికారిక గణాంకాలను పరిశీలించాలని పినరయి విజయన్ సూచించారు. దేశంలోనే అత్యంత తక్కువ అవినీతి ఉన్న రాష్ట్రం కేరళ అని ఆయనకు తెలియదా..? అని ప్రశ్నించారు. నీతి ఆయోగ్ ఎస్‌డీజీ ఇండెక్స్ (2023 24)లో కేరళ 79 పాయింట్లతో మొదటి స్థానంలో ఉంటే, తెలంగాణ ఆరో స్థానంలో ఉందని అన్నారు. మీ రాష్ట్రంలోని లోపాలను కప్పిపుచ్చుకోవడానికి కేరళను కించపరచడం చాలా విచారకరం అంటూ రేవంత్‌రెడ్డిని ఉద్దేశిస్తూ విజయన్ వ్యాఖ్యానించారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారమే కేరళలో పేదరికపు రేటు కేవలం 0.55 శాతం అని, ఇది దేశంలోనే అత్యల్పమని గుర్తుచేశారు. 2025 చివరి నాటికి తీవ్ర పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించిన తొలి రాష్ట్రంగా కేరళ నిలవబోతోందని తెలిపారు. అదే సమయంలో తెలంగాణలో పేదరికం 5.88 శాతంగా ఉందని, అక్కడి నిరుపేదలను ఆదుకోవాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదా..? అని ప్రశ్నించారు. కేరళలో అక్షరాస్యత 95.3 శాతం ఉండగా, తెలంగాణలో 76.9 శాతం వద్దే ఆగిపోయిందని పేర్కొన్నారు. కేరళలో శిశు మరణాల రేటు (ఐఎంఆర్) కేవలం 5గా ఉందని, ఇది అమెరికా (5.6) కన్నా మెరుగని పేర్కొన్నారు.

# విజన్ 2047లో టెక్స్‌టైల్‌కి పెద్దపీట

## ఆసియా టెక్స్‌టైల్ కాన్ఫరెన్స్‌లో మంత్రి తుమ్మల

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టెక్స్‌టైల్‌రంగం కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదని, అది వేలాది కుటుంబాల జీవనాధారంతోపాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. చేనేత రంగం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి పొందుతున్న కుటుంబాల సంఖ్య అధికంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం టెక్స్‌టైల్ రంగాన్ని కేవలం ఆర్థిక ప్రగతిగా కాకుండా, ఒక సామాజిక బాధ్యతగా భావిస్తోందని స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం నగరంలో జరిగిన ఆసియా టెక్స్‌టైల్ కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. సంప్రదాయ చేనేత కళలను పరిరక్షి స్తూ, వాటికి ఆధునిక సాంకేతికతను జోడించి, అంతర్జాతీయ మార్కెట్లలో పోటీ పడే స్థాయికి తీసుకువెళ్లడం ప్రభుత్వ ప్రధాన లక్ష్య మని తెలిపారు.

**తెలంగాణను గ్లోబల్ టెక్స్‌టైల్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా చర్యలు**

తెలంగాణను ప్రపంచస్థాయి టెక్స్‌టైల్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని వివరించారు. "తెలంగాణ విజన్ 2047"లో భాగంగా టెక్స్‌టైల్ రంగానికి ప్రత్యేక ప్రాధా న్యత కల్పించామని, దీంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని పేర్కొన్నారు. గత రెండేళ్లలో రాష్ట్రానికి భారీగా వచ్చిన పెట్టు బడులు తెలంగాణపై పెట్టుబడిదారుల విశ్వాసానికి నిదర్శనమని ఆయన తెలిపారు. టెక్స్‌టైల్ పార్కులు, ఎగుమతి ప్రోత్సాహక కేంద్రాలు, ఆధునిక యంత్రాంగం, మరియు సరఫరా వ్యవస్థల అభివృద్ధి ద్వారా చేనేత రంగాన్ని మరింత బలపరిచే చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

# బాలికలు గర్భిణులైతే సమాచారమివ్వండి

## ఆస్పత్రులకు కర్ణాటక ప్రభుత్వం ఆదేశం



**బెంగళూరు, ఏప్రిల్ 3:** బాలలపై లైంగిక నేరాల నుండి రక్షణ (పోక్సో) చట్టం, 2012 కింద క్రిమినల్ విచారణ ప్రారంభించేందుకు వీలుగా, 18 ఏళ్లలోపు బాలికల గర్భధారణ కేసులను రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రులు నివేదించాలని కర్ణాటక ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం, ఏదైనా ప్రైవేట్ ఆసుపత్రిలో బాలిక గర్భధారణ కేసు నమోదైతే, సంబంధిత వైద్యుడు వెంటనే సమీపంలోని ప్రత్యేక బాలల న్యాయ పోలీస్ విభాగానికి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు తెలియజేయడం తప్పనిసరి. ఈ ఆదేశాలను పాటించని వైద్యులు, ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. "కేసులను నివేదించడంలో విఫలమైన వైద్యులు, ప్రైవేట్ ఆసుపత్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి" అని తక్షణమే అమల్లోకి వచ్చే మార్గదర్శకాలు పేర్కొన్నాయి. పోక్సో కింద గర్భిణీ మైనర్ల గురించి నివేదించాలని ప్రైవేట్ ఆసుపత్రులను కర్ణాటక ఆదేశించింది. "లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ (పోక్సో) చట్టం 2012 ప్రకారం, 18 ఏళ్లలోపు బాలిక గర్భం దాల్చడం తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది. దీని గురించి సమాచారం ఇవ్వడం తప్పనిసరి" అని ప్రభుత్వం తన మార్గదర్శకాలలో పేర్కొంది.

# కాంగ్రెస్‌తోనే ప్రజాసమస్యలు పరిష్కారం

## అసోం ఎన్నికల ప్రచారంలో మంత్రి సీతక్క

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే శక్తి కాంగ్రెస్ పార్టీకే ఉందని అస్సాం ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఈ మేరకు అస్సాం రాష్ట్రంలోని దిబ్రూగర్ జిల్లా నహర్కటియా నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రణతీ ఫుకాన్‌కు మద్దతుగా ఆమె విస్తృత ప్రచారం నిర్వహించారు. స్థానిక యువత, మహిళలు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రణతీ ఫుకాన్‌కు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నహర్కటియా ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. గతంలో ప్రజలకు సేవలందించిన అనుభవం ఉన్న నాయకురాలు ప్రణతీ ఫుకాన్‌ను గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రచారంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 100 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ఏర్పాటు

## తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 3:** రాష్ట్రంలో 100 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వెల్లడించారు..25 ఎకరాల్లో 5 నుంచి 6 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 2500 విద్యార్థులతో 20 వేల కోట్ల తో నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. శుక్రవారం సాయంత్రం ఓ ప్రైవేటు విద్యాసంస్థ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రెండో విడతలో మరిన్ని స్కూల్స్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వ విద్య పైన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది..దేశంలో అన్ని ప్రాంతాలకు ప్రభుత్వ విద్య అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఒక విద్యార్థి పైన రాష్ట్ర ప్రభుత్వం లక్షా 8 వేల రూపాయలు ఖర్చు పెడుతోందని వివరించారు. ఏఐ కారణం గా పెద్దయెత్తున ఉద్యోగాలు పోతాయనే ఆందోళన ఉందన్నారు..వైట్ కాలర్ ఉద్యోగాలకు బదులు బ్లూ కాలర్ ఉద్యోగాలు పెంచు కోవాల్సి న అవసరం ఉంది..ఇందుకోసం నాణ్యమైన సాంకేతిక విద్యను అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. 1.10 లక్షల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రతి సంవత్సరం ఉత్తీర్ణత సాధిస్తున్నారు..ఎక్కువ మంది విద్యార్థులకు సర్టిఫికెట్ ఉంటుంది కానీ స్కిల్స్ ఉండటం లేదన్నారు. ఆనంద్ మహీంద్రా చైర్మన్ గా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రంలోని 26 వేల ప్రభుత్వ స్కూల్స్‌లో 18 లక్షల మంది విద్యార్థులు చదువుతుంటే 11 వేల ప్రైవేట్ స్కూల్స్‌లో 33 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని చెప్పారు. ప్రభుత్వ విద్య వైఫల్యం పైన అందరూ ఆలోచించాలి..పేదరికానికి కారణం విద్య లేకపోవడమే..విద్య వల్లనే గుర్తింపు,గౌరవం లభిస్తుందని చెప్పారు..ఆరుట్ల మోడల్ స్కూల్‌లో నాణ్యమైన విద్య అందుతుంది..తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని, ఈ స్కూల్స్‌లో నర్సరీ నుంచి 12 వ తరగతి వరకు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, భోజనం అందిస్తాం..ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పిస్తామని చెప్పారు..2034 లో జరగబోయే ఒలంపిక్స్‌లో తెలంగాణ నుంచి గోల్డ్ మెడల్స్ తీసుకు రావడమే లక్ష్యంగా తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. బాక్సర్ నిక్కత్ జరీన్,క్రికెటర్ సిరాజ్‌కు డిఎస్పీ ఉద్యోగం ఇచ్చామని పేర్కొన్నారు.

4skl13:4skl13.qxd 03-04-2026 22:08 Page 1



## ఆంధ్రా బాప్టిస్టు చర్చిలో గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: స్థానిక ఆంధ్రా బాప్టిస్ట్ చర్చిలో గుడ్ ఫ్రైడే (శుభ శుక్రవారం) ప్రార్థనలు నిర్వహించారు. ప్రభువైన యేసు క్రీస్తు (శిలువపై మరణించిన రోజు) సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ ప్రార్థన చర్చి పాస్టర్ జాన్సన్ అధ్యక్షతన జరిగాయి. ఈ ప్రత్యేక ఆరాధనలో సంఘ విశ్వాసులు, భక్తులు పెద్దలు అందరు ఎంతో భక్తివిశ్వాశాలతో, శిలువపై పలికిన ఏడు మాటలను మననం చేసుకున్నారు. ఈ సందర్భంగా మొదటి మాటను ఢిల్లేశ్వర్, రెండవ మాటను నిర్మలమ్మ, మూడవ మాటను దిలీప్, నాల్గవ మాటను శివరావు, ఐదవ మాట విజయ్ కుమార్, ఆరవ మాట అమిత్, చివరి మాటను పాస్టర్ జాన్సన్ ధ్యానించారు.

## విత్తన గుళికలు తయారీ చేయు విధానం



కంచిలి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త : సోంపేట డివిజన్ కంచిలి మండలం బొగాబెని పంచాయితీలో జెన్నాఘాయి గ్రామంలో ఎల్‌నినో ప్రభావాన్ని సూచించడం వలన వాతావరణ పరిస్థితిని బట్టి ముం దస్తుగా రైతులకు ముందుగా విత్తన గుళికలు తయారు చేసుకోవాలని బొగాబెని పంచాయితీలో పనిచేసే ఐసీఆర్‌పి నెయ్యల విజయలక్ష్మి మరియు ఫార్మర్ సైంటిస్ట్ తులాల ధనలక్ష్మి రైతులకు తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బందిచే విత్తన గుళికలు తయారు చేయడం జరిగినది. దీనివలన ఉపయోగాలు ఐసీఆర్‌పి విజయలక్ష్మి వివరించారు. వాతావరణ పరిస్థితులు బట్టి ఎక్కువగా విత్తన గుళికలు చేసి పొలాల్లో వేసుకుంటే తక్కువ వర్షపాతమైన మొలక శాతం మనేది వస్తుంది. భూమి కప్పి ఉంచడం మరియు రైతుకు ఆదాయం వస్తుంది. వేసవిని తట్టుకునే రకాలు గోరుచిక్కుడు తక్కువ వర్షపాతంతో పంటొస్తుంది. కార్యక్రమంలో రైతులు, ఎఫ్ఎస్ ధనలక్ష్మి పాల్గొన్నారు.

## కూటమి హయాంలో అన్నీ శుభవార్తలే



కంచిలి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రజలకు రెండు రోజులుగా అన్ని శుభవార్తలే ప్రకటిస్తున్నారని కూటమి నాయకులు అన్నారు. శుక్రవారం సోంపేట రైల్వేస్టేషన్ వద్ద కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ నుండి పలాస స్టేషన్ వరకు ఏడు స్టేషన్లో ఈస్ట్ కోస్ట్ జోన్ నుండి సౌత్ కోస్ట్ జోన్‌లో కలపడం వలన ఈ స్టేషన్‌లో మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోతా యని పేర్కొన్నారు. వీటికి కృషి చేసిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ప్రభుత్వ విప్ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ బాబులకు అభినందనలు తెలిపారు. జడ్ ఆర్ యు సి సి మెంబర్ శ్రీనివాస రౌలో, కూటమి నాయకులు జగదీష్ పట్నాయక్, మణిచంద్ర ప్రకాష్, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు ఇప్పిలి కృష్ణారావు, బుడ్డపు కామేశ్వరరెడ్డి, మాజీ రైల్వే సీనియర్ టికెట్ కలెక్టర్ లొల్ల సూర్యనారాయణ, కుర్రాయి కురయ్య, మాజీ ఎంపీటీసీలు ఎంఎం పట్నాయక్, లండ కృష్ణ మాదిగ, కంచిలి గ్రామస్తులు, ఆటో యూనియన్ నాయకులు, రైల్వే యూజర్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజధానిని చట్టబద్ధత కల్పించడం చారిత్రక నిర్ణయం



సంతకవిటి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతిని ఏకైక రాజధానిగా లోక్ సభలో, రాజ్యసభలో చట్టబద్ధత కల్పించడం చారిత్రక నిర్ణయమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమరావతి అభివృద్ధికి కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కొల్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అమరావతి కేవలం రాజధాని మాత్రమే కాకుండా, వేల సంవత్సరాల చరిత్ర, సంస్కృతి, నాగరికతకు ప్రతీకగా నిలుస్తుందని, 29 గ్రామాలకు చెందిన రైతులు సుమారు 29వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇచ్చి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అమరావతి నిర్మాణం రైతుల త్యాగానికి సమాధానం మాత్రమే కాకుండా, తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగంతో ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రం, ఇప్పుడు రైతుల త్యాగంతో రాజధానిని నిర్మించుకుంటోందని, ఎన్ని సవాళ్లు ఎదురైనా తిరిగి లేచి నిలబడగల సత్తా తెలుగు ప్రజలకు ఉందని గర్వంగా పేర్కొన్నారు. పార్లమెంట్, రాజ్యసభ సాక్షిగా అమరావతికి చట్టబద్ధత లభించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల కోసమే ప్రజాదర్బార్ : కూన



ఆమదాలవలస, ఏప్రిల్ 3, (ప్రభాతవార్త) : ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా ప్రతి వారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆముదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ తెలిపారు. శ్రీకాకుళంలో శాంతినగర్ కాలనీలో ఆమదాలవలస ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వాటి పరిష్కారం కోసం అధికారులకు తెలియజేసి తక్షణమే పరిష్కరించాలని సూచించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, విద్యుత్, పింఛన్లు, గృహ నిర్మాణం వంటి ప్రజా సమస్యలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజా దర్బార్ ద్వారా నేరుగా ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ప్రతి వినతిపై బాధ్యతాయుతంగా చర్యలు తీసుకొని, ప్రజలకు న్యాయం జరిగేలా అధికార యంత్రాంగం పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న ఎమ్మెల్యే కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని తెలియజేశారు. సకాలంలో వాటికి పరిష్కారం చూపించడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో హనుమంతు నాగభూషణరావు, తమ్మినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన కోలాటం బృందాల నృత్యప్రదర్శన



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: ప్రముఖ జానపద గురువు తిప్పన ధనుంజయ రెడ్డి ఆధ్వర్యంలో మహా పుణ్యక్షేత్రం సింహాచల దేవస్థానంలో జరుగుతున్న కళ్యాణ వైభోగం కార్యక్రమంలో జానపద గురువు తిప్పన ధనుంజయరెడ్డి శిష్య బృందాలు అసిరమ్మ తల్లి కోలాట బృందం హరిపురం, కళ్యాణ వెంకటేశ్వర జానపద కోలాట బృందం బొడ్డకాలి, దుర్గా పాండు రంగ స్వామి జానపద కోలాట బృందం గుడ్డిభద్ర, సంతోషిమాత జానపద కోలాట బృందం బి.తోటూరు సైదాలపుట్టుగ, కాళీమాత జానపద కోలాట బృందం నీలపుపుట్టుగ, పెద్దమ్మ తల్లి జానపద కోలాట బృందం అయ్యవారిపేట, కాశీ విశ్వనాథ జానపద కోలాట బృందం ఆర్.బెలగాం, పోలమ్మ తల్లి జానపద కోలాటం బృందం ఆర్,బెలగం కాలనీ, పోలమ్మ తల్లి జానపద కోలాట బృందం జాడపూడి ఆర్ఎస్ తదితర బృందాలచే సుమారు 300 మంది కోలాట సభ్యులచే అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. ఈ అవకాశాన్నిచ్చిన సింహాచల క్షేత్ర కార్యనిర్వాహణ అధికారులకు మహతి సాంస్కృతిక కళాసేవా సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జానపద గురువు తిప్పన ధనుంజయ రెడ్డి, అధ్యక్షుడు రంగాల జానకిరామ్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## వీరఘట్టం మండల ప్రత్యేక అధికారులు వీరే ..

వీరఘట్టం ఏప్రిల్ 3 ప్రభాతవార్త : సర్పంచ్‌ల పదవీకాలం ఈ నెల 2 తేదీతో ముగియడంతో ఈ నెల 3వ తేదీ నుండి మండలంలోని 34 పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తలవరం, పనస నందివాడ, వండువ, బిటివాడ, ఆడారు, ఎం. రాజపురం పంచాయతీలకు ప్రత్యేక అధికారిగా స్థానిక తహాశీల్దారు ఎ.సాయికామేశ్వరరావు, అలాగే నడుకూరు, యు.వెంకంపేట, చిదిమి, హుస్సేనుపురం, వీరఘట్టం, తూడి పంచాయితీలకు ఎంపీడీవో బి.వెంకటరమణను ప్రత్యేక అధికారిగా నియమించారు. అలాగే చలివేంద్రి, దశమం తపురం, సంత నర్సిపురం, పంచాయతీలకు మండల వ్యవసాయశాఖ అధికారి జక్కు సౌజన్య, తెట్టంగి, నీలానగరం, పంచాయతీలకు మండల ప్రజా పరిషత్ ఏవో దూబ వెంకటరావు, ఎం.వి.పురం, కుమ్మరిగుంట, కొట్టుగుమడ, గడగమ్మ పంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీవో శాంతారావు, రేగులపాడు, కత్తులకవిటి, కుంబిడి ఇచ్ఛాపురం, చినగోర కోలనీ, పంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీవో సిహెచ్.శంకర రావును ప్రత్యేక అధికారులుగా నియమించారు. అదేవిధంగా పెదగదబవలస, పివిఆర్ పురం, మూలలంక పంచాయతీలకు డిప్యూటీ తహాశీల్దారు కవితను, కంబర, కంబరవలస, నడిమికెల్ల పంచాయితీలకు మండల విద్యాశాఖ అధికారి 1 డి.గౌరునాయుడు, విక్రమపురం, చిట్టపుడివలస, కిమ్మి పంచాయతీలకు మండల విద్యాశాఖ అధికారి 2 ఆర్.ఆనందరావును ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు జిల్లా పంచాయతీ అధికారి తెలిపారు.

## రాజపురంలో దాహం కేకలు.. 15 రోజులుగా నీటి సరఫరా బంద్



సంతబొమ్మాళి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: తీర ప్రాంతానికి ఆనుకోని ఉన్న లింగూడు పంచాయతీ పరిధిలోని రాజపురంలో వేసవి ఆరంభంలోనే తాగునీటి సమస్య ప్రారంభమైంది. గత 15 రోజులుగా కుళాయిల ద్వారా నీరు సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై పలుమార్లు సచివాలయం సిబ్బందికి, పంచాయతీ నాయకులకు చెప్పిన పట్టించుకొనే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నీటిని పక్క గ్రామాల నుంచి తెచ్చుకొని దాహార్తిని తీర్చుకుంటున్నామని మహిళలు అంటున్నారు. నీటి కోసం ఇబ్బందులు పడుతున్నా సచివాలయ సిబ్బంది పట్టించుకోవడం లేదని మహిళలు అంటున్నారు. కొంతమంది నీరు తెచ్చుకోలేక నరకయాతన పడుతున్నారు. తక్షణమే నీటి సరఫరా చేసి దాహం తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయం స్థానిక పంచాయతీ కార్యదర్శి హరీష్ దృష్టికిలో పెడితే విద్యుత్ మీటరు లేక నీటి సరఫరా ఆగిపోయింది. కొత్త మీటర్‌కు అప్లై చేసాం సత్వరమే తాగునీటిని పునరుద్దరణ చేస్తామన్నారు.

## గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం

సీతంపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : సీతంపేట మండలంలో ఉన్న 53 గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఏప్రిల్ రెండో తేదీ నుంచి సర్పంచులు పదవీకాలం పూర్తి కావడంతో పంచాయతీ ఎన్నికలు అయినంత వరకు ప్రత్యేక అధికారులు పరివేక్షణలో పంచాయితీ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. సీతంపేట పంచాయతీ ప్రత్యేక అధికారిగా ఎల్.శ్రీనివాసరావు డిప్యూటీ ఎంపీడీవో విధులు నిర్వహించనున్నారు.

## జలజీవన్ పైపుల దగ్ధంపై క్లూస్ టీమ్ దర్యాప్తు



సీతంపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : జలజీవన్ పైపులు అగ్నికి ఆహుతి అయిన సంఘటనపై క్లూస్ టీం దర్యాప్తు నిర్వహించినట్లు సీతంపేట ఎస్సై వై. అమ్మన్నరావు శుక్రవారం తెలిపారు. టిటిడి ఆలయం ప్రక్కనే ఖాళీ ప్రదేశంలో జలజీవన్ పనులు కోసం ప్లాస్టిక్ పైపులను కాంట్రాక్టర్ భద్రపరిచారు. గురువారం ఆ ప్రదేశంలో ప్రమాదవస్తు అగ్ని సంభవించడంతో ప్లాస్టిక్ పైపులు పూర్తిగా అగ్నికి దద్దమయ్యాయి. దీనిపై క్లూస్ టీం దర్యాప్తు నిర్వహించారు. దీనిలో భాగంగా అగ్ని ప్రమాదం సంభవించడానికి గల కారణాలు పైపులు దగ్ధం అవ్వడానికి గల కారణాలు వంటి అంశాలపై క్లూస్ టీం నమూనాలను సేకరించి వాటి ఆధారంగా కేసు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## పూజిత మరణానికి పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యమే కారణం



కోటబొమ్మాళి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: పాతపట్నం బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న చింతల పూజిత మరణానికి ఆ పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు చల్ల రామారావు అన్నారు. శుక్రవారం పూజిత స్వగ్రామం కోటబొమ్మాళిలో గల పూజిత తల్లిదండ్రులకు ఆయన కలిసి పరామర్శించారు. అనంతరం రామారావు ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. తక్షణమే ఆ పాఠశాల ప్రిన్సిపాల్, అందులో పనిచేస్తు న్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో కూడా ఇటువంటి సంఘటనలు జరిగినప్పటికీ ఆ పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్య ధోరణితో ఉండడం దురదృ ష్టకరమన్నారు. ఇటువంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట సమతా సైనిక దళ్ మండల అధ్యక్షులు కురమాన సింహాచలం, నాగేశ్వరరావు, చంటి, తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో తిరోగమనంలో విద్యారంగం : చిరంజీవి నాగ్



అముదాలవలస, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త): నారా లోకేష్‌కు తన శాఖ పట్ల కనీస అవగాహన లేని వ్యక్తిని ముఖ్యమంత్రి చేయాలనుకోవడం, ప్రజలు హాస్యంగా భావిస్తున్నారని వైఎస్ఆర్ పార్టీ యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ అన్నారు. శుక్రవారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడాతూ గత వైసిపి హయాంలో ప్రభుత్వ బడులు గణనీయమైన పురోగతి సాధించి, దేశంలోనే అక్షరాస్యత పరంగా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ప్రభుత్వ బడులకు పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించి, పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసి, ఎన్రోల్మెంట్ గణనీయంగా పెరిగేలా చేసిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ బడుల్లో ఎన్రోల్మెంట్ తిరుగమనంగా ఉండటం బాధాకరం అన్నారు. జగన్ మోహనరెడ్డి ప్రభుత్వ హయాంలో ఇంగ్లీష్ మీడియం, టోఫెల్, తదితర సిలబస్‌లను ప్రవేశ పెట్టి విద్యను పేదవాడికి అందుబాటులోకి తెస్తే , ప్రస్తుత కూటమి ప్రభుత్వం అవన్నీ తొలగించి విద్యను పేదవాడికి దూరం చేసింది అని ఎద్దేవ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాంబాబు, రాష్ట్ర వాలంటీర్ విభాగం కార్యదర్శి పైడి రాణాప్రతాప్, రాష్ట్ర బూత్ కమిటీ కార్యదర్శి అల్లంశెట్టి ఉమా మహేశ్వరరావు, జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి మెట్ట కృష్ణమరాజు, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు బడాన సునీల్ మాజీ ఎంపీటీసీ వైస్సార్ పార్టీ సీనియర్ నాయకులు గురుగుబెల్లి ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధిపై దాడి



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: స్థానిక గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధిపై శుక్రవారం దాడి జరిగింది. స్థానిక వినియోగదారుడు డొమెస్టిక్ సిలెండర్ కోసం పడిగాపులు కాసిన సిలెండర్ దొరకలేదు. ఇదే సమయంలో ఏజెన్సీ ప్రతినిధి వెంకటేష్ సమాధానంతో సహనం కోల్పోయి చేయి చేసుకున్నారు. గత కొద్ది రోజులుగా కమర్షియల్ సిలెండర్‌ల విషయంలో వివాదాలు జరుగుతుండగా ప్రస్తుతం డొమెస్టిక్ సిలెండర్ వినియోగదారుల సహనానికి పరీక్ష మొదలైంది.

## మేనకేతన రెడ్డిని పరామర్శించిన వైసీపీ నాయకులు



సంతబొమ్మాళి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త: మేఘవరం సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ సర్పంచ్ పరపతి మేనకతన్ రెడ్డిని రాష్ట్ర వైఎస్సార్‌సీపీ జనరల్ సెక్రటరీ కెళ్ళి జగన్నాయకులు (కెళ్ళి గోవింద) శుక్రవారం కలిసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన ఆయన ప్రస్తుతం ఇంటివద్ద కోలుకుంటున్నారు. ఈ విషయం తెలుసు కున్న జగన్నాయకులు మేనకేతన్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. పరామర్శించిన వారిలో సంతబొమ్మాళి మండల ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, సంతబొమ్మాళి మండల వైస్ ఎంపీపీ ప్రతినిధి నక్క భీమారావు, మేఘవరం ఎంపీటీసీ సూరాడ రాజారావు, మేఘవరం సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, టెక్కలి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు నకిట్ల నరేష్, మండల ఆర్‌టిఐ అధ్యక్షులు ముద్దపు ఆనంద్, తదితరులు ఉన్నారు.

## గాయత్రీ కాలనీలో సీసీ రోడ్లు పరిశీలన



రాజాం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త : గాయత్రి కాలనీలో జరుగుతున్న సిమెంట్ పనులను మునిసిపల్ కమీషనర్ ఆకురాతి రామచంద్రరావు పరిశీలించారు. 8 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్, కాలువలు నిర్మిస్తున్నారు. నాణ్యతలో రాజీ పడకుండా, ఎక్కువ కాలం మన్నిక ఉండే విధంగా నిర్మాణం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఏ.ఇ. పి.వెంకట రామ్ రాజ్ ఉన్నారు.

## రామాలయంలో కుంకుమ పూజలు



కంచిలి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : సోంపేట రైల్వే స్టేషన్ ఆవరణలో గల రామాలయం ప్రాంగణంలో కుంకుమ పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం మహిళలచే ఆలయ కమిటీ సభ్యులు కుంకుమ పూజలు చేయించారు. మహిళలతోపాటు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సభలు, సమావేశాలకు అనుమతి తప్పనిసరి : డీఎస్పీ

కోటబొమ్మాళి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : టెక్కలి సబ్‌డివిజన్ పరిధిలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అమలులో ఉన్నందున టెక్కలి డీఎస్పీ డి.లక్ష్మణరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు, టెక్కలి సబ్ డివిజన్ పరిధిలో పోలీసు శాఖ ముందస్తు లిఖితపూర్వక అనుమతి లేకుండా ధర్నాలు, సభలు, సమావే శాలు, ర్యాలీలు, నిరసనలు, ప్రజా శాంతి భంగం కలిగించే గుంపులుగా కూడే కార్యక్రమాలు నిర్వహించడం నిషేధించ బడినదని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఎవరూ గుంపులుగా కూడి ఉండరాదని, సున్నితమైన ప్రదేశాలలో అనుమతి లేని కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. ఏ విధమైన సామాజిక, ధార్మిక, రాజకీయ, ఇతర కార్యక్రమాలు నిర్వహించాలన్నా ముందస్తుగా పోలీసు అనుమతి తప్పనిసరిగా పొందవలెనని, ఈ ఆదేశాలను ఉల్లంఘించిన పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోబడునని పేర్కొన్నారు. శాంతిభద్రతల దృష్ట్యా ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## మంత్రి అచ్చెన్నాయుడుకి రుణపడి ఉంటాం



సంతబొమ్మాళి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : మర్రిపాడు గ్రామపంచాయతీ మర్రిపాడు బీసీ కాలనీలో సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో 63 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంత్రి కృషితో ఏర్పాటు చేయడం జరిగింది. గత ఐదు సంవత్సరాల నుండి నిరంతర విద్యుత్ కోతలతో సతమతమవుతూ ఉన్న ప్రజలు కష్టాలను దృష్టిలో పెట్టుకొని స్థానిక సర్పంచ్ సంతబొమ్మాళి మండల మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అట్టాడ రాంప్రసాద్ విద్యుత్ సమస్యను మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు స్పందించి విద్యుత్ అధికారులకు మర్రిపాడు పంచాయతీ సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో విద్యుత్ అధికారులలో ఓల్టేజ్ సమస్య పరిస్కారం కోసం 63 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించారు. ఈ ట్రాన్స్‌ఫర్మర్‌ను శుక్రవారం సర్పంచ్ రామ్ ప్రసాద్ ప్రారంభించడంతో మర్రిపాడులో ఓల్టేజ్ సమస్యకు పరిస్కారం లభించింది. దీనితో మర్రిపాడు గ్రామస్తులు ఆనందం వ్యకం చేశారు.

# శ్రీకాకుళం వార్త



## కార్యకర్తలే టీడీపీకి వెన్నెముక : ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి సంక్షేమమే ధ్యేయంగా పార్టీ ముందుకు సాగుతుందని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 'కార్యకర్తే అధినేత' సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్ను చూపకుండా పోరాడిన కార్యకర్తల వల్లే ఈరోజు పార్టీ అధికారంలోకి వచ్చిందని ఎమ్మెల్యే కొనియాడారు. దేశంలో మరే రాజకీయ పార్టీకి లేని విధంగా తెలుగుదేశం పార్టీకి బలమైన సంస్థాగత నిర్మాణం ఉందని ఆయన గుర్తు చేశారు. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తను స్వయంగా కలుస్తానని, వారి సమస్యలను తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇటీవల జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్స వ వేడుకల్లో కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని, నియోజకవర్గ వ్యాప్తంగా పల్లెపల్లెల్లో తెలుగుదేశం జెండా ఎగురవేసి తమ అభిమానాన్ని చాటారని ఎమ్మెల్యే తెలిపారు. కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని తెలుగుదేశం పార్టీ కేవలం మాటలకే పరిమితం చేయకుండా ఆచరణలో చూపిస్తోందని ఎమ్మెల్యే గోవిందరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రామ్మోహన్ నాయుడు కృషి ఫలితమే నేరడి బ్యారేజీ



కోటబొమ్మాళి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : నేరడి బ్యారేజి నిర్మాణం ద్వారా శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి, వ్యవసాయాధారిత సంపదకు అసలైన చరిత్రాత్మక అడుగు పడిన సందర్భంగా, ఆ దిశగా విరామం ఎరుగని పోరాటం చేసిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూటమి ప్రభుత్వ కృషేనని మండలం దంత గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి కార్యకర్త, ద్వితీయ శ్రేణి గుత్తేదారు శ్రీకాకుళం గుత్తేదారుల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యస్ ఏ బిసిఎ చల్ల సింహాచలం అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం అభివృద్ధి వ్యవసాయ ఆధారిత సంపదకు అసలైన చరిత్రాత్మక అడుగు పడిన సందర్భంగా ఆ దిశగా విరామం ఎరుగని పోరాటం చేసినవారు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడేనని ఆయన అన్నారు. నేరడి బ్యారేజి నిర్మాణానికి సంబంధించిన నదీ జలాల ట్రిబ్యునల్ తుది తీర్పు రావడం, దానికి అనుగుణంగా కేంద్ర జలశక్తి శాఖ తుది గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం ద్వారా నిర్మాణాత్మక ప్రాజెక్టు కోసం మాత్రమే కాకుండా, శ్రీకాకుళం జిల్లా రైతాంగం, చిరు, మధ్యతరగతి రైతుల భవిష్యత్తును సంపూర్ణంగా మార్చే అవకాశాలు ఏర్పడ్డాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## సెక్షన్ 30,31 అమలు చేస్తాం : సీఐ సన్యాసినాయుడు



పాతపట్నం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా టెక్కలి సబ్ డివిజన్ పరిధిలో ఏప్రిల్ 1 నుండి 30వ తేదీ వరకు పోలీస్ యాక్ట్‌లోని సెక్షన్ 30, 31ను అమలు చేస్తున్నట్లు పాతపట్నం సీఐ ఎన్.సన్యాసినాయుడు ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. డిఎస్పీ ఉత్తర్వుల మేరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని ఆయన పేర్కొ న్నారు. డీఎస్పీ ముందస్తు అనుమతి లేకుండా నియోజకవర్గ పరిధిలో ఎటువంటి ర్యాలీలు, బహిరంగ సభలు, ధర్నాలు లేదా నిరసన కార్యక్రమాలు నిర్వహించకూడదని సూచించారు. నలుగురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడటంపై ఆంక్షలు విధించారు. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించి అనుమతి లేకుండా కార్యక్రమాలు చేపట్టిన వారిపై సెక్షన్ 30, 31 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పాతపట్నం పోలీస్ సర్కిల్ పరిధిలోని ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పూజిత కుటుంబ సభ్యులకు పరామర్శ



పాతపట్నం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఇటీవల మెట్లపై నుండి జారిపడి మరణించిన ఏడవ తరగతి విద్యార్థిని చింతల పూజిత కుటుంబాన్ని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు శుక్రవారం పరామర్శించారు. కమిషన్ ఛైర్మన్ వేటుకూరి సూర్యనారాయణ రాజు ఆదేశాల మేరకు కమీషన్ సభ్యులు జి.సూర్యనారాయణ, సిహెచ్.మధుసూదనరావు, డాక్టర్ పి.నాగమానస కలిసి కోటబొమ్మాళిలోని పూజిత నివాసానికి వెళ్లి ఆమె తల్లిదండ్రులను ఓదార్చారు. అనంతరం పాతపట్నంలోని గురుకుల పాఠశాలను కమిషన్ సభ్యులు సందర్శించారు. అక్కడ సిబ్బందిని, విద్యార్థులను అడిగి ప్రమాదం జరిగిన తీరును విచారించారు. పాఠశాలలోని వసతులు, భద్రతా ప్రమాణాలను పరిశీలించిన కమిషన్ సభ్యులు యాజమాన్యం తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పాఠశాలలో పారిశుధ్యం అత్యంత అధ్వానంగా ఉందని సభ్యులు మండిపడ్డారు. డార్మిటరీలలో పావురాలు ఉండటం, కిటికీలు ధూళి మరియు పావురాల రెట్టలతో నిండి ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భవనం స్లాబ్ పెచ్చులు ఊడిపోతూ ప్రమాదకరంగా ఉందని, చాలా ఏళ్లుగా వైట్ వాష్ వేయకపోవడంతో గోడలు వికృతంగా ఉన్నాయని గుర్తించారు. మెనూ ప్రకారం ఆహారం సరఫరా కావడం లేదని వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గురుకుల పాఠశాల నిర్వహణపై తీవ్రంగా స్పందించిన కమిషన్ సభ్యులు తక్షణమే మెరుగైన భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. సందర్శనలో మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి కె.వి రమణ, జిల్లా బాలల రక్షణ అధికారి ఎం మల్లేశ్వరరావు మరియు ఐసీడీఎస్ సిడిపిఓలు, ఎస్ఐ కె మధుసూదనరావు, ఇతర సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సనాతన ధర్మం ఆచరించే దేశం ఒక్క భారతదేశమే



కంచిలి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : భారతదేశంలో ఐక్యతగా ఉమ్మడి కుటుంబంతో ఉండి హిందూ జనాభా పెరుగుదల కోసం సనాతన ధర్మం ఆచరించే ఒకే దేశం భారత్. దీని కోసం గుజరాత్ రాష్ట్ర సోమనాథ్ ఆలయం నుండి మాతా సుమణి పూరీ పాదయాత్రను తేదీ 23-08-2024 ప్రారంభించబడింది. 11 రాష్ట్రాలు గుండా పాదయాత్ర చేసుకుంటూ శుక్రవారం హైవే దగ్గరకు చేరుకున్నారు. మాతాజీ జట్టు సభ్యులు కంచిలి రాష్ట్రీయ స్వయం సేవక్ ఆర్ఎస్ఎస్ జట్టు ఆహ్వానం మేరకు రాత్రి వూనా శ్రీకాంత్ ఇంటిలో ఉండి తెల్లవారుజామున 4 గంటలు పాదయాత్ర తిరిగి ప్రారంభిస్తారు.

4-4pg9.qxd:4-4pg9.qxd 1/1/02 6:24 AM Page 1



# మగువ మెచ్చే స్టైల్స్

ఫ్యాషన్ ఫ్యాషన్



రంగుల్లో పవర్ కలర్గా బోల్డ్ మెజెంటాదే హడావుడి, దుస్తులు, అల్లికలు, యాక్సెసరీల్లో ఇది ఎక్కువగా పెరిగింది. దీనికి భిన్నంగా జెన్జీ అమ్మాయిలు మరో పక్క సాఫ్ట్ పింక్, బ్లష్ పింక్, డస్టేరోజ్, మిలీనియల్ పింక్లను తెగ మెచ్చేస్తున్నారు. ఇవి వైవిధ్యంగా కనిపించేలా చేస్తాయనీ, తాజా అనుభూతిని పొందేలా చేస్తుంది. రన్వేల పైనా మెరుస్తున్నాయి. మినిమల్, మాగ్జిమలిస్ట్ స్టైల్స్ వాటికీ ఇవి చక్కగా సరిపోవడంతో వీటికే మా ఓటూ అంటున్నారు. నిజానికి ఇవి ఫ్యాషన్ రన్వేల మీదే ఎక్కువ కనిపించినా... తెలుపు, గ్రే, నీవీ రంగులతో కలగలిసి కొత్త లుక్ని తెస్తున్నాయి. స్లిప్ డ్రెస్‌లు, గౌనులు, టైలర్డ్ సూట్స్, మ్యాక్సీ డ్రెస్‌లు ఇలా నచ్చినవి ఎంపిక చేసుకోవచ్చు. బ్లేజర్స్, కోర్సెట్స్తో మ్యాచ్ చేసుకోవచ్చు. వీటిని ఆఫ్ షోల్డర్, రఫెల్డ్, హాల్టర్ నెక్స్ వంటి వాటితో పెయిర్ చేసుకోవచ్చు.



# అత్యుత్తమ విద్యా విధానాల అధ్యయం కోసం..



ఫిన్లాండ్ విద్యా విధా నాన్ని అధ్యయనం (ఎక్స్ పోజర్ విజిట్) చేసేందుకు వెళుతున్న బృందంలో హైదరా బాద్ జిల్లా నుండి చార్మినార్ జోన్ చాదర్‌ఘాట్ న్యూ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల గణితశాస్త్ర ఉపాధ్యాయు రాలు వుమ్మాజి పద్మప్రియ ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా **28** మంది ఉపాధ్యాయులను ఎంపిక చేయగా వారిలో హైదరాబాద్ జిల్లా నుండి పద్మప్రియ ఉన్నారు.

ఫిన్లాండ్‌లో 2026, ఏప్రిల్ 20 నుండి 24 వరకు పర్యటించ నున్నారు. ప్రపంచ వ్యాప్తంగా అత్యుత్తమ విద్యా విధానాలను అధ్య యనం చేసేందుకు ఫిన్లాండ్, సింగపూర్, వియత్నాం, జపాన్ దేశాలకు ఉపాధ్యాయులు, విద్యాశాఖ ఉన్నతాది. కారులు కలిసి నాలుగు బృందాలుగా వెళుతున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ జిల్లా నుండి నిష్ణాతు లైన ముగ్గురు ఉపాధ్యాయు లను ఎంపిక చేశారు. అందులో పద్మప్రియ ఒకరు.



**పద్మప్రియ నేపథ్యం...** పుట్టింటివాళ్లు, మెట్టినింటి వాళ్లది నల్లగొండ జిల్లా. అయితే హైదరాబాద్‌లో పుట్టి పెరిగింది. కర్మన్‌ఘాట్, భాగ్యనగర్‌కాలనీలో నివాసం ఉండే వి.పద్మప్రియ బాల్యం నుండి చదువులో ప్రతిభ చూపేది. డిగ్రీలో అప్షనల్స్‌గా మ్యాథ్స్, అప్లయిడ్ మ్యాథ్స్, స్టాటిక్స్ తీసుకున్నారు. ఎం.ఎస్సీ, ఎంఈడి చదువుకున్నారు. మలక్‌పేట్ ప్రభుత్వ నెహ్రూ మెమోరియల్ పాఠశాలలో గణితశాస్త్ర ఉపాధ్యాయురాలిగా ఎన్నో ప్రయోగాలు చేశారు. విద్యార్థులకు గణితం సులభంగా అర్థమైయ్యేందుకు, గణితంపై ఉన్న భయం పోగొట్టేందుకు క్రీడా పద్ధతిలో బోధించి జవాబులు రాబట్టే వారు. భారత ప్రభుత్వం సౌజన్యంతో 2016లో నాలుగు వారాలు అమెరికాలో పర్యటించి అక్కడి తరగతిగదిలో జరుగుతున్న విద్యాబోధనను అధ్యయ నం చేశారు. ఆ విద్యార్థులకు పాఠాలు చెప్పారు. 80 దేశాలకు చెందిన టీచర్లతో ముఖాముఖి అయ్యారు. అనంతరం ప్రభుత్వ నెహ్రూ స్మారక పాఠశాల విద్యార్థులతో అమెరికా టోటోకెట్ వాలె స్కూల్ విద్యార్థులను వెబినార్, స్కైప్ సెషన్స్‌తో అనుసంధానిం చారు. ఇందులో రష్యా, ఫిలి పిన్స్, ఇంగ్లాడ్, జాంబియా దేశాలకు చెందిన విద్యార్థులు భాగస్వామ్యమై య్యారు. ప్రభుత్వ నెహ్రూ మెమోరియల్ పాఠశాల విద్యార్థులు, రిచర్డ్‌సన్ హై స్కూల్ విద్యార్థులు కలిసి తక్కువ ఖర్చుతో సోలార్ మొబైల్ ఛార్జర్‌ను డిజైన్ చేశారు. 2017-23 వరకు అమెరికాకు చెందిన ఏడుగురు ఉపాధ్యాయులతో కలిసి 10 రోజులు హైదరాబాద్ జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలలో చదువు కుంటున్న విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఇందులో అమెరికా మాజీ అధ్యక్షులు బరాక్ ఒబామా నుండి జాతీయ అవార్డు గ్రహీత, స్టెమ్ టీచర్ జెన్నీఫర్ నాఫ్‌సింగర్ (సైన్స్ టెక్నాలజీ ఇంజనీరింగ్ మ్యాథ మెటక్స్-రోబోటిక్స్) ఉన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగిన సెమినార్లు, కాన్ఫరెన్స్‌లకు దాదాపు 20 వరకు పరిశోధనా పత్రాలను సమర్పించారు. ఐఎఫ్‌పి (ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్) డిజైన్ చేసి ఎస్‌ఈఆర్‌టికి అందజేశారు. విద్యార్థులకు తేలికగా అర్థమైయ్యే టట్లు పాఠాలు చెబుతున్నారు. అప్పటి భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నుండి వర్చువల్‌గా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించారు.

## ఆలూ బటర్ శాండ్‌విచ్,



బంగాళదుంపలు 2, సన్నగా తరిగిన ఉల్లి, టొమాటో, గ్రీన్ క్యాప్సి కం 2 టేబుల్‌స్పూన్ల చొప్పున, ఉడికించిన స్వీట్‌కార్న్, రెడ్‌ఛిల్లీ సాస్ టేబుల్‌స్పూన్ చొప్పున, నిమ్మరసం దీని చెంచా, బ్రెడ్ కొత్తిమీర తరువాయి చారెడు, ఉప్పు, రుచికి సరిపడా, ఉప్పు1 రుచికి సరిపడా కారప్పూస, టొమాటో సాస్ 2 చెంచాల చొప్పున అవసరమవుతాయి. ఎలా చేయాలంటే.. బంగాళదుంపలను ఊడికి మెత్తగా చిదమాలి. అందులో తరిగిన ఉల్లి, టొమాటో, గ్రీన్ క్యాప్సికం, స్వీట్‌కార్న్, కొత్తిమీర తరు ఉప్పు, రెండు చెంచాల వెన్న, రెడ్‌ఛిల్లీ సాస్, నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఒక బ్రెడ్‌తో నాలు త్రిభుజాలు వచ్చేలా ఒక మూల నుంచి మరో మూలకు క్రాస్ కట్ చేయాలి. ఒక స్లైస్ మీద చెంచా బంగాళదుంపల మిశ్రమం రాసి.. రెండో స్లైస్తో కప్పేయాలి. ప్యాన్‌లో వెన్న వేదయ్యాక. స్టఫ్ చేసిన శాండ్విచెస్ ను పరిచినట్లు పెట్టి.. వాటి మీద కూడా కాస్త వెన్న వేసి వేయించాలి. లేత గోధుమరంగులోకి మారాక.. తిరగేసి అటు కూడా కాల్చాలి. అన్నీ అయ్యాక టొమాటో సాస్లో ముంచి.. సన్న కారప్పూస అద్దుకుని తింటే వారెవా అనిపిస్తుంది.

## స్వార్థం వదిలిపెట్టాలని..

బాల్యంలో కన్నయ్య చేసిన అల్లరి పనులను భాగవతం దశమస్కంధంలో రమణీయంగా వివరించాడు పోతన నల్లనయ్య కొంటెతనం భరించలేక గోపికలు యశోద దగ్గర మొర పెట్టుకున్నారు. అయితే లీలామానుష రూపుడైన శ్రీకృష్ణ పరంధామ ఏం చేసినా ఒక అర్థం పరమార్థం ఉంటాయి. యశోదమ్మా! మా ఇళ్లలోని కుండల్లో చక్కగా కాకిన పాలను నీ బిడ్డ తోటి పిల్లలకు తాగబోశాడు. మిగిలిన కడవలను పగలగొట్టేశాడు. ఆ బుడతడికి అసలు భయభక్తులు ఉన్నాయా లేవా? అంటున్నారు గోపికలు. నిజానికి ఆశే మనిషి దుఃఖానికి ప్రధాన కారణం. అవసరంలో ఉన్నవారికి సాయం చేయకుండా అంతా తనకే కావాలని పోగేసుకోవడం మొదలు పెడితే అది ఆగదు. అక్కడి నుంచే స్వార్థం, ద్వేషం, ఆరాటం, అసహనం మొదలవుతాయి. అంతిమంగా అవి మనిషిని పతనావస్థకూ తీసుకెళ్తాయి. అందుకే, మన వద్ద అవసరానికి మించి ఉన్నదాన్ని పదుగురితో పంచుకుంటూ మానవీయతతో బతకాలని తెలియజెప్పడం శ్రీకృష్ణుడి బాల్యక్రీడల వెనకున్న పరమార్థం. పరుల మేలు గురించి ఆలోచించని మనిషి జన్మకు సార్థకత లేదని వివరించడమే కుండలను పగలగొట్టడంలోని గూడార్థం.



## ఆరోగ్య భాగ్యం

# వేసవిలో కొబ్బరి నీరు

కొబ్బరి నీరు కొబ్బరి నీరు అనేది కొబ్బరి కాయల లోపల కన్పించే ఒక ద్రవం. ఇవి పారదర్శకంగా మరియు స్పష్టంగా ఉండే ఒక సహజమైన రిఫ్రెష్‌మెంట్ పానీయం ఇది తీపి మరియు వగరు రుచిని కల్గి ఉంటుంది. వేసవిలో తక్షణ శక్తి కోసం ఉదయం పూట ఖాళీ కడుపుతో త్రాగడం చాలా మంచిది. ఎందుకంటే వేసవిలో శరీరం త్వరగా నీరు కోల్పోవడం వల్ల డీహైడ్రేషన్ ఏర్పడే అవకాశం ఉంది. అందుకే వేసవిలో ఉదయాన్నే పరగడుపున కాఫీలు, టీలు కాకుండా కొబ్బరి నీరు తీసుకోవడం వల్ల శరీరం త్వరగా హైడ్రేట్ అవుతుంది. ఇది జీర్ణవ్యవస్థని వేల్కొలపడానికి సహాయపడే నేచురల్‌ప్రొడక్ట్. ఇది రొసోటోనిక్ న్డ్రింక్ అని చెప్పవచ్చు. కొబ్బరి నీరు కణాల హైడ్రేషన్‌ని ప్రోత్సహిస్తుంది. ఇది ఆక్సిజన్ పోషకాల శరీరమంతా సమర్థవంతంగా సరఫరా కావడంలో సహాయపడడం వల్ల అలసట తగ్గి తక్షణ శక్తిని ప్రసాదిస్తుంది. సహాయపడడం వల్ల అలసట తగ్గి తక్షణ శక్తిని ప్రసాదిస్తుంది. సహాయపడడం వల్ల అలసట తగ్గి తక్షణ శక్తిని ప్రసాదిస్తుంది దీంతో చక్కటి సమతుల్య ఆహారాన్ని ఎంచుకునే వీలు ఉంటుంది. దీంతో చక్కటి సమతుల్య ఆహారాన్ని ఎంచుకునే వీలు ఉంటుంది. ఇతర శీతల పానీయాల కన్నా కొబ్బరినీరు. వేసవిలో ఎంతో ఆరోగ్యపరంగా మేలు చేస్తుంది. అయితే దాన్ని సరైన హైజీ "(పరిశుభ్రతతో) త్రాగడం చాలా ముఖ్యం. కొబ్బరి నీటిలో 94% నీరు సహజ మైన ఎలక్ట్రోలైట్స్ విటమిన్స్ ఒక గ్లాసు కొబ్బరి నీటిలో 60% ఉండడం వల్ల ఇది ప్రకృతిలో దొరికే ఒక అద్భుతమైన హెల్త్ డ్రింక్ దీన్ని చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ళ వరకు అందరికి సురక్షితం. త్రాగే నేఉరల్ స్పోర్ట్స్ డ్రింక్‌ని చెప్పక వచ్చు. ఇది శరీరంలో కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్‌ని తిరిగే నింపే రియల్ ఓఆర్‌ఎస్ ఫ్లూయిడ్. ఇది శరీరానికి ఇది వనరుగా పనిచేయడం వల్ల పిల్లలకి వేసవి సమస్యలతో బాధపడేవారికిది చాలా సేఫ్. శరీరానాకి అమృతం లాంటిదని చెప్పవచ్చు. ఇది వేడిని తగ్గిస్తుంది. ఇది కీలకమైన హైడ్రేటేడ్ న్ద్రవపదార్థం.

- కొబ్బరి నీళ్లలోని పొటాషియం రక్తనాళాల్ని రిలాక్స్ చేసి రక్తపోటుని నియంత్రిస్తుంది. దీనిలో ఉండే మెగ్నీషియం గుండె కొట్టుకోవడాన్ని రెగ్యులేట్ చేస్తుంది. గుండె ఆరోగ్యానికి సూపర్ పానీయం కొబ్బరి నీళ్ళు అని చెప్పవచ్చు.
- కొబ్బరి నీటిలోని 'సి' విటమిన్ వల్ల సిట్రేట్ లెవల్స్ పెరగడం వల్ల కిడ్నీ స్టోన్స్ ఏర్పడవు.. అంతే గాకుండా కిడ్నీల్ని డీటాక్సిఫి. కేషన్ చేస్తాయి. దీనిలోని ఫైబర్ వల్ల త్వరగా పట్ట నిండిన ఫీలింగ్ రావడం వల్ల త్వరగా ఆకలి కాదు. సులువుగా బరువు కూడా తగ్గుతారు.
- దీనిలోని సైటోకినిన్స్ అనే హార్మోన్స్ వల్ల చర్మంలోని కణాలు నూతన ఉత్తేజాన్ని పొందడం వల్ల చర్మంపై ముడతలు, పొక్కులు తగ్గి అంటీ ఏజింగ్ ఎఫెక్ట్స్‌ని కల్గిస్తాయి.
- అంతే గాకుండా దీనిలోని పొటాషియం, ఐరన్ లెవల్స్ వల్ల రక్తహీనత తగ్గి జుట్టు బలంగా పెరిగి జుట్టు సౌందర్యాని మెరుగుపరుస్తుంది.
- తాజా కొబ్బరి నీళ్ళలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ కాబట్టి డయాబెటిక్స్ అప్పుడప్పుడూ మితంగా తీసుకోవాలి.



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

# 'రాకాస' హాయిగా నవ్వుకునే సినిమా



ఫ్యామిలీ అంతా కలిసి చూసి హాయిగా నవ్వుకునేలా, ఎంటర్టైన్ అయ్యేలా మా 'రాకాస' ఉంటుంది.. ప్రీ రిలీజ్ మ్యాడ్‌నెస్‌లో నిహారిక కొణిదెలనిహారిక కొణిదెల జీ స్టూడి యోస్ సమర్పణలో పింక్ ఎలి ఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి రాకాస చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీకి మానస శర్మ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించారు. నిహారిక కొణిదెల మాట్లాడుతూ..రాకాస కోసం షూటింగ్ చేసిన దాని కంటే ప్రమోషన్స్ మీద ఎక్కువగా ఫోకస్ పెట్టాం. మేం మంచి సినిమాని తీశాం. మేం తీసిన మూవీని జనాల వరకు తీసుకెళ్లాలని ఫిక్స్ అయ్యాం. అందుకే ఈ రేంజ్‌లో ప్రమోషన్స్ చేస్తున్నాం. సంగీత్ శోభన్ మాట్లాడుతూ .... రాకాస గురించి రామ్ చరణ్ గారు చాలా గొప్పగా మాట్లా డారు. రామ్ చరణ్ గారిని కలుస్తున్నాం అని నిహారిక గారు చెప్పినప్పుడు నమ్మలేదు. నాతో ప్రాంక్ చేస్తున్నారేమో అని అనుకున్నాను. మానస శర్మ మాట్లాడుతూ ....రాకాసలో కథ చాలా కొత్తగా ఉంటుంది. చిన్న పిల్లలను ఎక్కువగా ఆకట్టుకుంటుంది. మన జానపదాలు, కల్చర్ అనేవి ఈ తరానికి అర్థమయ్యేలా, నచ్చేలా ఈ మూవీని తీశాం. నయన్ సారిక మాట్లాడుతూ ....'పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ నాకు హోం బ్యానర్‌లాంటిది. నిహారిక గారు తీసిన వెబ్ సిరీస్‌తోనే నా జర్నీ ప్రారంభమైంది. మానసతో నాకు ఇది రెండో ప్రాజెక్ట్. రాకాస్త నా కెరీర్‌లో స్పెషల్‌గా నిలుస్తుంది.

# సాయి దుర్గా తేజ # SDT19 అనౌన్స్‌మెంట్



మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గా తేజ్, సుజిత్ సందీప్, సాహు గారపాటి, షైన్ స్క్రీన్స్ # SDT19 అనౌన్స్‌మెంట్ మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ శీదీగ19 ఊహకు అందని స్థాయిలో రూపొందుతోంది. గ్రాండ్ స్కేల్ లో తెరకెక్కనున్న ఈ చిత్రం అనౌన్స్మెంట్ సినీ ప్రియుల్లో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. # SDT19 సాయి దుర్గ తేజ్ కెరీర్‌లో ఒక పవర్ ఫుల్ ఫేజ్ కి నాంది పలుకుతోంది. విభిన్నమైన కథలతో ముందుకు సాగుతున్న ఆయన "యుగాలుగా బయటకు రాని రహస్యాలు, ఊహకు అందని శక్తుల్తు చుట్టూ తిరిగే ప్రపంచంలోకి అడుగుపెడుతున్నట్టు ఫస్ట్ పోస్టర్ సూచిస్తోంది. దర్శక ద్వయం సుజిత్ సందీప్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. వీరు"క" సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. # SDT19తో వీరి విజన్ మరింత విస్తరించబోతోందని స్పష్టంగా కనిపిస్తోంది. మిథిక్ సైఫై (Mythic Sci-fi) నేపథ్యంలో హైఆక్టేన్ కథనాన్ని మిళితం చేస్తూ, గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించడానికి సిద్ధమవుతున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్‌ను సాహు గారపాటి తన షైన్ స్క్రీన్స్ బ్యానర్‌లో నిర్మిస్తున్నారు. వరుస విజయాలతో దూసుకుపోతున్న ఈ నిర్మాణ సంస్థ, మరోసారి ఒక డిఫరెంట్, అంబిషస్ కాన్సెప్ట్‌తో ముందుకు వస్తోంది. పోస్టర్‌లో ఒక యోధుడు విస్తారమైన ఆకాశ గోళాల ముందు నిలబడి ఉండటం, కథ స్కేల్, విజువల్ గ్రాండ్యూర్, విజన్ చూపిస్తోంది. బలమైన క్రియేటివ్ విజన్, పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్, సక్సెస్ ఫుల్ నిర్మాణ సంస్థ.. అన్నీ కలిసిన ఈ చిత్రం, బిగ్ కాన్వాస్ పై గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబో తుంది.

# తెర

## రాముని పాత్రలో రణబీర్ కపూర్



వీరులు పుట్టకముందే.. రామ ఉన్నాడు నితేష్ తివారీ దర్శకత్వంలో, రెండు భాగాలుగా వస్తున్న నమిత్ మల్హోత్రా రామాయణ రామ పాత్రలో నటిస్తున్న రణబీర్ కపూర్ ఫస్ట్ గ్లింప్స్ లాంచ్. ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, ఎనిమిది సార్లు అకాడమీ అవార్డు గెలుచుకున్న ప్రొడక్షన్, విజువల్ ఎఫెక్ట్స్ స్టూడియో DNEG , యష్ యొక్క మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సహకారంతో నిర్మించారు. ఏప్రిల్ 2, 2026 : రామాయణ తన అత్యంత ముఖ్యమైన అధ్యాయాన్ని ఆవిష్కరిం చింది. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మక"మైన చిత్ర నిర్మాణాలలో ఒకటైన రామా యణం వెనుక ఉన్న నిర్మాత, ఫిలిం మేకర్ నమిత్ మల్హోత్రా, కథనంలో అత్యంత చిరస్థాయిగా నిలిచిపోయే పాత్రలలో ఒకటైన 'రామ'ని ఒక ప్రత్యేక టీజర్ ద్వారా పరిచయం చేస్తున్నారు. ఒక ప్రపంచ ఘట్టం: ప్రపంచవ్యాప్తంగా అంతే వైభవంతో విడుదలైన"రామ్ణ టీజర్, 5,000 సంవత్సరాలకు పైగా నిలిచివున్న ఒక కథానాయకుడిపై ప్రపంచ దృష్టిని కేంద్రీకరిస్తూ, ప్రపంచ ప్రేక్షకులకు ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలుస్తుంది.

# 'సత్య ఈజ్ నాట్ జెట్లీ' సాంగ్ రిలీజ్



జెట్లీ నుంచి 'సత్య ఈజ్ నాట్ జెట్లీ' ప్రమోషనల్ సాంగ్ రిలీజ్ అన్ స్టాపబుల్ డ్యాన్స్ స్వాగర్ తో అలరించిన సత్య టాలీవుడ్ ఫేవరేట్ ద్వయం సత్య, దర్శకుడు రితేష్ రానా 'జెట్లీ'తో అలరించబోతున్నారు. క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ) హేమలత పెద్దామల్లు నిర్మించిన ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ సమర్పిస్తోంది. మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా కథానాయికగా తెలుగు చిత్రసీమలో అరంగేట్రం చేస్తున్నారు. ఇప్పటికే ఆకట్టుకునే ఫస్ట్‌లుక్ పోస్టర్‌లు, ఒక ఫన్ గ్లింప్స్ తో బజ్ క్రియేట్ చేసిన మేకర్స్, ఇప్పుడు సత్య ఈజ్ నాట్ జెట్లీ అనే ప్రమోషనల్ సాంగ్‌ను విడుదల చేశారు. కాల భైరవ సంగీతంలో వచ్చిన ఈ ట్రాక్ ప్లే ఫుల్ ఎలక్ట్రానిక్ పల్స్‌తో ప్రారంభమై, క్రమంగా బాస్ హెవీ బీట్స్‌తో ఉత్సాహంగా మారింది. లిరిసిస్ట్ సాయి సోమయాజులు తన ప్రత్యేక స్టైల్‌తో సత్యఅన్‌ప్రెడిక్టబుల్ పర్సనాలిటీని చమత్కారంగా ప్రతిబింబించే లైన్స్ రాశారు. శ్రావణ భార్గవి తన ఎనర్జిటిక్ వాయిస్‌తో మరింత ఉత్సాహంగా మలిచారు. కొరియోగ్రాఫర్ విజయ్ పోలాకి రూపొందిం చిన స్టెప్స్ పాట అలరించాయి. కలర్ ఫుల్ సెట్స్ ఈ పాటకి మరింత ఆకర్షణను తీసుకు వచ్చాయి. అసలు హైలైట్ మాత్రం సత్యే. ఈ పాటలో అతను చూపించిన డాన్స్ మూవ్స్ ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తాయి. కేవలం కామెడీ యాక్టర్ మాత్రమే కాకుండా, అద్భుతమైన రిథమ్ ఉన్న డాన్సర్ గా ఆకట్టుకున్నారు. రియా సింఘా కూడా తన గ్లామర్‌తో పాటు స్టైలిష్ మూవ్స్‌తో అలరించింది. ఈ ప్రమోషనల్ సాంగ్ ఒక స్పార్క్ ప్లగ్ లా పనిచేస్తూ సినిమాపై అంచనాలను పెంచుతుంది.

# 'కటాలన్'కు రవి బస్రూర్ మ్యూజిక్



క్యూబ్స్ ఎంటర్‌టైనె "మెంట్స్ 'కటాలన్"కు సలార్, కేజీఎఫ్, మార్కో ఫేం రవి బస్రూర్ మ్యూజిక్ కేజీఎఫ్, మార్కో వంటి సినిమాలతో దక్షిణ భారతంలో సంచలనంగా మారిన రవి బస్రూర్, మరోసారి తన సంగీతంతో మ్యూజికల్ సంచలనం సృష్టించడానికి రెడీ అయ్యారు. క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై షరీఫ్ మహమ్మద్ నిర్మిస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్"కటాలన్" కోసం ఆయనను సంగీత దర్శకుడిగా తీసుకున్నారు. పాన్‌ఇండియా స్థాయిలో ప్లాన్ చేసిన ఈ చిత్రం మే 14న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. మలయాళ సినీ చరిత్రలోనే అతిపెద్ద విడుదలల్లో ఒకటిగా ఇది నిలవనుందని భావిస్తు న్నారు. కేజీఎఫ్ 1, కేజీఎఫ్ 2, సలార్, మార్కో వంటి సినిమాల్లో తన పవర్‌ఫుల్ సాంగ్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో గుర్తింపు పొందిన రవి బస్రూర్, మళ్లీ మలయాళంలోకి వస్తూ థియేటర్లలో ఉత్కంఠభరిత మైన అనుభవాన్ని ఇవ్వబోతున్నారు. భారీ యాక్షన్‌తో పాటు ఆయన ప్రత్యేకమైన సంగీతం "కటాలన్"పై అంచనాలను మరింత పెంచింది. ఈ చిత్రం పూర్తి స్థాయి మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపుదిద్దుకుం టోంది. విజువల్స్, యాక్షన్, సంగీతం అన్నీ కలిపి అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టు ఉండేలా రూపొంది స్తున్నారు. కథను జోబీ వర్గీస్, పాల్ జార్జ్, జెరో జేకబ్ రాయగా, సంభాషణల ఎఉన్ని ఆర్ అందిం చారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను అందుకుంది. ఇందులో చూపించిన యాక్షన్ సన్నివేశాలు మలయాళ సినిమాల్లో ఇప్పటివరకు చూడని విధంగా ఉండబోతున్నాయి.

# అడివి శేష్ 'డెకాయిట్' సెన్సార్ పూర్తి



బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్లతో అలరిస్తున్న అడివి శేష్ ఏప్రిల్ 10న థియేటర్లలోకి రాబోతున్న పాన్‌ఇండియా యాక్షన్ రొమాంటిక్ థ్రిల్లర్ 'డెకాయిట్' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రంతో షానియల్ డియో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శేష్ సరసన మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించారు. అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రంలో శేష్ తొలిసారిగా మాస్, రగ్గడ్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్‌లో కొనసాగుతున్నాయి. పోస్టర్లు, గ్లింప్స్, టీజర్, అలాగే"రుబార్ణు చిచ్చుబుడ్డి పాటలు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన పొందుతూ సినిమాపైభారీ అంచనాలు నెలకొల్పాయి. ట్రూ బైలింగ్వల్ ప్రాజెక్ట్‌గా తెలుగు, హిందీ భాషల్లో ఒకేసారి రూపొందుతున్న ఈ చిత్రం తాజాగా రెండు భాషల్లో సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డ్ ఈ చిత్రానికి యూ/ ఏ సర్టిఫికేట్ ఇచ్చింది. సినిమా అద్భుతంగా వుందని సెన్సార్ సభ్యులు మూవీ టీంని అభినందించారు. అడివి శేష్ ఖిడెకాయిట్ఖి తో డబుల్ హ్యాట్రిక్ కొట్టబోతున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో ఈ చిత్రాన్ని సుప్రియ యార్లగడ్డ నిర్మించగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రానికి భీమ్స్ బ్లాక్ బస్టర్ అల్బమ్ అందించారు. ధనుష్ భాస్కర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. జ్ఞాని నేపథ్య సంగీతం సమకూర్చారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## అరికాతోటలో ఘనంగా గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు



రామభద్రపురం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త : క్రీస్తు సిలువపై మరణం సర్వలోక మానవలకు రక్షణ పాస్టర్ సురేష్ రామభద్రపురం మండలం అరికాతోట గ్రామంలో పరిశుద్ధ ఆలయంలో క్రైస్తువులందరు వేకువ జామున ప్రార్థనా ప్రారంభించిరి. పాస్టర్ సురేష్ పరిశుద్ధ వాక్యం బోదిస్తూ ఈ దినము యేసు క్రీస్తు లోక పాపములను మోసుకొని పోవు దేవుని గొర్రె పిల్లగా బలి అయిన రోజు ఈ గుడ్ ఫ్రైడే . యేసు క్రీస్తు పొందిన శ్రమలు వర్ణనా తీతం. ఒక మహాసముద్రాన్ని సిరంజి ఉపయోగించి సముద్రాన్ని ఖాళీ చేయడం ఎంత అసాధ్యమో, క్రీస్తు శ్రమలను వర్ణించుట అంత కష్టం. ఈ లోకములో ఉన్న అందరూ పాపమనే శాపము నుండి విడిపించబడి నిత్య జీవం పొందుకోవాలని దేవుడే మానవుడిగా ఈ లోకమునకు వచ్చి పరిశుద్ధుడుగా పాపము లేని వాడుగా శిలువపై మరణించారు. లోక పాపమును మోసుకొనిపోవు దేవుని గొర్రె పిల్లగా బలి అయినరోజు ఈ శుభ శుక్రవారం సిలువ పై మరణించారు అని బోధించిరి. ముందుగా చెప్పినట్టు ఆయన సమాధి చేయబడి మూడవ దినమున తిరిగి సమాధి గెలిచి లేచిన రోజు ఈస్టర్ పండుగ. మనమందరం పొందవలసిన తీర్పు ఆయన పొంది ఆయన ఉంది స్థానంలో మనము ఉండులాగున చేసిన త్యాగమే సిలువ త్యాగం.

## అడవుల్లో నిప్పు పెడితే కఠిన చర్యలు : డీఎఫ్‌వో



మక్కువ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: జిల్లా అటవీ అధికారి వారి అదేశాల మేరకు సాలూరు ఎఫ్ ఎస్ ఓ కె.తవిటినాయుడు ఆధ్వర్యంలో మక్కువ సెక్షన్ చెక్క వలస, నంద, దుగ్గేరు బీట్‌లలో పలు గిరిశిఖర గ్రామాలైన సిరివార, మాసిక వలస, చోర, మూనంగి, అడ్డుగూడ జాకరవలస, బంధ మెండంగి, బీరమాసి, నంద, చింతమాల, లొద్ద, కొదమ మొదలైన గ్రామాల్లో విసతృతంగా అడవుల్లో నిప్పు నివారణపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. అడవిలో నిప్పు పెట్టడం వళ్ళ జరిగే, అటవీ, పర్యావరణ, వాణ్యప్రాణి నష్టాలు గురించి క్లుప్తంగా గిరిజనులకు వివరించారు. అనధికారికంగా అడవిలో నిప్పు పెట్టడం, పోడు సాగు చేయడం అనేది అటవీ చట్టం 1967 ప్రకారం నేరమని, శిక్షర్హమని తెలియజేశారు. అటవీ నియమాలు ఉల్లంగించన యడల కేసులు పెడతామని, చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గిరిజనులు గమనించి పోడు చేసుకోవాలని, అడవుల సంరక్షణ మన అందరి బాధ్యత అని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ బి. అవతారం, ఎఫ్ బి ఓ కె. గణపతి మరియు బేస్ కాంప్ సిబ్బంది పాలొన్నారు.

## ప్రవేశ పరీక్షకు హాల్ టిక్కెట్లు : ప్రిన్సిపాల్

కురుపాం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త : స్థానిక ఆదర్శ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంనకు ఈ నెల 12 న జరగనున్న 6వ తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రామ లక్ష్మి తెలిపారు. ఈ పరీక్ష లకు సంబంధించి హాల్ టికెట్లు ఏపీఎంఎస్ ఎ పి సి ఎఫ్ ఎస్ ఎస్ .ఇన్ వెబ్ సైట్ లో పొందుపరిచినట్లు తెలిపారు. విద్యార్థులు తమ క్యాండిడేట్ ఐడి, పుట్టిన తేదీ ఆధారంగా హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకుని పరీక్షకు హాజరు కావాలని ఆమె కోరారు. ఏమైనా సందేహాలు ఉన్న యెడల పాఠశాలను పని వేళలో సంప్రదించవలసినదిగా ఆమె కోరారు. అలాగే ఈ ఫోన్ నెంబర్లకు 9490560488, 9290452055, 76748 58698.సంప్రదించాలని ఆమె కోరారు.

## గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం

కురుపాం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త : గ్రామపంచాయతీలలో సర్పంచ్‌ల పదవీ కాలం గురువారంతో ముగియడంతో ఆ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. శుక్రవారం నుండి మండలంలో గల 23 పంచాయితీలలో తాసిల్దార్, ఎంపీడీవో ,డిప్యూటీ ఎంపీడీవో, ఎంఈఓ, ఐసిడిఎస్ పిఓ, వ్యవసాయ అధికారిలకు శుక్రవారం నుండి ప్రత్యేక అధికారులు గా నియమించారు. నీలకంఠాపురం, మొండెంకల్, రాస్తా కుంటిబాయ్, గ్రామ పంచాయతీలకు ఎంపీడీవో జే ఉమామహేశ్వరకి ప్రత్యేక అధికారిగా బాధ్యతలు అప్పగించారు. అలాగే గుమ్మ, పీలేవిడి, గొటివాడ పంచాయతీలకు తహశీల్దార్ కె. జయను, బియ్యలవలస, వబ్బంగి, జరడ, మర్రిపల్లి పంచాయతీలకు డిప్యూటీ ఎంపిడిఓ రమేష్ కుమార్‌ను, వలసబల్లేరు తిత్తిరి, కిచ్చాడా, పెద్దగొత్తిలి, జి శివడా, ఉదయపురం పంచాయతీలకు మండల విద్యాశాఖ అధికారి ఎన్. సత్యనారాయణ, ఊసకొండ గుమ్మిడిగుడా పంచాయతీలకు వ్యవసాయ అధికారి పువ్వుల నాగేశ్వరరావును, పొడి, ఎగులవాడ పంచాయతీలకు సీడీపీఓ రజినీ దుర్గను, గుజ్జువాయి పంచాయతీలకు ఎంఇఓ 2 ఎన్.రాధకృష్ణను నియమించారు.



## బస్సు షెల్టర్లు నిర్మించాలి

పాచిపెంట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త: ప్రయాణికుల సౌకర్యార్థం కొరకు మండలంలో వివిధ గ్రామాల ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రయాణికులు బస్సులు స్టాప్ వద్ద ప్రయాణికులు సౌకర్యాలకు బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయాలని మండలంలో పలువురు ప్రయాణికులు కోరుతున్నారు. దశాబ్దాల కాలం క్రితం మండలంలో అనేక చోట్ల బస్సు షెల్టర్ నిర్మాణాలు చేసినప్పటికీ కొన్ని గ్రామాల జంక్షన్ వద్ద బస్సు షెల్టర్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడం వలన ప్రయాణికులకు ఇబ్బంది పడుతున్నట్లు పలువురు తెలిపారు. అదేవిధంగా కర్రివలస జంక్షన్ వద్ద బస్సు షెల్టర్లు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. పాచిపెంట బస్టాండ్ వద్ద ఉన్న బస్సు సెంటర్ ఎంపీడీవో ఆఫీస్ జంక్షన్ వద్ద బస్సు షెల్టరతదితరు బస్టాండ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో వర్షాకాలంలో ప్రయాణికులు ఇబ్బందులు గురవుతున్నావని పలువురు వాపోయారు. సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి బస్సు షెల్టర్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని పలువురు కోరుతున్నారు.

## పార్టీలకు అతీతంగా పారదర్శక పాలన : పతివాడ



నెల్లిమర్ల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త : పార్టీలకు అతీతంగా పారదర్శక పాలన అందించామని వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ పేర్కొన్నారు. పంచాయతీ పాలకవర్గం గడువు ముగిసిన నేపథ్యంలో మండలంలో కొండగుంపాం సచివాలయంలో సర్పంచి పతివాడ అప్పన్న ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సత్కార సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్లకు దుశ్శాలువ కప్పి జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. కార్యదర్శి లెంక తౌడు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యనారాయణ, సర్పంచి అప్పన్న మాట్లాడారు. పంచాయతీ పాలనలో పార్టీలు, కులమతాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందించడంతో పాటు, గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. మన గ్రామంలో ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేస్తామని అనంతరం గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తామని చెప్పారు. రేపు రాబోయే పాలకవర్గం కూడా రాజకీయాలకు అతీతంగా పాలన సాగించి గ్రామాభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. పాలనా కాలంలో సహకరించిన వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, ప్రజలు, సచివాలయ సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి లెంక తౌడుతో పాటు పారిశుధ్య కార్మికులకు పాలకవర్గం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు, తదితరులు పాల్గొన్నారు.



## బాడంగిలో ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

బాడంగి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : విశాఖ అగ్రపీఠం బాడంగి గురుమండలం గుడ్ ఫ్రైడే సందర్భంగా ముగడ క్రైస్తవ దివ్య బాల యేసు దేవాలయం నుంచి చుట్టూ ప్రక్కల ఉన్న అన్ని గ్రామాల వారు ముగడ గ్రామం నుంచి పాదయాత్ర గా ఏసుక్రీస్తు పడిన శ్రమలను స్లీవ మార్గం ద్వారా 14స్థలాలును జపిస్తూ బాడంగి యేసు తిరిగి హృదయ దేవాలయం వద్దకు భక్తి శ్రద్ధలతో చేరిన తర్వాత దేవాలయం లో పూజ్య గురువులు రెవరెండ్ ఫాదర్ సురేష్ గారు గుడ్ ఫ్రైడే గురించి క్రైస్తవ సహోదరులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో విచారణలో ఉన్న ఉపదేశి మాష్టారులు సోదర మాల దీక్ష వేసిన సోదరలు మరియు క్రైస్తవ బిడ్డలందరూ కూడా భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ను ఘనంగా కొని రావడం జరిగింది.

## ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు : జీవీరావు



వేపాడ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త: ప్రయాణికుల కోసం ఆర్టీసీ సంస్థ మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని శృంగవరపుకోట డిపో ఆర్ఎం జివి రావు తెలిపారు. వేపాడ మండల కేంద్రంలో నిర్మించిన ఆర్టీసీ ప్రయాణికుల విశ్రాంతి భవనంలో జిల్లా ఆర్టీసీ అధికారుల ఆదేశాల మేరకు ఎస్ కోట డిపో యాజమాన్యం ప్రయాణికులు వేచి ఉండుటకు అవసరమైన బెంచీలను శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే సామాజిక కార్యకర్త రిక్కి అప్పారావు విజ్ఞప్తి మేరకు క్రాంతి భవనానికి మెరుగులు దిద్ది విశ్రాంత భవనం చుట్టూ మొక్కలు నాటి పరిశుభ్రంగా ఉండే విధంగా రెండు మూడు రోజుల్లో తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ కోట ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## యథావిధిగా ఎన్టీఆర్ వైద్యసేవలు




పార్వతీపురం, ఏప్రిల్ 3, ప్రభాత వార్త: జిల్లాలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలు నిరాటంకంగా కొనసాగుతాయని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా మేనేజర్ దూబ రాంబాబు అన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో పేదలకు, గర్భిణీలకు ఇబ్బంది లేకుండా చేయాలనే ఉద్దేశంతో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలను కొనసాగిస్తున్నాము అని అన్నారు. మన్యం జిల్లాలో మొత్తం 45 హాస్పిటల్స్ వరకు ఎన్టీఆర్ వైద్య సేవలు అందిస్తున్నాయని, ఇందులో 6 ప్రైవేట్ నెట్వర్క్ హాస్పిటల్ కాగా 39 ప్రభుత్వ సంబంధ హాస్పిటల్స్ ఉన్నాయని అన్నారు. సమ్మెతో సంబంధం లేకుండా నిరాటంకంగా వీటన్నింటిలో కూడా ఉచిత సేవలను వినియోగించుకోవచ్చని తెలియపరిచారు. వీటిపై ఎవరికైనా ఇటువంటి అనుమానాలు సందేహాలు ఉన్న చరవాణి నెంబర్ 80085 45344కు తెలియపరచగలరు అని తెలియజేశారు.

## ఎంవీజీఆర్‌లో విపత్తు నిర్వహణపై అవగాహన



విజయనగరం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త ఎం.వీ.జీ.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్, ఏ పీ ఎస్ పి 5వ బెటాలియన్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం సహకారంతో శుక్రవారం కళాశాల ప్రాంగణంలో విపత్తు నిర్వహణపై ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. విపత్తు సంసిద్ధత, ప్రతిస్పందన వ్యూహాలు, అత్యవసర పరిస్థితులలో సమాజ భాగస్వామ్యం ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. కార్యక్రమంలో ప్రధాన రిసోర్స్ పర్సన్, ఇన్స్పెక్టర్ ఎస్. చంద్రశేఖర్ మాట్లాడుతూ నేటి ప్రపంచంలో విపత్తు నిర్వహణపై అవగాహన అత్యంత ఆవశ్యకతను అన్నారు. రాష్ట్ర విపత్తు ప్రతి స్పందన దళం (ఎస్.డీ. ఆర్.ఎఫ్) పాత్ర, బాధ్యతలను వివరిస్తూ, అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడటానికి విపత్తు నిర్వహణ నైపుణ్యాలను పొందడంలో యువత భాగస్వామ్యం యొక్క ప్రాము ఖ్యతను వివరించారు. 25 మంది సభ్యుల విపత్తు ప్రతిస్పందన బృందం, ముఖ్యంగా తుఫానులు, వరదల వంటి విపత్తుల సమయంలో ఉపయోగించే వివిధ పరికరాలు పద్ధతులను ప్రదర్శిస్తూ ప్రత్యక్ష ప్రదర్శనలు ఆచరణాత్మక తరగతులను నిర్వహించారు. నదులు, సముద్రాలలో వ్యక్తులను ఎలా రక్షిం చాలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. అలాగే ఉరుములు, మెరుపులు, అగ్నిప్రమాదాలు, భూకంపాలు, రైలు ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యల గురించి వారికి అవగాహన కల్పిం చారు. ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, సీ.పీ.ఆర్ శిక్షణ, ప్రాథమిక శారీరక పరీక్షా పద్ధతులపై ప్రత్యేకంగా దృష్టిసారించారు. ఆర్.ఎస్.ఐ లు జి. శివ ప్రసాద్, భాస్కర రావు, కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్. షణ్ముఖ రావు, డా. జి. ఆంజనేయులు, ఈ.సీ.ఈ ప్రొఫెసర్ ఎం.వీ.జీ.ఆర్ బాలుర హాస్టల్ వార్డెన్; ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు; అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు.

## పోలవరం డ్యామ్ పేరుతో ధనం దోచుకుంటున్నారు



బొబ్బిలి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : అమరావతి రాజధాని పేరుతో పోలవరం డ్యామ్ పేరుతో ఓటమి ప్రభుత్వం ధనం దోచుకుంటున్నారని జిల్లా వైయస్సార్ పార్టీ కన్వీనర్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం బొబ్బిలిలో పంచాయితీ సర్పంచ్ల పదవీకాలం మొన్నటితో ముగియడంతో ఆ సర్పంచులు అందరకు స్థానిక సూర్య రెసిడెన్సిలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. సందర్భంగా బొబ్బిలి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఎస్ వెంకట చినప్పలనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కటై అమరావతి పేరుతో అంతులేని ధనాన్ని దోచుకుంటున్నాయని అభివృద్ధి చేయడంలో వారు ఎక్కడ చూడలేదని అన్నారు. వైయస్సార్సీపి నాయకుడు జగన్మోహన్ రెడ్డి మళ్ళీ అధికారం లోకి వచ్చేవరకు మీరంతా మాజీ సర్పంచులని చూడకుండా ప్రజలలో మనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరచుకొని వైఎస్సార్సీపీ పార్టీని బలోపేతానికి మీ కృషి అవసరం అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏ ఒక్క మంచి పని కూడా లేదని దాన్ని మీరు వెలుగులోనికి తీసుకువచ్చి ప్రజలను చైతన్యవంతుల చేయవలసిన బాధ్యత మీపై ఉందన్నారు. కార్యక్రమంలో బొబ్బిలి నియోజక వర్గ సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీపీలు పాల్గొన్నారు మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ. ఇంటి గోపాలరావు. చోడిగంజి రమేష్ నాయుడు. జిల్లా పార్టీ కార్యదర్శి ఎస్ వేణుగోపాల నాయుడు తమ్మిరెడ్డి దామోదర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ బ్యాంక్ తొలగించడం అన్యాయం



సాలూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : ప్రతిరోజు పేదల ఆకలి తీరుస్తున్న ఆహర కేంద్రం(ఫుడ్ బ్యాంక్) అన్యాయంగా తొలగించడంతో మీకై మేము వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఇప్పిలి దిలీప్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్ర వారం బోసుబొమ్మ సెంటర్లో విలేకరుల ప్రెస్మీట్ ఏర్పాటు చేసి మాట్లాడుతు కొందరు యువకులతో మీకై మేము స్వచ్ఛంద సంస్థగా ఏర్పడి 2021 ఏడాది ఆటో స్టాండ్ లో ఫుడ్ బ్యాంక్ ఏర్పాటు చేశామన్నారు. అలాగే మాకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఈ మధ్యన అది తొలగించడంతో కమీషనర్ ను కలిసి వేరే స్థలంలో ఆహార కేంద్రం ఏర్పాటు చేయాలని కోరామన్నారు. కమీషనర్ మొదటిలో ఒకలాగా ఇప్పుడు ఒటలా మాట్లాడుతున్నారని అలాగే ఫుడ్ బ్యాంక్ ఏర్పాటు చేసిన స్థలం డాక్యుమెంట్స్ ఉన్నాయా అని అనడం బాధాకరమన్నారు. పేదల ఆకలి తీర్చే ఆహార కేంద్రం వేరే స్థలంలో ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సంస్థ సభ్యులు బెవర గణపతి, పసుమర్తి నరేష్, భార్గవ్, వేణు, వసంత కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



దత్తిరాజేరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త: మండలంలోని పెదమానాపురం ఆర్.సి. యం చర్చి వద్ద శుక్రవారం ఎంతో భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రై వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫాదర్ నాగబాబు క్రైస్తవులకు సందేశాన్ని అందించారు క్రీస్తు వ్యాసధారణతో ఆరోజు జరిగిన సంఘటన ఆధారంగా నాటిక రూపంలో పురవీధుల్లో ఊరేగిస్తూ ప్రదర్శన చేస్తూ తమ భక్తిని చాటుకున్నారు. సర్వ మానవాళి పాప పరిహారార్థమై క్రీస్తు సిలువ శ్రమలు అనుభవించి మరణం పొంది ప్రతి మనిషి తోటి మనిషిని ప్రేమించాలని ప్రేమ త్యాగం కలిగి జీవించాలని సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో చుట్టుప్రక్కల ఉన్న అనేక గ్రామాల నుండి వందలాది మంది భక్తులు తరలి వచ్చి ఇందులో పాల్గొన్నారు

## నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చర్యలు : ఎస్ఐ



పాచిపెంట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : వాహనాలు నడిపిన ప్రతి ఒక్కరు మోటార్ వెహికల్ చట్టం ప్రకారం నిబంధనలను పాటించాలని లేనియెడల వారిపై చట్టరీత్యా చర్యలు తప్పు అని పాచిపెంట సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ అర్జున్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలో గల జాతీయ రహదారి పి కొనవలస చెక్పోస్ట్ వద్ద శుక్రవారం వాహనాలు తనిఖీ చేసినట్లు ఎస్సై అర్జున్ స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు మీరి పరిమితికి మించి ప్రయాణికులతో నడిపిన ఆటోలకు, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదులు తప్పవని అన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని వాహందారులకు అవగాహన కల్పించారు.

## బీజేపీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి




రామభద్రపురం, ఏప్రిల్3, ప్రభాత వార్త : భారతీయ జనతాపార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ వర్మ సూచించారు. మ ండల కేంద్రంలో శుక్రవారం పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణా మహా అభియాన్ కార్యక్రమం మండల బీజేపీ అధ్యక్షురాలు మూడడ్ల ఆదిలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. దేశ రక్షణే మొదటి కర్తవ్యంగా భావించి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎన్నో కార్యక్రమాలు విజయవంతం చేస్తున్నారన్నారు. భారతదేశాన్ని ప్రపంచలోనే అగ్రరాజ్యంగా తీర్చిదిద్దడానికి ప్రధానమంత్రి మోడీ శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని, ఇటువంటి తరుణంలో ప్రజలంతా ఆయనకు మద్దతు తెలపాలని కోరారు. అలాగే మాజీ ప్రధాని వాజ్ పేయి హయాంలో ప్రోక్రాన్ అను బాంబులను తయారు చేయించి దేశాన్ని సుస్థిర స్థానంలో నిలబెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలిస్తుందని కితాబిచ్చారు. అలాగే భారతీయ జనతాపార్టీ స్థాపించిన శ్యామ్ ముఖర్జీ దీనదయాల్ ఉ పాధ్యాయ సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వేమకొట్టి గిరిబాబు, బీజేపీ సీనియర్ నాయకులు పెంట స్వామినాయుడు, చెలికాని కేశవ, బాదంపూడి రామనాగలింగేశ్వర శర్మ, తాడ్డి ఈశ్వరరావు, తాడుతూరి వెంకటరావు, ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బ్రాహ్మణ సంఘం సహకారం



చీపురుపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : చీపురుపల్లి పట్టణానికి చెందిన చెందిన అన్నపూర్ణ కాలనీలో నివాసముంటున్న దువ్వూరి సాయి కృష్ణ కుటుంబానికి చీపురుపల్లి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు 13 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పట్టణానికి చెందిన దువ్వూరి సాయికృష్ణ దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతూ కడుపేదరకాన్ని అనుభవిస్తున్న పరిస్థితిని పత్రికల ద్వారా తెలుసుకొని సంఘ సభ్యులు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వెన్నుముక బాధితులకు పిల్లలు ఎవరూ లేకపోవడంతో పాటు సొంతగృహం కూడా లేకపోవడం వలన వైద్య ఖర్చులకు కూడా ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో పత్రికలో వచ్చిన కథనాలకు సంఘ సభ్యులు స్పందించారు. గత మూడు సంవత్సరాల నుంచి వెన్నెముక సమస్యతో బాధపడుతున్నారు. ఆయన సంపాదించిన సొమ్ము అంత విశాఖపట్నం, హైదరాబాదులో చికిత్స తీసుకున్నందున ఖర్చు కాగా ఆయన అప్పుల పాలు కావడంతో సంఘ సభ్యులు తమ వంతు వంతు సహకారాన్ని అందజేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ నాయకులు సభ్యులు బివి రమణ, కే వై శాస్త్రి, బి పి ఆర్ శాస్త్రి, ఏ. వాసు, జె నాగేశ్వరరావు , తదితరులు పాల్గొని బాధితుని భార్య లావణ్యకు 13 వేల రూపాయల నగదును అందజేశారు.

## శివాలయం నిర్మాణానికి భూమిపూజ



దత్తిరాజేరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త : మండ లంలోని పోరలి గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయం నిర్మాణానికి మండల వైస్ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్ నాయుడు ధనలక్ష్మిదంపతులు శుక్రవారం భూమి పూజ చేశారు. పురోహితులు దంపతులిద్దరికీ మరియుగ్రామ పెద్దలకు ప్రజలు పూజా కార్యక్రమంలో పాల్గొని ఆలయ నిర్మాణానికిభూమి పూజ చేశారు. ఈ పూజా కార్యక్రమానికి పలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మండల వైసిపి నాయకులు మాజీ సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు. అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమానికి హాజరయ్యారు.

## 15 మార్కులను కోల్పోనున్న పదోతరగతి విద్యార్థులు



లక్కవరపుకోట, ఏప్రిల్ 3, ప్రభాత వార్త : రాష్ట్రములో గురువారం జరిగిన 10 వ తరగతి ఇంగ్లీష్ పేపర్ ప్రిపేర్ లో పేపర్‌లో ప్రశ్నలు తయారీలో గందరగోళం గా తయారు చేయడం వలన విద్యార్థులు 15 మార్కులు వరకు సరిగ్గా ఆన్సర్ చేయలేక పోవడం వలన 15 మార్కులు కోల్పోయే ప్రమాదం ఉందని సీనియర్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఏపిటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన విద్యార్థులను కన్ఫ్యూషన్‌కి గురి చేసిన ప్రస్నలను వివరించారు. జంబ్లెడ్ సెంటెన్సస్‌లో నుండి చూస్తే... సాధారణంగా ఒక స్టోరీ గాని, ఒక సంఘటన గానీ ఇవ్వడం. ఆలా ఇచ్చిన వాటిని అటు ఇటుగా జంబుల్ చేసి వాటిని ఆర్డర్‌లో పెట్టమని చెప్పడం జరిగేది. కానీ ఈసారి పేపర్‌లో మాత్రం ఒక స్టోరీ నీ రివర్స్ గా వెనక నుండి ఇవ్వడం.. ఇచ్చిన దాన్ని 3 రకాలు గా అటు ఇటు చేసి దాన్ని ఆర్డర్‌లో పెట్టమని అడగడం జరిగింది అని, ఇది పిల్లలను చాలా కన్ఫ్యూస్ కి గురి చేసింది అన్నారు. చాలా సులువుగా 5 మార్కులు స్కోర్ చేసే ఈ ప్రశ్న పిల్లలకు చుక్కలు చూపించింది అని తెలిపారు. చాలామంది తప్పుగా రాసి మార్కులు కోల్పోయారు.

04-04pg10.qxd:04-04pg10.qxd 1/1/02 6:43 AM Page 1






# గెలుపెవరిదో?

**ఢిల్లీ:** ఐపీఎల్‌లో తొలి మ్యాచ్‌ల్లో నెగ్గి జోరు మీదున్న ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్... నేడు అరుణ్ జైట్లీ సేటడియం వేదికగా తలపడనున్నాయి. మధ్యాహ్నం 3:30గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. తమ తొలి మ్యాచ్‌లలో సాధించిన ఆత్మవిశ్వాసంతో ఇరుజట్లు ఢిల్లీ చేరాయి.

సొంత గ్రౌండ్, సొంత ప్రేక్షకుల మధ్య 221 పరుగుల లక్ష్యాన్ని ఊదేసిన హార్దిక్ టీమ్‌కు ఢిల్లీలో తొలి పరీక్ష ఎదురుకానుంది. బ్యాటింగ్, బౌలింగ్ లో ప్రత్యర్థి జట్టు కంటే ముంబై పటిష్టంగా ఉంది. జోరు మీదున్న రోహిత్ శర్మ, ర్యాన్ రికల్టన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, రూథర్ ఫోర్డ్ రాణిస్తే ముంబైకు తిరుగుండదు. సూపర్ ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్యా, శార్దూల్ ఠాకూర్, నమన్ ధీర్ ముంబైకు అదనపు బలం. ట్రెంట్ బౌల్ట్, జస్ప్రీత్ బుమ్రా.. కోల్‌కతా బ్యాట్స్‌మెన్‌ను కట్టడి చేయడంలో విఫలమయ్యారు. ఈసారి వారి రాణింపుపై ముంబై భారీ ఆశలు పెట్టుకుంది.

తమ తొలి మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ గెలుపొందినా బ్యాటింగ్ వైఫల్యం ఆందోళన పరుస్తోంది. నిస్సాంక, రాహుల్, అక్షర్, నితీష్ రాణా, ట్రిస్టన్ స్టబ్స్ గాడిన పడితే పరుగులు ఆశించవచ్చు. గత మ్యాచ్‌లో ఒంటరిపోరాటంతో ఢిల్లీకి విజయం అందించిన సమీర్ రిజ్వీపై మరోసారి ఆశలు పెట్టుకుంది. కుల్దీప్, అక్షర్, ఎన్గిడి, నటరాజన్ ఎంతవరకు ముంబై బ్యాట్స్‌మెన్‌ను కట్టడిచేస్తారన్న దానిపై నే ఢిల్లీ గెలుపోట ములు ఆధారపడి ఉన్నాయి.

**పిచ్ రిపోర్ట్ :** అరుణ్ జైట్లీ సేడియంలో జరిగిన జరిగిన ఏడు మ్యాచ్‌ల్లో నాలుగింటిలో మొదట బ్యాటింగ్ చేసిన జట్లే గెలిచాయి. పిచ్ స్ట్రోక్ ప్లేకు అనుకూలంగా ఉన్నప్పటికీ, ఇన్నింగ్స్ కొనసాగేకొద్దీ బౌలర్లకు సహకరిస్తుంది.

**హెడ్ టు హెడ్:** ఇరు జట్లు ఇప్పటివరకు 37 మ్యాచ్‌లు ఆడగా ముంబై పైచేయి సాధించింది. ముంబై ఇండియన్స్ 21 మ్యాచ్‌ల్లో, ఢిల్లీ క్యాపిటల్స్ 16 మ్యాచ్‌ల్లో గెలుపొందాయి. సొంత గ్రౌండ్‌లో మాత్రం ఢిల్లీదే పైచేయి. 13మ్యాచ్‌లలో ఢిల్లీ క్యాపిటల్స్ ఏడింటిలో నెగ్గింది.

**ఢిల్లీ క్యాపిటల్స్ తుది జట్టు(అంచనా):** పాతుమ్ నిస్సాంక, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), అక్షర్ పటేల్ (కెప్టెన్), నితీష్ రాణా, సమీర్ రిజ్వీ, ట్రిస్టన్ స్టబ్స్, డేవిడ్ మిల్లర్, లుంగ్గి ఎన్గిడి, కుల్దీప్ యాదవ్, నటరాజన్, ముఖేష్ కుమార్

**ముంబై ఇండియన్స్ తుది జట్టు(అంచనా):** ర్యాన్ రికెల్టన్ (వికెట్ కీపర్), రోహిత్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, షెర్ఫానే రూథర్‌ఫోర్డ్, హార్దిక్ పాండ్యా (కెప్టెన్), శార్దూల్ ఠాకూర్, నమన్ ధీర్, ఘజన్‌ఫర్, ట్రెంట్ బౌల్ట్, జస్ప్రీత్ బుమ్రా

# చేపాక్‌లోనూ చెన్నై ధమాల్

**చెన్నై:** సొంత మైదానంలో చెన్నై సూపర్ కింగ్స్ కుర్రాళ్లు కుమ్మేశారు. చెపాక్‌లో సుడిగాలి ఇన్నింగ్స్ ఆడిన ఆయుష్ మాత్రే (73) అర్ధ శతకంతో కదం తొక్కగా.. పంజాబ్ కింగ్స్ బౌలర్లకు సర్ఫరాజ్ ఖాన్(32) దడ పుట్టించాడు. మాత్రే మెరుపులతో డీలా పడిన ప్రత్యర్థిని డెత్ ఓవర్లలో శివం దూబే (45 నాటౌట్) మరింత కుంగదీసేలా బౌండరీలతో విరుచుకుపడ్డాడు. ఈ ముగ్గురి విధ్వంసంతో రెండొందలు కొట్టిన చెన్నైకు ఆ స్కోరు కూడా నిలబడలేదు. చేపాక్‌లోనూ చెన్నై సూపర్ కింగ్స్‌కు నిరాశే ఎదురైంది.

210 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ కింగ్స్... మరో 8 బంతులుండగానే 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. ప్రియాన్ష్ ఆర్య(11 బంతుల్లో 39) మెరపు దాడితో ప్రారంభమైన పంజాబ్ చేజింగ్ ప్రభుసిమ్రాన్ సింగ్(34 బంతుల్లో 43), కూపర్ కానలే(22 బంతుల్లో 36), శ్రేయాస్ అయ్యర్(24 బంతుల్లో 46), నేహాల్ వధేరా(13) వరకూ కొనసాగింది. ఖలీల్ బంతులను ఫోర్, సిక్స్‌లతో ఇన్నింగ్స్ ఆరంభించిన ప్రియాన్ష్ ఆర్య... ఆ తర్వాత మాట్ హెన్రీ ఓవర్లో 4, 6, 4తో 20 రన్స్ సాధించాడు. కంబోజ్‌పై ప్రభు సిమ్రాన్ మూడు ఫోర్లతో అటాక్ చేశాడు. ఈ విధంగా వచ్చిన బ్యాట్స్‌మెన్ వచ్చినట్టే చెన్నై బౌలర్లపై విరుచుకుపడడంతో 200 ప్లస్ లక్ష్యం కూడా చిన్నబోయింది. ముఖ్యంగా శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. 29 బంతుల్లోనే 3 సిక్స్‌లు, 4 ఫోర్లతో అర్ధసెంచరీ సాధించి అవుటయ్యాడు. మిగతా పనిని శశాంక్ సింగ్, స్టోయినీస్ పూర్తి చేసి పంజాబ్‌కు గెలుపందించారు.



అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన సీఎస్‌కేకు ఆరంభంలోనే వికెట్ కోల్పోయింది. తొలి మ్యాచ్‌లో విఫలమైన ఓపెనర్ సంజూ శాంసన్(7) చెపాక్‌లోనూ నిరాశపరిచాడు. అయినా చెన్నై ఆటగాళ్లు ఒత్తిడిలో పడకుండా పంజాబ్ కింగ్స్ బౌలర్ల భరతం పట్టారు. అండర్ 19 వరల్డ్‌కప్ కెప్టెన్ ఆయుష్ మాత్రే(73), రుతురాజ్ గైక్వాడ్(28)తో కలిసి చెలరేగిపోయాడు. హ్యాట్రిక్ ఫోర్లతో.. భారీ సిక్సర్లతో అలరించిన మాత్రే 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. రెండో వికెట్‌కు 55 బంతుల్లో 96 రన్స్ జోడించాడు. గైక్వాడ్‌ను అవుట్ చేయడం ద్వారా ఈ జోడీని చాహల్ విడదీశాడు.

ఆసంతోషం ఎంతోసేపు నిలవలేదు. శివమ్ దూబే(45) తన స్టయిల్లో బౌండరీలు బాదాడు. మరోవైపు 43 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 73 పరుగులు చేసిన ఆయుష్ మాత్రే.. వైశాఖ్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. కార్తీక్ శర్మ ఒక పరుగుకే చేసి పెవిలియన్ చేరాడు.

ఈ దశలో శివమ్ దూబే, సర్ఫరాజ్ ఖాన్... పంజాబ్ కింగ్స్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. సర్ఫరాజ్ 12 బంతుల్లో 6 ఫోర్లు, ఓ సిక్స్‌తో 32 రన్స్‌తో రాణించాడు. అర్షదీప్ వేసిన చివరి ఓవర్లో శివమ్ దూబే వరుసగా మూడు ఫోర్లు కొట్టి సీఎస్‌కే స్కోరును 200 మార్కు దాటించాడు. దీంతో చెన్నై 20ఓవర్లలో 5 వికెట్లకు 209 రన్స్ చేసింది. పంజాబ్ బౌలర్లలో వైశాఖ్ 2 వికెట్లు పడగొట్టగా, బార్లెట్, జాన్సెన్, యజవేంద్ర చాహల్ తలా ఓ వికెట్ తీశారు.



# సెమీస్‌లో నిఖత్ జరీన్ మెడల్ గ్యారంటీ

హైదరాబాద్, ఏప్రిల్ 3(వార్త క్రీడా ప్రతినిధి): తెలంగాణ బాక్సర్, మాజీ ప్రపంచ చాంపియన్ నిఖత్ జరీన్.. మంగోలియాలో జరుగుతున్న ఆసియా బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో పతకం ఖాయం చేసుకుంది. 51 కిలోల కేటగిరిలో సెమీస్‌లో ప్రవేశించింది. క్వార్టర్ ఫైనల్‌లో ఫిలిప్పీన్స్‌కు చెందిన జియాన్ బగుహిన్‌పై విజయం సాధించింది. తొలి రౌండ్‌లో బై పొందిన జరీన... క్వార్టర్స్‌లో ఆధిపత్యం ప్రదర్శించింది. ఎటాకింగ్ గేము ఆడుతూ ప్రత్యర్థిపై పిడుగుద్దులు కురిపించింది. దీంతో రిఫరీ తొలి రౌండ్‌లోనే బౌట్‌ను నిలిపివేసి నిఖత్ గెలిచినట్టు ప్రకటించారు. అయితే సెమీస్‌లో నిఖత్‌కు గట్టి సవాలే ఎదురుకానుంది. పారిస్ ఒలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్, చైనా బాక్సర్ వు యూతో తలపడనుంది. ఒకవేళ సెమీస్‌లో ఓడితే కనీసం కాంస్యం గెలుస్తుంది. భారత బాక్సర్లు 60 కేజీల కేటగిరీలో ప్రియా ఘంఘాస్, 54 కేజీల కేటగిరిలో ప్రీతి పవార్ కూడా సెమీస్‌కు చేరుకుని పతకాన్ని ఖాయం చేసుకున్నారు.

# పురుషుల సెమీస్‌లో సిఐఎస్‌ఎఫ్, ఒడిశా

**హైదరాబాద్, ఏప్రిల్ 3(వార్త క్రీడా ప్రతినిధి):** 74వ బి.ఎన్.ముల్లిక్ స్మారక ఆలిండియా పోలీస్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పరుషుల విభాగంలో క్వార్టర్ ఫైనల్ స్టేజ్ ముగిసింది. సిఐఎస్‌ఎఫ్, ఒడిశా, గోవా, కేరళం జట్లు సెమీఫైనల్లో ప్రవేశించాయి. తొలి క్వార్టర్ ఫైనల్లో టాప్ ఫేవరెట్ సిఐఎస్‌ఎఫ్ జట్టు 4-0 గోల్స్ తేడాతో అసోం రైఫిల్స్‌పై గెలుపొందింది. శ్రీనిధి ఫుట్‌బాల్ క్లబ్ గ్రౌండ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో సిఐఎస్‌ఎఫ్ ఫార్వర్డ్లు... అసోం రైఫిల్ గోల్ పోస్ట్‌పై పదేపదే దాడులకు దిగారు. ఈ అటాకింగ్ గేమ్ విజయవంతమైంది. ఒకటివెంట ఒకటిగా నాలుగు గోల్స్ సాధించారు. మరోవైపు అసోం రైఫిల్ గోల్ చేయడంలో విఫలమైంది. ఇతర క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌ల్లో ఒడిశా 6-4 గోల్స్ తేడాతో ఐటిబిపిపై, గోవా 1-0 గోల్‌తో సిఆర్‌పిఎఫ్‌పై, కేరళ 5-1 గోల్స్ తేడాతో సిక్కింపై గెలుపొంది సెమీఫైనల్ చేరాయి. నేడు జరిగే తొలి సెమీఫైనల్లో సిఐఎస్‌ఎఫ్, ఒడిశా జట్లు... రెండో సెమీఫైనల్లో గోవా, కేరళం జట్లు తలపడతాయి. మహిళల ఫైనల్లో అసోం రైఫిల్‌తో ఒడిశా తలపడనుంది. పురుషుల విభాగం ఫైనల్ ఆదివారం గచ్చిబౌలిలో జరగనుంది.





గుజరాత్‌పైనే శతకంతో వెలుగులోకి వైభవ్

# అమ్మాదాబాద్‌లో పవర్ ప్లే తప్పదా?

**అహ్మదాబాద్:** గుజరాత్ టైటాన్, రాజస్థాన్ రాయల్స్ మధ్య మరో ఉత్కంఠ పోరుకు అహ్మదాబాద్ వేదిక కానుంది. రెండు జట్లలోనూ హార్డ్ హిట్టర్లు ఉండ దంతో మ్యాచ్‌లో పరుగుల వరద ఖాయం. రాజస్థాన్ రాయల్స్ భారీ విజయం తో ఈమ్యాచ్ కోసం ఎదురుచూస్తుండగా... గుజరాత్ హోంగ్రౌండ్‌లో నైనా గెలుపు బోణీ చేయాలని ఉవ్విళూరుతోంది.

గత ఏడాది ఈ రెండు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లోనే వైభవ్ సూర్యవంశీ లైమ్‌లైట్‌లోకి వచ్చాడు. 35 బంతుల్లోనే శతకం బాదాడు. అక్కడినుండి తగ్గకుండా బ్యాటింగ్ కొనసాగిస్తున్నాడు. మెరుపు హాఫ్ సెంచరీతో 2026 సీజన్‌ను గ్రాండ్‌గా ఆరంభించాడు. మరోవైపు యశస్వి జైస్వాల్, ధృవ్ జురెల్, షిమ్రాన్ హెట్మైర్, రవీంద్ర జడేజా రూపంలో స్ట్రాంగ్ బ్యాటింగ్ లైనప్ ఉంది. జడేజా స్పిన్ బౌలింగ్ అదనపు బలం. జోఫ్రా అర్చర్, సందీప్ శర్మ, బర్గర్ లాంటి మేటి పేస్ అటాక్ ఉంది.

గుజరాత్ టైటాన్స్‌కు శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ రూపంలో చక్కని ఓపెనర్లు ఉన్నారు. గత ఏడాది ఈ జోడీ 159.33 స్ట్రయిక్ రేట్‌తో 912 రన్స్ సాధించారు. తొలి మ్యాచ్‌లో విఫలమైనా... ట్రాక్‌లో పడితే వీరిని ఆపడం కష్టం. మిగతా బాట్స్‌మెన్ కూడా రాణిస్తే భారీ స్కోరుపై ఆశలు ఉంటాయి. బట్లర్ ఫామ్‌లోకి రావాలని ఆశిస్తున్నాడు. తొలి మ్యాచ్‌లో ప్రసిద్ధ్ కృష్ణ చక్కగా బౌలింగ్ చేశాడు. రషీద్ ఖాన్ అనుకున్నంత మేర రాణించలేకపోయాడు. అయితే రబడ స్థానంలో జేసన్ హోల్డర్‌ను జట్టులోకి తీసుకుని బ్యాటింగ్ బలం కూడా పెంచాలన్న లక్ష్యంతో గుజరాత్ ఉంది.




**పిచ్ రిపోర్ట్ :** సీజన్ ఐపీఎల్‌లో అహ్మదాబాద్ అత్యధిక స్కోరింగ్ వేదికగా నిలిచింది, ఇక్కడ 200కి పైగా స్కోర్లు 11 సార్లు నమోదయ్యాయి. మొదట బ్యాటింగ్ చేసే జట్టుకు అనుకూలం. గత 6మ్యాచ్‌ల్లో నాలుగింటిలో మొదట బ్యాటింగ్ చేసిన జట్టు గెలుపొందింది. ఈసారి కూడా రిపీట్ కావచ్చు.

**రెండు జట్ల వివరాలు**

**గుజరాత్ టైటాన్స్ తది జట్టు(అంచనా):** శుభ్‌మన్ గిల్(కెప్టెన్), సాయి సుదర్శన్, జాస్ బట్లర్(వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, గ్లెన్ ఫిలిప్స్, షారూఖ్ ఖాన్, రాహుల్ తెవాటియా, రషీద్‌ఖాన్, కగిసో రబడ/జేసన్ హోల్డర్, ప్రసిద్ధ్ కృష్ణ, మహ్మద్ సిరాజ్

**రాజస్థాన్ రాయల్స్ తుది జట్టు(అంచనా):** వైభవ్ సూర్యవంశీ, యశస్వీ జైస్వాల్, ధృవ్ జురెల్(వికెట్ కీపర్), రియాన్ పరాగ్(కెప్టెన్), షిమ్రాన్ హెట్మైర్, ఫెరీరా, రవీంద్ర జడేజా, జోఫ్రా అర్చర్, నంద్రే బర్గర్, సందీప్ శర్మ, రవి బిష్ణోయ్

# కళతప్పిన విదేశీ కరెన్సీ ఖజానా




**ముంబయి, ఏప్రిల్ 3:** భారత విదేశీ మారక నిల్వలు గతనెల 27తో ముగిసిన వారంలో 10.28 బిలియన్ తగ్గి 688.05 బిలియన్‌కు చేరాయి. భారతీయ రిజర్వ్ బ్యాంక్ శుక్రవారం విడుదలచేసిన గణాంకాలను గమనిస్తే విదేశీ కరెన్సీ రిజర్వులు తగ్గాయి. అంతకుముందు వారంలో మొత్తం నిల్వలు 11.413 బిలియన్ డాలర్లు తగ్గి 698.346 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 27తో ముగిసిన వారంలో, పశ్చిమ ఆసియా ఘర్షణ ప్రారంభానికి ముందు, విదేశీ మారక నిల్వలు అత్యధిక స్థాయి 728.494 బిలియన్‌డాలర్లకు పెరిగాయి. అయితే గతనెల 27తో ముగిసిన వారంలో, నిల్వలలో ప్రధాన భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు 6.622 బిలియన్ తగ్గి 551.072 బిలియన్‌కు చేరాయని కేంద్ర బ్యాంకు డేటా చెపుతోంది. డాలర్లలో వర్గీకరించిన విదేశీ కరెన్సీ ఆస్తులు, యూరో, పౌండ్, యెన్ వంటి అమెరికాతర కరెన్సీల విలువ పెరుగుదల లేదా తగ్గుదల ప్రభావాలను కూడా కలిగి ఉంటాయి. ఈ వారంలో బంగారు నిల్వల విలువ 3.666 బిలియన్ తగ్గి 113.521 బిలియన్‌కు పడిపోయిందని ఆర్బీఐతెలిపింది. ప్రత్యేక డ్రాయింగ్ హక్కులు ఎస్‌డిఆర్‌లు 17 మిలియన్ డాలర్లు పెరిగి 18.649 బిలియన్‌డాలర్లకు చేరాయని సెంట్రల్‌బ్యాంకు పేర్కొంది. అదేవిధంగా, అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) వద్ద భారత దేశం రిజర్వ్ స్థానం కూడా నివేదిక వారంలో 17 మిలియన్ డాలర్లు పెరిగి 4.816 బిలియన్‌డాలర్లకు చేరిందని కేంద్ర బ్యాంకు ప్రకటించింది.



# ప్యాసింజర్ వాహనాల్లో 6శాతం సేల్స్ వృద్ధి

**ముంబయి, ఏప్రిల్ 3:** భారత్‌లో ప్యాసింజర్ వాహనాల రంగం వృద్ధి 2027 ఆర్థికసంవత్సరంలో 4నుంచి 6శాతానికి పెరుగుతుందని ఇక్రా రేటింగ్స్ ఏజెన్సీ అంచనావేసింది. 2026 సంవత్సరంలో ఈ రంగం హోల్‌సేల్ అమ్మకాల వృద్ధిని 7-9శాతంవరకూ నమోదుచేసింది. పండుగల సీజన్, జిఎస్టీ రేట్‌కట్స్ వంటివాటితోపాటు అనేక కొత్తమోడళ్లు ప్రారంభించడం కూడా ఒకింత మేలు జరిగిందని ఇక్రా అంచనావేసింది. మొత్తం అమ్మకాల్లో 67శాతం యుఇటిలిటీ వాహనాలే ఎక్కువ అమ్మకాలు సాగాయి. వీటితోపాటు ప్రత్యామ్నాయంగా పవర్‌ట్రైన్స్ సిఎన్‌జి, విద్యుత్ వాహణాలుకూడా కొంత అమ్మకాలు పెరగడంతో సేల్స్ పెరిగినట్లు అంచనా వేసింది. అదే సమయంలో ట్రాక్టర్ రంగం కూడా 1-4 శాతానికి అమ్మకాలు పెరిగాయి. డిమాండ్ సహజ స్థాయిలోనే ఉన్నా ట్రాక్టర్ల రంగంలో కొంతమేర అమ్మకాలు పెరిగాయి. టోకు అమ్మకాలు 22.8శాతం పెరిగాయి. 2026 ఆర్థికసంవత్సరం 11నెలల్లోనే ట్రాక్టర్లకు గణనీయంగా మార్కెట్‌ఫరిగిందని ఇక్రా అంచనావేసింది. రుతుపవనాల తీరు ఆధారంగా ట్రాక్టర్ల రంగంలో డిమాండ్ పెరుగుతుందని ఇక్రాఅంచనావేసింది.

గ్రామీణుల్లో పెరుగుతున్న ఆదాయవనరులు, ఎల్‌నినో పరిస్థితులకు అనుగుణంగా ట్రాక్టర్ల మార్కెట్ ఆధారపడి ఉంటుందని ఇక్రయా తేటతెల్లం చేసింది. అందువల్లనే ముఖ్యంగా వ్యవసాయ రంగం ఎక్కువ ఉన్న గ్రామీణ ప్రాంతాలకే ట్రాక్టర్ల డిమాండ్ ఎక్కువగా ఉంటుంది.

# ఛార్జీలు పెంచేసిన విమాన సంస్థలు

**చెన్నై, ఏప్రిల్ 3:** విమాన సంస్థలు చార్జీలను ఒక్కసారిగా పెంచేశాయి. చెన్నై నుంచి తూత్తుకుడి, మదురై, కోయంబత్తూరు, తిరుచ్చి, సేలం, కొచ్చి, బెంగుళూరు, హైదరాబాద్‌తో పాటు పలు ఉత్తరాది నగరాలకు వెళ్ళే విమానాల్లో చార్జీలు విపరీతంగా పెంచేశారు. చెన్నై తూత్తుకుడి ప్రాంతాల మధ్య కనిష్టంగా రూ.6,503గా ఉండే ప్రయాణ చార్జీ ఇపుడు రూ.17,021కి చేరింది. చెన్నై మదురై మధ్య రూ.13,147 (సాధారణ రోజుల్లో రూ.5,467), చెన్నై తిరుచ్చి మధ్య రూ.5,619, చెన్నైకోవై మధ్య రూ.16,496 (రూ.4,966), చెన్నై సేలం మధ్య రూ.5,051, చెనై కొచ్చిన్ మధ్య రూ.18,071 (రూ.4,840), చెన్నై బెంగళూరు మధ్య రూ.16,496 (రూ.3,071), చెన్నై హైదరాబాద్ మధ్య రూ.19,453 (రూ.4,779)మేర పెంచేశారు. అయినా కూడా చాలామంది విమాన ప్రయాణాలకు ఆసక్తి చూపడంతో విమానాశ్రయాల్లో విపరీతమైన రద్దీ నెలకొంది.

ఈ కారణంగా ఎయిర్‌పోర్టుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తును ఏర్పాటుచేసి, నిఘా పెంచారు. తిరుచ్చి విమానాశ్రయం నుంచి మలేసియా, సింగపూర్, మస్కట్, ఒమన్, దుబాయ్, అబుదాబి తదితర దేశాలకు విమాన సేవలు అందుబాటులో ఉన్నాయి. పశ్చిమాసియా యుద్ధం కారణంగా ఆ దేశాలకు విమాన సేవలు రద్దు చేశారు. ఈ నేపథ్యంలో, తిరుచ్చి నుంచి సౌదీ మీదుగా కువైట్‌కు కొత్త



విమాన సేవలు నడుపనున్నట్లు జెజీరా విమాన సంస్థ ప్రకటించింది. ఈ ప్రకారం, ఈ నెల 7వ తేది నుంచి మంగళ, ఆదివారాల్లో రాత్రి 8.25 గంటలకు కువైట్ నుంచి బయల్దేరే విమానం తిరుచ్చి విమానాశ్రయానికి ఉదయం 4.40 గంటలకు వచ్చి చేరుతుంది.

మరుమార్గంలో, తిరుచ్చి విమానాశ్రయం నుంచి బుధ, ఆదివారాల్లో ఉదయం 5.25 గంటలకు బయల్దేరే విమానం రాత్రి 8.25 గంటలకు కువైట్ చేరుకుంటుందని సంస్థ తెలిపింది.

# మార్కెట్లోకి ఐదు కిలోల సిలిండర్లు

**ముంబయి, ఏప్రిల్ 3:** గ్యాస్ సిలిండర్లలో ఇప్పటివరకు ఉన్న 14.2 కిలోల సిలిండర్, హోటల్స్, రెస్టారెంట్ల లాంటి వ్యాపారాలకు వాడే 19 కిలోల సిలిండర్‌లకు తోడు ఇపుడు కొత్తగా ఐదు కిలోల సిలిండర్లుకూడా అందుబాటులోకి వచ్చాయి. అయితే ఇప్పుడు 5 కిలోల సిలిండర్లు కూడా అందుబాటులోకి వచ్చేశాయి. ఈ మేరకు అన్ని గ్యాస్ కంపెనీలు 5 కేజీలలో కంపెనీలు ఈ నిర్ణయం తీసుకున్నాయి.

ఇండేన్, భారత్ గ్యాస్, హెచ్ పీ గ్యాస్ కంపెనీలన్నీ ఈ చిన్న సిలిండర్లను మార్కెట్లోకి తెచ్చాయి. అద్దె ఇళ్లల్లో ఉంటున్న విద్యార్థులు, ఉద్యోగులు, వలస కార్మికులకు ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పటివరకు గ్యాస్ కనెక్షన్ తీసుకోవాలంటే అడ్రస్ ప్రూఫ్ అవసరమయ్యేది. 5 కిలోల గ్యాస్ సిలిండర్ తీసుకోవాలంటే ఎలాంటి అడ్రస్ ప్రూఫ్ సమర్పించాల్సిన అవసరమే లేదు. ఏదైనా గుర్తింపు కార్డు చూపిస్తే సరిపోతుంది. ఏ గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి అయినా అప్పటికప్పుడు తీసుకుని వెళ్లవచ్చు. గ్యాస్ సిలిండర్ రీఫిల్లింగ్‌కు ముందే బుక్ చేసుకుంటే ఇంటికి రావడానికి సమయం పడుతుంది. అదే ఈ చిన్న సిలిండర్‌ను మీ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయానికి లేదా సమీపంలోని దుకాణాల్లో సులువుగా రీఫిల్లింగ్ చేసుకోవచ్చు.

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఛోటు పేరుతో 5 కేజీల సిలిండర్ లాంచ్ చేసింది. పెట్రోలు బంకులుపంపుల్, కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్లు, ఇండేన్ పంపిణీదారుల వద్ద దీనిని కొనుగోలు చేయవచ్చు. ఇక భారత్ గ్యాస్ మినీ సిలిండర్ అయితే మీ ఇంటి వద్దకే వచ్చేస్తుంది. 1800224344 నెంబర్‌కు కాల్ చేస్తే రెండు గంటల్లోనే మీ ఇంటికి డెలివరీ చేస్తారు . అయితే రూ.25 డెలివరీ ఛార్జీ కట్టాల్సి ఉంటుంది. ఇక హెచ్ పీ గ్యాస్ అప్పు పేరుతో 5 కేజీ ల సిలిండర్ ప్రవేశపెట్టింది. పెట్రోల్ బంక్‌లు, విక్రయ కేంద్రాలు, కిరాణా దుకాణాల్లో అందుబాటులోకి తెచ్చింది.




# భారీగా తగ్గనున్న ల్యాండ్‌రోవర్ ధరలు




**లండన్, ఏప్రిల్ 3:** భారత్, యూకే మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ) ప్రభావంతో లగ్జరీ కార్ల తయారీ సంస్థ జాగ్వార్ ల్యాండ్ రోవర్.. తమ కార్ల ధరలను గణనీయంగా తగ్గించేందుకు సిద్ధమవుతోంది. ఈ నిర్ణయంతో కొన్ని టాప్‌ఎండ్ రేంజ్ రోవర్ మోడళ్ల ధరలు ఏకంగా కోటి రూపాయలకు పైగా తగ్గే అవకాశం ఉంది. గతేడాది జులైలో భారత్, యూకే మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం ప్రకారం యూకే నుంచి పూర్తిస్థాయిలో తయారై దిగుమతి అయ్యే కార్లపై (సీబీయూ)దిగుమతి సుంకం మొదటి ఏడాదిలో 110 శాతం నుంచి 30 శాతానికి తగ్గనుంది. దీనివల్ల బాలీవుడ్ ప్రముఖులు అలియా భట్, రణ్‌వీర్ సింగ్, సోనమ్ కపూర్ వంటి వారు ఎక్కువగా ఇష్టపడే రేంజ్ రోవర్ ఆటోబయోగ్రఫీ, ఎస్‌వీ ఎడిషన్ల వంటి హైఎండ్ వేరియంట్ల ధరలు భారీగా తగ్గనున్నాయి. నివేదికల ప్రకారం ఈ కార్ల ధరలు 13 నుంచి 25 శాతం వరకు తగ్గే అవకాశం ఉంది. ఉదాహరణకు ప్రస్తుతం రూ. 2.75 కోట్లుగా ఉన్న రేంజ్ రోవర్ స్పోర్ట్ ఎస్‌వీ ఎడిషన్ టూ ధర రూ.2.35 కోట్లకు చేరవచ్చు. అదేవిధంగా రూ. 4.25 కోట్ల విలువైన రేంజ్ రోవర్ 4.4లీటర్ పెట్రోల్ ఎస్‌వీ మోడల్ ధర రూ. 3.19 కోట్లకు దిగిరావచ్చని అంచనా. దేశీయంగా అసెంబుల్ చేసే మోడళ్లకు ఈ తగ్గింపు వర్తించదు.

అయితే, ఈ ధరల తగ్గింపు కేవలం యూకే నుంచి దిగుమతి చేసుకునే ఎస్‌వీ మోడళ్లకు మాత్రమే వర్తిస్తుంది. పూణెలోని ప్లాంట్‌లో విడిభాగాలను (సీకేడీ) తెచ్చి అసెంబుల్ చేసే రేంజ్ రోవర్, రేంజ్ రోవర్ స్పోర్ట్, వెలార్, డిస్కవరీ స్పోర్ట్ వంటి మోడళ్లపై ఈ ప్రభావం ఉండదు. అలాగే, స్లోవేకియాలో తయారయ్యే డిఫెండర్ మోడల్ ధరలో కూడా మార్పు ఉండదు. ప్రస్తుతం భారత లగ్జరీ కార్ల మార్కెట్‌లో 25 శాతం వాటాను కలిగి ఉన్న జేఎల్ఆర్.. ఈ ధరల తగ్గింపుతో మెర్సిడెస్, బీఎండబ్ల్యూ వంటి ప్రత్యర్థి సంస్థలపై పోటీలో మరింత పట్టు సాధించనుంది.

# ఐడియా,ఎయిర్‌టెల్‌కు పెరుగుతున్న కొత్త కస్టమర్లు

**ముంబయి, ఏప్రిల్ 3:** భారత టెలికం రంగంలో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. భారతీ ఎయిర్‌టెల్ తన సబ్‌స్క్రైబర్ల సంఖ్యను నిలకడగా పెంచుకుంటూ దూసుకెళ్తుండగా, తీవ్ర నష్టాల్లో ఉన్న వొడాఫోన్ ఐడియా (వీఐ)కు కాస్త ఊరట లభించింది. రిలయన్స్ జియో మాత్రం అగ్రస్థానంలో ఎలాంటి మార్పు లేకుండా కొనసాగుతోంది. గత కొన్ని నెలలుగా భారతీ ఎయిర్‌టెల్ నిలకడైన వృద్ధిని ప్రదర్శిస్తోంది. మెషిన్‌టుమెషిన్ కనెక్షన్లతో పాటు, వాటిని మినహాయించి ఎయిర్‌టెల్ నికరంగా వినియోగదారులను పెంచుకుంటూ వస్తుండటం గమనార్హం. విస్తృతమైన సేవలతో కొత్త కస్టమర్లను ఆకట్టుకోవడంలో సంస్థ దూకుడుగా ఉంది. మరోవైపు, తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న వొడాఫోన్ ఐడియాకు ఊరటనిచ్చే వార్త వెలువడింది. గత జూలై తర్వాత తొలిసారిగా ఫిబ్రవరి నెలలో ఈ సంస్థ నికరంగా 22,000 మంది కొత్త సబ్‌స్క్రైబర్లను సంపాదించుకుంది. వినియోగదారుల తగ్గుదలను అరికట్టేందుకు సంస్థ అమలు చేస్తున్న వ్యూహాలు స్వల్పంగానైనా ఫలితాలనిస్తున్నాయని ఇది సూచిస్తోంది. ఇక దేశంలోనే అతిపెద్ద టెలికం సంస్థగా రిలయన్స్ జియో తన స్థానాన్ని పదిలంగా ఉంచుకుంది. ఇప్పటికే భారీ సంఖ్యలో ఖాతాదారులు ఉండటం వల్ల (బేస్ ఎఫెక్ట్) కొత్తగా చేరే వారి సంఖ్య వృద్ధి పరంగా తక్కువగా కనిపిస్తోంది. మొత్తం మీద టెలికం మార్కెట్‌లో పోటీ తీవ్రంగా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.